# కృతజ్ఞతలు
## (Acknowledgments)

ఈ పుస్తక విషయములో నాకు ఎంతో సంహాకరించులాగున ఈ క్రింది వ్యక్తులను నడిపించిన మన సృష్టికర్తయైన యావేకు సమస్తస్తుతి స్తోత్రములు చెందునుగాక

వారిపేర్లు అక్షరక్రమానుసారముగా ఇక్కడ ఇస్తున్నాము:

ప్యామల అరెల్లానో
జోన్ బెడ్వెల్
ఎమి బ్లాంకెన్షిప్
స్టీవెన్ పి. డెన్కె
గేబ్రియల్ ఎఫ్రాయిమ్
జెర్రి మరియు లొరిలీ కింగ్
జిమ్ మరియు సారా లమన్యన్
మెల్ట్ లో
ఎరిక్ జాన్ నేగల్
క్లింటన్ నార్ట్
శ్రీమతి మరియు శ్రీ వరెలా
యురయా ఇషాకర్

“అయినను ఈ విషయమై నీ అభిప్రాయము నీ వలన
వినగోరుచున్నాము; ఈ మతభేదమును గూర్చి అంతట
ఆక్షేపణచేయుచున్నారు. ఇంతమట్టుకు
మాకు తెలియుననిరి”

అపొస్తలుల కార్యములు 28:22

# నీవేమి చేయుదవు?
## (What Would You Do?)

అపొస్తలులకు కలిగిన మొట్టమొదటి విశ్వాసమును కలిగియుండాలని నీవు కోరుచున్నావు కదూ! అది నిజమే. విశ్వాసులందరు చేయునది కూడ అదే. అనేకమంది క్రైస్తవులు తాము అట్టి విశ్వాసమును కలిగియున్నామని నమ్ముచున్నారు. లేనియెడల వారెప్పుడో మరొక క్రైస్తవ తెగకు చెందేవారు.

అయినా, ఎందుకు అనేకమైన క్రైస్తవ మత తెగలున్నవి? ప్రతి మత తెగవారు లేఖనముల బోధను పాటించుచున్నామని చెప్పుకుంటున్నారు గదా! అయితే వారెందుకు చాలా అంశముల యందు విభేదము కలిగియున్నారు?

దీర్ఘకాలపు పరిశోధన ఫలితంగా వ్రాయబడిన గ్రంథాన్ని నీవు చదివినట్లయితే, అందున్న సారాంశము నేటి మత తెగలను గూర్చి వివరించుటయే గాక, అపొస్తలుల ఆది విశ్వాసం క్రైస్తవ్యము కాదని, అది నజరేయుడనబడిన ఇశ్రాయేలని (లేఖనములు మరియు సంఘ నాయకుల బోధలనుండి) వివరిస్తున్నది.

అంతేగాక ఆనాటి మొట్టమొదటి నజరేయుడనబడిన ఇశ్రాయేలు విశ్వాసము ఈనాటి పశ్చిమ దేశాల క్రైస్తత్వమునకు అనేక అంశములలో భేదించు చున్నదని ఈ నూతన అధ్యాయనం నిరూపిస్తున్నట్లయితే, దానిని నీవు అపహాసించెదవా? అవహేళన చేయుదువా? మొట్టమొదటి పుటనైన చదువకుండా ఆ పుస్తకాన్ని మూసి వేయుదువా? లేక ఘనులైన బెరియనులవలె ఆసక్తితో ఆ సంగతులు అలాగున్నావో లేవో అని పరిశోధించుదువా?

మరియు నీవు చదువుచున్న యీ గ్రంథము అందున్న సంగతులు నిజమైనవి కావని నిరూపించమన్నప్పుడు, ఆసక్తితో లేఖనములను పరిశీలించాలని కోరిక కలిగినప్పుడు,

నీవేమి చేయుదువు?

10. “వెంటనే సహోదరులు రాత్రివేళ పౌలును, సీలను బెరయకు పంపించిరి, వారు వచ్చి యూదుల సమాజమందిరములో ప్రవేశించిరి.”

11. “వీరు థెస్సలోనీకలో ఉన్న వారికంటే ఘనులై యుండిరి, గనుక ఆసక్తితో వాక్యమును అంగీకరించి, పౌలును, సీలయును చెప్పిన సంగతులు ఆలాగున్నవో లేవో అని ప్రతిదినము లేఖనములు పరిశోధించుచు వచ్చిరి.”

12. “అందుచేత వారిలో అనేకులును, ఘనతగల గ్రీసు దేశస్థులైన స్త్రీలలోను, పురుషులలోను చాలామందియు విశ్వసించిరి.”

మాసే (అ.కార్యములు) 17:10-12

# మొట్టమొదటి విశ్వాసమేది?
## (What Was the Original Faith?)

అపొస్తలుల తొలినాటి విశ్వాసం క్రైస్తవ్యము కాదని సూచించినప్పుడు ఎంతోమంది క్రైస్తవులు నవ్వుతారు. ఎందువలననగా అట్టి క్రైస్తవ్యమే వారి కాలపునాటి విశ్వాసమయినట్లుగ ఎక్కడో చదివినట్లు భావిస్తారు.

అయితే, అనేకమంది క్రైస్తవులు తలంచినట్లు వారు చదివినది లేఖనములకు విరుద్ధమనియు, యిట్టి అపార్ధమును గూర్చి రెండు వేల సంవత్సరములకు ముందుగ చెప్పబడిన లేఖనముల ప్రవచనాలు నెరవేర్పని యీనాటి పాఠము తెలుపగలదు.

ఆ ప్రవచనాలేమిటి? తప్పిపోయిన ఇశ్రాయేలీయుల పది గొత్రములు తిరిగి వచ్చుట. (హోషయ తదితరులు). ఈ ప్రవచనము యేరీతిగ నేడు నెరవేరుచున్నదో ఈనాటి క్రైస్తవులు గ్రహించలేకున్నారు.

ప్రవచనముల గూర్చి మనము ఎంతో చదువబోవుచున్నాం. అయితే ఇప్పుడు, మొదటి శతాబ్ధములో పాత్రలు వహించిన వారిని గూర్చి గ్రహించ వలసియున్నది.

అంతేగాక, ఆది విశ్వాసమనెడిది మనకు అతి ప్రాముఖ్యాంశమయినందున, దానిపై ఎన్నో భిన్నాభిప్రాయములున్నందున ఈ గ్రంథకర్త మాటలనే అంగీకరించుట సబబు కాదని, హెచ్చరించ బడుచున్నారు.

అవును, నేను చెప్పుమాటనే నమ్మమని నేనడుగను. అపొస్తలుల మొదటి విశ్వాసమెట్టిదో లేఖనములు మరియు సంఘ పెద్దల బోధల నుండి మీరే చదివి గ్రహించాలని కోరుచున్నాను.

దీనిని గూర్చి ప్రార్థించమని మిమ్ములను కోరుచున్నాను మరియు వాస్తవముగా వాక్యమేమి చెప్పుచున్నదో దానిని **మాత్రమే** గ్రహించండి; మరియు మీ పూర్ణ హృదయముతో లేఖనములు చెప్పు బోధను పాటించండి.

అందుకు సిద్ధంగా వున్నచో, దీనిని చదవండి.

# సంఘ వివరములు
## (Statements of the Church)

క్రైస్తవుడు మరియు నజరేయుడు అను రెండు పదములు పర్యాయ పదములని నీవు నమ్మినచో, క్రైస్తవ సంఘ బోధకుడైన, ఎఫిఫనియస్ చెప్పిన ఈ క్రింది కథనమును చూడుము. నజరేనీయులనబడే ఒక సంఘం వారు బిన్నమైన మతాన్ని (మరియు ఆయన దృష్టిలో అది మతవిరుద్ధం) అవలంభిస్తున్నవారిగా ఆయన ఇందులో దూషిస్తున్నారు.

> **"క్రీస్తు నందు నమ్మిక తప్ప, నజరేయులు మరే ప్రాముఖ్య విషయములోను వారికి (శాస్త్రీయమైన యూదులు) విభేదించరు. యూద ధర్మశాస్త్రములో చూపిన సిద్ధాంతములు, ఆచరణలు వారు (నజరేయులు) పాటించుచున్నారు.**

> **"మృతుల పునరుత్థానమును, మరియు విశ్వం దేవునిచే సృష్టింపబడినవని వారు నమ్ముదురు. దేవుడు ఒక్కడే అని, యేసు క్రీస్తు ఆయన కుమారుడని వారు బోధించెదరు."**

> **"హెబ్రి భాషలో వారు బహు ప్రావీణ్యతగల వారు. వారు ధర్మశాస్త్రమును (మోషే ధర్మశాస్త్రమును) చదువుదురు. అందునబట్టి వారు నిజమైన క్రైస్తవులకు భిన్నముగా**

**నుందురు. ఎందువలననగ, ఇప్పటి వరకు సున్నతి, సబ్బాతు మొదలగు యూదుల ఆచార విధులను వారు పాటించుచునే యున్నారు.**

**(చర్చి ఫాథర్ ఎఫిఫనియస్, వారి సిద్ధాంతపు గ్రంథము, "మతాభిప్రాయములకు భిన్నముగ," పనరియన్ 29, 7, పేజి 41, 402).**

నజరేయులు "ఇప్పటి వరకు" సున్నతి, సబ్బాతు తదితర యూదుల ఆచారము పాటించు చున్నారని ఎఫిఫనియస్ చెప్పుచున్నాడు. క్రీస్తు తర్వాత నాలుగవ శతాబ్దపు రోమన్ మత సిద్ధాంతాలను రూపొందించిన ప్రముఖులలో ఎఫిఫనియస్ ఒకరు. నజరేయులు మరియు క్రైస్తవులు ఒకరకమైన ప్రజలు కారని ఆయనకు తెలుసునని కనబడుచున్నది. అంతేగాక, నజరేయులు భిన్నమతావలంబకమైన వారని ఎఫిఫనియస్ పరిగణించుట గమనార్హము. ఒక సంఘ ఫాథరు నజరేయుని గూర్చి భిన్నమతాభిప్రాయము గలవాడని సూచించుటలోగల భావమేమిటి?

ఈ ప్రశ్నకు జవాబుగ, మొదటి శతాబ్ధపు క్రైస్తవ్యములో నిపుణుడైన మార్సెల్ సైమన్ కథనమును పరిశీలిద్దాం. ఎఫిఫనియస్ (జూచీరిచీనీబిదీరితిరీ) చెప్పిన మాటలను ఈయన వ్యతిరేకిస్తున్నాడు . ఆయన వ్రాస్తు:

**"వారు (అనగా నజరేయులు) యూద మతానుగుణంగ పట్టుదలతో నడుచు వారు."**

**"వారు తల్లి సంఘానికి భిన్నమతావలంబకమైన వారని**

**వరిగణించబడిరి. ఎందువలననగ, వారు పాత పద్ధతులకు పరిమితమైన వారు."**

**"ఎఫిఫనియన్ బహుద్రేకముతో తిరస్కరించినను, యూదులు ఈ పురాతన సమాజపు వారిని నజరేయులుగ పరిగణించినట్లుగ ఆయనకు తెలుసు."**

**(మొదటి శతాబ్దపు సమాజ నిపుణుడై, మార్సన్ సైమన్, "జూడియో - క్రిష్టియనిజం," పేజీలు 47-48).**

నాలుగవ శతాబ్ధపు నజరేయులు " మొదటి శతాబ్ధపు నజరేయుల సంతతి వారని" ఎం. సైమను ప్రముఖుని మాట. అది నిజమయినచో, వారు క్రైస్తవులు కారుగాని, నజరేయులే, వారు యాకోబు, యోహాను, పేతురు, పౌలు, మత్తయి, ఫిలిప్పు తదితరుల వంశస్థులని తెలిస్తున్నది. మొదటి శతాబ్ధపు సమాజ విషయములో నిపుణుడైన ఈయనే నజరేయులను భిన్నమతాభిప్రాయముగల వారని కూడా పిలుచుచున్నాడు. ఆనాటి భక్తుల కియ్యబడిన విశ్వాసమును వీరే ఆచరించు వారని భావము.

అయితే మార్సల్ సైమన్‌లాటి విద్వాంసుడు అపొస్తలుల ఆది విశ్వాసమును భిన్న మతాభిప్రాయమని ఎందుకు పరిగణించుచున్నాడు? పేరెన్నికగన్న మొదటి శతాబ్ధపు పండితుడే, నజరేయులు (క్రైస్తవులు కారు), తొలి శతాబ్ధపు అపొస్తలుల వంశీయులని చెప్పుచున్నప్పుడు, ఆయన తన క్రైస్తవ సంఘమును మోసపు సంఘమని ఒక్కాణించినట్లే కాదా?

ఈ ప్రశ్న ప్రాముఖ్యతను హెచ్చుగ చెప్పనవసరము లేదు. ఈ వివరణలు నిజమయినచో, కేథలిక్కుల క్రైస్తవ్యము అపొస్తలుల యొక్క మొదటి

విశ్వాసముయివుండనట్లే. కేథలిక్కులుగాని వారి నుండి వైదొలగివచ్చిన ప్రొటస్టంటు క్రైస్తవులుగాని తొలుత పరిశుద్ధులకు యివ్వబడిన విశ్వాసమును కలిగియుండలేదని భావము.

ఈ వాదన పర్యవసానం ఉపేక్షింపరానిది మరియు తుడుచుకుపోవునది. కాబట్టి యీ చర్చలో ముందుకు సాగక ముందు, క్రైస్తవులు మరియు నజరేయులు ఒకే గుంపువారా లేక రెండు తెగలవారా? అపొస్తలుల తమ్మును క్రైస్తవులు లేక నజరేయులని పిలువబడినారా? అని తెలుసుకొనుట ఎంతో అవసరము.

ఎఫిఫనియస్ మరియు ఎం. సైమనులు సూచించిన దానిబట్టి అపొస్తలులు క్రైస్తవులు కారని, నజరేయులని తేటతెల్లమగుచున్నది. ఇంతటి విస్తృత పరిమాణముగల వివరణను అంగీకరించువలసి వచ్చినట్లయిన, నేరుగ లేఖనముల నుండి నిదర్శనమవసరమై యున్నది. అపొస్తలుల మొట్టమొదటి విశ్వాసము క్రైస్తవ్యమా లేక నజరేయుడనబడిన ఇశ్రాయేలా అనెడిది ఆత్మప్రేరితమైన నూతన నిబంధన ద్వార తెలుసుకొనగలమా?

# ఆయన ‘నజరేయుడని’ పిలువబడును
## (He Shall Be Called, 'A Nazarene')

క్రైస్తవుడు మరియు నజరేయుడను పదములు రెండు నూతన నిబంధనలో కనబడుచున్నందున, ఎక్కువ మంది ప్రజలు ఈ రెండింటిని ఒక్కటిగానే భావించుచున్నారు.

అయితే, ఎఫిఫినియస్ మరియు ఎం. సైమన్ ఈ రెండు తెగలు వేర్వేరని నమ్మినట్లు కనబడుచున్నది. అదేరీతిగ లేఖనములను క్షుణ్ణంగ పరిశీలించినచో అపొస్తలులు ఈ రెండు పదములు రెండు గ్రూపులని భావించినట్లు తేలగలదు.

నూతన ఒడంబడికయందెక్కడను మెస్సయా క్రైస్తవుడని పిలువబడుట కానరాదను విషయము అర్థభరితమైనది. అపొస్తలులు క్రైస్తవులని పిలువబడుట రెండు చోట్ల మాత్రమే యున్నది. ఒకటి, అపొస్తలుడైన పేతురు (కేఫా అనువాడు) సాధారణముగా విశ్వాసుల సముదాయమును చూపుటకు క్రిష్టియను అను పదమును వాడెను. ఈరీతిగ చేయుటకు కారణములు గలవు. ఈ రెండిటి పదముల భావము కొన్నిచోట్ల స్పష్టముగా ఎందుకు కనబడుటలేదో అర్థము గ్రహింపక ముందు, మొదటిగా క్రైస్తవుడు మరియు నజరేయుడను నామములకున్న భావము, ప్రభావములను మనము తెలుసుకొనవలసి యున్నది.

మెస్సయా యాశువ (హెబ్రిలో యేసు) నజరేయుడని పిలువబడునని లేఖనము తెలుపుచున్నది. ఎందుకనగా ఆయన నజరేతు (నట్సరేట్ హెబ్రిభాషలో) అను పట్టణములో పెరిగెను గనుక.

### 23. “ఆయన నజరేతను ఊరికి వచ్చి అక్కడ కాపుర

**ముండెను. ఆయన నజరేయుడనబడునని ప్రవక్తలు చెప్పిన మాట నెరవేరునట్లు ఈలాగు జరిగెను.” (హెబ్రిలో నట్సారి) మత్తయి 2:23.**

ఇంగ్లీషు ప్రచురణలోనున్న నూతన నిబంధనలో దీనికి ఉదాహరణమున్నదేమోయని లేఖనములు పఠించు విధ్యార్థులు చూచెదరు; కాని అది వారికి కానరాదు. ఎందువలననగా, దీని ఉదాహరణ హెబ్రీపదజాలపు కేళివలె యెషయ 11:1 వచనములోయున్న “నెట్సర్” మరియు “నట్సారి” పదములనేకభావమైయున్నది. కేవలం అచ్చుల మీద రెండర్థములు గల శబ్ధ ప్రయోగము.

**11. “యెష్షయి మొద్దునుండి చిగురు పుట్టును. దాని వేరుల నుండి అంకురము (నెట్సరు) ఎదిగి ఫలించును.” యెష్షయి 11:1**

అంతేగాక, అపొస్తలుల కార్యములు 24:5లో అపొస్తలుడైన పౌలు (హెబ్రిలో షాల్) క్రైస్తవుడు కాదని యాజకత్వము నిందించుచు,

**“ఈ మనుష్యుడు.... నజరేయుల మతబేధమునకు నాయుకుడై యున్నట్లు మేము కనుగొంటిమని” తెలిపిరి. అపొస్తలుల కార్యములు 24:5.**

ఇక్కడొక ప్రత్యేకత గమనించండి. షాల్ (పౌలు) మతభేదమునకు నాయకుడై యున్నాడని నిందించినప్పుడు, తాను క్రైస్తవుడనని ఆయన

పట్టుపట్టలేదు. తాను నజరేయుల వాడనిపించుటకు అంగీకరించెను. అనగా నజరేయుడైన ఇశ్రాయేలుగ తాను గుర్తింపుపొందెనని భావము.(నజరేయులైన ఇశ్రాయేలీయులలో విభాగములో ఒక సభ్యుడిగా)

క్రైస్తవులవలెగాక, షాల్ (పౌలు) తాను యెషువా (యేసు)ను నమ్మిన వాడైనను, ధర్మశాస్త్రమునందును, ప్రవక్తలనందును వ్రాయబడిన లేఖనములను నమ్మినట్లు తెలిపెను. ఈ గ్రంథములో పేర్కొనినట్లు, ఆయన మోషే ధర్మశాస్త్రమును పాటించినవాడు.

> **“ధర్మశాస్త్రమందును ప్రవక్తల గ్రంథము యందును వ్రాయబడియున్న వన్నియు నమ్మి.... వారు మతభేదమని పేరుపెట్టు ఈ మార్గము చొప్పున నా పితరుల దేవునిని సేవించుచున్నాను....” అ.కార్యములు 24:14.**

షాల్ (పౌలు) తన సేవ ముగింపు సమయంలో ఆయన రోమాలోని సినగోగులో వున్నప్పుడు నజరేయుల గూర్చియు ఆయన దేనికి చెందినవాడనియు యూదులు ఆయనను ప్రశ్నించారు.

> **“ఈ మతభేదమును గూర్చి అంతట ఆక్షేపణ చేయుచున్నారు. ఇంతమట్టుకు మాకు తెలియుననిరి.” అ.కా. 28.22.**

మెస్సయా యేషువా యూదుల ప్రజను తిరస్కరించి, మరియు ధర్మశాస్త్రమును సిలువకు కొట్టివేయుటకు వచ్చినట్లుగ క్రైస్తవాభిప్రాయము. అయితే, మనము కనుగొన్న ప్రకారము లేఖనములను బట్టి ఆ వాదన సరియైనది కాదని

తెలియునగును.

యూదులను తప్పించి, నూతన క్రైస్తవ తెగకు తాను చెందినట్లు అపొస్తలుడైన పౌలు భావించినట్లుగా వాక్యము చూపుట లేదు. కేవలం తానొక ఇశ్రాయేలీయుడని, యెషువా (యేసు) ప్రవచనములో చూపబడిన మెస్సయా అని పౌలు భావించెను. నమ్మిన ఇశ్రాయేలీయుల రాజ్యమునకు చెందినట్లు పౌలు తలంచినట్లు లేఖనము సూచించుచున్నది. ఆ రీతిగ నజరేయులు ఇశ్రాయేలీయులలో ఒక భాగమే గాని, దానికి బదులుగ అవతరించినట్లు వారు గ్రహించలేదు.

ద్వితియోపదేశ కాండము 18:18లో చెప్పబడిన రీతిగా "నీవంటి ప్రవక్తను వారి కొరకు పుట్టించెదను. అతని మాట వినని వాడు శిక్షింపబడును."

**"వారి సహోదరులలో నుండి నీవంటి ప్రవక్తను వారి కొరకు పుట్టించెదను, అతని నోట నా మాటల నుంచెదను, నేను అతని కాజ్ఞాపించునది యావత్తును అతడు వారితో చెప్పును."**

**"అతడు నా నామమున చెప్పు నా మాటలను వినని వానిని దాని గూర్చి విచారణ చేసెదను." ద్వితి 18:18-19.**

స్తెఫను సయితము అపొస్తలుల కార్యములు ఏడవ అధ్యాయములో నున్న ప్రవచనము గూర్చి ఉదాహరించినాడు. ఆ రీతిగ ఎవ్వరైతే యెషువా మరణమును వారి పాప క్షమాపణ నిమిత్తము కొరకని నమ్మరో వారు నశించెదరని భావము. అయితే ఆ రీతిగ నమ్మని వానిని శిక్షించెడి. అర్హత ఎవ్వరిదో అనెడి

అంశముపై నజరేయులు క్రైస్తవులతో బేదాభిప్రాయముగలిగి యున్నట్లు చరిత్ర తెలుపుచున్నది.

చరిత్ర ప్రకారము క్రైస్తవులపై యూదులపై అనేకమయిన ఘోర కృత్యాలు జరిపినట్లు తెలియుగాని, నజరేయులు మాత్రము ఇశ్రాయేలీయులు ఏ తెగ మిదను అత్యాచారములు జరిపినట్లు చరిత్ర చెప్పుట లేదు. లేఖనము మరియు చరిత్రలో వ్రాయబడిన ప్రకారము యూదులే నజరేయులనై కఠినముగ ప్రవర్తించినట్లు బోధపడుచున్నది. ఆ మీదట 'యూదయాచారములు' పాటించిన వారు అనగా నజరేయులపై సయితము క్రైస్తవులు హింసించి పగ తీర్చుకున్నట్లు చూడగలము.

నజరేయులు క్రైస్తవులనెట్లు హింసించిరి? క్రీస్తు శకం 336 సంవత్సరములో రోమన్ సంఘం యూదయాచారములు పాటించిన వారికి మరణ దండను శాసించిరి. ఇందుకు కారణమేమనగా ఎవ్వరైనను ఈ ఆచారములు పాటించువారు భిన్నమతావలంబకులని రోమన్ సంఘం భావించినది. అపొస్తలులు (మెస్సయ సయితము) ఈ ఆచారములు పాటించిననూ రోమన్ సంఘపు దృష్టిలో మార్పు కలుగలేదు.

**''క్రైస్తవులు సబ్బాతు దినమున విశ్రమించుటలో "యూదులుగా" మార్చబడకూడదు. క్రైస్తవులై వుండి కూడ ఆ విశ్రాంతి దినమున పనిచేసి, ప్రభవు దిన మందు అనగా, ''ఆదివారమునాడు వారు ప్రభువును ఆరాధించవలెను."**

**"అంతేగాక, ఎవ్వరైన నజరేయుడు యూదయాచారమును పాటించుచున్నచో, అట్టి వానిని క్రీస్తునందుండి వేరు చేయవలెను. (అట్టివారు క్రీస్తుకు విరోధులని వేరే**

భాషాంతరములో గలదు).

(ది చర్చి ఆఫ్ ఇంపీరియల్ రోమ్; కౌన్సిల్ ఆఫ్ లవదీసియా అండర్ ది ఎంపరర్ కాన్స్టంటీన్; కేనన్ 29, 336 క్రీస్తు శకము).

# సిలువకు కొట్టివేయబడని ధర్మశాస్త్రము

## (The Law Not Nailed to the Cross?)

అపొస్తలుల కార్యములు పదకొండవ అధ్యాయము వరకు "క్రిష్టియను" అను పదము వాడబడలేదు. అయినను మార్కు 9:38లో మొదటి క్రైస్తవుడు కనబడగలడు.

**38. "అంతట యోహాను – బోధకుడా, ఒకడు నీ పేరట దయ్యములను వెళ్ళగొట్టుట చూచితిమి, వాడు మనలను వెంబడించువాడు కాడు గనుక వానిని ఆటంకపరచితిమని చెప్పెను.**
**39. "అంతట యేసు – వానిని ఆటంకపరచకుడి; నా పేరట అద్భుతము చేసి నన్ను చులకనగా నిందింపగల వెడవ్వడును లేడు."**
**40. "మనకు విరోధికాని వాడు, మన పక్షముగా నున్నవాడే." (మార్కు 9:38–40).**

ఈ మనుష్యుడెందుకు క్రైస్తవుడయివుండవచ్చును?

మెస్సయా ధర్మశాస్త్రమును "సిలువకు కొట్టివేయుటకు వచ్చెనని" క్రైస్తవులు నమ్మిరి. ఆ హేతువుచేత యెషువా (యేసు)ను వెంబడించుటకు ధర్మశాస్త్రమును పాటించుట ఆవశ్యకమని వారు తలంచలేదు. ఎందువలననగా, క్రైస్తవ సిద్ధాంతము ప్రకారము మెస్సయాను వెంబడించగోరిన యెడల ఆయన నామము నుచ్చరించుటయే.

మార్కు 9:38లో ఈ సిద్ధాంతము నిజము కాదని తేలుచున్నది. ఆయన నామము నుచ్చరించుటలో యెషువాను వెంబడించినట్లయినచో, ఒకడు నీ పేరట దయ్యములను వెళ్ళగొట్టుట చూచితిమి, వాడు మనలను వెంబడించువాడుకాదని ఎందుకు యోహాను పలికెను? యెషువ (యేసు) నామమున దెయ్యమును పారదోలుట ఆయన నామము నుచ్చరించుటయేగదా! అయినను, "వాడు మనలను వెంబడించు వాడు కాడని యోహాను చెప్పెను."

గ్రంథము లోని ఈ ఒక్క భాగమునకున్న గూడార్థమును గ్రహించవలెనన్న, పశ్చిమ దేశపు అన్య సంఘము, "నమ్మకము" అను పదమునెట్లు నిర్వచించినదో మనము గ్రహించవలసి యున్నది. (అంతేగాక దీనికి నజరేయులిచ్చిన నిర్వచనమును కూడ చూడవలసియున్నది).

పశ్చిమ దేశపు సంఘ బోధల ప్రకారము నిత్యజీవము పొందుటకు యెషువాను నమ్మితే చాలునందురు. నజరేయులీ వాదమునకంగీకరింతురు. మరియు "నమ్మకము" అనే దానికి ఎంతో కఠినమైన లక్షణము (గురుతు)లున్నట్లు వారు గుర్తించిరి, అంతేకాక క్రైస్తవుల సూత్రములు కన్న వారివే చాలా కఠినమైనవని నజరేయుల భావము.

ఇదంతా ఎందువలన వచ్చినది?

హెల్లేనీయుల (గ్రీకుల) తత్వశాస్త్రము నమ్మకమును మరియు భావమును ఒక్కటిగానే యెంచెను. ఒకవేళ, ఒక మనిషి నొక విషయమును "యోచించి"నది నిజమయినదైనచో, అట్టిది నిజమైనదేయని వారి "నమ్మకము." అనగా, ఒకడు యెషువా (యేసు) మెస్సయాయని 'అభిప్రాయ' పడినచో, అతడు (లేక ఆమె), నిజముగ ఆయనే మెస్సయా యని నమ్ముదురు. ఈ హెల్లేనీయుల తత్వశాస్త్ర ప్రకారము యెషువ మెస్సయా యని యోచించిటయే చాలు. దానిని బట్టి వారికి రక్షణ కలుగునని నమ్మేవారు.

గమనించండి, ఈ తత్వశాస్త్రపు పర్యవశానము బాహ్యాచారములకు

విధేయులుగ నుండనవసరము లేదని తెలుపుచున్నది.  యెషూవ మెస్సయ్యా యని భావించుయే చాలు. వేరొక కట్టడలను అనుసరించవలసిన అవసరత లేదు. ఒకడు ఏ రోజయిన ఆరాధించవచ్చును తన కిష్టమయిన దేనినైనను చేయవచ్చును. యెషూవ మెస్సయ్యా అని అభిప్రాయము కలిగివుంటే అదే వానికి స్వతంత్రత.

భావయుక్తమైన మాదిరిని నజరేయులు తిరస్కరించిరి. ఎందువలననగా, హెబ్రీయులాచరముల ప్రకారము, మంచి క్రియ నమ్మకమునకు రుజువు. కారణము హెబ్రీయుల నమ్మిక ప్రకారము దేవుడు (హెబ్రీలో ఏలోహీం) ప్రతి మానవుని, సత్కార్యములు చేయమని కోరుచున్నాడు (ఏలోహీం ధర్మశాస్త్రములో ఇది వ్రాయబడివుంది). అందువలన, ఒకని నమ్మకములు ఎలోహీం ఆజ్ఞలకు విధేయులుగ చేయనిచో, అతని నమ్మకాలు సరైనవి కావని అర్థము (దానిని బట్టి అతడు సరైన నమ్మకము లేనివాడని భావము).

ఒకడెంతటి సద్భావములు కలిగియున్నను, యెషూవ మెస్సయ్యా యని తలంచుటలోనే అతనికి రక్షణ కలుగదు అని హెబ్రీయుల యొక్క మాదిరి తెలుపుతోంది. ఆయన ఆజ్ఞలకు విధేయులై దానిని దినజీవితములో రుజువుచేయుటయేు నిజమైన విశ్వాసము. ఆయన ఆజ్ఞలు అతి ప్రాముఖ్యమయినవి. మానవుల బాహ్య క్రియలు సక్రమమయినవో కాదో తెలుపునది ఆ ఆజ్ఞలే. మానవుని హృదయము అన్నిటికంటే మోసకరమైనది. అది ఘరమైన వ్యాధి కలది.

## 9. "హృదయము అన్నిటి కంటే మోసకరమైనది. అది ఘోరమైన వ్యాధికలది. దాని గ్రహింపగలవాడెవడు?"

ఈ నజరేయుల ప్రమాణమును బట్టి ఒకని క్రియలు ఏవి సరళమైనవో,

ఏవి వక్రమయినవో తెలుసుకొనగలరని నమ్మలేము. ఎందువలననగా వారి స్వార్థాపేక్షలు వారిని తప్పు త్రోవను పట్టించును. అందును బట్టి ఆయన ఆజ్ఞలకు విధేయతయే వారి నిజ విశ్వాసమునకు నిజమైన రుజువు. అట్టి రుజువు లేనిదే వారిలో శుద్ధమయిన విశ్వాసమున్నట్టు కాదు.

ఈ రీతి చింతన అనేకమంది క్రైస్తవులను గలిబిలి చేయుచున్నది. ఏలోహీం (దేవుని) ఆజ్ఞలను గైకొనునట్లు చేయు ఆశ శాస్త్రోక్తమైనది (లీగలిజం) సంఘము బోధించుచున్నది. అట్టి బోధను త్రోసివేయవలెను.

యెషూవ ధర్మశాస్త్రమును సిలువకు కొట్టివేయుటకు వచ్చెననియు, ప్రేమయున్నంత కాలము ఆజ్ఞలకు విధేయులు కారాదనియు మరియు మెస్సయ్యా యందు పూర్తి స్వాతంత్రమున్నదని సంఘము బోధించు చున్నది.

**13."సహోదరులారా, మీరు స్వతంత్రులుగా ఉండుటకు పిలువబడితిరి. అయితే ఒకమాట, ఆ స్వాతంత్ర్యమును శారీర క్రియలకు హేతువు చేసికొనక, ప్రేమ కలిగిన వారై యొకని నొకడు దాసులై యుండుడి."**
**14. ధర్మశాస్త్రమంతయు - "నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమించుము - అను ఒక్కమాటలో సంపూర్ణమైయున్నది." (గలతీయులకు 5:13-14).**

ధర్మశాస్త్రము కొట్టివేయబడినదని చెప్పునది సిద్ధాంతమేనా? దీనిలో కొన్ని చిక్కులగుపడుచున్నవి. ఉదాహరణకు, యెషూవ తన మొట్టమొదటి ప్రసంగములోనే ధర్మశాస్త్రమునైనను, ప్రవక్తల వచనములనైనను కొట్టివేయ వచ్చితినని తలంచరాదని తన శిష్యులకు తెలియపర్చెను.

**17. “ధర్మశాస్త్రమునైనను, ప్రవక్తల వచనములనైనను కొట్టివేయవచ్చితినని తలంచవద్దు; నెరవేర్చుటకే గాని కొట్టివేయుటకు నేను రాలేదు.”**

**18. “ఆకాశమును భూమియు గతించిపోతేనే గాని ధర్మశాస్త్రమంతయు నెరవేరువరకు దాని నుండి యొక పొల్లయినను ఒక సున్నయైనను తప్పిపోదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను.”**

**19. “కాబట్టి యీ యాజ్ఞలలో మిగుల అల్పమైన యొక దానినైనను మీరి, మనుష్యులకు అలాగు బోధించు వాడెవడో వాడు పరలోక రాజ్యములో మిగుల అల్పుడనబడును; అయితే వాటిని గైకొని బోధించు వాడెవడో వాడు పరలోక రాజ్యములో గొప్పవాడనబడును.”**

**(మత్తయి 5:17-19).**

ధర్మశాస్త్రమును కొట్టివేయుటకు యెషూవ పంపబడినాడని చెప్పు క్రైస్తవ సిద్ధాంతము మానవులను తబ్బిబ్బు పరచుచున్నది. ఇది ఆయన స్వయంగా పలికిన మాటకు విరుద్ధముగ యున్నది. అంతేగాక, ధర్మశాస్త్రమునైనను, ప్రవక్తల వచనములనైనను, కొట్టివేయబడునని లేఖనములో ప్రవచింపబడలేదు. ఇట్టిదానికి భిన్నముగ అనేక ప్రవచనములు కలవు. (ఉదా: మలాకి 3:6, యిర్మియా 31:36, మత్తయి 5:17-19 మొదలగునవి).

పరిహాసముగ చెప్పిన, యెషూవ మాటలు ఎత్తి చూపినప్పుడు అనేకమంది క్రైస్తవులు, ఆయన మాటలను తేలికగా త్రోసిపుచ్చుటకు గాను, షాల్ (పౌలు) పత్రికలను తిరుగవేయుదురు. మనుష్య కుమారుని మాటలుండగ,

ఎందుకు మానవ మాత్రుల మాటలకు వెదకుచున్నారని అడిగినప్పుడు వారికి జవాబు దొరకదు.అయినను యెషూవా పలుకులకన్న షాల్ (పౌలు) మాటలే హెచ్చైనవందురు.

అపొస్తలుడైన పేతురు (కెఫా అనబడువాడు) షాల్ (పౌలు) వ్రాతలు గ్రహించుట కష్టసాధ్యమని హెచ్చరించినాడు. వారికున్న ధర్మశాస్త్ర శూన్యమయిన కార్యక్రమమును బలపర్చుటకుగాను షాల్ (పౌలు) వ్రాతలను పయోగించువారున్నారని పేతురు తెలిపెను:

**15. "మరియు మన ప్రభువు యొక్క దీర్ఘ శాంతము రక్షణార్థమైనదని యెంచుకొనుడి. ఆలాగు మన ప్రియ సహోదరుడైన పౌలు కూడ తనకు అనుగ్రహింపబడిన జ్ఞానము చొప్పున మీకు వ్రాసియున్నాడు."**
**16. వీటిని గూర్చి తన పత్రికలన్నిటిలోను బోధించుచున్నాడు; అయితే వాటిలో కొన్ని సంగతులు గ్రహించుటకు కష్టమైనవి. వీటిని విద్యావిహీనులును అస్థిరులైన వారును, తక్కిన లేఖనములను అపార్థము చేసినట్లు, తమ స్వకీయ నాశనమునకు అపార్థము చేయుదురు.**
**17. ప్రియులారా, మీరు ఈ సంగతులు ముందుగా తెలిసికొని యున్నారు. గనుక మీరు నీతివిరోధుల తప్పు బోధ వలన తొలగింపబడి మీకు కలిగిన స్థిరమనస్సును విడిచి పడిపోకుండ కాచుకొని యుండుడి."**
**(2 పేతురు 3:15-17).**

అపొస్తలుడైన షాల్ (పౌలు) ధర్మశాస్త్రము కొట్టివేయబడినదని చెప్పిన మాటలను నమ్మి, క్రీస్తు శకము మొదటి శతాబ్దములో యెషువాను నమ్మినదెవరు?

క్రిస్తు శకము మొదటి శతాబ్దములో యెషువాను నమ్మిన ప్రజలు, అపొస్తలుడైన షాల్ (పౌలు) ధర్మశాస్త్రము కొట్టివేయబడినదని చెప్పిన మాటలను కూడా నమ్మిన ప్రజలు ఎవరు? అపొస్తలుడైన పౌలు ధర్మశాస్త్రము నిరర్థకమైని చెప్పినట్లుగ బోధించుచు, యెషూవా (యేసు) నందు నమ్మికయున్నట్టు చెప్పుకొను ప్రజలు నేటికినీ యున్నారా?

అవును. వున్నారు. అది గ్రహించవలెనన్న ధర్మశాస్త్రము యొక్క ముఖ్యోద్దేశము, దాని పాత్రను గూర్చి నేర్చుకొనవలసి యున్నది.

# తోర: ఒక వివాహ సంబంధమైన ఒడంబడిక

## (The Torah: A Marital Contract)

యెషువాను నమ్మిన యూదులు నజరేయులనబడిరి. వారు బాల్యం నుండి యూదాచారములందు గట్టి తర్ఫీతునొందిరని భావము.

యెహోవ (యూవే; లేక యహూవా) ఇశ్రాయేలీయులన జనమును ఐగుప్తు బానిసత్వము నుండి విడిపించి, వారిని సీనాయి పర్వత ప్రాంతమునకు నడిపించి, అచ్చట ఆత్మీయ వివాహబంధమునకు పోలిన మత సూత్రమును గ్రమించుట యూదమతమునకు ప్రముఖ ప్రధానాంశమైయున్నది. ఈ ఆత్మీయ వివాహ సంబంధమైన ఒడంబడిక **మోషే ధర్మశాస్త్రమ**నబడినది లేక హెబ్రీ భాషలో **తోర** అని పిలువబడుచున్నది.

నిజముగ చూస్తే, "తోర" అను పదమునకు ధర్మశాస్త్రమని నిర్వచనము కాదు. అయితే, విశ్వమేలు మహారాజు పలుకులకున్న విలువను బట్టి అది ధర్మశాస్త్రముగ పిలువబడెను. అయినప్పటికిని, "తోర" అను పదము "ఉపదేశము"గ అనువదింపబడుచు, యీ సందర్భములో "పెండ్లి కుమార్తెకు ఇచ్చిన ఉపదేశములుగా" యున్నట్లు భావము.

యెహోవాకు (లేక యావేకు) సరియుగు పెండ్లికూతురుగ ఉండాలని కోరు ప్రతివ్యక్తికి తోర లిఖిత పూర్వకంగా యివ్వబడిన ఉపదేశము. అది వారిని "పవిత్ర" పరుచును.

అంతేగాక, అదినొక పెండ్లి వాగ్ధాత్తముగ నున్నది:

**అందుకు ప్రజలందరు – "యెహోవా చెప్పిన దంతయు చేసెదమని" యేకముగా ఉత్తరమిచ్చిరి.**

**(నిర్గతముకాండము 19:8).**

ఇశ్రాయేలీయులు, “నేను చేసెదను” అను మాటలు సీనాయి పర్వత పదమున పలికినట్టి జ్ఞానముండగ, మనమొక ప్రాముఖ్యమైన ప్రశ్నను అడుగుకొనవలసియున్నది; యెహోవాకు ఆయన ప్రజలకు మధ్య “తోర” ఒక పెండ్లి సంబంధమైన ఒప్పందమయినప్పుడు యిది కొట్టివేయబడవలెనని క్రైస్తవులు ఎందుకు చూచుచున్నారు?

అవును, ఎందువలన? ఇశ్రాయేలీయులకు వారి క్షేమార్థమై యెహోవా (యావే) తోర ను ఇచ్చినట్లుగ మోషే తెలుపుచున్నాడు:

**12. “కాబట్టి ఇశ్రాయులూ, నీ దేవుడైన యెహోవాకు భయపడి, ఆయన మార్గములన్నిటిలో నడుచుచు, ఆయనను ప్రేమించి, నీ దేవుడైన యెహోవాను నీ పూర్ణ మనస్సుతోను, నీ పూర్ణాత్మతోను సేవించి, నీ ములు కొరకు నేడు నేను నీకాజ్ఞాపించు యెహోవా ఆజ్ఞలను కట్టడలను అనుసరించి నడుచుకొందుననుమాట కాక, నీ దేవుడైన యెంవాోవ నిన్ను మరి ఏమి అడుగుచున్నాడని.”**
**(దేవరిమ్ (ద్వితీయోపదేశకాండము) 10:12-13).**

పెండ్లికుమారుడు తనకతి ప్రియమైన పెండ్లి కుమార్తెకు స్వతంత్రత కలుగజేయుటకు వచ్చెననెడి తలంపు ఏమంత సబబుగ కనిపించుటలేదు. అయితే క్రైస్తవ్యము యీ వాగ్ధానము మీద ఆధారపడియున్నది.

ఎట్లయినను, ప్రపంచాధిపతి తనకు ప్రధానము చేయబడిన ప్రియురాలు

నుండి కోరిన కోరికలుగ "తోర" యివ్వబడినట్లు గ్రహించినచో, 1 యోహాను 2:3–5లో (యోహాను అలెప్పి) అన్న మాటలు అనగా పెండ్లికుమారుని తోర పటించనియెడల, పెండ్లికుమారుని ఎరిగి యున్నాననుట నిజముకాదు;

**3. "మరియు మనమాయన ఆజ్ఞలనుగైకొనిన యెడల, దీనివలననే ఆయనను ఎరిగియున్నామని తెలిసికొందుము."**
**4. "ఆయనను ఎరిగియున్నామని చెప్పుకొనుచు, ఆయన ఆజ్ఞలను గైకొననివాడు అబద్ధికుడు; వానిలో సత్యము లేదు."**
**5. "ఆయన వాక్యము ఎవడు గైకొనునో, వానిలో దేవుని ప్రేమ నిజముగా పరిపూర్ణమాయెను.....మనమాయన యందున్నామని, దీని వలన తెలిసికొనుచున్నాము."**
**(1 యోహాను 2:3–5).**

యోహాను అలెప్పి పలికినట్లు:

**"పాపము చేయు ప్రతివాడును ఆయన ఆజ్ఞను అతిక్రమించును; ఆజ్ఞాతిక్రమమే పాపము."**

పాపము విధి విరుద్ధమైనదని నజరేయులు తలంచినప్పుడు, విధివిరుద్ధము కూడా పాపమే. అందువలన, ఎవ్వడైనను తాను చేసిన ఆత్మీయ వివాహపు నిబంధనను నిర్లక్ష్యము చేసినచో, అతడు పాపము చేసిన వాడగును.

యావేకు పెండ్లి కూతురుగ మానవులు సృష్టించబడినారు. ఈ రాజు

వివాహపు నిబంధనను నొల్లనిచో, పెండ్లికుమారుని నిజముగా ప్రేమించజాలము.

ఎఫిఫనియాస్ మరియు ఎం.సైమన్ అపొస్తలులు ధర్మశాస్త్రమును పాటించినట్లు అంగీకరించిరి. అయితే యీ సత్యమును క్రైస్తత్వము సహజముగ అంగీకరించరు. అంతేకాదు, యోహాను వ్రాసిన పత్రికలను ఆదిచట్టములో యిమిడ్చుకు సంఘము నిరాకరించినట్లు వ్రాయబడియున్నది. రోమన్ క్యాథొలిక్కు సిద్ధాంతములకివి భిన్నముగ యుండి తోరకు అనుకూలముగ యున్నవి.

ఈ రోజుల్లో కూడా అనుకమంది క్రైస్తవులు యోహాను 3:16 వచనమును ఆధారము చేసికొని ధర్మశాస్త్రమునకు భిన్నముగ నడుచుచున్నారు:

**16. "దేవుడు (ఏలోహీం) లోకమును ఎంతో ప్రేమించెను, కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగ పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతి వాడును నశించక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను."**
**(యోహాను 3:16)**

ఒకడు నిత్యజీవము పొందుటకు యెషువా యందు నమ్మిక కలిగి యుండుటయే చాలునని క్రైస్తవ మతము బోధించుచున్నది. బహుశ యిది ఆయన నామమును పిలుచుట కొరకేమో. ఇది నిజముగానే కనబడును. అయితే ఇరువది వచనముల పిదప, తోరకు విధేయులయితేనే తప్ప భావము – నమ్మిక యుండుట చాలదని బాప్తిస్మమిచ్చు యోహాను చెప్పుచున్నాడు.

**36. "కుమారుని యందు విశ్వాస ముంచు వాడే నిత్యజీవముగలవాడు, కుమారునికి విధేయుడు**

**కానివాడు జీవము చూడడుగాని దేవుని ఉగ్రత వాని మీద నిలిచియుండును.”**
**(యోహాను 3:36)**

ఈ వ్రాత అనేక మంది క్రైస్తవులను గలిబిలి చేయుచున్నది. ధర్మశాస్త్రము నిరర్థకము చేయబడినచో, దీనికి విధేయులు కండని బాప్తిస్మమిచ్చు యోహాను పలుకుచున్నాడా?

ఆయన నిజముగా తెలుపునదేమనగా, కుమారుని యందు నమ్మిక కలిగియున్నయెడల నిత్యజీవము పొందగలము. కుమారుని ఉపదేశములకు విధేయులు కానివారు నిత్యజీవమును పొందరు. ఆయన కోరినవి పాటించని పెండ్లి కుమార్తెను అంగీకరించుటకు పెండ్లికుమారుడు నిరాకరించును. అనేకమంది క్రైస్తవులు వారికిష్టమైన విధులకు భిన్నముగ స్నానికుడైన యోహాను మాటలున్నవని భావింతురు.

కింగ్ జేమ్సు అనువాధికులు సయితము స్నానికుడైన యోహాను మాటలు అంగీకరింపక, యోహాను 3:16ను యీ క్రింది రీతిగ అనువధించిరి:

**36. “కుమారుని యందు విశ్వాసముంచువాడే నిత్యజీవముగలవాడు, కుమారునికి విధేయుడు కానివాడు జీవము చూడడు గాని దేవుని ఉగ్రత వాని మీద నిలిచియుండును.”**
**(యోహాను 3:36, కె.జె.వి)**

కేఫా (పేతురు) తన రెండవ పత్రికలో ధర్మశాస్త్రమునకు విరోధముగ పలుకు మాటలు గూర్చి యిచ్చిన హెచ్చరికలు చూడగలము. కింగ్ జేమ్సు

అనువాధమున్న బైబిలు చెప్పినట్లు మనము యెషువా యందు విశ్వాసముంచని వారు నిత్యజీవము పొందరు. ఇది సబబుగానే ఉన్నది. అయితే దానివల్ల ఒకే చిక్కు. ఇది గ్రీకు వ్రాతలకు భిన్నముగ నున్నది.

ఈ గ్రంథములోనొక భాగమును గ్రీకు భాషలో చూచినట్లయితే, యిక్కడ రెండు పదములు గ్రీకులో యున్నవి. ఈ రెండింటిని ఇంగ్లీషులో "నమ్మిక"యని అనువధించిరి. అయితే, యిందులో ఒక్కటి మాత్రమే సరైనది.

## 36. "'కుమారునియందు (స్ట్రాంగుది జి.నెం. 4100) నిత్యజీవము గలవాడు. కుమారునికి (స్ట్రాంగుది జి.నె. 544) కాని వాడు నిత్యజీవము చూడడుగాని దేవుని ఉగ్రత వాని మీద నిలిచి యుండును. (యోహాను 3:36).

స్ట్రాంగుది జి.నె. 4100 "పిస్టియూన్" అనుపదముకు ఒక విషయము నిజమని తలంచుటని భావము (లేక ఒకటి నిజమైనదని నమ్ముటయే. ఇది బుద్ధికి సంబంధించినది మాత్రమే).

భిన్నముగా, స్ట్రాంగ్‌ది జి.నెం. 544 "అపీత్‌హూన్" అనునది అపనమ్మకమును సూచించును.ఇది అవిధేయత మాదిరిది.

ఈ రెండు భావములను సరియైన రీతిలో యుంచినప్పుడు, ఎవడైనను యెషూవ మెస్సయ్యా యని **తలనించినట్లయిన** అతనికి నిత్యజీవము కలుగునని బాప్తిస్మమిచ్చు యోహాను చెప్పినట్లగుపడును. అయితే వారి భావ నమ్మికలు ఆత్మీయ వివాహ ఒడంబడికకు విధేయులుగ నడపనిచో అట్టివారు ఆయన పెండ్లికుమార్తె గుంపులోకి తీసుకొనబడరు. అందువలన వారికి జీవము కలుగదు.

మరొక మాటలో చెప్పాలంటే, నిత్య జీవము గోరినవాడు, పెండ్లికుమార్తె

వివాహపు ఒడంబడికకు విధేయుడై యుండవలెను.

ఈ మాటలు చాలా స్పష్టము. అయితే తోరను పాటించుట చాలా కష్టతరమని క్రైస్తత్వము బోధించుచున్నది. అదియుగాక, అజ్ఞాను సారంగ నడుచుకొనుడని విశ్వాసులను అడుగుట దుస్సాధ్యమైనదని, అది వారిపై పెద్ద భారమును పెట్టినట్లని తెలుపుట. ఇది అపొస్తలుడైన యోహాను చెప్పిన దానికి విరుద్ధము.

**2. "మనము దేవుని ప్రేమించుచు ఆయన ఆజ్ఞలను నెరవేర్చిన వారమైతిమా దేవుని (ఏలోహిం) పిల్లలను ప్రేమించుచున్నామని దాని వలననే యెరుగుదుము.**
**3. "మనమాయన ఆజ్ఞలను గైకొనుటయే దేవుని ప్రేమించుట; ఆయన ఆజ్ఞలు భారమైనవి కావు."**
**(1 యోహాను 5:2-3).**

నజరేయులు ఆయన ఆజ్ఞలను గైకొనుట భారమైనవి కావని తలంచిరి. కారణము, వారు ఆయనను ప్రియమైన భర్తగా ప్రేమించిరి. ఆయనను సంతృప్తి పర్చుటకు దేనినైనను చేయుటకు వారు వెనడాకలేదు.

అయితే, క్రైస్తవులు తాము తమ ప్రియమైన భర్తను ప్రేమిస్తున్నామని చెబుతుంటారు, కాని ఆయన వారిని ఆ ఆజ్ఞల నుండి బంధవిముక్తులుగ చేసిరని తలంచి అందును బట్టి సంతోషిస్తుంటారు.

ఒక ప్రశ్న వేయవచ్చు! "ఈ రెండి తత్వాలలో ఏది ప్రేమ ప్రేరితమైనది?"

ప్రశ్నను తలంచినప్పుడు, నజరేయుడగు అపొస్తలుడైన షాల్ (పౌలు) ధర్మశాస్త్రమందును ప్రవక్తల గ్రంథముల యందును వ్రాయబడియున్నవన్నియు నమ్మినట్లు తెలుపుచున్నాడు:

**“ధర్మశాస్త్ర మందును ప్రవక్తల గ్రంథముల యందును వ్రాయబడి యున్నవన్నియు నమ్మి.....వారు మత భేదమని పేరుపెట్టు ఈ మార్గము చొప్పున నా పితరుల దేవునిని సేవించుచున్నానని తమరి యెదుట ఒప్పుకొనుచున్నాను.**

**(అ.కార్యములు 24:14).**

ఏ క్రైస్తవునినైనను చూచి ఈ రీతిగ చెప్పనగునా?

అయితే ఈ క్రింది చూపబడిన రీతిగ, నజరేయుడగు అపొస్తలుడైన షాల్ (పౌలు) తాను ధర్మశాస్త్రములో తెలుపబడిన రీతిగ ఏ చిన్ని విధికైనను విధేయుడనగునని చూపుటకు ఎంత రుసుమునైనను చెల్లించుటకు సంసిద్ధుడనని తెలిపెను.

# ప్రేమ ధర్మశాస్త్రమును కొట్టివేసెనా?

## (Does Love Do Away With the Law?)

తొరా ప్రేమాధారమైనదని తెలుపుటకు యషువా మత్తయి సువార్త 22:37లో ఈ రెండు వచనములు వాడెను.

**37. "అందుకాయన – నీ పూర్ణ హృదయముతోను, నీ పూర్ణాత్మతోను, నీ పూర్ణ మనస్సుతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెనునునదియే."**
**38. "ఇది ముఖ్యమయినదియు మొదటిదియునైన ఆజ్ఞ."**
**39. "నిన్నువలె నీ పొరుగువాని ప్రేమింపవలెనను రెండవ ఆజ్ఞయు దాని వంటిదే." (లేవీ 19:18).**
**40. ఈ రెండు ఆజ్ఞలు ధర్మశాస్త్రమంతటికిని ప్రవక్తలకును ఆధారమై యున్నదని అతనితో చెప్పెను." (మత్తయి 22:37–40).**

ఈ రెండు వాక్యములను చూపుచు, ప్రేమ తోరకు మూలాధారమని యెషువా తెలుపుచున్నాడు. ప్రేమలేనిదే ఆజ్ఞలన్నియు నిరర్థకమని ఆయన భావము.

అయితే క్రైస్తవ్యము మాత్రము యషువా తెలిపిన దానిని మరొక మెట్టుకు తీసుకువెళ్ళుచున్నది. ప్రేమపై నిబంధన ఆధారపడియున్నందున, ఆజ్ఞలను ప్రేమ నిరర్థకము చేసినదని క్రైస్తత్వము తెలుపుచున్నది. అయితే అది జ్ఞానయుక్తముగ యున్నదా? తనపై ఆధారపడియున్న దానిని ప్రేమ నాశనము చేయునా?ఒక కట్టడపు పునాది దానిపై వున్న గోడలను పడగొట్టునా?

ఈ వాదనలో యున్న గూడార్థమును గ్రహించినచో నేటి క్రైస్తత్వపు యాత్మకున్న భ్రష్టత్వమును చూడగలము.

ప్రేమ నేటికిని తోరాకు పునాదియై యున్నదని చెప్పుటకు యెషువా తోరాను ఎత్తిచూపెను. మోషే కాలమున సయితము తోరాకు ప్రేమయే పునాది అని తెలియగును.

అయినను ప్రేమ ఎల్లప్పుడు తోరాకు పునాదిగ యుండినందునను, ప్రేమ తోరను నిరర్థకము చేసినదని క్రైస్తవ మతము భోదించుచున్నచో, (యెషువా మరణము తర్వాత), తోర ఎల్లప్పుడు పనికి రానిదని దానిని ఆచరించుట సమయం వృధాచేసుకోవటమేనని అర్థమగుచున్నది.

తోరను గైకొనుట మానవునికి బహు భారమైనదని క్రైస్తత్వము తెలుపుచున్నది. ఇది మోషే చెప్పిన దానికి భిన్నముగా యున్నది:

**11. "నేడు నేను నీకాజ్ఞాపించు ఈ ధర్మశాస్త్రమును గ్రహించుట నీకు కఠినమైనది కాదు, దూరమైనది కాదు;**

**12. "మనము దానిని విని గైకొనునట్లు, ఎవడు ఆకాశమునకు ఎక్కిపోయి మన యొద్దకు దాని తెచ్చును? అని నీవనుకొనుటకు అది ఆకాశమందు ఉండునది కాదు."**

**13. "మనము దాని విని గైకొనునట్లు, ఎవడు సముద్రము దాటి మన యొద్దకు దాని తెచ్చును అని నీవనుకొన నేల? అది సముద్రపు అద్దరి మించునది కాదు."**

**14. "నీవు దానిననుసరించుటకు ఆ మాట నీకు బహు సమీపముగా నున్నది; నీ హృదయమున నీ నోట**

**నున్నది.”**
**(ద్వితీయోపదేశకాండము 30:11-14)**

ఈ భావార్థమును అనుసరించగలవేమో చూడుము! ఇశ్రాయేలీయులు తోరను గైకొనుట కష్టతరమయినప్పుడు, ప్రేమ కలిగియుండుట మాత్రమే చాలునని వారు భావించినప్పుడు, యావే ఇశ్రాయేలీయులకు తోరను యిచ్చుటలో వారికి శాపమును యిచ్చినట్లే గదా! చివరకు వారు తోరను గైకొనలేదని, ఆ రీతిగ వారిని తృణీకరించవచ్చని ఆయన భావమా!

ధర్మశాస్త్రము విధించిన క్రియలను బట్టి ఎవరును రక్షణ పొందరనియు, ఆ విధంగా విశ్వసించుచున్నట్లయితే, అప్పుడు తోర ఒక శాపమనియు అపొస్తలుడైన సౌలు గలతీయులకు తెలుపుచున్నాడు.

**“ధర్మశాస్త్రము విధించు క్రియలకు సంబంధులందరు శాపమునకు లోనైయున్నారు. ఎందుకనగా, ధర్మశాస్త్ర గ్రంథమందు వ్రాయబడిన విధులన్నియు చేయుట యందు నిలకడగా ఉండని ప్రతివాడును శాపగ్రస్తుడు అని వ్రాయబడియున్నది.”**
**(గలతీయులకు 3:10).**

ఈ పుస్తకము చివరి భాగములో చూచునట్లు, ధర్మశాస్త్రానుసారపు క్రియలు అనుపదము ప్రాముఖ్యమైనది. ఇది ప్రత్యేకముగా నజరేయులకు వర్తించునది కాదుగాని, సున్నతిని ఆచరించు తెగకు వ్రాయబడినది. యెషువా మెస్సయా అని వారు నమ్మియున్నను, ధర్మశాస్త్రపు క్రియలను బట్టి రక్షింపబడగోరిన వారు. అందును బట్టి వారు ధర్మశాస్త్రపు లేక దానికి “లోబడిన” వారని సౌలు

తెలుపుచున్నాడు. ఆ తప్పుడు భ్రాంతి నుండి వారిని స్వతంత్రులుగా చేయుటకు యెషువా పంపబడినట్లు సౌలు వారికి బోధించెను. ఈ అంశానికే గలతీయుల పత్రిక అంతయు పరిమితమైయున్నది.

క్రైస్తవ సిద్ధాంతమునకు భిన్నముగా, నజరేయుడైన సౌలు ధర్మశాస్త్రము నందును, ప్రవక్త గ్రంథములలో వ్రాయబడిన వాటిని నమ్ముటలేదని వ్రాయలేదు. అయితే, **సున్నతిని** ఆచరించు తెగవారిప్పుడు లేకున్నను వారి గురించి చెబుతూ వారి హస్త కృత్యము లనుసరించి రక్షణ పొందరని ఆయన తెలుపుచున్నాడు.

ఒకని క్రియలను బట్టి రక్షణ పొందగలమనునది శాపమయినను, వివాహసంబంధమైన నిబంధన శాపముగా యివ్వబడినదా?

యాకోబు సంతానము ఎన్నడు గైకొనలేని ధర్మశాస్త్రమునిచ్చి, దయాదాక్షిణ్యములేని విధముగా యెహోవా యాకోబు విశ్వాసమునకు ఫలితమొసగెనా?

ఇశ్రాయేలీయుల పతనమును కోరి, ఆ రీతిగ వారిని తిరస్కరించుటకు గాను వారికి అసాధ్యమయిన కార్యమును యావే ఇచ్చెనా?

ఈ తలంపు యావేను దుష్టునిగా చేయును. ధర్మశాస్త్రమును అవలంభించుట అసాధ్యమని క్రైస్తవ మతము బావించుచున్నట్లుగ ఈ బోధన తెలుపుచున్నది.

నిబంధన ఎల్లప్పుడు ప్రేమపై ఆధారపడియున్నందున, అట్టి ప్రేమ నిబంధనను ఎట్లు నిరర్థకము చేసియున్నదని తలంచవలసియున్నది? ఒడంబడిక ఎల్లప్పుడును ప్రేమపై ఆధారపడినందున, ఆ నిబంధన కొట్టివేయబడినదనుట సమంజసమా?

ఒక ఇంటిని దాని పునాది కూల్చివేయునా?లేక కోటును తగిలించిన మేకులు ఆ కోటును నాశనము చేయునా?

ఆత్మీయ వివాహపు ఒడంబడిక కొట్టివేయబడునని లేఖనములో ఎక్కడను

ప్రవచింపబడనప్పుడు, నిబంధనను ప్రేమ యెట్లు నిరర్థకము చేయును?

అబ్రహాము, ఇస్సాకు, యాకోబుల సంతానమునకు శాశ్వితమైన నిబంధనగా చేయుదునని యావే ఇశ్రాయేలీయులకు వాగ్ధానము చేసియుండగా, అట్టి వారిని ఆయన ఎందుకు నాశనము చేయును?

**7. "నేను నీకును, నీ తరువాత నీ సంతానమునకును దేవుడునై యుండునట్లు, నాకును నీకును, నీ తరువాత వారి తరములలో నీ సంతతికిని మధ్య నా నిబంధనను నిత్యనిబంధనగా స్థిరపరచెదను."**
**(బ్రిషీట్ (ఆది కాండము) 17:7)**

నోవాహుకు యిచ్చిన నిబంధన నిత్యనిబంధనయని (ఆదికాండము 9:16) యెహోవా తెలియపర్చినప్పుడు, అది శాశ్వితమైనదని క్రైస్తవులు కనిపెట్టుదురు. అదేరకమైన వాగ్దానము పితరులకు ఇవ్వబడినప్పుడు, అది తాత్కాలమైనదని క్రైస్తవ మతము బోధించుచున్నది, ఎందుకనగా అది కేవలం 'యూదులకు' మాత్రమే యావే ఇచ్చెనని చెబుతున్నది.

క్రైస్తవ మతమునకు పునాదిగా గల తర్కములో విజ్ఞత లోపించినను, ప్రేమ ధర్మశాస్త్రమును తీసివేసినదని అనేకమంది క్రైస్తవులింకను పంతము పట్టుదురు. నీ దేవుని ప్రేమించుము, మరియు నీ పొరుగు వానిని ప్రేమించుము అను రెండు గొప్ప ఆజ్ఞలను యేసు మరణానంతరము అపొస్తలులు ఆచరించితిరని అనేకమంది క్రైస్తవులు బింకముగా వాదింతురు.

యషువా ఆరోహణమైన పిదప అపొస్తలులు గైకొనిన ఆజ్ఞలు పది యాజ్ఞలు, (రెండు రాతి పలకల మీద వ్రాసినవి) మాత్రమే యని కొందరు సూచించెదరు.

యషువా ఆరోహణమైన పిదప చాలా కాలము వరకు అపొస్తలులు పది ఆజ్ఞలను మాత్రమే కాక అంతకు మించి మరెన్నో ఆజ్ఞలను ఆచరించినట్లు నూతన నిబంధన సూచిస్తుండగా దాని గురించి ఇక మనమేమాలోచించాలి?

ధర్మశాస్త్రానుసారమైన కృత్యము రక్షణకు నడుపునని అపొస్తలులు నమ్మియుండకపోయినను, వారు "తోర"లో వ్రాయబడిన ఆజ్ఞలన్నియు, అవి ప్రసిద్ధముకానివైనను వాటన్నిటిని శ్రద్ధతో పాటించితిరని నూతన నిబంధన తెలియపరచుచున్న పక్షంలో, దీనిని బట్టి మనకేమర్థమవుతోంది?

అది మనకేమి తెలుపుచున్నది?

# అపొస్తలుల కార్యములు ఇరువదినొకటి అధ్యాయమును గ్రహించుట

## (Understanding Acts Twenty-One)

అపొస్తలుల కార్యములు 18:18లో పౌలు తనకు మ్రొక్కుబడి యున్నందున తలవెంట్రుకలు కత్తిరించుకొనెను:

> **18. "పౌలు ఇంకను బహుదినములక్కడ ఉండిన తరువాత సహోదరుల యొద్ద సెలవుపుచ్చుకొని, తనకు మ్రొక్కుబడియున్నందున కెంక్రేయలో తన తలవెంట్రుకలు కత్తిరించుకొని, ఓడ యెక్కి సిరియకు బయలుదేరెను..."**
>
> **(మాసే (అ.కార్యములు) 18:18)**

పురుషుడుగాని స్త్రీగాని తన తలవెంట్రుకలు కత్తిరించుకోవాలి అని చెప్పబడు మ్రొక్కుబడి లేఖనమందు ఒక్క నజరేయుని మ్రొక్కుబడి మాత్రమే. అది సంఖ్యా కాండము 6వ అధ్యాయమందు చెప్పబడివుంది (మోషే తోరా ధర్మశాస్త్రమందు)

సంఖ్యాకాండము ఆరవ అధ్యాయము ప్రకారము, ఒకడు తన మ్రొక్కుబడిని నెరవేర్చునప్పుడు, తన తల వెంట్రుకలు కత్తిరించుకొని, యెరూషలేములోయున్న దేవాలయముకు వెళ్ళి, తను శుద్ధీకరించుకొనుటకు బలియాగము నివ్వవలసియున్నది.

దీనినే పౌలు చేసినట్లు యిక్కడ చూడగలము:

**21. "అతడు ఒప్పక – దేవుని చిత్తమైతే మీ యొద్దకు తిరిగివత్తునని చెప్పి, నేను యెరూషలేములో పండుగ నాచరించుట ప్రాముఖ్యమనుచు – వారి యొద్ద సెలవు పుచ్చుకొనెను."**
**(అ.కార్యములు 18:21).**

పెంతెకోస్తు సంబంధమైన తీర్థయాత్ర పండుగ సమయానికి యెరూషలేములో ఉండుటకు నిర్ణయించి, త్వరపడుచు పౌలు (మూడు అధ్యాయముల తర్వాత) యెరూషలేముకు బయలుదేరి యాకోబు నొద్దకు వచ్చెను.

పౌలుకు అన్యజనులమధ్య జరిపిన జయముగూర్చి విని యెరూషలేములో ఉన్న ప్రజలు సంతోషించిరి. అయితే ఒక సమస్య తలెత్తినది. యెరూషలేములో ఉన్నవారు మోషే ధర్మశాస్త్రమునందాసక్తి గలిగినవారు; అయితే పౌలు మాత్రము వేరుగయున్నట్లు వారు విని యున్నారు. అంతేకాదు, మోషే ధర్మశాస్త్రమును హెబ్రీయులాచారములను విడిచిపెట్టవలెనని అతడు బోధించుచున్నట్లు వర్తమానము వినియున్నారు.

దేవుని నిబంధనను క్షుణ్ణంగ పాటించువారని ఇశ్రాయేలులకు పేరున్నది. అట్టి నిబంధనకు విరోధముగ బోధించుట సమాజమునకు వ్యతిరేకమైన చర్య. ఆ రీతిగ పౌలు నిబంధనకు వ్యతిరేకముగ బోధించినది లేనిది (లేక వారి అపార్థమేమో) తెలుపుటకు అపొస్తలులైన యాకోబు మరియు పౌలు మధ్య జరిగిన సంభాషణను చూడవలయును.

ఈ సంభాషణ అపొస్తలుల కార్యములు ఇరువదినొకటవ అధ్యాయములో వ్రాయబడియున్నది. ఇందులో దాగియున్న మర్మములను తెలుసు కొనుటకుగాను

శ్రద్ధగ చదువవలసియున్నది.

**20. "వారు విని దేవుని మహిమపరచి అతని చూచి - సహోదరుడా, యూదులలో విశ్వాసులైన వారు ఎన్నివేలమంది యున్నారో చూచుచున్నావుగదా? వారందరును ధర్మశాస్త్రమునందు ఆసక్తిగలవారు.**
**21. "అన్యజనులలోయున్న యూదులు తమ పిల్లలకు సున్నతిచేయకూడదనియు, మన ఆచారముల చొప్పున నడువకూడదనియు, నీవు చెప్పుటవలన వారందరు మోషేను విడిచిపెట్టవలెనని నీవు బోధించుచున్నట్లు వీరు నిన్ను గూర్చి వర్తమానము వినియున్నారు."**
**22. "కావున మనమేమి చేయుదుము? నీవు వచ్చిన సంగతి (తీర్థయాత్ర పండుగల సమయానికి) వారు తప్పక విందురు."**
**(అ.కార్యములు 21:20-22).**

2 తిమోతి 3:16లో దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ప్రయోజనకరమైయున్నదని పౌలు చెప్పెను.

**16. "దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కారమునకు పూర్ణముగా సిద్ధపడియుండునట్లు దైవావేశమువలన కలిగిన ప్రతి లేఖనము, ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్షచేయుటకును ప్రయోజనకరమైయున్నది."**
**(2 తిమోతి 3:16,17)**

లేఖనమంతయు ప్రయోజనకరమైనచో, దానినంతటిని మనము గ్రహించవలసిన అవసరమున్నది కదా?

పౌలు బోధ ప్రకారము లేఖనమంతయు ప్రయోజనకరమైనచో, ప్రేమయే సమస్తమని క్రైస్తవమతము బోధించుట ఆశ్చర్యకరముగాదా! ఎందుకనగా, వాక్యము నందు ఏ భాగబైనను గ్రహించుటకు కష్టతరముగా వున్నచో లేదా చదువుటకు ప్రీతికరముగా లేనిచో దానిని కాస్త మెరుగుపెట్టి తమకనుకూలముగా చెప్పుట క్రైస్తవులకు సాధారణమైన విషయం. సంఘాచారమునకు భినముగ యున్నయేవాక్యమునైనను తేలికగ తీసివేయువారనేకులు గలరు.

ఈ వేషధారణ స్వభావము చూడుడి: కొందరు క్రైస్తవులు లేఖనమంతయు ప్రయోజనకరముగా భావింతురు. ఒకడు తాను నమ్మిన దానిని వాక్యము బలపర్చనిచో ఆ వాక్యమును చదువుట మానుటయే, గాక దానిని ఎరుగనట్లు దాటిపోవుదురు. (ప్రేమయే సమస్తమనువారు) యే వాక్యమైతే తేలికగ గ్రాహ్యముకాదో దానిని విడిచి దాటిపోవుట సామాన్యమైన అలవాటు అయినది.

వారు దానిని ఒప్పుకొనరుగాని, దైవావేశమగు నాత్మనొక గాలి బుడగలాటిదని క్రైస్తవులభిప్రాయము. లేఖనమంతయు ప్రయోజనకరమైనదని వాక్యము చూపిస్తున్నప్పటికీ, అది వారికి వెర్రిదిగాను లేక చాలిచాలనిదిగాను భావింతురు.

అయితే కొద్దిగ వెనుకకు వెళ్ళి, క్రీస్తు శకము మొదటి శతాబ్దమందున్న పెద్ద దృష్టాంతమును చూచినచో, అపొస్తలుల కార్యములు పదునెనిమిది మరియు ఇరువదినొకటి అధ్యాయములు సిద్ధాంతమునకు ప్రయోజనకముగా వున్నవని గ్రహింతుము.

సౌలు వ్రాతలు తేలికగా అర్థము కావని అపొస్తలుడైన కేఫా (పేతురు) (2 పేతురు 3:16)లో తెలిపియున్నాడు. దీనినిబట్టి, అతనికి, మిగిలిన అపొస్తలులకు కూడ పౌలు వ్రాతలు గ్రహించుటకు కష్టతరమైనవని తుదకు

నిశ్చయించవలసి వస్తున్నది.

పౌలు పత్రికలు చెదిరిపోయిన జనాంగపు మధ్యయున్న సినగోగులలో విరివిగ విస్తరింపబడియున్నవి. అయినను, ఎట్టకేలకు అవి యెరూషలేములో యున్న అపొస్తలులకు చేరినట్లు తెలుసుకొనగలము. ధర్మశాస్త్రము కొట్టివేయబడినదని చూపు ఈ లేఖలు అపొస్తలులకు ఒక సమస్యగా మారినిది.

ఆయన వివాహపు నిబంధనను అతి నిష్టగా పాటించువారని ఇశ్రాయేలీయులకు పెట్టినపేరు. పౌలు లేఖలు అట్టి వారిని బహుగ కలవరపరచి యుండవచ్చు. దైవ నిబంధనకు మారుగ ప్రేమ నిలిచినదని పౌలు బలపరచినట్లు పరిసయ్యులు, సద్దూకయులు, క్రైస్తవులు నమ్మి యుండవచ్చును. నజరేయుని అను పదము ధర్మశాస్త్రమక్కరలేదనెడు భావనతో సరిపోల్చబడుట యెరూషలేము లో యున్న అపొస్తలులకు చాలా అసంతృప్తినిచ్చి యుండును.

పౌలు రక్షింపబడక మునుపు అతను బహుగా గౌరవించబడిన యూదియదేశస్తుల గురువు. ఇప్పటికిని ఆయన క్రైస్తవులు మరియు నజనేయుల మధ్య ప్రబలమైన అధికారముగల వాడు. ఆయన ఏమి బోధించుచున్నాడో తెలిసికొనుట నజరేయులకు అతి ప్రాముఖ్యము.

పౌలు తన పత్రికలలో ఏమి ఒక్కాణించెను అను తత్తరపాటును తొలగించుటకుగాను, యాకోబు, పౌలును ఎదుర్కొని, ధర్మశాస్త్రము కొట్టివేయబడినదని నీవు వాస్తవంగానే సెలవిస్తున్నవా అని పౌలును ప్రశ్నించెను.

ఈ సంభాషణ వివరాలు మనకు వ్రాయబడలేదు. అయినను, దీని సందార్భానుసారమును బట్టి సౌలు యింకను దైవనిబంధనను గూర్చి బోధించినట్లు మనము ఊహించుకొనవచ్చును. అన్యులు తోరకు ఎట్టి సంబంధము లేనివారు. (అందువలన వారికది అసాదరణమైనది). ఆజ్ఞలను వివరించుటయేగాక మానవలోకములో ఆత్మీయ ప్రేమానుసారముగ నడచుకొనుటయే ధర్మశాస్త్రమని అన్యులకు తెలియపర్చుట ప్రాముఖ్యమని పౌలు తలంచెను. "ఒత్తులు" మరియు

"పొల్లులు" వాటంతటికవి ఏ రీతిగ మాటలు కానేరవో, అదే రీతిగ ప్రేమ లేనిదే ఆజ్ఞలన్నియు నిరర్థకములని ఆయన ఒక్కాణించెను.

దైవనిబంధనను పాటించమని తాను బోధించుచున్నాని పౌలు అక్కడున్న వారికి తెలియపరచినప్పుడు, వాక్యమును అన్యజనులకు విషదీకరించు ప్రయత్నములో యెక్కువ అపార్థమునకు అతను తావిచ్చినట్లు యాకోబు (ఇతర అపొస్తలులు) గ్రహించగలిగాడు.

అపొస్తలులు మొదటి పరిశుద్ధ గ్రంథమును తయారుచేసినప్పుడు, యాకోవా, కేఫా, యోహన్నను, మరియు యహూద (యాకోబు, పేతురు, యోహాను మరియు యూద) పత్రికలను సౌలు వ్రాసిన పత్రికలముందు జతపరిచిరి. ఎందువలననగా, "యూదులైన అపొస్తలులు" వ్రాసిన పత్రికలలోని హెచ్చరికలు చదువరి ముందుగ పఠించి, పిమ్మట ధర్మశాస్త్రము నిరర్థకమయినట్లు పౌలు బోధించుటలేదని తెలసుకొనుటకు యీ రీతిగ చేసిరి. (ఈ పుస్తకముల క్రమము తరువాత సంఘము మార్చినది). అయినను, ఆ సందర్భములో (అపొస్తలుల కార్యములు 18వ అధ్యాయములో) నజరేయుల, క్రైస్తవుల మరియు యూద సమాజముల మధ్యనున్న కలవరమును తీసివేయవలసి వచ్చినది.

ఆ సంభాషణ వివరాలు పూర్తిగా మన కొరకు వ్రాయబడలేదు. అయినను, ప్రేమ ధర్మశాస్త్రమును తీసివేయలేదని సౌలు భావించినట్లయిన, దానిని సౌలు బహాటముగ ఉదహరించుట శ్రేష్టమని యాకోబు సూచించెను. ఆనాటి దేశములన్నిటిలో యున్న ఇశ్రాయేలీయులు పెంతకోస్తు పండుగను ఆచరించుటకు వచ్చుచుండిరి. మోషే ధర్మశాస్త్రమును ఆచరించుచు, సౌలు క్రమబద్ధముగ నడుచుకొనుచున్నట్లు వారు కనులారా చూడగలరు: ఆ రీతిగ వారు కనినది, వారి స్వంత సినగోగులలో పౌలును గూర్చిన సత్యమును నోటి మాట ద్వార తెలుపగలరని యాకోబు తలంపు.

కాబట్టి, తన మీదయున్న అపోహను తొలగించుకొనుటకు, యాకోబు

సౌలుకు యీ రీతిగ సలహాయిచ్చెను:

> **23. "కాబట్టి మేము నీకు చెప్పినట్టు చేయుము. మ్రొక్కుబడియున్న నలుగురు మనుష్యులు మా యొద్ద ఉన్నారు."**
> **24. "నీవు వారిని వెంటబెట్టుకొని పోయి వారితో కూడ శుద్ధిచేసికొని, వారు తలక్షౌరము చేయించుకొనుటకు వారికయ్యెడి తగులుబడి పెట్టుకొనుము; అప్పుడు నిన్ను గూర్చి తాము వినిన వర్తమానము నిజముకాదనియు, నీవును ధర్మశాస్త్రమును గైకొని యథావిధిగా నడుచుకొనుచున్నావనియు తెలిసికొందురు."**
> **(అ.కార్యములు 21:23, 24)**

ఈ సంఘటన పౌలు సేవ ముగింపు సమయములో సంభవించి నందునను, ఆయన వ్రాసిన పత్రికలనేకము అప్పటికే వ్రాయబడినందునను, పౌలు వ్రాసిన వ్రాతలు లేక పత్రికలను గ్రహించుటకు యీ వచనములు ఎంతో ఉపయోగకరముగనున్నవి.

యాకోబు, పౌలు కలసి యిక్కడ చర్చించుకొనినది ఒక్క పది ఆజ్ఞలే కాదు, ఎందుకనగా, పదియాజ్ఞలలో ఏ ఒక్క ఆజ్ఞయు తలక్షౌరము చేసుకొనవలెనని తెలుపలేదు; యెరూషలేముకు వెళ్లవలెనని తెలుపలేదు, లేక బలిపశువును అర్పించమని తెలుపలేదు. ఒక్క మోషే ధర్మశాస్త్రము మాత్రమే యీ విషయములను తెలిపెను.

అంతేగాక, నజరేయులు లేక మ్రొక్కుబడియున్న అయిదుగురు బలిపశువులు యిచ్చుటకు పదినైదు పశువులు కావలసియున్నది. ధర్మశాస్త్రమును

గైకొని తాను యథావిధిగా నడుచుకొనుచున్నాని తెలియపర్చుటకు తన దగ్గర తగిన రొక్కము కలిగియుండినందున యీ కార్యము చేయుటకు పౌలు అంగీకరించెను.

పౌలు, ప్రేమ ధర్మశాస్త్రమును తీసివేసినదని నమ్మివున్నట్లయితే, యీ వచనములు వేరే రీతిగ వ్రాయబడివుండెవి.

యేసు ఆరోహణ అనంతరము అపొస్తలులు బలియాగములు అర్పించుచున్నారని అపొస్తలుల కార్యములు తెలుపుచున్నవి. రోమీయులు దేవాలయమును నాశనము చేసినందువలననే వారి ఆచారములు నిలిపివేయబడినవని తెలియుచున్నది.

ఈ రీతిగ యీ వచనము చెప్పుచున్నది. అయితే యీ సత్యము అనేకమంది క్రైస్తవులను కలవరపర్చుచున్నది. అందుకు కారణమేమనగా, ఇది గోవధ నిశేదపు సంఘాల వారి జయముగ కనబడినప్పటికిని, అంతకంటే ప్రాముఖ్యమయిన వాదము, అనగా యేసు ప్రభువు వచ్చి దైవ నిబంధన నుండి విముక్తి కలిగించెనని చెప్పు పశ్చిమ దేశపు సంఘ బోధలు. అందువలన దేవాలయపు బలియాగములు అవసరత యికలేదని చెప్పుటయే.

సత్యమును మొదటిగా అంగీకరించినప్పుడు, యెషువ దైవత్వమునందు తమ విశ్వాసమును తృణీకరించవలసి వచ్చునేమోయని క్రైస్తవులు కొన్నిసార్లు భయదుచుందురు. ఆ భయాలు గూర్చి గ్రహించలిగినను, వాటిని విడిచిపెట్టుట సాధ్యమగుట లేదు. యషువ దైవత్వమును నమ్మి, ధర్మశాస్త్రమును అపొస్తలులు గైకొనినప్పుడు, అదే మాదిరిగా యిప్పటి వారు కూడ చేయగలరు.

యషువ దైవత్వమును గూర్చిన భయాందోళనలు తీసివేసినప్పుడు, యషువ నిష్కళంకమైన పస్కాపశువుగ బలి యాగమయిన విషయము, అపొస్తలుల గుడారపు బలులను తిర్కరించినట్లు చేయలేదు. వారింకను బలులను అర్పించుట చూచుచున్నాము. వారెందుకు అట్టు చేయగలిగిరి? అని బోలెడు

ప్రశ్నలు మెదులుతాయి.

గుడారపు బలియాగసేవను విపులీకరించుటకు యీ గ్రంథము ఉద్దేశింపబడలేదు. అయితే, అపొస్తలులు ఎందువలన యీ గుడారపు సేవలను చేయుచు వచ్చిరో తెలుసుకొనుట సాధ్యమే.

హెబ్రీ 10:3-4లో ఎడ్లయొక్కయు, మేకల యొక్కయు రక్తము పాపములను తీసివేయుట అసాధ్యమని వ్రాయబడియున్నది:

> **3. "అయితే ఆ బలులు అర్పించుట చేత ఏటేట పాపములు జ్ఞాపకమునకు వచ్చుచున్నవి."**
> **4. "ఏలయనగా ఎడ్లయొక్కయు, మేకల యొక్కయు రక్తము పాపములను తీసివేయుట అసాధ్యము."**
> **(ఇబ్రిమ్ (హెబ్రీ) 10:3-4).**

పశుయాగములు లేక పశుబలులు కొట్టివేయుబడినవని సంఘము యీ వాక్యము అందుకు సాక్షాధారముగానున్నదని చూపిస్తూ వాదిస్తున్నారు. అయితే ఈ వాదన సత్యమునకు ఎంతో దూరముగానున్నది.

ఆయన నిబంధనను క్షుణ్ణంగా పాటించువారు ఇశ్రాయేలీయులని నిర్వచనముగలదు. ఆ రీతిగ దైవనిబంధనను పాటించని వారు నిష్కళంకమైనదియు, పవిత్రమైనట్టి సమాజములో నుండుటకు శుద్ధికరింపబడ వలెనని వారి నమ్మిక.

ఇశ్రాయేలీయులలో ప్రతివాడును పెండ్లి కుమార్తెలో తనకున్న స్థితిని నిలబెట్టుటకు నిరంతరము ఎంతో భయభక్తులతో కృషి చేయవలసియున్నది. ఎవడైనను పాపము చేసినయెడల, అతడు లేక ఆమె తన తప్పును తాను సరిదిద్దుకొనవలెనని ఇశ్రాయేలీయులకు తెలియపర్చబడెను. (ఇది ఇతర దేశపు

నీతి శాస్త్రమునకు విరుద్ధముగా యున్నది. ఆ దేశములలో శిక్ష పడుననెడి బెదిరింపు సమాజములో ఒక అపద్దపు క్రమమును తెస్తోంది).

పెండ్లికుమారుని ఎల్లప్పుడు సంతృప్తి పరుచుగోరిన సహోదర బృందమునకు శిక్షాభయము అవసరము లేదు. కాని పాపము చేసినందులకుగాను, యికనెన్నడు పాపము చేయకుండుటకుగాను యీ పాపపరిహారార్థపు బలులు బాహ్య జ్ఞాపకమునకు గుర్తుగా యున్నవి.

ముఖ్యముగా, పాపము వలన వచ్చు జీతము మరణమనియు, ఒకడు దైవ నిబంధనను గైకొననియెడల, అతడు నిత్యజీవమునుండి తీసివేయబడునని తెలుపుటకు యీ అర్పణలు ఉపయోగపడినవి (వారు పెండ్లికుమార్తెలో పాలువారు కారు).

లేవియకాండము 4వ అధ్యాయము మరియు సంఖ్యాకాండము 15వ అధ్యాయములను చదివినప్పుడు పాపక్షమాపణ యీ క్రింది విధానము ద్వారా మాత్రమే కలుగును.

1. దైవ చట్టమునకు తిరుగుబాటు చేయకుండుట.
2. పాపి యదార్థముగ మారుమనస్సు కలిగియుండుట.

మరే విషయములందును పాపక్షమాపణ కలుగదు. పాపమునకు శిక్ష మరణము (సంఖ్యాకాండము 15:30).

రాజైన దావీదు బెత్షెబాతో పాపము చేసినప్పుడు, అది దావీదు మహారాజు బుద్ధి పూర్వకముగాను, కుట్రతోను చేసినపాపము. అయితే, అది బుద్ధిపూర్వకముగ దైవమునకు తిరుగుబాటు గాని లేక ఆయన అధికారమునకు దిక్కారముగాను కాక, “ఉడుకురక్తపు” చేష్టలుగ అవి చేయబడినవి.

చివరకు నాతాను ప్రవక్త దావీదు రాజుకు తన పాపమును విషదీకరించినపుడు, దావీదు మహారాజు పశ్చాతాపపడగా, దేవుడు ఆయనకు పాపక్షమాపణ ఇచ్చెను.

గమనించండి, దావీదురాజు పశ్చాతాపము చూపినను, దానికి పరిహారార్థమైన మరణము చెల్లించవలసివచ్చెను. (2 సమూయేలు 12వ అధ్యాయము) వారి అక్రమ సంబంధమునకు పుట్టిన శిశువు మృతిచెందెను.

యేసు మరణశిక్షను శాశ్వతముగ తొలగించువరకు, పశుబలియర్పణలు తాత్కలిక పరిహారార్థమని మనము గుర్తించవలసియున్నాము. యేసు (మనకు నిత్యజీవము నొసగుటకు) మన పాప పరిహారార్థమై మరణ శిక్షను పొందినను, భూమి మీద ఒక విశ్వాసి పాపముచేయునప్పుడెల్ల దానికి శిక్ష అనుభవింపక తప్పదని తెలుసుకొనవలసియున్నది. (పాపమునకు ఫలితము మరణమని బాహ్యముగ తెలుపుటకు ఇది జ్ఞాపకార్థపు సూచన).

ప్రతివాడు దావీదు రాజు కాజాలడు. ఉదాహరణకు, యీనాడు గుడారమున్నదని తలంచుడి. అంతేగాక, నీవు ఒక పశువుల కాపరివై యుండి, పాపము చేసితివని తలంచుము.

పాపమును ఎత్తి చూపినప్పుడు, నీవు పాపపశ్చాతాపము చూపకపోతే యావే యొక్క తోరా ధర్మశాస్త్రమునకు విరోధముగ తిరుగుబాటు చేసినవాడ వవుతావు (ఆ ప్రకారంగా ఆయన అధికారమునకు విరోధముగా తిరుగుబాటు చేసినవాడవవుతావు) ఎంత భయంకరమైనను, దేశ నలుమూలల పరిశుద్ధతను నిలుపుటకును, పాపకూపము నుండి దేశమును కాపాడుటకును, నీవు మరణ పాత్రుడు కావలసియున్నది.

దానికి భిన్నముగ, నీవు యావేకు భయపడి, (ఆయన పెండ్లి కుమార్తె యందున్న నీ వంతు విలువను గ్రహించినప్పుడు), నీ పాపము నీకు తేట తెల్లమగునప్పుడు, నీవు తప్పక పాపక్షమాపణ (బుద్ధిపూర్వకముగా) కోరుదువు.

ఒకసారి పశ్చాత్తాపము పొందినప్పుడు, యెహోవా నిన్ను క్షమించును. మోషే కాలమందును, యిప్పుడును అదే జరుగును.

అయినను, ఒకసారి పాపక్షమాపణ పొందినప్పుడు, నీవంతట నీవే

శిక్షించుకొనవలసి యున్నది. నీవంతతట నేవే, నీకు బహుమతి తెచ్చునట్టి బలిపశువును దేవాలయమునకు తీసికొనివెళ్లి, యెహోవాకు అర్పించవలెను. నీకు పాప మందు విరక్తి కలుగుటకు ఆ పశువు మాంసమును కొంత తినవలసియున్నది.

నీకు, బహుమతి తెచ్చునట్టి ఆ ఎద్దు రక్తము, నీ పాపమును తీసివేయదు. యెహోవా మాత్రమే దానిని చేయగలడు. అయితే, నీకు ప్రియమైన ఆ యెద్దును పోగొట్టుకొనిన విషయము, నీవు మరెన్నడును పాపము చేయకుండుటకు జ్ఞాపకము చేయును. అందుచేతనే హెబ్రీ 10:3-4లో చెప్పబడిన ప్రకారము:

**3. "అయితే బలులు అర్పించుట చేత ఏటేట పాపములు జ్ఞాపకమునకు వచ్చుచున్నవి."**
**4. "ఏలయనగా, ఎడ్లయొక్కయు, మేకల యొక్కయు రక్తము పాపములను తీసివేయుట అసాధ్యము."**
**(హెబ్రీ 10:3-4).**

బలులు అర్పించు పద్ధతిని గూర్చిన వివరాలు మరొకసారి చూడగలము. అయితే అపొస్తలుల కార్యములు ఇరువది నొకటవ అధ్యాయము తెలుపునది ఏమనగా, దేవాలయము నిలిచియున్నంతవరకు, బలులు అర్పించుటకు అపొస్తలులు ప్రేరేపింపబడిరి. మత్తయి 5:17లో పేర్కొన్న యేసు మాటలు వారికి తెలియును: "ఆకాశమును భూమియు గతించిపోయిననే గాని ధర్మశాస్త్రమంతయు నెరవేరువరకు దానినుండి యొక పొల్లయినను ఒక సున్నయైనను తప్పిపోదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను" (ఇది పెండ్లికుమార్తెతో చేసిన ఒడంబడిక).

# ఆరాధనకు అవే రోజులెందుకు?

## (Why the Same Days of Worship?)

రోమన్ కథోలిక్కు సంఘం రోమన్ క్యాలెండరును ఉపయోగించుచున్నది. ఇందులో అర్ధ రాత్రి నుండి ఒక దినము ఆరంభమగుచున్నది. దీనికి భిన్నముగా, హెబ్రీయుల క్యాలెండరులో సాయంత్రము నుండి దినము ఆరంభమగుచున్నది. ఉదాహరణకు, ఆదికాండము 1:31 ఏమని చెబుతున్నదంటే:

> **31. "అస్తమయమును ఉదయమును కలుగగా ఆరవ దినమాయెను"**
> **(ఆదికాండము 1:31).**

హెబ్రీయుల దినము అస్తమయమును నుండి మరొక అస్తమయము వరకు ఒక దినమని లేవీకాండము 23వ అధ్యాయము ఒక్కానించు చున్నది:

> **32. "ఆ నెల తోమ్మిదవ నాటి సాయంకాలము మొదలుకొని మరుసటి సాయంకాలము వరకు మీరు విశ్రాంతి దినముగా ఆచరించవలెను."**
> **(లేవీయకాండము 23:32)**

అపొస్తలులు యూదీయు - ఇశ్రాయేలియుల క్యాలెండరును ఆచరించినట్లు మనము చూడగలము. (అందుకే పౌలు పెంతుకొస్తు నాచరించుటకు యెరూషలేముకు వెళ్ళెను). రోమీయుల క్యాలెండులో ఆదివారము,

క్రిస్మసు, మరియు ఈస్టరు అనునవి ప్రాముఖ్య ఆరాధన దినములని నిరూపించుటకు రోమీయుల సంఘం క్రొత్త నిబంధనలోని కొన్ని లేఖనభాగములను ఉపయోగించుచున్నది.

నజరేయులు మొదటి శతాబ్దపు యూదయలో జీవించుయున్నారు గనుక (రోమీయుల సామ్రాజ్యము క్రింద నున్నందున), నజరేయులైన అపొస్తలులు ప్రథమముగా రోమీయుల క్యాలెండరు వాడియున్నారా? లేక, తోరలో ఆజ్ఞాపించియున్నదయిన లేఖనాధారమైన హెబ్రీయుల క్యాలెండరును అమలు పరిచియున్నారా?

ఆదివారము ఆరాధించుటకు అనుకూలముగా చెప్పు వాదనను సంఘం పారంపర్యముగా నుపయోగించు వాక్యము అపొస్తలుల కార్యములు 20:7-12లో చూడగలము:

**7. ''ఆదివారమున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు, పౌలు మరునాడు వెళ్లనైయుండి, వారితో ప్రసంగించుచు అర్ధ రాత్రి వరకు విస్తరించి మాటలాడుచుండెను."**

**8. ''మేము కూడియున్న మేడగదిలో అనేక దీపములుండెను."**

**9. "అప్పుడు ఐతుకు అనునొక యౌవ్వనస్తుడు కిటికీలో కూర్చుండి గాఢ నిద్రపోయి, పౌలు చాలాసేపు మాట్లాడుచుండగా నిద్రాభారము వలన జోగి, మూడవ అంతస్తునుండి క్రింద పడి చనిపోయినవాడై యెత్తబడెను."**

**10. "అంతట పౌలు క్రిందికి వెళ్ళి అతని మీదపడి**

**కౌగలించుకొని - మీరు తొందర పడకుడి, అతని ప్రాణమతనిలో నున్నదని వారితో చెప్పెను.”**

**11. “అతడు మరల పైకివచ్చి రొట్టె విరిచి పుచ్చుకొని, తెల్లవారు వరకు విస్తారముగా సంభాషించి బయలుదేరెను.”**

**12. “వారు బ్రదికిన ఆ చిన్నవానిని తీసికొని వచ్చినప్పుడు వారికి విశేషమైన ఆదరణ కలిగెను.” (అ.కార్యములు 20:7-12).**

సంఘ బోధల ప్రకారము శిష్యులు ఆదివారము ఉదయమును కలుసుకొని, అర్ధరాత్రి వరకు పౌలు చెప్పినది విని, (అప్పుడు ఐతుకు కిటికీలో నుండి క్రింద పడెను), అటుపిమ్మట వారు మరలా భుజించి, తెల్లవారు వరకు (సోమవారం) కొనసాగించిరి.

ఈ వివరణ సరియైనదిగానే కనబడును. అయితే, శిష్యులు పగటి ఘడియలలో కూడినప్పుడు, ఎందుకు అన్ని దీపములుండవలసివచ్చినది? మరియు వారు ఎందువలన ఉదయకాలపు మరియు మధ్యాహ్నము భోజనం మానవలసివచ్చెను?

అపొస్తలులు హెబ్రీయుల క్యాలెండరును అనుసరించినట్లు భావించినచో యీ వాక్యము సబబయినదిగా కనిపించును.

సబ్బాతు దినమును సినగోగు (దేవాలయము) నందు ఆరాధన చేయుట యూదాచారము. అలా అరాధన ముగించుకొని, సూర్యాస్తమమైన పిదప వారు తమ స్నేహితుల ఇంటికి వెళ్లి ఆరాధనను కొనసాగించుకొనుచు, విశ్రాంతి తీసుకొనుట వారి ఆచారము. సబ్బాతు ఆరాధన అనంతరము యూదులు ఒకచోట కూడివచ్చి అందరు కలిసి ఒకపూట భోజనము చేయుట వారి అలవాటు. “రొట్టె

విరుచుట" అను అలవాటు హెబ్రీయుల భాషా సంప్రదాయము.

మనమొకవేళ శిష్యులు సబ్బాతు ముగిసిన పిదప కూడియున్నారని వారు సమిష్టిగా భోజనము చేసియుండినారని తలంచినచో, అక్కడ ఎందుకు అన్ని దీపములు కావలసివచ్చెనో అర్థమవగలదు. అందరూ కలసి తినుట ద్వార వారు ఆ రీతిగా యూదయాచారపు ఆరాధనను, ఉత్సవమును చేసికొందురు.

పరిశుద్ధ గ్రంథమునందుగల యోహాను సువార్తలో కూడ, వారు ఇదే మాదిరిగ సబ్బాతు ముగిసిన పిదప రొట్టెను విచుచునట్టి విందుకు కూడినట్లున్నది.

**19. "ఆదివారము సాయంకాలమున శిష్యులు యూదులకు భయపడి, తాము కూడియున్న యింటి తలుపులు మూసికొనియుండగా యేసువచ్చి మధ్యను, నిలిచి – మీకు సమాధానము కలుగునుగాక అని వారితో చెప్పెను."**
**(యోహాను 20:19).**

వసంతఋతువులో జరుగు పస్కాపండుగ సమయములో యేసు సిలువ (సిలువకు గ్రుచ్చబడెను) వేయబడెను. అప్పటికి యేరూషలేమంతయు వేడిగా నుండెను. అలా వేడిగా వున్నట్లయితే, ఇంటితలుపులన్నియు తెరిచివుంచబడటం న్యాయసమ్మతమైనది. అయితే, అది హింసల కాలము, అందువలన శిష్యులు యింటి తలుపులు మూసికొనవలసి వచ్చెను. యేసు వారికి ప్రత్యక్షమగుటయే అక్కడ జరిగిన అసాధరణ సంఘటన.

క్రైస్తవ సంఘము ఆదివారము ఆరాధనను సమర్థించుటకు యీ రెండు వాక్యములను వాడుదురు. అపొస్తలుడైన సౌలు తనవాడుక చొప్పున విశ్రాంతి దినమందు సమాజమందిరములోనికి వెళ్ళువాడని అపొస్తలుల కార్యములు

తెలుపుచున్నది. అందువలన వారి వాదన ఆశ్చర్యముగా యున్నది.

**14. "అప్పుడు వారు పెర్గేనుండి బయలుదేరి పిసిదియలో నున్న అంతియొకయకు వచ్చి విశ్రాంతి దినమందు సమాజమందిరములోనికి వెళ్లి కూర్చుండిరి."**
**15. "ధర్మశాస్త్రమును ప్రవక్తల లేఖనములను చదివిన తరువాత సమాజ మందిరపు అధికారులు - సహోదరులారా, ప్రజలకు మీరు ఏమైన బోధ వాక్యము చెప్పవలెనని యున్నయెడల చెప్పుడని వారికి వర్తమానము చేసిరి."**
**16."అప్పుడు పౌలు నిలువబడి చేసైగచేసి ఇట్లనెను - ఇశ్రాయేలీయులారా, దేవునికి భయపడువారలారా, వినుడి..."**
**(అ.కార్యములు 13:14-16).**

యేసును నమ్ముదని సినగోగులలో (సమాజమందిరము) యున్నవారిని ప్రేరేపించుటకు పౌలు తనకు తెలిసిన ప్రదేశములకు వెళ్లెను. అయినను, పౌలు ఎన్నడును "ఒక సంఘమును స్థాపించలేదు." కొరింథీలోయున్న సంఘమునుండి ఆయనను బహిష్కరించినప్పుడు మాత్రమే దానికి ప్రక్కగా నొక నజరేయుల సినగోగును ఆయన ఏర్పాటు చేసెను.

**5. "సీలయు, తిమోతియు మాసిదోనియ నుండి వచ్చినప్పుడు పౌలు వాక్యము బోధించుటకు ఆతృత గలవాడై, యేసే క్రీస్తని యూదులకు దృఢముగా**

**సాక్ష్యమిచ్చు చుండెను."**

**6. "వారు ఎదురాడి దూషించినప్పుడు, అతడు తన వస్త్రములు దులుపుకొని - మీ నాశనముకు మీరే ఉత్తరవాదులు. నేను నిర్దోషిని; యిక మీదట అన్యజనుల యొద్దకు పోవుదునని వారితో చెప్పి,"**

**7. "అక్కడ నుండి వెళ్లి, దేవుని యందు భక్తిగల తీతియు యూస్తు అను ఒకని యింటికి వచ్చెను. అతని యిల్లు సమాజమందిరమును ఆనుకొనియుండెను."**

**8. "ఆ సమాజమందిరపు అధికారియైన క్రిస్పు తన యింటివారందరితో కూడ ప్రభువునందు విశ్వాసముంచెను. మరియు కొరింథీయులలో అనేకులు విని విశ్వసించి బాప్తిస్మము పొందిరి."**

**(అ.కార్యములు 18:5-8).**

పదినేడవ వచనము తెలుపుచున్న ప్రకారము సోస్తెనేసును అను వేరొకని (ముఖ్య) సమాజమందిరపు అధికారియని తెలుపుచున్నందున, యేసును నమ్మిన కారణమున క్రిస్పును సమాజమందిరపు అధికారిగ తీసివేసినట్లుగా గ్రాహ్యమవ గలదు.

అయితే తరువాత అధ్యాయములో చూపబడినట్లుగా పౌలు కొరింథీలో నొక సమాజమును ఏర్పరచినాడే గాని, (దానికున్న సభత్య సంఖ్యనుబట్టి చూసినప్పటికి) దానినొక ""సంఘ" మని పిలుచుటకు వీలుపడదు. అయితే ఇది సినగోగుగా పిలువబడింది.

అంతేకాదు, ఇక్కడ ముఖ్యమైన విషయం ఏమిటంటే, యీ కూడిక ఆదివారమునాడు కూడుకోలేదు. సౌలు యషువాను వెంబడించినందునను,

ఆయన వాడుక యషువా మాదిరిగానే యున్నందున, సౌలు దీనిని సబ్బాతును ఆచరించు సమాజముగానే ఏర్పరిచి యుండెను.

**16. “తరువాత ఆయన తాను పెరిగిన నజరేతునకు వచ్చెను. తన వాడుకచొప్పున విశ్రాంతి దినమందు సమాజ మందిరములోనికి వెళ్లి, చదువుటకై నిలుచుండగా!”**
**(లూకా 4:16).**

నూతన ఒడంబడికను క్షుణ్ణంగా పరిశీలించినప్పుడు అపొస్తలులు యేసు మరణానంతరము వేరొక పండుగలు ఆచరించారన్న దాఖలాలు ఏవీ లేనప్పుడు ఎందువలన క్రైస్తవలోకమిట్లు తెలుపుచున్నది?

“ఈస్టరు” అను పదము అపొస్తులుల కార్యములు 12:4 వాక్యములో కింగ్ జేమ్స్ అనువాదమును బట్టి ఇంగ్లీషులో కాననగును. ఎందువలననగా, కింగ్‌జేమ్స్ అనువాదకులు గ్రీకు భాషలో “పాశ్చా” అను పదమును పస్కాభావమును వదలి “ఈస్టరు”గా వ్రాసిరి.

**4. “అతనిని పట్టుకొని చెరసాలలో వేయించి, పస్కా పండుగైన (కింగ్‌జేమ్స్ బైబిలులో ఈస్టరుగా తర్జుమా చేయబడినది). పిమ్మట ప్రజల యొద్దకు అతని తేవలెనని ఉద్దేశించి, అతనికి కావలియుండుటకు నాలుగు చతుష్టయముల సైనికులకు అతనిని అప్పగించెను.”**
**(అ.కార్యములు 12:4)**

కింగ్‌జేమ్సు అనువాదము పిదప వచ్చిన ప్రతి తర్జుమాలలోను ఈ తప్పిదము కానరాదు. నూతన కింగ్‌జేమ్సు అనువాదములో "ఈస్టరు" పదము వాడబడలేదు.

నూతన నిబంధనలో పస్కాపండుగకు అనేకమైన దృష్టాంతరాలు కలవు. యేసు ఆరోహణమైన పిదప కూడ అపొస్తలులు హెబ్రీయుల క్యాలెండరును పాటించినట్లుగా ఇవి చూపించుచున్నవి.

**6. "పులియని రొట్టెల దినములైన తరువాత మేము ఓడ ఎక్కి (వెళ్లితిమి)".**
**(అ.కార్యములు 20:6)**

పెంతెకోస్తు పండుగను అపొస్తలులు ఆచరించినట్లు అనేకమైన ఉదాహరణలున్నవి.

**8. "...పెంతెకొస్తు వరకు ఎఫెసులో నిలిచియుందును."**
**(1కొరింథీ 16:8).**

ముందుగ తెలపబడిన రీతిగా, యిది యింకయు హెబ్రీయుల పెంతెకొస్తుయైయున్నది. కారణమేమనగా, అపొస్తలుడైన సౌలు యీ పండుగను యెరూషలేములో ఆచరించుటకు (రోమాలో కాదు) త్వరపడుచుండెను.

**16. "సాధ్యమైతే పెంతెకొస్తు దినమున యెరూషలేములో ఉండవలెనని పౌలు త్వరపడుచుండెను. గనుక అతడు ఆసియాలో కాలహరణము చేయకుండ ఎఫెసును దాటి**

**పోవలెనని, నిశ్చయించుకొని యుండెను.”**
**(అ.కార్యములు 20:16).**

నూతన ఒడంబడికలో పాపపరిహారార్థదినమును గూర్చిన వచనములను అనేక మంది క్రైస్తవులు కానలేకయున్నారు. అపొస్తులుల కార్యములు 27:9 వచనములో దానిని, “ఉపవాస” మందురు. ఎందుకనగా, పారంపర్యముగా, ఉపవాసముండు దినము పాపపరిహారార్థ దినము.

**9. “చాలాకాలమైన తరువాత ఉపవాస దినము కూడ అప్పటికి గతించినందున ప్రయాణముచేయుట అపాయకరమైయుండెను.”**
**(అ.కార్యములు 27:9)**

ఉపవాసదినము తరువాత శీతాకాలపు వాతావరణము వలన మధ్యధరా సముద్రములో ఓడ ప్రయాణము ప్రమాదకరమగుచున్నది. ఒక ముఖ్యమైన విషయమును గ్రహించవలసియున్నది, నూతన నిబంధన గ్రంథకర్తలు వారి గ్రామ్య భాషలో వీటిని రచియించిరి.

‘ఉపవాసము’ అను పదమును గ్రీకునుండి ఇంగ్లీషులోనికి చక్కగా అనువదించినప్పటికినీ, ఈ పదము, పాపపరిహారార్థ దినమును ఉదహరించుటకు వారి సొంత భాషలో వాడబడినదన్న విషయం గ్రహించనట్లయితే, అపొస్తులులు హెబ్రీయుల క్యాలెండరు వాడుచున్నారనెడి సత్యమును వారు గమనించక పోవచ్చును.

ధర్మశాస్త్రమును, ప్రవక్తల వచనములను నేను కొట్టివేయవచ్చితినని తలంచవద్దని, యేసు పలికిన హెచ్చరికలను క్రైస్తవ మతబోధకులు

మరచిపోయినట్లుగా అగుపడుతున్నది.

**17. "ధర్మశాస్త్రమునైను, ప్రవక్తల వచనములనైనను కొట్టివేయవచ్చితినని తలంచవద్దు; నెరవేర్చుటకే గాని కొట్టివేయుటకు నేను రాలేదు."**
**18. "ఆకాశమును భూమియు గతించిపోయిననే గాని ధర్మ శాస్త్రమంతయు నెరవేరువరకు దాని నుండి యొక పొల్లయినను ఒక సున్నయైనను తప్పిపోదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను."**
**19. కాబట్టి యీ యాజ్ఞలలో మిగుల అల్పమైన యొక దానినైనను మీరి, మనుష్యులకు ఆలాగున చేయు బోధించు వాడెవ్వడో వాడు పరలోక రాజ్యములో మిగుల అల్పుడనబడును; అయితే వాటిని గైకొని బోధించు వాడెవడో వాడు పరలోక రాజ్యములో గొప్పవాడన బడును."**
**(మత్తయి 5:17-19).**

యేసు, ధర్మశాస్త్రమునైనను, ప్రవక్తల వచనములనైనను కొట్టివేయుటకు రాలేదని తెలిపినను, అనేకమంది క్రైస్తవులు అదేచేయుటకు వచ్చినట్లు భావింతురు. యేసు పండుగలన్నియు నెరవేర్చుటకు వచ్చినందున, ఒకడు వాటిని పాటించ నవసరములేదని తెలుపుదురు.

ధర్మశాస్త్రమొక బ్యాంకు ఋణము లాంటిదని యీ క్రైస్తవుల వాదన: ఒకసారి ఆ ఋణము తీర్చివేసిన తరువాత, అప్పు "పూర్తిగా తీర్చబడినదని" చెప్పబడును, అందువలన ఆ అప్పు పూర్తిగా తీర్చబడినప్పుడు, అది ఇక

నిరర్థకమైనది అగును; ధర్మశాస్త్ర విషయమందును యిదే రీతియని వారి తలంపు.

అయితే ధర్మశాస్త్రము బ్యాంకు అప్పులాటిదా? ఒకవేళ మీరు ఒక అప్పును తీర్చివేసినప్పుడు, ఆ బ్యాంకుకున్న చట్టాలను పాటించనవసరము లేదా?

లూకా 4:18లో నజరేతులోని సమాజమందిరములో యేసు నిలబడి యెషయా 61వ అధ్యాయము వరకుయున్న ప్రవచనపు మొదటి భాగమును నెరవేర్చుటకు వచ్చినట్లుగా తెలిపెను:

**16. "తరువాత ఆయన తాను పెరిగిన నజరేతునకు వచ్చెను. తన వాడుకచొప్పున విశ్రాంతి దినమందు సమాజమందిరములోనికి వెళ్లి, చదువుటకై నిలుచుండగా"**
**17. "ప్రవక్తయైన యెషయా గ్రంథము ఆయన చేతి కియ్యబడెను; ఆయన గ్రంథము విప్పగా,"**
**18. "ప్రభువు ఆత్మ నా మీద ఉన్నది. బీదలకు సువార్త ప్రకటించుటకై ఆయన న్ను అభిషేకించెను. చెరలో నున్న వారికి విడుదలను, గ్రుడ్డివారికి చూపును, (కలుగునని) నలిగిన వారిని విడిపించుటకును ఆయన నన్ను పంపియున్నాడు.**
**(లూకా 4:16-19).**

యెషయాలో ఈ రీతిగా యున్నది:

**2. "మన దేవుని ప్రతిదండన దినమును..."**
**(యెషయా 61:2)**

అయన పునరాగమానము వరకు యెషయా 61:2లోని మాట యేసు నెరవేర్చనుద్ధేశించనప్పటికినీ, అందులో (యెషయా 61:1) మొదటి భాగమును నెరవేర్చుటకు తాను పంపబడియున్నట్లు తెలిపెను:

**20."ఆయన గ్రంథము చుట్టి పరిచారకుని కిచ్చి కూర్చుండెను. సమాజమందిరములో నున్నవారందరు ఆయనను తేరిచూడగా, ఆయన–నేడు మీ వినికిడిలో ఈలేఖనము నెరవేరినదని వారితో చెప్పసాగెను" (లూకా 4:20, 21).**

యెషయా 61:1 వాక్యమును యషువా నెరవేర్చెను. అయితే యెషయా 61:2 వాక్యమును (యెహోవా హితవత్సరమును మన దేవుని ప్రతిదండన దినమును ప్రకటించుటకు) నెరవేర్చుటకు ఆయన తిరిగి రావలసియున్నది గదా! ధర్మశాస్త్రమును ప్రవక్తల వచనములును యషువా పున:రాగమనమును గూర్చి పలుకుచున్నవి. అయితే, ధర్మశాస్త్రము ప్రవక్తల వచనములు కొట్టివేయబడినచో, ప్రవచనములో యీ రెండవ భాగమును నెరవేర్చుటకు యషువా యెట్లు రాగలడు?

క్రైస్తవులు నిజంగా కోరేది ఇదేనా? ఈ ప్రవచనములోని రెండవ భాగమును ఆయన తిరిగి వచ్చి నెరవేర్చలేడని క్రైస్తవుల నమ్మకమా? అందుకొరకేనా ధర్మశాస్త్రము మరియు ప్రవక్తల వచనములు కొట్టివేయబడినవని వారు ఎదురు చూచుట?

క్రైస్తవుల ఊహ నిజమైనదయినచో (అనగా ధర్మశాస్త్రము ప్రవక్తల వచనములు కొట్టివేయబడినవని) పండుగలు రాబోవు వాటి ఛాయయేయని అపోస్తలుడైన పౌలు ఎందుకు తెలుపుచున్నాడు? ఇంగ్లీషు తర్జుమాలోయున్న పొరపాట్లు బట్టి, అనేకులు గ్రహించుటలేదు గాని, కొలస్సీయులకు 2:16–17లో

నీరీతిగ వ్రాయబడియున్నది.

> **16. "కాబట్టి అన్నపాన విషయములో నైనను, పండుగ అమవాస్య విశ్రాంతిదినము అనువాటి విషయములో నైనను, మీకు తీర్పు తీర్చునెవనికిని అవకాశ మియ్యకుడి."**
> **17. "ఇవి రాబోవు వాటి ఛాయయేగాని నిజస్వరూపము క్రీస్తులో ఉన్నది."**
> **(కొలస్సయులకు 2:16-17. కె.జె.వి)**

మనము ఏమితిందువెూ, ఏమి త్రాగుదువెూ, ఏ దినమున ఆచరించుదుమో అను విషయములలో తీర్పు తీర్చుటకు మనమెవ్వరికిని అవకాశమియ్యరాదని కింగ్ జేమ్సు అనువాదము తెలుపుచున్నట్లు కనబడుచున్నది. నిజ స్వరూపము క్రీస్తులో యున్నందున, మనము ఆదివారము మరియు ఈస్టరు పాటించినను, లేక అపొస్తలులు ఆరాధించిన దినములు అవలంభించినను ఏ బేధము కనబడదని యీ వాదన తెలుపుచున్నది.

అయితే యీ భావములో కొన్ని చిక్కులు గలవు.

దీనిని గ్రీకు వాక్యములలో చూచినట్లయిన, స్పష్టత కొరకు నడుమవేయబడిన మాటలు (బ్రాకెట్లలో ఉన్న పదములు), అవి ఏవనగా (దినములు) మరియు (ఉన్నది) అనునవి కానరావు. కింగ్ జేమ్సు తర్జుమాలోనే యీ మాటలు కనబడుచున్నవి. ఎందువలననగా, ధర్మశాస్త్రము మరియు ప్రవక్తల వచనములు కొట్టివేయబడినవనెడి అభిప్రాయమునకు సరిపడునట్లుగా దీనిని వ్రాసిరి.

ఆయన మాటలతో దేనిని కలుపకూడదు గనుక, (ద్వితియోపదేశకాండము 4:2, సామెతలు 30:6) మనము ఈ (దినములు) మరియు (ఉన్నది) అనునవి

యిందులో కానరానందున, వీటిని తీసివేసి యేరీతి భావము రాగలదో చూడవలసియున్నది.

ఈ క్రింది ఆ వాక్యభాగమున్నది. ఇందులో వారు చేర్చిన మాటలు (దినములు) మరియు (ఉన్నది) లేవు.

**16. "కాబట్టి అన్న పానముల విషయములోనైనను, పండుగ అమవాస్య విశ్రాంతి దినము అనువాటి విషయములోనైనను, మీకు తీర్పు తీర్చునెవనికిని అవకాశమియ్యకుడి."**
**17. "ఇవి రాబోవు వాటి ఛాయయేగాని నిజ స్వరూపము క్రీస్తులో ఉన్నది."**
**(కొలస్సయులకు 2:16, 17)**

ఈ వాక్యమును క్షుణ్ణంగా పరిశీలించినచో, మూడు ప్రాముఖ్యమైన విషయములు కనుగొందుము (1-2-3):

**1. అన్నపానములోనైనను, పండుగ అమవాస్య విశ్రాంతి దినము అనువాటి యందు, మీకు తీర్పు తీర్చునెవనికిని అవకాశమియ్యకుడి.**
**2. ఇవి రాబోవు వాటి (ప్రవచనపు) ఛాయయే.**
**3. నిజస్వరూపము మెస్సయా (క్రీస్తు) లో ఉన్నది.**

ఇంగ్లీషు భాషలో యీ వాక్యములు సరిగ్గా వ్రాసినట్లయిన, పండుగలు ఛాయలు మాత్రమేయని పౌలు తెలుపుచున్నట్లు చూడగలము:

**16. "క్రీస్తులోయున్న నిజస్వరూపము తప్ప, అన్నపానముల విషయములోనైనను, పండుగ అమవాస్య విశ్రాంతిదినము అనువాటి విషయములోనైనను మీకు తీర్పు తీర్చ నెవనికిని అవకాశమియ్యకుడి. ఈ పండుగలు రాబోవు వాటి ఛాయలే."**
**(కొలస్సయులకు 2:16-17).**

పండుగలు పాటించులో ఏమియు లేదని చెప్పుటకు బదులు, రాబోవు వాటి (ప్రవచనపు) ఛాయలుగా పండుగలు ఉన్నందున, అమవాస్య, విశ్రాంతి దినము మరియు పండుగలు అనునవి పాటించవలెనని పౌలు తెలుపుచున్నాడు.

న్యూ ఇంటర్నేషనల్ ఇంగ్లీషు తర్జుమాలో పౌలు యొక్క నిజభావము కానవచ్చుట లేదు, కాని తెలుగు భాషలోయున్న వచనము యధాతధముగా అర్థమిచ్చుచున్నది.

ఈ న్యూ ఇంటర్ నేషనల్ తర్జుమా ప్రకారముగా రాబోవు వాటి సంభవాల ఛాయలన్నియు నిరర్థకమయినట్లుగా చూడగలము. ఈ తర్జుమ తెలుపునదేమనగా, యేసు రక్షకుడు (మెస్సయా) అని నమ్మినట్లయితే చాలు, పండుగ, అమవాస్య విశ్రాంతి దినములు పాటించకపోయినను ఏమి జరగదు అని చెబుతున్నది.

పండుగ దినములు రాబోవు ప్రవచన వాక్యములకు ఛాయయేయనెడి తలంపు పౌలు ద్వార ఆరంభమయినది కాదు. పస్కా పండుగ నెరవేర్పుగా యషువా వచ్చి యున్నాడు. ఆయన ఆరోహణానంతరము పెంతుకొస్తు పండుగ దినముకు యెరూషలేములోని దేవాలయములో ప్రతి విశ్వాసి యుండవలెననుట అతి ప్రాముఖ్యమైన విషయం:

**1. “పెంతెకోస్తను పండుగ దినము వచ్చినప్పుడు అందరు ఒకచోట కూడియుండిరి.”**
**2. “అప్పుడు వేగముగా వీచు బలమైన గాలివంటి యొక ధ్వని ఆకాశము నుండి అకస్మాత్తుగా, వారు కూర్చుండి యున్న యిల్లంతయు నిండెను.”**
**(అ.కార్యములు 2:1-2).**

సంఘ ఫాదరుల వాదన ప్రకారముగా యేసు మరణమొక మలుపు అయినచో, అపొస్తలుల కార్యములు 2వ అధ్యాయము ప్రకారము విశ్వాసులు దేవాలయములో యుండనవసరము లేదు. వారెక్కడనున్నను ఆత్మ వారిమీద కుమ్మరించబడును.

ధర్మశాస్త్రము మరియు ప్రవక్తల వచనములు తక్షణమే రద్దు చేయబడలేదని, క్రైస్తవ మత వాదన; అయితే యషువ మరణము మూడు లేక నాలుగు వందల సంవత్సరముల కాలములో గొప్ప మార్పును తీసుకొని వచ్చినది. ఈ సమయములో విశ్వాసమునకు బహుళమైన మార్పులు చేయుటకు సంఘ పితరులకు అధికారము సంక్రమించినది.

ఈ మార్పులన్నియు సక్రమమయినవని క్రైస్తత్వము స్థిరముగా చెప్పుచున్నది. ఇవి పెండ్లి ఒడంబడికకును, ప్రవచనములకును, యేసు మాటలకును,మరియు అపోస్తులుల వ్రాతలకును భిన్నమైనవి.

మొదటి శతాబ్ధమొక ప్రత్యేకమైన కాలమని సంఘము నొక్కి వక్కాణించుచున్నది. మరియు వారికి ఉత్తమమైనది మరొక్కటి తెలియనందున అపోస్తలులు యింకా పండుగలు ఆచరించుచు వచ్చిరి.

యావే యొక్క ఒడంబడిక విషయంలో సంఘ పితరులు అద్భుతమైన మార్పులు తీసుకొనివచ్చెదరు అన్న విషయం అపొస్తలులకు తెలియకపోయినదని

లేనిచో అపొస్తలుల గ్రంథము వ్రాయబడుచున్న సమయములోనే దానిని వ్రాయుట నిలిపివేసివుండేవారని సంఘము చెబుతున్నది.

దీనికి భిన్నముగా, యూదులు అతి ప్రాముఖ్యమైన సంఘటనలు అన్నికూడా ఎల్లప్పుడూ పండుగలు ఆచరించు సమయములోనే సంభవిస్తాయని బోధించేవారు.

యావే ఆత్మ యిచ్చిన ఉపదేశములు చట్టబద్ధము చేయబడుటయే తోర అనునది. ఇశ్రాయేలు ప్రజలు ఐగుప్తుదేశము నుండి బయలుదేరిన ఏబది దినములకు (అనగా పస్కా పండుగ తరువాత), పెంతెకోస్తునాడు సీనాయి పర్వతము (హోరేబు పర్వతము) వద్ద యీ చట్టబద్ధమైన తోరను పొందిరి.

కొన్నివేల సంవత్సరముల అనంతరము, అపొస్తలుల కార్యములు రెండవ అధ్యాయములో పేర్కొన్న ప్రకారము పెంతెకోస్తునాడు తిరిగి ఆత్మ క్రుమ్మరించ బడినది. ఈసారి ఆత్మనడుపుదల చట్టబద్ధముగాక విశ్వాసులపై స్వయాన పరిశుద్ధాత్ముడే క్రుమ్మరింపబడెను.

ఈరీతిగా, పెంతెకోస్తు పండుగకు అనుగుణమైన రెండు నెరవేర్పులు సంభవించినవి. కాబట్టి, తఱచుగా జరుగుచున్న నెరవేర్పులు ఒక నమూన అయినను, యిక ఎన్నడును మరొక నెరవేర్పు జరుగదని సంఘము బోధించుచున్నది. అయితే, ఇది నిజమేనా?

ఇశ్రాయేలు ప్రజలు సీనాయిలోని అరణ్యములో గుడారములలో నివసించుట ద్వారా వారు ఈ గుడారముల పండుగలను అదివరకే ఒకసారి నెరవేర్చిరన్న విషయాన్ని ఒకసారి గుర్తుచేసుకుందాం.

దీని రెండవ నెరవేర్పు యషువా పుట్టినప్పుడు సంభవించినది. డిశంబరు 25వ తేదీన ఆయన జన్మించినట్లు క్రైస్తవులు బోధించుచున్నారు. అసలు సత్యమేమనగా, గుడారాల పండుగ తొలిరోజునే ఆయన జన్మించినాడు. అందుకే యోహాను యిరీతిగ వ్రాయుచున్నాడు:

**14. “ఆ వాక్యము శరీరధారియై... మన మధ్య నివసించెను.” (యోహాను 1:14).**

(ఇంగ్లీషులో ఈ విధముగానున్నది, **14. And the Word became flesh, and tabernacled among us - John 1:14)**

వేరొక తర్జుమాలో “ఆయన గుడారము మనమధ్య నెలకొలిపెను,” అని వుండును, ఇందులోకూడా అదే అర్థము ధ్వనించును.

యేసు డిశంబరు 25వ తారీఖున పశువుల శాలలో గుర్రాలు, గాడిదల మధ్య జన్మించి, పొత్తిగుడ్డలతో చుట్టబడి, ఎండిన గడ్డిపై పరుండినట్లు క్రైస్తవ్యము బోధించుచున్నది. ఈ కథ రోమన్ కతోలిక్ సంఘపు కల్పిత గాథయైనను, సత్యముకు ఇది దూరముగా ఉన్నది.

క్రైస్తవమతము హెబ్రీభాషకు విలువ యివ్వనందున, హెబ్రీ భాషలో “పశువుల తొట్టి” అను పదముకు “గుడారము” అని అర్థమున్నదని చాలామంది క్రైస్తవులకు తెలియదు. యేసు జన్మమును గూర్చి యీ రీతిగ చదువవలెను:

**7. “తన తొలిచూలు కుమారుని కని, పొత్తి గుడ్డలతో చుట్టి, సత్రములో (గుడారములో) వారికి స్థలము లేనందున ఆయనను పశువుల తొట్టిలో పరుండబెట్టెను.” (లూకా 2:7).** (ఇంగ్లీషులో ఈ విధముగా నున్నది: **7. And she brought forth her firstborn Son, and wrapped Him in swaddling cloths, and laid Him in a tabernacle, because there was no room for them in the inn. Luke 2:7)**

మెస్సయాను పెంచగలిగే ధన్యత ఆజ్ఞలను గైకొనుచున్న భక్తిగల

హెబ్రీయులైన ఆ దంపతులకు కలుగుట బహుయుక్తమైన సముచితమైన విషయం. ఇది యోసేపు మరియు మరియమ్మలెట్టివారో తెలుపుచున్నది.

పురుషులందరు, ఇశ్రాయేలీయులుగా పరిగణింపబడుటకు సంవత్స రములో మూడు పర్యాయములు యెరూషలేముకు తీర్థయాత్ర జరుపవలెననెడి ఆజ్ఞయున్నందున, యోసేపు, మరియలు తీర్థయాత్ర పండుగ జరుపుటకు యెరూషలేముకు వచ్చిరి.

తోర ఆజ్ఞలో యున్న ప్రకారము, యేడు దినములు, స్వదేశీయులైన ఇశ్రాయేలీయులు యెరూషలేముకు వచ్చి, గుడారములలో (తాత్కాలికముగా) నివసించవలెనని ఆజ్ఞయున్నది. హెబ్రీ భాషలో వీటిని, "సుక్కోట్"(Sukkot) అందురు. అయితే ఇంగ్లీషు భాషలో ఈ గుడారములను, "బూత్స్" (booths) (అనగా, సత్రము) అని పిలుచుదురు.

**42. "నేను ఐగుప్తు దేశములో నుండి ఇశ్రాయేలీయులను రప్పించినప్పుడు, వారిని పర్ణశాలలో నివసింపజేసితినని మీ జనులు ఎరుగునట్లు ఏడు దినములు మీరు పర్ణశాలలలో నివసింపవలెను."**
**43. "నేను మీ దేవుడనైన యెహోవాను."**
**(లేవీయకాండము 23:39-43).**

"తోర"లో యున్న ఆజ్ఞకు, విధేయులై యేసేపు మరియలు యెరూషలేము కు వచ్చియున్నను, వారు ముందుగానే ఒక సత్రములో యుండుటకు తలంచియున్నారు. ఎందువలననగా, యూదమత బోధకులు ఆజ్ఞలను పాటించుట ముఖ్యమని బోధించినను, మానవ జీవితమును కాపాడుట అతి ఉన్నతమైన ఆజ్ఞగా వారు బోధించుచుండిరి.

యూద మతాధికారుల చట్టము అప్పటికి ఇప్పటికి ఒకే మాదిరిగా నుండెను. గర్భిణిలు, అస్వస్థగా నున్నవారు, వృద్ధులు ఆరోగ్యము సంరక్షణ కొరకు గుడారములో నిద్రించవలసిన అవసరములేదు, వారు సత్రములో ఒక గదిని అద్దెకు తీసుకొని అందులో వుండవచ్చును. వాక్యమును బట్టి మనము తెలుసుకొనవలసినదేమనగా, ఆ సత్రములో వారికి స్థలము దొరకలేదు, మరియు గర్భవతిగా యున్నను, యేసేపు మరియలు ఒక గుడారములో (పశువుల శాలలో) ఉండవలసివచ్చెను.

ప్రవచన వాక్యము నెరవేర్పుకొరకు యేసు పర్ణశాల పండుగల తొలి రోజున జన్మించునట్లు ఈ రీతిగ జరిగెను. పండుగలకు సంబంధించిన ప్రవచన వాక్యములు నెరవేరునట్లుగా ఇశ్రాయేలీయులలో సంభవించు ప్రతి ప్రవచన సంఘటన పండుగల సమయములోనే జరుగునని యూదులు బోధించిరి.

ఈ పండుగల నెరవేర్పు అవసరతలేదని తలంచకమునుపు, రాబోవునట్టి, పర్ణశాలల పండుగ మూడవ నెరవేర్పును గూర్చి జకర్యా 14లో ప్రవచించు చున్నాడు:

**16. "మరియు యెరూషలేము మీదికి వచ్చిన అన్యజనులలో శేషించినవారందరును సైన్యములకు అధిపతియగు యెహోవాయను రాజునకు మ్రొక్కుటకును పర్ణశాల పండుగ ఆచరించుటకును ఏటేట వత్తురు."**
**17. "లోకమందుండు కుటుంబములో సైన్యములకు అధిపతియగు యెహోవాయను రాజునకు మ్రొక్కుటకై యెరూషలేమునకు రాని వారందరి మీద వర్షము కురువకుండును."**
**(జకర్యా 14:16, 17).**

ప్రకటన గ్రంథములో ప్రవచింపబడినట్లుగా, నాలుగవ నెరవేర్పు కూడయున్నది:

**3. "అప్పుడు – ఇదిగో దేవుని నివాసము మనుష్యులతో కూడా ఉన్నది, ఆయన వారితో కాపురముండును, వారాయన ప్రజలైయుందురు. దేవుడు తానే వారి దేవుడైయుండి వారికి తోడైయుండును."**
**(ప్రకటన 21:3).**

రోమీయుల కల్పిత కథకు మారుగా, డిశెంబరు 25వ తేదీన యేసు జన్మించియుండలేదు. మొదటిగా, డిశెంబరు 25 శటుర్నాలియ (Saturnalia) (లేక బక్కన్నాలియ (Bacchanalia)) అను రోమీయుల పండుగ. మెస్సీయా గౌరవార్థము ఈ పండుగ పేరును రోమన్ కథోలిక్కు సంఘము మార్చినది. అంతమాత్రముచే ఇది అన్యుల పండుగగా లేకుండపోలేదు. పేరు మార్చిన ఈ అన్యుల పండుగను ఆచరించుట తగదని దైవ ఒడంబడిక తెలుపుచున్నది. (ద్వితీయోపదేశకాండము 12:30).

రెండవది, శిష్యులు గాని డిశంబరు 25ను ఆచరించియుండినచో, అది వ్రాయబడియుండెడిది. "క్రిస్మసు" అను పదము లేఖనములో నెక్కడను కానరాదు.

మూడవది, హెబ్రీయుల క్యాలండరులో డిశంబరు ఒక నెలపేరు కూడ కాదు. వారి క్యాలండరులో కానరాని అన్యుల పండుగను శిష్యులు ఎందుకు ఆచరించియుందురు?

నాలుగవది, తండ్రియైన దేవుడు కొన్ని దినములు ఆరాధనకు ఏర్పరచి, సృష్టి సమయమందు విశ్రమించగా (యితర పండుగ దినముల ఆచరణ ఆయన

బహిష్కరించగా) మెస్సయా రాకవలన ఆ దినములు ఎట్లు మారగలవు? ఆరాధన దినములు గూర్చి ఏ ఒక్క ప్రవచనము పలుకలేదు కదా?

నా తండ్రి యింట మీకు స్థలము సిద్ధపరచ వెళ్ళుచున్నానని తన పెండ్లికుమార్తెకు యేసు చెప్పెను:

**2. "నా తండ్రి యింట అనేక నివాసములు కలవు, లేనియెడల మీతో చెప్పుదును; మీకు స్థలము సిద్ధపరచ వెళ్ళుచున్నాను."**
**3. "నేను వెళ్ళి మీకు స్థలము సిద్ధపరచిన యెడల నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరలా వచ్చి నా యొద్ద నుండుటకు మిమ్మును తీసికొని పోవుదును."**
**(యోహాను 14:2, 3)**

యేసు నిజముగా శ్రేష్టమయిన కుమారుడు. ఆయన తన తండ్రి యింటికి తన పెండ్లికుమార్తెను తీసుకు రానైయున్నప్పుడు, ఆయన తండ్రి ఏ అన్యుల పండుగను ఆచరించకూడదని, ఏ అన్యుల దినమందు విశ్రమించరాదని పలికెనో, వాటిని ఆచరించిన తన ప్రియురాలిని ఎందుకు అక్కడికి ఎందుకు తీసుకువెళ్ళును?

ఆయన తండ్రి ఆజ్ఞలను గైకొనగోరిన, ఆయనను ప్రేమించిన యితర కన్యలుండగా, వీరిని ఎందుకు తీసుకొనివెళ్ళును?

# సంఘము ఒక తాత్కాలపు వాహనము

## (The Church as Temporary Vehicle)

ధన్యతలలో యేసు తనను వెంబడించు వారిని రక్షణకు విశాలమైనది, సుళువైన మార్గమును ఎన్నుకొనవద్దని, అది వారిని నాశనమునకు నడుపునని వారిని హెచ్చరించెను.

> **13. "ఇరుకు ద్వారమును ప్రవేశించుడి; నాశనమునకు పోవు ద్వారము వెడల్పును, ఆ దారి విశాలమునై యున్నది, దాని ద్వారా ప్రవేశించువారు అనేకులు."**
> **14. "జీవమునకు పోవు ద్వారము ఇరుకును ఆ దారి సంకుచితమునై యున్నది. దాని కనుగొనువారు కొందరే."**
> **(మత్తయి 7:13–14).**

ఏడు వచనముల అనంతరము, "ప్రభువా" అని పలికుతూ దేవుని రాజ్యములో చేరలేని జనములను గూర్చి యేసు హెచ్చరించెను:

> **21. "ప్రభువా, ప్రభువా, అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోకరాజ్యములో ప్రవేశింపడుగాని పరలోక మందున్న నా తండ్రి చిత్త ప్రకారము చేయువాడే ప్రవేశించును."**
> **22. "ఆ దినమందు అనేకులు నన్ను చూచి – ప్రభువా,**

**ప్రభువా మేము నీ నామమున ప్రవచింపలేదా? నీ నామమున దయ్యములను వెళ్ళగొట్టలేదా? నీ నామమున అనేకమైన అద్భుతములు చేయలేదా? అని చెప్పుదురు.**
**23. "అప్పుడు – నేను మిమ్ముని ఎన్నడును ఎరుగను; అక్రమము చేయువారలారా, నా యొద్దనుండి పొండని వారితో చెప్పుదును."**
**(మత్తయి 7:21–23).**

యేసు క్రీస్తు క్రైస్తవులను తిరస్కరించుట అసంభవముగా కనపడును. అయితే, భూమి మీద క్రైస్తవులు మాత్రమే ఈ విధముగా చేయగలరు.

1. వారు "అనేకులు"
2. ఆయన నామమును పిలుతురు మరియు
3. ఆయన నామము పేరట దయ్యములను పారదోలుదురు
4. ఆయన నామమున అనేక మహాత్కార్యములు చేయుదురు
5. అయితే, ధర్మవిరుద్ధముగా నడుచువారు (ధర్మశాస్త్రమును పాటించరు)

వీటన్నిటి భూమి మీద పాటించువారు క్రైస్తవ సమూహము మాత్రమే. కనుక సులువైన, విశాలమైన క్రైస్తవ సిద్ధాంతములను అంగీకరించరాదని యిది ఒక హెచ్చరికయైయున్నది.

అయితే, యూదుల మెస్సీయ (యేసుక్రీస్తు) క్రైస్తవ మతమును ఎందుకు విసర్జించున్నాడు? భూమీ నలుమూలలకు సువార్తమానమును ప్రకటించు వాహనము క్రైస్తవ మతము కాదా?

అవును, అది నిజమైయుండును. మెస్సయ్య క్రైస్తవ్యమును అంతములో తృణీకరించుటకు గల కారణం ఏమనగా, దేవుని రక్షణ ఏర్పాటులో అనేకమైన మెట్టులు ఉన్నాయి, వాటిలో క్రైస్తత్వము ఒక్క మధ్యాంతర మెట్టు మాత్రమే. ఈ

విషయములు తర్వాత అధ్యాయములలో కాననగును. అంతము వరకున్న గురిని చేరని వారు శ్రేష్ట రూపమును పొందజాలరు. అందువలన పెండ్లికుమార్తెవలే వారు ఆయన యొద్దకు తీసుకొనిరాబడలేరు.

ప్రతీది సృష్టి కర్త హస్తము ద్వారా సంభవించునని దైవజ్ఞానము తెలుపుచున్న పక్షములో మరి ఈ క్రైస్తవమతము ఎందుకు అభివృద్ధిచెందబడు చున్నది?

యూదులు దానిని విసర్జించినందున యూదయ ప్రాంతములలో క్రైస్తవ మతము అభివృద్ధి చెందియుండలేదు. తోర అను ధర్మశాస్త్రము చిర కాలముండునదని యూదయలో యున్న యూదులకు తెలియును. దైవ నిబంధనకు విరోధముగా చెప్పుయే సిద్ధాంతమునైనను (హెల్లేనీయుల క్రైస్తవ్యము) వారు విసర్జించియుందురు.

యూదుల యొక్క యూదయ ప్రాంతముల వెలుపల మాత్రం అది వేరొక గాధ. యూదులు కాని వారికి ఈ పెండ్లికుమారుని నిబంధనల గూర్చి తెలియక, దానిని ఆక్షేపగ్రస్తమైనదిగా భావించుదురు. ఈ నిబంధనలోని ప్రముఖ ఆజ్ఞలను పాటించ నవసరతలేకుండా, యూదులు కానివారు ఆ నిబంధనకు చేరువుగా వుండుటకు క్రైస్తవ మతము ఉపయోగ పడినది. తిరిగి వచ్చు ఎఫ్రాయీయులకు ఇది ఒక మధ్యంతర బాటయై యున్నది.

ఒకని ఆత్మీయ ఉనికిలో మార్పు చూపవలసి యున్నదని తోరా ధర్మశాస్త్రము తెలుపుచున్నందున, దీనిని అవలంభించుట కష్టసాధ్యమైన పనియై యున్నది. తోరాను మనస్సార పాటించవలెనన్న, హెబ్రీ భాషకు, మోషే ధరన్మశాస్త్రమునకు, మరియు ఇశ్రాయేలు ప్రాంతమును గురించిన బరువు భారములను మోయవలసియున్నది. ఆ రీతిగ జరిగిన నాడు, ఒకడు అమెరికావాడు, రోమీయుడు, లేక గ్రీకు దేశస్థుడని పిలువబడనవసరము లేదు. అట్టి వారు ఆత్మీయ ఇశ్రాయేలీయులలో భాగమవగలరు. ఐహిక ఆశలను, భూలోక

భోగములను విసర్జించి, వారి కోరికలకన్న తండ్రి చిత్తములకు ప్రాధాన్యమిచ్చెదరు.

అయినను, ఇతర దేశములలోయున్న వారెన్నడును ఆత్మీయ జీవితములోను, దేశభక్తియందును అసంతృప్తిగా నుండరు. కాబట్టి అట్టి వారికి మీరు రక్షణ పొందగోరినట్లు హెబ్రీ భాషను నేర్చుకొని, మోషే ధర్మశాస్త్రమును గైకొని, ఇశ్రాయేలీయుల దేశాచారములు పాటించమని చెప్పుట బహు క్లిష్టమైన భారముగా యుండును. అట్టి సిద్ధాంతాలు గ్రీకు – రోమా ప్రాంతీయులకు అసాధారణమైనవిగా, ఆచరించుటకు ఆటంకములుగా కనబడును.

దానికి ప్రతికూలముగా, మార్పు చెందగోరువాడొకడు ఒక క్రైస్తవునితో సంభాషించినట్లయితే, అతడు చెప్పివుండేవాడు, కేవలం యేసు నామము నుచ్చరించి, ఆయన ప్రేమలో నడుచుకొనినచో చాలునని ఆ క్రైస్తవుడు తెలిపియుండేవాడు. బావి యొద్ద సమరియ స్త్రీతో యేసు పలికిన మాటలకు నజరేయులైన ఇశ్రాయేలు సిద్ధాంతములకు ఎట్టి పొందిక లేదని ఆ క్రైస్తవుడు తెలియపర్చగలిగి యుండేవాడు.

**21. “అమ్మా – ఒక కాలము వచ్చుచున్నది, ఆ కాలమందు ఈ పర్వతము మీదనైనను యెరూషలేములో నైనను మీరు తండ్రిని ఆరాధింపరు.” నా మాట నమ్ముము.”**

**22. “మీరు మీకు తెలియని దానిని ఆరాధించువారు, మేము మాకు తెలిసిన దానిని ఆరాధించువారము; రక్షణ యూదులలో నుండియే కలుగుచున్నది.”**

**23. “అయితే యదార్థముగా ఆరాధించు వారు ఆత్మతోను సత్యము తోను తండ్రిని ఆరాధించు కాలము వచ్చుచున్నది; అది ఇప్పుడును వచ్చే యున్నది; తన్ను**

**ఆరాధించు వారు అట్టివారే కావలెనని తండ్రి కోరుచున్నాడు.”**
**24. “దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించు వారు ఆత్మతోను సత్యముతోను ఆరాధింపవలెననెను.”**
**(యేకానన్ (యోహాను) 4:21-24)**

యెరూషలేములో మీరు తండ్రిని ఆరాధింపరని యషువా పలికినందున, యెరూషలేము పట్టణం మీద దృష్టి నిలిపిన నజరేయుల సిద్ధాంతము తప్పు అభిప్రాయముగా మత మార్పిడిగోరుచున్నవాడు నిర్ణయించును. ప్రేమయే ప్రాముఖ్యమనియు, హెబ్రీ భాషనేర్చుకొనుట, ధర్మశాస్త్రమును పాటించుట, దశాంశమిచ్చుట, మరియు ఇశ్రాయేలు దేశపు భారమును మోయుట అనునవి ఇక ఉండబోవని తెలుసుకున్న క్రైస్తవునకు ఎంతో ఉపశమనము కలుగును.

సజీవుడైన దేవుని వారి పెదవులతో ఆరాధించుట, పొరుగు వారిని ప్రేమించి నిత్యజీవము పొందుట అనునవి నూతన విశ్వాసి ఒక పరలోక బహుమానముగా భావిస్తాడు. అన్యుల దినములైన ఆదివారము ఆరాధన అవలంభించుట అతనికి ఎంతో తీపికరమైనదగును.

సత్యము పోయి, కడకు అర్ధసత్యము రాగలదని, రావలసియున్న సంభవము వారి కెదురుగానే సంభవించుట చూచిన అపోస్తలులకు అది ఎంతో ప్రయాసకరమైనదిగా ఉండియుండును.

అయితే, మరొక రీతిగ తలంచినప్పుడు, క్రైస్తవుల ద్వారా నజరేయులు నిర్మూలనము చేయబడుటకు యావే అనుమతించుటనునది, యావత్ ప్రజకు ఆయన దయారస కార్యమాయెను. ఇది పతనమైన ఆదామును కడపటి రక్షణకు అంత చేరువుగా తెచ్చెను.

పతనమైన ఆదాము వంశీయులైన పాపులకు సయితము పరలోక

రాజ్యము నొసగబడునని యేసు పలికిన ఉపమానములందు ఉదహరించి యున్నాడు.

**33. "ఆయన మరియొక ఉపమానము వారితో చెప్పెను–పరలోక రాజ్యము, ఒక స్త్రీ తీసికొని పిండి అంతయు పులిసి పొంగువరకు మూడు కుంచముల పిండిలో దాచిపెట్టిన పుల్లని పిండిని పోలియున్నది." (మత్తయి 13:33).**

యేసు అనేక సార్లు ఈ లోకపు ప్రజలను గోధుమలతో పోల్చెను; మరియు పిండి అంతయు పులిసి పొంగునట్లుగాచేయుదానితో ధర్మవిరుద్ధమైన క్రైస్తవ మతమును ఆయన పోల్చినట్లు తేటతెల్లమగును. క్రైస్తవులను తిరిగి నజరేయుల ఆది విశ్వాసమునకు మరలించుటకుగాను పిండి అంతయు పులిసినదిగా చేయునట్టి శుద్ధీకరణాగ్ని మిగిలియున్నది. ఇదంతయూ జరిగిన తరువాత మిగిలినది రాజార్హతగల నైవేద్యపు రొట్టెలు మాత్రమే.

అయినను, క్రైస్తవులలో అనేకులు ఆదిమ విశ్వాసానికి తిరిగి రాలేరని యషువా స్పష్టము చేస్తున్నాడు. ఆయన మత్తయి 7వ అధ్యాయములోచెబుతూ, నాశనమునకు పోవు ద్వారము వెడల్పును, ఆ దారి విశాలమునైయున్నది, దాని ద్వారా ప్రవేశించువారు అనేకులు అని సెలవిస్తున్నాడు; అది తన సూచనలను పాటించని వారు ఎన్నుకొను మార్గమైయున్నది. వారు ఆయనను 'ప్రభువా' అని పిలుచుచున్ననూ, ఆయన వారిని తృణీకరించును.

ఆ విధంగా, క్రైస్తవ్యం అనునది, సులభతరమైన క్రైస్తవ వాగ్దానములను అంగీకరిస్తూ, ఆయన నిబంధనలను తృణీకరించువారి విషయంలో వారికి తొట్రుపాటుకలిగించు రాయివలెను, పులియజేయు పదార్థమువలెను వున్నది.

# మెస్సీయా కు విరోధియైన పోపు

## (The Papacy As Anti-Messiah)

రోమా సామ్రాజ్యమునకు అధికార మతముగ క్రైస్తవమతమును యెంపిక చేయుక మునుపు, వారిది మైత్రేయ మతము. మైత్రేయ మతములో సూర్యారాధనగలదు. మరియు మైత్రేయ మతములో సూర్యదేవుడు (రా) స్వయంగా రోమా చక్రవర్తిని కలుసుకునేవాడని తలంచేవారు.

రోమా చక్రవర్తికి ఎల్లప్పుడు వారి దేవత తోడుగా నుండునని రోమా ప్రజలు నమ్మినందున, ఆయనకు ఆ ప్రజల యందు తిరుగులేని అధికారమును, గౌరవమును లభించెను. ఆ దైవ సమానునిగా యున్న వానికి అవిధేయత చూపుట భిన్నమతావలంబనముగాను, మరియు రాజద్రోహముగాను పరిగణించిరి.

మైత్రేయ మతము నజరేయుల విశ్వాసమువలే (తోర) ధర్మశాస్త్రాను సారమైనది కాదు. ధర్మశాస్త్రము మానవుల పూజించుట విగ్రహారాధనని బోధించుచున్నది. యెహోవా దేవుడు విగ్రహారాధనను నిషేధించెను. అందును బట్టి నజరేయుల యెడల రోమా చక్రవర్తుల కున్న ద్వేషమును మరుగుపరచ లేకపోయిరి. చక్రవర్తులు దైవసమానులు కారని ప్రజలకు బోధించుటవలన, చక్రవర్తుల గౌరవము, అధికారమును నజరేయులు తగ్గించిరి. అది ఏ రాజకీయనాయకునికి మ్రింగుడు పడలేదు.

అదే కారణముల వలన రోమా చక్రవర్తులు క్రైస్తవులను తూలనాడిరి. రాజులకు రాజైన యషువాకు తప్ప, మరెవ్వరికిని, అనగా కైసరుకు రాజభక్తి చూపరాదని క్రైస్తవమతము బోధించినది. ఇది చక్రవర్తుల అధికార క్రమమును బలహీన పర్చినది. అయితే దీనిని ఒక తెలివైన చక్రవర్తి తన కనుకూలముగా మళ్ళించు మార్గమొకటి కనుగొన్నాడు.

క్రైస్తవ మతము తోర లేక ధర్మశాస్త్రము మీద ఆధారపడిలేనందున, చక్రవర్తి దైవసమానుడని లేఖనములో చూపగలిగినట్లయిన, అప్పుడు కాన్‌స్టాంటీను చక్రవర్తి క్రైస్తవ మతమును రాజ్యమతముగా ప్రకటించి, తాను దైవసమానునిగా తనను ఆరాధించాలని ప్రజలకు బోధించసాగాడు.

చరిత్ర ప్రకారము రోమా చక్రవర్తియైన కాన్‌స్టాంటీను సూర్యారాధికుడుగా పెరిగిన వాడు. క్రీ.శ. 312వ సంవత్సరములో గాల్ (ఫ్రాన్సులో నొక భాగము) అను ప్రాంతములో సూర్యదేవత అపొల్లో దగ్గరున్నప్పుడు, కాన్‌స్టాంటీనుకు ఒక కలవచ్చినట్లుగా ఆయన చెప్పుకున్నాడు. ఆ కలలో ఆయనకు "క్రీస్తు" దర్శనమిచ్చి, ఆయన నామమునకున్న మొది రెండు అక్షరములను సిపాయిల డాలుల మీద చెక్కమని తెలిపినట్లుగా వ్రాసెను. ఆ మరుసటి దినమున ఆయనకు వర్తమానము వచ్చిన సమయములో సూర్యుని మీద సిలువను చూచినట్లు, "ఈ గుర్తును బట్టి నీవు విజయుడవు" (ఎన్ హాక్ సిగ్నొ విన్సిస్) అను వర్తమానముగా కాన్‌స్టాంటీను చెప్పుకున్నాడు.

ఆ మరుసటి సంవత్సరములో, కాన్‌స్టాంటీను, ఆయన సహచర చక్రవర్తి కలసి, మిలాన్ రాజ శాసన ప్రకటను, విడుదల చేసిరి. దాని ప్రకారము రోమా సామ్రాజ్యమంతటిలో క్రైస్తవులను హింసించుట మానిరి. ఆ తరువాత కాన్‌స్టాంటీను సామ్రాజ్యాధిపతిగా నుండుటకు అనేకులతో పోరాడి, క్రీ.శ 324 నాటికి ఆయన సర్వ సామ్రాజ్యపతిగా నిలచెను.

మనమొకటి గమనించవలసియున్నది. కాన్‌స్టాంటీను సామ్రాట్టు క్రైస్తవ మతమును అంగీకరించినప్పటికిని, ఆయన యింకను సూర్యారాధనను మానలేదు. క్రైస్తవ మతములోని ఆయన నమ్మకము, సూర్యారాధనతో మిళితమై యున్నది. ఆయన ఉన్నతమైన రాజ్యాధిపతిగా నుండుటకు కృషి మానలేదు. (సూర్య దేవత గౌరవార్థమై) ఆయన రవి-దినమున ఆరాధించుట మానలేదు. రోమీయుల సూర్య దేవత చిహ్నమును వారి నాణెముల మీద (సోల్ ఇన్‌విక్టస్ మిత-రా)

వేయించటం మానలేదు. అంతేగాక, ఆయన క్రైస్తవుడనని పిలిపించు కొనుచున్నప్పటికిని, తన భార్య యొక్కయు, కుమారుని యొక్కయు శిరస్సులను చేధించినవాడని పిలువబడెను.

ఆయన రోమా సామ్రాజ్యములో ఏక చక్రాధిపత్యముగల వాడైనప్పుడు, కౌన్సిల్ ఆఫ్ నైసియా (నైసియా ఆలోచనసభ)ను ఏర్పాటు చేసెను. ఈ సభలో క్రైస్తవ మతమును, మైత్రేయ మతమును జతపర్చి క్రొత్త కథోలిక్కు (విశ్వమంతటికి) క్రైస్తవ విశ్వాసమును స్థాపించెను. మైత్రేయ మతములోని ముఖ్యాచారములు, పండుగలకు క్రైస్తవ నామములను పెట్టించెను. కథోలిక్కు మతము (విశ్వవ్యాప్తియైన మతము) ముసుగులోయున్న మైత్రేయ మతమని పిలుచునంతగా ఆయన దానిని మేళవింపచేసెను.

కాన్‌స్టాంటీను తన సామ్రాజ్యమంతటిలో క్రైస్తవ మతమును అధికార మతముగా చేసినప్పటికిని, నజరేయులు మతభ్రష్టులని, తోరా ధర్మశాస్త్రమును కాపాడువారని కథోలిక్కు సంఘము వారిని నిందించెను. అపోస్తలులు చెప్పిన ప్రకారము:

> **"సబ్బాతు రోజున విశ్రమించి క్రైస్తవులను యూదులుగా మార్చరాదు. అయితే ఆ దినమున వారు పనులు చేయుచు, క్రైస్తవులైన వారు ఆదివారమును (సూర్యుని దినమున) ప్రభువు దినముగా ఆచరించవలెను. అంతేగాక, ఎవ్వరైన (నజరేయులు) యూదా మతావలంభికులైనచో, అట్టివారిని క్రీస్తు నుండి దూరపర్చవలెను."**
> **(ది చర్చ ఆఫ్ ఇంపీరియల్ రోము (రోమ సామ్రాజ్యపు సంఘము); కౌన్సిల్ ఆఫ్ లౌదీసియా అండర్ ది ఎంపరర్ కాన్‌స్టాంటీను; కానన్ 29, 336 క్రీ.శ.).**

వేరే తర్జుమాల ప్రకాము "వారు క్రీస్తుకు శాపగ్రస్థులు" అయిన నజరేయులుగా వెలివేయబడిరి. మైత్రేయ మతాచారములను అవవలంభించిన వారు రంగపు స్థలములో సింహముల బారి నుండి తప్పించు కున్నారు. అయితే నజరేయులు మాత్రము అట్టి వారు కాలేదు.

మొదటి శతాబ్ధములో యూదులచేత సమాజ మందిరముల నుండి బహిష్కరింపబడి, నాలుగవ శతాబ్ధములో పోపుల అధికారము ద్వారా సింహాలకు ఆహారమైన నజరేయులు తుదకు తుడిచివేయబడిరి. అట్టి నజరేయులలో కొందరు రోమ హింసకుగురైరి. మరికొందరు నిర్ధాక్ష్యంగా చంపు మల్లుల పాలయిరి.

భూదిగాంతముల వరకు యషువాను గూర్చిన సువార్తమానమును ప్రచురించుటలో క్రైస్తవ సంఘము తన ప్రవచన పాత్రను నెరవేర్చినప్పటికిని, అదే సంఘము ఒకప్పుడు పరమ పావనులకు (సెయింట్సు) యియ్యబడిన విశ్వాసమును రెండువేల సంవత్సరములు మట్టుగలిపినది. అది ఒక రకముగా లోకమునకు ఆశీర్వాదకరముగాను, వేరొక రీతిగా విశ్వాసులకు అడ్డుబండగాను మెలిగెను.

మైత్రేయ మతమును క్రైస్తవ మతమును మిళితము చేయుటలో అన్నిటికన్న ఎక్కువ రాజకీయశక్తి యున్నట్లు కొందరు చరిత్రకారులు అంగీకరించు చున్నారు. కైసరు అన్నిటికన్న మించిన నొక రాజకీయవేత్త. ఆయన క్రైస్తవ మతమును మిళితము చేయక మునుపు క్రైస్తవునిగా మారినట్లయినచో తాను దైవసమానునిగా నటించి యుండక పోయేవాడు. అలాజరిగియున్నట్లయితే ఆయన కున్న అధికారము, సామ్రాజ్యమునేలు శక్తి త్వరలో క్షీణించి ఉండేవి.

చక్రవర్తియైన కాన్స్టంటీన్ ఈ భూలోక మంతటిలో మహాశక్తి వంతునిగా నిలిచియుండగోరిన యెడల, చిరకాలము శక్తివంతుడైన దేవతగా పరిగనింప బడవలెనన్న, మైత్రేయ మతము ననుసరించి క్రైస్తవ మతమును దిద్దుబాటు చేయవలసియుండెను. నూతన నిబంధనలోని కొన్ని వాక్యములను మార్చి, వాటికి

అసలు భావములకు భిన్నముగా వేరొక అర్థములను చేకూర్చుటయే ఆయన ఉపయోగించిన సాధనము.

లేఖనములను చదివి, వాటి తాత్పర్యము తెలుపుట ఒకడు నిషేదించినచో (చరిత్రలో కథోలిక్కు సంఘము చేసినట్లుగా) కొన్ని వాక్యములు వాటి సహజ భావములకు భిన్నముగా తెలియపర్చునట్లు చేయవచ్చును. తాను సహజమైన మానవుడు కాదని తెలుపుటకు యీ వాక్యములు కాన్‌స్టాంటీనుకు అవసరమై యున్నవి.

చక్రవర్తి దైవ సమానుడని తెలుపుటకు కథోలిక్కులు యీ క్రింది వాక్యమును ఉపయోగించిరి.

**15. ““అందుకాయన – మీరైతే నేను ఎవడనని చెప్పుకొనుచున్నారని వారినడిగెను.”**
**16. “అందుకు సీమోను పేతురు – నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువని చెప్పెను.”**
**17. “అందుకు యేసు – సీమోను బర్‌యోనా, నీవు ధన్యుడవు, పరలోక మందున్న నా తండ్రి ఈ సంగతి నీకు బయలు పరచెనేగాని నరులు నీకు బయలు పరచలేదు.”**
**18. “మరియు నీవు పేతురువు, యీ బండమీద నా సంఘమును కట్టుదును, పాతాళలోక ద్వారములు దానియెదుట నిలువనేరవని నేను నీతో చెప్పుచున్నాను.”**
**19. “పరలోక రాజ్యము యొక్క తాళపుచెవులు నీకిచ్చెదను, నీవు భూలోకమందు దేనిబంధించుదువో అది పరలోకమందును బంధింపబడును, భూలోక**

**మందు దేని విప్పుదువో అది పరలోక మందును విప్పబడునని అతనితో చెప్పెను.”**
**(మత్తయి 16:15–19).**

తరువాత అధ్యాయములో అనేక విషయములు చర్చించబడును. రోమా చక్రవర్తి సహజమైన మానవునిమించిన వాడని కథోలిక్కులు చెప్పుటయే యిప్పటి ప్రముఖ విషయము.

**18. “మరియు నీవు పేతురువు; ఈ బండమీద నా సంఘమును కట్టుదును; పాతాళలోక ద్వారములు దానియెదుట నిలువ నేరవని నేను నీతో చెప్పు చున్నాను.”**

అందునుబట్టి కథోలిక్కులు ఒక్కానించునదేమనగా, సీమోను పేతురు అను వ్యక్తి నాధారముగా యషువా తన సంఘమును కట్టదలచియున్నాడు; అందువలన సీమోను పేతురు ఎవనినైతే తన వారసుడని చూపునో అతడు మెస్సయ్యా సంఘమునకు అధిపతియనియు, అతని ద్వారానే మెస్సయ్యా సంఘమును యేలుననియు తెలిపిరి.

ఇందులో నొక చిక్కువున్నది. పెట్రోస్ మరియు పెట్ర అను పదములు ఒక్కటి కావు. యషువా తన సంఘమును పేతురు (పెట్రోస్) మీద కట్టుదునని తెలుపలేదు. కాని, సజీవుడైన యావే కుమారుడు, ఆయనే యషువా (మెస్సయా) అని దేవుడు బయలు పరచిన దాని మీద తన సంఘమును కట్టుదుననెను.

**17. “అందుకు యేసు – సీమోను బర్‌యోనా, నీవు**

**ధన్యుడవు, పరలోక మందున్న నా తండ్రి ఈ సంగతి నీకు బయలు పరచెనేకాని నరులు నీకు బయలు పరచలేదు."**

అంతేగాక, అనేకమైన ఇంగ్లీషు తర్జుమాలు 19వ వచనమును సక్రమముగా వ్రాయలేదు:

**19. "పరలోక రాజ్యము యొక్క తాళపు చెవులు నీకిచ్చెదను, నీవు భూలోకమందు దేని బంధించెదవో అది పరలోక మందును బంధింపబడును. భూలోక మందు దేని విప్పుదువో అది పరలోకమందును విప్పబడునని అతనితో చెప్పెను."**

ఈ తప్పుడు భాషాంతరీకరణ ప్రకారము కేఫా (పేతురు) మానవుని మించిన ఒక దేవతగా పరిగణింపబడినట్లు తెలియనగును, రోమీయులు చెప్పుచున్నట్లుగా దీనిని గ్రీకు వాక్యమునకు పోల్చినచో, పరలోక మందు యేది బంధింపబడియున్నదో, దానిని అపొస్తలులు బంధించెదరని తెలుపుచున్నది.

**19. "పరలోక రాజ్యము యొక్క తాళపు చెవులు నీ కిచ్చెదను, నీవు భూలోకమందు దేనిబంధించుదవో అది పరలోక మందును బంధింపబడును, భూలోకమందు దేని విప్పుదువో అది పరలోకమందును విప్పబడునని అతనితో చెప్పెను."**
**(మత్తయి 16:19)**

(గ్రీకు – రోమీయుల వేదాంత శాస్త్రము ననుసరించి) కేఫా ఒక దేవతగా సూచించుట కాదుగాని, ఆత్మనడుపుదలకు విధేయులై, కేఫా మరియు యితర అపొస్తలులు ప్రభువు హస్తములో ఒక సాధనము కాగలరని సూచించుచున్నది.

తానొక దేవతగా పిలువబడుటకిది సదవకాశముగా రోమ చక్రవర్తి భావించి, దానిని వాడుకొనెను, ఈ వాక్యము, "అపొస్తలుల ఉత్తరాధికారము" లేక (అపొస్తలుల క్రమము) అని పిలువబడుదానికి అర్ధమిచ్చునదని రోమీయుల అధికార సిద్ధాంతము. ఈ సిద్ధాంతముననుసరించి కేఫా (పేతురు) మరణమునకు ముందుగా తనకున్న అస్వాభావికమైన శక్తులను, తాను పేరుపెట్టిన (క్లెమెంట్) వానికి యిచ్చెననియు, ఆ పేరుపెట్టబడిన వాడు తన తరువాత వచ్చువానికిచ్చుచు, ఈ రీతిగ చివరకు కాన్‌స్టాంటీనుకు మరియు ఈ రోజు వరకు సంక్రమించినట్లు తెలుపుచున్నారు.

క్లెమెంటు ఒక శిష్యుడైనందున, "అపొస్తలుల వరుసక్రమము" అని పిలువబడునది ఆయనకు ఇవ్వబడినదని అది సరియైనదేనని సంఘము సమర్ధించుచున్నది.

**3. "అవును, నిజమైన సహకారీ ఆ స్త్రీలు క్లెమెంతుతోను నా యితర సహకారులతోను సువార్త పనిలో నాతోకూడ ప్రయాసపడినవారు గనుక వారికి సహాయము చేయుమని నిన్ను వేడుకొనుచున్నాను. ఆ సహకారుల పేరులు జీవ గ్రంథమందు వ్రాయబడియున్నవి." (ఫిలిప్పీయులకు 4:3).**

క్లెమెంతు వ్రాతలనుబట్టి ఆయన తరువాత రోమా సంఘమునకు మొట్టమొదటి బిషప్పుగా నుండినట్లు తెలియుచున్నది. కెఫాను సిలువవేయుటకు

రోమా పట్టణమునకు తీసుకొని వెళ్ళినప్పుడు ఆయన చంపబడక మునుపు, క్లెమెంతుపై చేతులుంచుట ద్వారా ఆయనను, "అపొస్తలుల ఉత్తరాధికారమునకు" వారసునిగా చేసినట్లు కతోలిక్కుల పురాణము తెలుపుచున్నది.

అధికార దండము యివ్వబడినదని చెప్పుదురు.

అయినను, ఈ పురాణము చాలా చిక్కులతో కూడియున్నది. మొదటిది మత్తయి సువార్త 16వ అధ్యాయము, "అపొస్తలుల ఉత్తరాధికారము"ను గూర్చి సూచించుట లేదు. రెండవది, యెరూషలేము సమాజమునకు (యాకోబు, యశువా సహోదరుడు) యాకోవ నాయకునిగా ఎన్నుకొనబడెను. యాకోవ మరణాంతరము కేఫాకు యీ నాయకత్వము (అ.కార్యములు 12) యివ్వబడినట్లు ఎక్కడను వ్రాయబడలేదు.

మూడవది, నాయకత్వము కేఫాకు యివ్వబడియుండగా, దేవాల యమును, యెరూషలేమును నాశనము చేయజూచి, యూదయ దేశమును అణగద్రొక్కిన సామ్రాజ్యపు రాజధానికి ఆయన ఎందుకు దానిని మరియెకని పరము చేయును? యషువాను సిలువవేసి, త్వరలో తనను సిలువ వేయనైయున్న సామ్రాజ్యపు అధినేతకు ఆయన ఎందుకు నాయకత్వమును యిచ్చును? వీటిని బట్టి ఆ రీతిగ చేసి యుండకపోవును.

నాలుగవది, క్లెమెంతు వ్రాసిన పత్రికలు చదివినప్పుడు, అందులో కొంత వ్యత్యాసము చూడగలము. దీనిని రాజకీయ పంథాలోనే వివరించవచ్చును. నూతన నిబంధన జాగ్రత్తగా చదివినచో అపొస్తలులు స్వయంగా యెషువా దగ్గరనే నేర్చుకొని యున్నను, సహజంగానే వినమ్రతను వారు చూపుచుండిరి. (అపొస్తలుల ఉత్తరాధికారమును అప్పగించిన) కెఫా (పేతురు) సయితము తన తోటి విశ్వాసులను సేవకు పిలువబడినవారని సంభోదించెను.

## 1. "యేసుక్రీస్తు దాసుడను అపొస్తలుడునైన సీమోను

**పేతురు, మన దేవుని యొక్కయు రక్షకుడైన యేసు క్రీస్తు యొక్కయు నీతిని బట్టి, మా వలెనే అమూల్యమైన విశ్వాసము పొందిన వారికి, శుభమని చెప్పి వ్రాయునది. 2. దేవుని గూర్చినట్టియు మన ప్రభువైన యేసును గూర్చినట్టియునైన అనుభవజ్ఞానమువలన మీకు కృపయు సమాధానమును విస్తరించును గాక" (2పేతురు 1:1-4).**

దీనికిని క్లెమెంతు వ్రాసిన మొదటి పత్రికకున్న బేధమును చూడుడి. అందులో ఆయనకున్న రోమా బిషప్ హోదాను చూపుచు, కొరింథీలోయున్న సమాజమును ఆయన సిద్ధాంతములను, ఆజ్ఞలను పాటించమని వారికి భయభ్రాంతులు పుట్టించెను.

## 1. రోమాలోయున్న దేవుని సంఘమునకు, కొరింథీలో యున్న దేవుని సంఘమునకు (1 క్లెమెంతు 1:1)

కొరింథిలో యున్న సమాజ సభ్యులు మతగురువులకు లోబడి యుండవలెనని క్లెమెంతు అధికార ధోరణితో కోరెను. ఇతర సమాజములను సయితము రోమా బిషప్పు అధికారమునకు కట్టుబడి యుండవలెననుటకిది నాంది ఆయెను, సహోదరులను ప్రోత్సహించుటకు బదులు, ఒకరిని హీనముగా చూచునట్టి దీర్ఘకాలపు పోపుల పారంపర్యమును క్లెమెంతు ఆరంభించెను.

ఇశ్రాయేలీయులలో అధికార నిర్మాణము క్రొత్త విషయమేమియు కాదు: మోషే కాలమునుండి ఇశ్రాయేలీయులలో సైనికసంబంధమైన వర్గీకరణ యున్నట్లు

వారికి తెలియును. నాయకత్వము మాత్రము బహు గర్వము, అహంకారము గలదైయుండుటయే క్రొత్త విషయము; మరియు దేశపు మత కేంద్రమును రోమా పట్టణమునకు తరలించి, యుద్ధప్రియులును, సూర్యారాధికులైన దేవుళ్ళతో పోల్చబడిన వారిచేత ఆత్మీయ ఇశ్రాయేలీయులు నడిపించబడుటయు నొక క్రొత్త విషయము.

థెస్సలోనికయులకు వ్రాసిన రెండవ పత్రికలో తాను దేవుడనని తన్ను కనుపరచుకొనుచు, దేవుని ఆలయములో కూర్చుండునట్టి నాశన పాత్రుడగు పాపపురుషుని గూర్చి మొదటి శతాబ్దములో యున్న విశ్వాసులను అపొస్తలుడైన సౌలు హెచ్చరించెను:

**3. "మొదట భ్రష్టత్వము సంభవించి, నాశన పాత్రుడగు పాపపురుషుడు బయలుపడితేనే గాని ఆదినము రాదు."**
**4. "ఏది దేవుడనబడునో, ఏది పూజింపబడునో, దానినంతటిని ఎదిరించుచు, దానికంతటికిపైగా వాడు తన్ను తానే హెచ్చించుకొనుచు, తాను దేవుడనని తన్ను కనుపరుచుకొనుచు, దేవుని ఆలయములో కూర్చుండును గనుక ఏ విధమగా నైనను ఎవడును మిమ్మును మోస పరచనియ్యకుడి."**
**(2 థెస్సలోనీకయులకు 2:3-4)**

ఆజ్ఞాతిక్రమమవే పాపమని 1 యోహాను 3:4 తెలుపుచున్నది. అందునుబట్టి పాపము ఆజ్ఞాతిక్రమమైనచో, మూడవ వచనములో (2 థెస్సలోనికయులకు 2:3)ని పాపపురుషుని ఆజ్ఞాతిక్రమ పురుషునిగా పిలువవచ్చును. ధర్మశాస్త్రమునకు విరోదముగా పోపు కన్న ఎక్కువగా బోధించిన

వారెవ్వరున్నారు?

**7. “ధర్మ విరోధ సంబంధమైన మర్మము ఇప్పటికే క్రియ చేయు చున్నదిగాని, యిదివరకు అడ్డగించుచున్నవాడు మధ్యనుండి తీసివేయబడువరకే అడ్డగించును.”**
**8. “అప్పుడా ధర్మవిరోధి బయలు పరచబడును. ప్రభువైన యేసు తన నోటి యూపిరి చేత వానిని సంహారించి, తన ఆగమన ప్రకాశము చేత నాశనముచేయును.”**
**(2 థెస్సలోనికయులకు 2:7–8).**

మొదటి శతాబ్దములో నీతివిరోధి బయలుపరచబడనందున, రాబోవు కాలమును గూర్చి పౌలు వ్రాసెను. ఇందునుబట్టి 1700 సంవత్సరములు అధికారములో అతను ముందుగానే ఉన్నట్లు గ్రహించక, రాబోవు క్రీస్తు విరోధి కొరకు క్రైస్తవ లోకములో అనేకులు ఎదురుచూచుచున్నారు.

తాను దేవుడనని తన్ను కనుపరుచుకొనుచు, పోపు తానొక ఆలయములో కూర్చుండుటయేగాక, దానియేలు 7:25లోని ప్రవచనమును నెరవేర్చుచున్నాడు. దానియేలు 7:25లో పిలువబడిన “చిన్న కొమ్ము” ఒకటి పండుగ కాలములను, న్యాపద్ధతులను నివారణ చేయబూనుకొనును. ఆయన నజరేయులను సర్వనాశనము చేయబూని, 31/2 సంవత్సరముల ప్రవచనకాలమందు మహోన్నతుని “భక్తులను నలుగగొట్టును.”

**25. “ఆ రాజు (పోపు) మహోన్నతునికి (విరోధముగా) మాటలాడుచు మహోన్నతుని భక్తులను నలుగగొట్టును.**

**అతడు పండుగ కాలములను, న్యాయపద్ధతులను నివారణచేయ బూనుకొనును. వారు ఒక కాలము, కాలములు, అర్ధకాలము అతని వశమున నుంచబడుదురు.”**
**(దానియేలు 7:25)**

“ఒక కాలము, కాలములు, అర్ధకాలము” మహోన్నతుని భక్తులు పోపుల అధికారమునకు అప్పగింపబడుదురనెడి ఉదాహరణము రోమా కథొలిక్కు సిద్ధాంతము (300 సం॥లో) సృష్టించడినది మొదలు (1500సం॥లో ఆకరి భాగములోని) మత దిద్దుబాటు కాలపు మధ్యయున్న 1260 సంవత్సరములను ఉదాహరించుచున్నది.

ఈ వాక్యములోని కాలము, కాలములు, అర్ధకాలము 31/2 ప్రవచన “కాలములకు” అనగా 31/2 ప్రవచన సంవత్సరములకు సరిపోవును.

హెబ్రీయుల క్యాలెండరులో 360 దినములు గలవు. ఈ 360 దినములను మూడున్నర ప్రవచన సంవత్సరముతో హెచ్చించినచో, 1260 ప్రవచన దినములు వచ్చును. ఇవి 1260 ఈనాటి సంవత్సరములకు సరిపోవును.

ప్రతి పురుషునికి శిరస్సు (నాయకుడు) మెస్సీయని లేఖనము చెప్పుచున్నది (1 కొరింథీయులకు 11:3). దాని భావమేమనగా ఇశ్రాయేలీయులలో నాయకత్వమున్నప్పటికిని, అది స్వతహాగా లేక తన్ను తాను నిర్ణయింపబడినది కాదు (అది ఎల్లప్పుడు యావేచే నియమింపబడినది). ఒకడు తన యిష్ట పూర్వకముగా ఒక దేవతనని హెచ్చించుకొనుట అనునది (మెస్సయ్యా స్థానములో యున్నట్లు బయలుపరుచుకొనుట) మెస్సయ్యకు విరోధియను భావమునకు ఒక పునాదియైనది.

ప్రజాభిప్రాయమునకు భిన్నముగా గమనించవలసినదొకటి యున్నది. గ్రీకు భాషలోని “విరోధి” అను మాట “వ్యతిరేకత” అను అర్థము కాదు. దాని

అర్థము, "దానికి బదులు" లేక "దాని స్థానములో." అన్నమాట. గనుక మెస్సయ్య విరోధి అనగా మెస్సయ్యను నాశనము చేయువాడని కాదు. అయితే మెస్సయ్యనని లేక ఆయనకు బదులుగా హక్కుకలదని అబద్ధముగా వాదించువాడు. ఎంత ఆశనీయము, తాను, "మెస్సయ్య ప్రతినిధి" నని పోపు భూమి మీద మెస్సయ్యకు ప్రతినిధిగా వ్యవహరించుచున్నవాడని ఆయన వాదన.

ఇవన్నియు "తోర" ధర్మశాస్త్రమునకును, యషువా పలుకులకును విరుద్ధము. ఎవ్వనినైనను "బోధకుడని" పిలువవద్దని యషువా పలికెను. అంతేగాక భూమి మీద ఎవరిని తండ్రీ అని పిలువవద్దనెను:

**8. "మీరైతే బోధకులని పిలువబడవద్దు, ఒక్కడే మీ బోధకుడు, మీరందరు సహోదరులు."**
**9. "మరియు భూమి మీద ఎవనికైనను తండ్రి అని పేరు పెట్టవద్దు, ఒక్కడే మీ తండ్రి, ఆయన పరలోకమందున్నాడు."**
**(మత్తయి 23:8, 9).**

యషువా మాటలు తేటతెల్లముగా నున్నవి: భూమీ మీద ఎవనినైనను తండ్రియని పిలువరాదు. అయితే పోపు అను పదము భాషాంతరములో 'తండ్రి' అని అర్థము.

అంతేగాక పోపు ధరించు కిరీటము మీద "వైకేరియస్ ఫిలై డీ" అను నది చెక్కబడియున్నది. దీని శబ్దార్థమేదనగా "దేవుని కుమారుని స్థానములో" లేక "దేవుని కుమారునికి బదులు." అందునుబట్టి మెస్సయ్య విరోధి అను పదముకు సరైన నిర్వచనము పోపుకున్న బిరుదులోనే కలదు.

అంతేగాక, కొన్ని భాషలలో వాటి అక్షరములకు సంఖ్య విలువలు కలవు. గ్రీకు భాషయు అట్టిదే, పోపు కిరీటముపై లాటిన్ భాషలో వ్రాయబడిన

“వైకేరియస్ ఫిలై డీ” అను మాటలను గ్రీకు భాషలో లెక్కించినచో, 666 సంఖ్య విలువ రాగలదు:

**18. “బుద్ధిగలవాడు మృగము యొక్క సంఖ్యను లెక్కింపనిమ్ము; అది యొక మనుష్యుని సంఖ్యయే. ఆ సంఖ్య ఆరువందల అరువది యారు; ఇందులో జ్ఞానము కలదు.”**
**(ప్రకటన 13:18).**

ఆదికాండము సామాన్యముగా ప్రవచనానుసారమని తలంచుదురు. లేఖనము యందు తదుపరి సంభవింపనైయున్న సంభవములకు మాదిరియై యున్నది.

గమనించుడి, యావే ఆజ్ఞలను పాటించకపోయినను, యే కీడును సంభవింపదని ఆనాటి యేదేను తోట యందు హవ్వకు విరోధి కనబడి యావే ఆజ్ఞలను అతిక్రమింపజేయుటకు ప్రయత్నించెను:

**1. “దేవుడైన యెహోవా చేసిన సమస్త భూజంతువులలో సర్పము యుక్తి గలదైయుండెను. అది ఆ స్త్రీతో – ఇది నిజమా? ఈ తోట చెట్లలో దేని ఫలములనైనను మీరు తినకూడదని దేవుడు చెప్పెనా? అని అడిగెను.”**
**2. “అందుకు స్త్రీ – ఈ తోట చెట్ల ఫలములను మేము తినవచ్చును.”**
**3. “అయితే తోట మధ్య నున్న చెట్టు ఫలములను గూర్చి దేవుడు – మీరు చావకుండునట్లు వాటిని తినకూడదనియు, వాటిని ముట్టకూడదనియు చెప్పెనని**

**సర్పముతో అనెను."**

"మెస్సయ్యాకు ప్రతినిధి" యైన కథొలిక్కు నాయకుడు కూడ వివాహపు ఒడంబడికను పాటించకపోయినను మనము నిత్యజీవము పొందగలమని ఉపాయముగా సూచించుచున్నాడు.

**4. "అందుకు సర్పము - మీరు చావనే చావరు;**
**5. "ఏలయనగా మీరు వాటిని తిను దినమున మీ కన్నులు తెరవబడుననియు, మీరు మంచి చెడ్డలను ఎరిగిన వారై దేవతలవలె ఉందురనియు దేవునికి తెలియునని స్త్రీతో చెప్పగా,"**
**(ఆదికాండము 3:4-5).**

# రోమను కథోలిక్కు మత దిద్దుబాటు – త్రోవ తప్పిపోయిన పది గోత్రములు?

## (Protestantism: The Lost Ten Tribes?)

అనేకులు ఇశ్రాయేలీయులలో పదిగోత్రములు త్రోవ తప్పిపోయినవని వినియుందురు. అయితే కొందరు మాత్రమే వారిని గూర్చి ఎఱిగియుందురు.

ఇశ్రాయేలుకు పండ్రెండుగురు కుమారులున్నారనియు, వారు ఒక్కొక్క తెగకు నాయకులై యున్నారనియు లేఖనము తెలుపుచున్నది. వారు తోరాకు అవిధేయులైనందున సుమారు 2700 సంవత్సరములకు పూర్వము వారు ఇశ్రాయేలు భూభాగమునుండి వెళ్ళగొట్టబడ్డారు.

ఇశ్రాయేలు దేశము నుండి పదిగోత్రములను అష్షూరు రాజులు చెరగా తీసికొనిపోయిన ఆ ప్రాంతములే నేడు నవీన కాలములో సిరియా, ఇరాక్ అను దేశములు. అయితే కొన్ని యేండ్లు గడిచిన పిదప, యీ పదిగోత్రముల వారు అష్షూరు దేశమునుండి వేరొక దేశములకు తరలి వెళ్ళి, నేటి సామాన్య చరిత్రకు దూరమైరి.

పదిగొత్రముల వారు త్రోవ తప్పిపోయినచో, వారు యిప్పుడు ఎక్కడున్నారు? న్యాయసమ్మతంగా వారు ఎక్కడైనను ఉండవలెను గదా! వారు ఒకరోజు తిరిగి వత్తురని ప్రవచనము తెలుపునప్పుడు, వారు ఎక్కడ నుండి తిరిగివత్తురు?

రెండు గృహముల సిద్ధాంతము అనునది ఒకటి కలదు. అది వలసపోయిన ఆ పది గోత్రముల వారు ఇప్పుడు ఎక్కడవున్నారో వివరించగలనని చెబుతున్నది. ఆ సిద్ధాంతము ప్రకారము, ప్రొటెస్టంటు క్రైస్తవులు (మరిముఖ్యముగా

అమెరికా (ప్రొటెస్టంటు క్రైస్తవులు) ప్రవచింపబడిన ఇశ్రాయేలీయుల పది గోత్రముల వారి సంతతి అని తెలియజేస్తున్నది.

ఈ సిద్ధాంతము జాతి, సంస్కృతి, తెగ, వేరు వేరు ఆచార సాంప్రదాయములన్నిటిని పరిగణలోనికి తీసుకొని ఎవ్వరినీ వదలకుండా పరిశీలించినదని చెప్పబడుతోంది. ప్రవచనాలు చారిత్రికంగా ఏవిధంగా నెరవేరినది అన్న విషయములను మాత్రమే వివరిస్తుంది. ఈ సిద్ధాంతము యొక్క అభిప్రాయమును మనము అంగీకరించినట్లయితే, లేఖనాధారములు లేని కొన్ని అసాధారణమైన విషయాలు గోచరమవుతాయి.

వలసపోయిన తెగలను గూర్చి పూరాతత్వ శాస్త్రము మరియు చరిత్ర సంబంధమైన అన్వేషణను యిక్కడ వివరించుట లేదు. ఈ విషయమైన వివరాలను తెలుసుకొన గోరువారు కేప్ట, కోలిన్స్, దావిడీ లేక వైట్ వ్రాతలను చూడ వచ్చును. ఈ అన్వేషణల ఫలితాలను ఆధారము చేసికొని ఒక ప్రత్యేక విధముగా వ్యక్తీకరించుటయే మన ముఖ్య గురియై యున్నది. తప్పిపోయిన ఇశ్రాయేలు పది తెగలవారిని ( ఎఫ్రాయీము సంతతివారిని లేదా ఇశ్రాయేలు సంతతి వారిని) శతాబ్దాల తరబడి ప్రోగుచేయు కార్య క్రమమును ఆరంభించుటకు యషువా వచ్చుటకు ప్రథమమైన కారణమని ఈ వివరణ తెలుపుచున్నది. చూడగోరిన వారికి ప్రపంచమంతట కొన్ని సూచనలు కనబడగలవు.

## 24. "ఆయన – ఇశ్రాయేలు ఇంటివారై నశించిన గొఱ్ఱెల యొద్దకే గాని మరి ఎవరి యొద్దకును నేను పంపబడ లేదనెను." (మత్తయి 15:24).

గుంపులుగా ప్రోగు చేయు ఈ క్రమము అంచలంచలుగా జరుగవలసి

యున్నది. దీనిని తదుపరి అధ్యాయములలో వివరించగలము.

అపొస్తలుల తొలి విశ్వాసమును మరియు దాని క్రైస్తవ మార్పును నిర్ణయించుట మొదటి మెట్టు. ఇది యషువా కాలములో నెరవేర్చబడెను.

రోమా సామ్రాజ్యము క్రైస్తవ మత మార్పులను సూర్యారాధనతో మిళితము చేసి క్రైస్తవ నమ్మికను కథోలిక్కు (విశ్వమంతటి) మతాను సారముగా చేయుట తదుపరి మెట్టు.

రోమ చక్రవర్తిని ఒక దేవతగా హెచ్చించి, (పోపుగా) గౌరవించినట్లుగా విశ్వాసమునందు మార్పు తెచ్చిన విషయము మీకు తెలిసేయున్నది. అందునుబట్టి వ్యక్తిగతమైన ఆసక్తితో ఉత్సాహముతో నజరేయులుకు మించి అతివేగముగా సువార్తను తన సామ్రాజ్యమంతట అతను ప్రకటించగలిగాడు.

ఎఫ్రాయీము వంశమునకు (తప్పిపోయిన పది గోత్రములు) తిరిగి ప్రోగుచేయుటలో మూడవ మెట్టు ప్రొటస్టెంటు మత దిద్దుబాటు. ఇది తరతరముల వరకు దేవుని నిబంధనకును, ఆది విశ్వాసమునకును నడిపించుటకు ఆరంభమయినది. ప్రొటస్టాంటు మత దిద్దుబాటు దారులు గ్రహించక పోయినను, వారి యత్నములు మాత్రము ఎప్పుడును విశ్వాసులను పూర్వపు విశ్వాసమునకు నడిపించునవియే.

చివరకు, క్రైస్తవ రాజ్యమునకు, ఇశ్రాయేలు దేశమునకు, మరియు దైవ నిబంధనకు చేరవలెనని వాంచించు శేషించిన వారికిని లేక అట్లు కోరని వారికిని విభాగించుటయే నాలుగవ మెట్టు.

క్రీ.శ 1996లో లేక ఆ దరిదాపులో అంతిమ పునరాగమనమును గూర్చి అనేకమైన ప్రవచనములున్నవని తదుపరి అధ్యాయములలో విపుల పర్చగలము.

ఈ ఆకరి కలయిక లేక కూడుకొనినట్టి కార్యక్రమము ఆరంభమైనదని ప్రవచనము తెలుపుచున్నందున, త్రోవ తప్పిపోయిన ఇశ్రాయేలీయు గోత్రములు

తాము క్రీస్తు నందు విశ్వాసముగల సమూహమని తెలుపుటకు ప్రయత్నించుచున్న వారెవరో యీ ప్రపంచములో చూడవలసియున్నది. అనేకమైన గుంపులు నేడు మసలుచున్నారు. అవి నాటి నాటికి ఎక్కువగుచున్నవి.

మన కళ్ళ ముందే యీ రెండు వంశముల సిద్ధాంతము నెరవేరుచున్నది గనుక యీ వివరణ సరైనదని మనము తెలుసుకొనగలము. అందునుబట్టి దీని సంపూర్తిగా గ్రహించుటకు ప్రయత్నించవలసియున్నది. అట్లు చేయుటకు ముందుగా, ఇశ్రాయేలీయుల పండ్రెండు తెగలు ఎట్లు ఉద్భవించునవో తెలుసుకొనుట అవసరమైయున్నది.

కథాను సారము, అబ్రాహాము ఇస్సాకును కనెను, మరియు ఇస్సాకు యాకోబును కనెను, అతడు తరువాత ఇశ్రాయేలు అని పిలువబడెను.

ఇశ్రాయేలుకు పండ్రెండు మంది కుమారులు. ఒక్కొక్క కుమారుడు ఆయన పురుగల గోత్రమునను నెలకొల్పెను. (వారి పుట్టుకనుబట్టి) ఆ తెగల పేర్లు: రూబేను, షిమ్యోను, లేవి, యూద, దాను, నఫ్తాలి, గాదు, ఆశేరు, ఇస్సాకరు, జెబులోను, యోసేపు మరియు బెన్యామీను.

యేసేపు పదకొండవ కుమారుడు, అతనికి ఇద్దరు కుమారులు కలిగిరి. మనష్షే మరియు ఎఫ్రాయిము అనునవి వారి పేరులు. యేసేపు కుమారులిద్దరు రెండు గోత్రములని ఆయన తండ్రియైన ఇశ్రాయేలు ఆజ్ఞాపించి, ఆ రీతిగా యేసేపుకు రెండు వారసత్వములిచ్చెను. ఆ రీతిగా పండ్రెండు గోత్రముల నుండి ఒక గోత్రము (యేసేపు) తీయబడి ఆయన కుమారులైన మనష్షే, యిఫ్రాయిముల గోత్రములును చేర్చగా, ఇశ్రాయేలీయులలో పండ్రెండుకు మారు పదమూడు గోత్రములైనవి.

అయితే లేవి గోత్రము తొలగించబడి, దేవునికిని, ప్రజలకు మతసేవచేయుటకు వారు నియమించబడినందున, వారు ఇశ్రాయేలీయుల గోత్రములలో లెక్కించబడలేదు. అందును బట్టి ఇశ్రాయేలీయుల గోత్రములు

పం[డెండు మా[తమే.

ఈ సంఖ్య గారడి వలన పదమూడు గో[తములని పిలుచుట తప్పుకాదు. అయితే వాడుక చొప్పున పం[డెండు గో[తములని పిలుచుట ధర్మమే.

రెండు అధ్యాయముల తర్వాత దానిలో చూడగలిగినట్లు, ఉత్తర భాగమునయున్న పది గో[తముల వారికిని (ఇ[శాయేలు వంశము, ఇ[ఫాయీము వంశము లేక/మరియు యేసేపు వంశము) చీలిక ఏర్పడెను. పది గో[తములు రెంటి నుండి విభాగించబడి, ఇప్పుడిప్పుడే తిరిగా కలుసుకొనుటకు యత్నించు చున్నందున, దీనిని రెండు గృహముల వివరణ (సిద్ధాంతము) అని తెలుసుకొనగలము.

ఆదికాండములోని [కమము తిరిగి పునరావృతమగుచున్నందున, ఆ [గంథము [పవచన [గంథమనబడుచున్నది. ఇందునుబట్టి ఆదిలోనే అంతము తెలియును అను నానుడి కలదు.

ఆదికాండములో యూద యేసేపును బానిసగా అమ్మినట్లు, తాను చేయని నేరమునకు యేసేపు చెరసాలలో వేయబడినట్లు చూడగలము. తరువాత కాలములో యేసేపు వంశీయులకు (లేక ఇ[శాయేలు, లేక ఎ[ఫాయీము) కలుగబోవు దానికి [పవచన [పతిబింభము.

అనేక సంవత్సరములు చెరసాలలో గడిపిన పిదప, తన దేవుడైన యెహోవ యిచ్చిన దర్శన భావములను చెప్పుశక్తి చూపుటకై ఫరో యెదుట యేసేపు పిలువబడెను. ఫరో కలలకు స[కమముగా భావములు చెప్పి, ఆయనకు జ్ఞాన యుక్తమైన సలహాలిచ్చినందున యేసేపు ఒక జ్ఞానిగా చూడబడి, ఐగుప్తు అంతటిలో రెండవ అధిపతిగా నియమింపబడెను. ఫరో ఐగుప్తు మీద తన ఆధిపత్యము స్థిరంగా కలిగియుండుటకు యేసేపు తన శక్తియుక్తులను వినియోగిస్తుండెను. మరొకసారి గమనించండి, ఇదంతయు తప్పిపోయిన పదిగో[తములకు అనువైన రాబోవు [పవచన సంఘటనలు.

ఐగుప్తు ప్రధాన యాజకుడైన పోతీఫరు కుమార్తె అసనేతును యోసేపు వివాహమాడెను. అసెనెతు ఆయనకు ఇద్దరు కుమారులను కనెను. జేష్ఠుని పేరు మనష్షే, చిన్నవాని పేరు ఎఫ్రాయీము.

సజీవులైనవి వాటి వాటి జాతి ప్రకారము పుట్టించునది యిక్కడ దృష్టాంతముగా చూడగలము. ఉదాహరణకు:

**11. "దేవుడు – గడ్డిని విత్తనములిచ్చు చెట్లను భూమి మీద తమ తమ జాతి ప్రకారము తమలో విత్తనములు గల ఫలమిచ్చు ఫలవృక్షములను భూమి మొలిపించుగాకని పలుకగా ఆ ప్రకారమాయెను." ((ఆదికాండము 1:11).**

మానవులలో కూడ వారి వారి జాతి ప్రకారము పుట్టించునవి వారిలో కలిగియున్నందున, యోసేపు ఇరువురి కుమారులు కూడ సగము మంచి హెబ్రీయులుగాను (యేసేపు ద్వారా) వేరొక సగం సత్ ప్రవర్తనగల అన్యులుగా (ఐగుప్తు ప్రధాన యాజకుడైన పొతిఫరు కుమార్తె అసెనేతు ద్వారా) వుండి వుంటారు ఈ గుణములనే వీరిలో మనం కనుగొనగలము.

మనష్షే, ఎఫ్రాయీములు నిజముగా మానవులు అయినను, వీరు ఆ పిమ్మట బ్రిటీషు సామ్రాజ్యములోని అసంఖ్యాక క్రైస్తవ జనులకు (అమెరికాలో) ప్రవచనపు ప్రతిభింభమైరి. మనము గమనించినట్లు క్రైస్తవులు సహజముగా కొంత మంచి హెబ్రీయులవలె, మరికొంత సత్ ప్రవర్తనగల అన్యులుగాను ఉందురు. అందునుబట్టి కొందరు నిజ ఆరాధనలో అన్యాచారములు, సూర్యారాధన దినములు ఇమిడ్చి యున్నారు.

వీరి కుమారుల పేర్లు కూడ ప్రవచన సారముగా నున్నట్లు, చూడగలము.

జేష్ఠ కుమారుని నామము, మనష్షే, అనగా, "నా సమస్త బాధను నాతండ్రి యింటి వారందరిని నేను మరచిపోవునట్లు). ఇది పారిశ్రామిక విప్లవము ఆరంభమైన ఇంగ్లాండు దేశమును సూచించుచున్నది.

పారిశ్రామిక విప్లవము బ్రిటీషు ప్రజలను (వారి సంతానములను) వారి వారి శ్రమలను, కష్టాలను మరచునట్లు చేసినది. అయితే దానితో పాటు వారు వారి తండ్రి యింటిని (దేవాలయమును) కూడ మర్చిపోయిరి. దీనిని బట్టి బ్రిటీషు రేడియోలలోను, టెలివిజనులోను (బిబిసి మరియు ఇతర వాటిలో) హెబ్రీయులకు విరోధమైన కార్యక్రమములున్నవని కొందరు సూచించుచున్నారు.

యేసేపు తన తండ్రియైన ఇశ్రాయేలును (మిగిలిన కుటుంబమును) ఐగుప్తునకు పిలిచిన తరువాత, యేసేపు తండ్రియగు ఇశ్రాయేలు యేసేపు కుమారులిద్దరును గొప్ప వారగుదురని ప్రవచించెను. అయితే, చిన్నకుమారుడు (ఎఫ్రాయీము) మాత్రము ఇద్దరిలో కన్న అధికుడు కాగలడని ఇశ్రాయేలు ప్రవచించెను.

**12. "యేసేపు అతని మోకాళ్ళ మధ్యనుండి వారిని తీసికొని అతనికి సాష్టాంగ నమస్కారము చేసెను."**
**13. "తరువాత యేసేపు ఇశ్రాయేలు ఎడమ చేతి తట్టున తన కుడిచేత ఎఫ్రాయీమును, ఇశ్రాయేలు కుడిచేతి తట్టున తన యెడమ చేత మనష్షేను పట్టుకొని వారి యిద్దరిని అతని దగ్గరకు తీసికొనివచ్చెను."**
**14. "మనష్షే పెద్ద వాడైనందున ఇశ్రాయేలు తన చేతులను యుక్తిగా చూచి చిన్నవాడైన ఎఫ్రాయిము తలమీద తన కుడిచేతిని, మనష్షే తల మీద తన యెడమ చేతిని ఉంచెను."**

**15. "అతడు యేసేపును దీవించి - నా పితరులైన అబ్రహాము యిస్సాకులు ఎవని యెదుట నాడుచు చుండిరో ఆ దేవుడు, నేను పుట్టినది మొదలుకొని నేటి వరకును ఎవడు నన్నుపోషించెనో ఆ దేవుడు,**
**16. "అనగా సమస్తమైన కీడులలో నుండి నన్ను తప్పించిన దూత యీ పిల్లలను ఆశీర్వదించును గాక; నా పేరును అబ్రహాము ఇస్సాకులను నా పితరుల పేరును వారికి పెట్టబడునుగాక." భూమి యందు వారు బహుగా విస్తరించుదురు గాక అని చెప్పెను."**
**(బ్రీషీట్ (ఆ.కాండము) 48: 12-16).**

హెబ్రీ భాష ఒక ప్రత్యేకమైన భాష. హెబ్రీ భాషలో "బహు సమూహముగ అగుదురు" అను మాటలకు గూడార్థముగలదు. దాని గూడార్థము ప్రకారము, "చేపల సముదాయము వలె" అని భావము.

చేపను వారి చిహ్నముగా పెట్టుకొని, భూలోక మంతటిలో విస్తరించిన దెవరు? క్రైస్తవులు, మరి ముఖ్యముగా అమెరికా, బ్రిటీషు క్రైస్తవులు, దీనిని అమలు పరచుచున్నారు.

**17. "యేసేపు ఎఫ్రాయిము తల మీద తన తండ్రి కుడిచెయ్యి పెట్టుట చూచినప్పుడు అది అతనికి ఇష్టము కాకపోయెను గనుక అతడు మనష్షే తలమీద పెట్టించవలెనని తన తండ్రి చెయ్యి ఎఫ్రాయిము తలమీద నుండి యెత్తి;**
**18. "నా తండ్రీ అట్లు కాదు; ఇతడే పెద్దవాడు, నీ**

**కుడి చెయ్యి యితని తలమీద పెట్టుమని చెప్పెను."**
**19. "అయినను అతని తండ్రి ఒప్పక - అదినాకు తెలియును, నా కుమారుడా అదినాకు తెలియును, ఇతడును ఒక జనసమూహమై గొప్పవాడగునుగాని యితని తమ్ముడు ఇతని కంటే గొప్పవాడగును, అతని సంతానమను జనముల సమూహమగునని (లేక సంపూర్ణమైన జనములు) చెప్పెను.**
**(బ్రీషీట్ (ఆదికాండము) 48:17-19).**

"సంపూర్ణమైన జనములు' అను మాటలకు పండితులు వేరు వేరు అర్థములు చూపుచున్నారు. అయితే ఈ వాక్యభాగం చెప్పునదేమనగా ఎఫ్రాయిము కడకు:

1. జనముల (ఇశ్రాయేలీయుల) సమూహమగును.
2. పెద్ద సహోదరుని కంటే గొప్ప వాడగును (ఎక్కువ జనాంగము, మరియు/లేక ఎక్కువ అభివృద్ధియగును).

ఆరంభములో ప్రొటస్టాంటు క్రైస్తవ దేశముగ అవతరించిన అమెరికా, నేడు ఎక్కువ సిరిసంపదలతోను, ఇంగ్లాండుకన్న మించిన జనసమూహముతోను నిండియుండి, బహుదేశసముదాయము (ఆదిలో సర్వస్వాతంత్ర్యముగల ఏబది రాష్ట్రములు) గలదై యుండెను. అంతేగాక అమెరికా ప్రజలు ప్రతి జాతికి, ప్రతి రాజ్యముకు, మరియు ప్రతి భాషకు చెందినవారు గనుక, "సంపూర్ణమైన జనములు" అనునది కూడ నెరవేరినది.

దీనికి మించి, లేఖనములందున్న పేర్లు కూడా ప్రవచనానుసారమని

గుర్తించుట అవసరము. ఎఫ్రాయిము నామమునకు “రెండంతలైన ఫలాభివృద్ధి” మరియు “బ్రహ్మాండమైన”దని అర్థము. పెద్ద సహోదరునికన్న మించినది, బహుజనసముదాయముగలిగినది, అద్భుతమైన ఆస్థిపాస్తులతో తులతూగుచున్న ప్రొటస్టాంటు క్రైస్తవ రాజ్యమునకు సరితూగగలిగినది ఒక్క ప్రొటెస్టాంటు క్రైస్తవ అమెరికాయే.

మరియు ఈ వర్తమానము దైవనిబంధన నుండి ఎవరిని తీసివేయుటకు గాని, లేక అమెరికాను యిప్పుడున్న దానికంటే ఎక్కువ చేయుటకుగాని తలపెట్టినది కాదు. యెహోవా తన బిడ్డలనందరిని ప్రేమించును. సర్వలోక జనాంగములకు ఆయన తన రక్షణ భాగ్యమును వ్యాపింపజేయును. ప్రవచనములు ఏ రీతిగా చరిత్ర కెక్కినవో చూపుటకొరకే యీ వివరణ.

చరిత్రపరంగా హెబ్రీయుల భావోద్రేకములుకల బ్రిటీషేతర దేశములు కొన్ని ఉన్నాయి. అందునుబట్టి రాజ్యమునకు వారసులు ఇంగ్లాండు మరియు/ లేక అమెరికా నుండి వచ్చెదరని చెప్పుట సబబుకాదు. తూర్పు నుండి అనేకులు వచ్చెదరని యషువా స్వయంగా పలికెను.

### 11. “అనేకులు తూర్పునుండియు పడమట నుండియు వచ్చి అబ్రహాముతో కూడను, ఇస్సాకుతో కూడను, యాకోబుతో కూడను, వరలోక రాజ్యమందు కూర్చుందురు...” (మట్టిత్యాహు (మత్తయి) 8:11).

పతనమైన ఆదాము సంతతి వారికి యషువా రక్షణను అందించుటలో వివిధ జాతుల భేదముకు (జాతివివక్షత) యేతావులేదు. మత్తయి 28లోని ఆజ్ఞ సమస్త దేశములకు వెళ్ళి, వారిని శిష్యులుగా చేయుడని తెలుపుచున్నది. ఇది

ఒక్క ఇంగ్లాండు లేక అమెరికా దేశములకే వర్తించదు.

ప్రవచనములో పేర్కొన్న రీతిగా అమెరికా తన పాత్రను పోషించు చున్నదనుట న్యాయాసమ్మతముగానున్నది. క్రైస్తవ అమెరికాలో హెబ్రీమత వ్యతిరేకత ఎక్కువగా కనబడినప్పటికిని (ఇతర స్థలాల్లో కూడ), రెండవ ప్రపంచ యుద్ధానంతరము ఈ స్థితిలో మార్పు కనుగొనగలము.

అమెరికాలో హెబ్రీమత వ్యతిరేకత యున్నను,అది ఐరోపాలో వున్నదాని కంటె తక్కువ. 1948లో ఇశ్రాయేలు దేశమును నెలకొల్పినది లగాయతు యిప్పటి వరకు అమెరికా ఇశ్రాయేలుకు అండగా నిలుచుండెను. భూమి మీద ఇశ్రాయేలుకు ఒక్క అమెరికాయే మిత్రదేశముగా చెప్పబడుతోంది.

ఇశ్రాయేలుకు అండగా అమెరికా నిలుచున్నదంటే అందుకు కారణము అమెరికా ప్రొటెస్టాంటు క్రైస్తవులు వారికున్న దైవశాస్త్రము మరియు మానవత్వము వలన ఇశ్రాయేలును కాపాడవలెనన్న కోరిక కలిగియుండుటయే. అమెరికాలోని ప్రొటెస్టాంటు క్రైస్తత్వము ఇశ్రాయేలును కాపాడుచున్నదని ఇశ్రాయేలీయులు కొన్నిసార్లు గ్రహించకపోయినను, అమెరికాలోయున్న ప్రొటెస్టాంటు మతము దానికి ముఖ్యకారణమనుట మార్పుచెందని సత్యము.

అమెరికాను ఎల్లప్పుడు ఇశ్రాయేలు పక్షపాతియైన ప్రొటెస్టాంటు దేశముగా చేయునదేమిటి? ఎఫ్రాయిము గోత్రమునకు నవీన కాలపు ప్రతినిధివంటివానివలె వ్యవహరించునది అమెరికాయనుట వాస్తవము.

అమెరికా మరియు ఇంగ్లాండు మధ్యగల సత్సంబంధము యేసేపు ఇద్దరు కుమారులైన ఎఫ్రాయిము, మనష్షేలకున్న సహోదరత్వమును పోలినది.

అదేవిధంగా అమెరికా, ఇశ్రాయేలు మధ్యయున్న ప్రత్యేక బంధము యూదవంశము మరియు యేసేపు వంశము (ఎఫ్రాయిము) మధ్యయున్న బాంధవ్యము. ఈ రెండు గృహముల (వంశముల) మధ్య అనేకసార్లు జగడములు, ప్రతి స్పర్థలున్నప్పటికిని, ఎల్లప్పుడు క్లిష్ట పరిస్థితులు ఎదురైనప్పుడు, యీ రెండు

గృహములు (వంశములు) ఒకటై నిలిచినవి. భవిష్యత్తులో కూడ అదే జరుగనై యున్నది.

నూతన ఒడంబడికకున్న మర్మము తెలుసుకొనవలెనంటే ఇశ్రాయేలీయుల పండ్రెండు గోత్రములను గూర్చియు, మరియు అవి చివరకు రెండు గృహములు లేక వంశములు చీలికను గూర్చి తెలుసుకొందుము.

# విభాగించడిన (చీలిన) దేశము

## (The Nation Divided)

యేసేపు తదనంతరము, ఆయన ఫరోరాజుకు, ఐగుప్తు దేశమునకు చేసిన మంచికార్యములను ఎరుగని క్రొత్త రాజులు ఐగుప్తులో రాజ్యమునకు వచ్చిరి. ఇశ్రాయేలీయుల జనాంగములను గూర్చి ఆ క్రొత్త రాజులు భయపడి, వారిని బానిసలుగా చేసిరి. ఐగుప్తులోని వారి బానిసత్వము చాలా కఠినమైనది.

ఇశ్రాయేలు సంతతివారు ఐగుప్తులోకి తరలివెళ్ళిన నాలుగువందల ముప్పది సంవత్సరములకు, వారిని విడుదల చేయుటకై యెహోవా మోషే అనునొకని పంపెను. మోషే వారిని ఎఱ్ఱసముద్ర మధ్యగా సీనాయి అరణ్యమునకు నడిపించెను. సుమారు ఏబది దినములైన తర్వాత సీనాయి పర్వతము దగ్గర వారికి (తోర) ధర్మశాస్త్రము యివ్వబడినది. అది వారికి వివాహ సంబంధమైన దైవ ఒడంబడిక ఆయెను. అక్కడ వాగ్ధానము చేయబడిన కానాను దేశములోకి తేబడుదురని వారికి తెలియపర్చబడెను.

యెహోవా వారిని కానాను దేశమునకు నడిపించుచున్నాడని తెలిసి, మోషే అక్కడ నుండి పండ్రెండు మంది వేగులను వేగు చూచుటకు పంపెను. అయితే, పండ్రెండు మందిలో ఇద్దరు మాత్రమే వాస్తవమైన నివేదికను తెచ్చిరి. నిజమైన వర్తమానమును సమర్పించిన వారి పేర్లు యేమనగా, యెపున్నె (యూద గోత్రపువాడు) కుమారుడైన కాలేబు మరియు నూను (ఎఫ్రాయిము వంశస్థుడు) కుమారుడైన యెహోషువయు:

**6. "అప్పుడు దేశమును సంచరించి చూచిన వారిలో నుండిన నూను కుమారుడగు యెహోషువయు యెపున్నె**

**కుమారుడగు కాలేబు బట్టలు చింపుకొని,"**
**7. "ఇశ్రాయేలీయుల సర్వసమాజముతో - మేము సంచరించి చూచిన దేశము మిక్కిలి మంచి దేశము."**
**(బెమిడ్బర్ (సంఖ్యాకాండము) 4:6).**

నిజమైన నివేదికను తెచ్చిన యీ ఇద్దరు గూఢాచారులు యూద మరియు ఎఫ్రాయిము తెగకు చెందిన వారగుట సాంకేతికమైన చిహ్నాము.

దక్షిణాదినున్న గృహము యూద (యాకోబు) గృహము, ఇందులో యూద మరియు బెన్యామీను గోత్రములు కలవు. ఈ రెండు తెగలు కలసి (కొందరు లేవియులు) నేటి "యూదులు"గా మనము తలంచుచున్నాము.

దీనికి భిన్నముగా, ఉత్తరముననున్న పది గోత్రములు కలిసి ఇశ్రాయేలు గృహము, ఎఫ్రాయిము వంశము, మరియు/లేక యేసేపు వంశమని పిలువబడిరి. ఈ మూడు పదములు పర్యాయ పదములైనను, ఇవి యూదులకన్నా వేరుగాయున్నవి. కారణమేమనగా యూదాను గూర్చియు ఇశ్రాయేలు గూర్చియు నెరవేర వలసిన ప్రవచనములు యింకావున్నవి. ఉదాహరణముగా,

**18. "ఆ దినములలో యూద వంశస్థులును ఇశ్రాయేలు వంశస్థులును కలిసి ఉత్తర దేశములో నుండి ప్రయాణమై, మీ పితరులకు నేను స్వాస్థ్యముగా ఇచ్చిన దేశమునకు వచ్చెదరు."**
**(యిర్మీయాహు (యిర్మియా) 3:18).**

ఇశ్రాయేలుకు మించి యూదయ మీద వేరు వేరు ప్రవచనములున్నవని లేఖనము తెలుపుచున్నది, ఈ రెండింటి మధ్య నున్న వ్యత్యాసమును గ్రహించితేనేగాని, లేకుంటే యీ ప్రవచనములన్నియు ఒక పెద్ద గలిబిలిగాను, విభిన్నమైనవిగాను కనబడును.

ప్రవచనములు ఒక దాని నుండి మరియొకటి బేధించి యుండవలెనని క్రైస్తవులు భావింతురు. కారణము, క్రీస్తు వచ్చి ఆ బేధములను తొలగించగలడనే వారి సిద్ధాంతమును పటిష్టము చేయునని వారి కోరిక.

అయితే, క్రైస్తవ ఊహ సరైన దేనా? తండ్రి తనను తాను కాదనునా? ఆయన అర్ధ రహితములైన లక్షములేని తిరుగుడలను రూపుమాపుటకు ఆయన తన కుమారుని పంపెనా? ఈ భావన అంతయు యెహోవాకు ధూషణముగా నుండును.

ఇశ్రాయేలు, యూద అను యీ రెండు వంశములు (గృహములు) బేధమును, స్పష్టమైన రెండు ప్రజల గుంపులను సూచించుచున్నవి.

### 11. "యూదా వారును ఇశ్రాయేలు వారును ఏకముగా కూడుకొని, తామున్న దేశములో నుండి బయలుదేరుదురు; ఆ యెజ్రయేలు దినము మహా ప్రభావముగల దినముగా నుండును." (హూషేయ 1:11).

రెండు గృహములు (వంశములను) గూర్చి సంఘమెన్నడును గ్రహించ లేదు. అందువలన దానిని గూర్చి తలంచరు. అయితే, నేటి కాలపు యూదులు ఇశ్రాయేలు పండ్రెండు గోత్రముల వారని తప్పు అభిప్రాయముతో నుందురు. క్లుప్తంగా ఇశ్రాయేలు చరిత్రను అవలోకించినప్పుడు ఇది సరైనది కాదని తెలియును.

మోషే మరణానంతరము కానాను దేశమును జయించుటకు యెహోషువ ఇశ్రాయేలీయులను నడిపించెను. ఆ తర్వాత న్యాయాధిపతుల కాలము మరియు మొదటి, రెండవ సమూయేలు కాలము వచ్చినవి. ఆ దినములలో ఆ తెగలను సమికరించి, బలమైన, శక్తివంతమైన నాయకత్వము క్రింద తీసుకొని రానందున అవన్నియు క్షీణించిపోయినవి.

న్యాయాధిపతులు, సమూయేలు కాలముల పిదప, మొదటి, రెండవ రాజుల కాలమువచ్చెను. షాల్ రాజు పాలన పిదప, దావీదు రాజు ఇశ్రాయేలీయులను ఐక్యపరచి, విరోధులను అణగద్రొక్కి, తిరిగి వివాహపు సంబంధమైన దైవ ఒడంబడికకు ఇశ్రాయేలీయులను నడిపించెను.

యెహోషువ, దావీదు రాజు మెస్సయా కొరకు హెబ్రీయుల రాజధ్వజమును నెలకొల్పిరని పండితులందరు అంగీకరించిరి. మెస్సయా (లేక అభిషిక్తుడు) దేవునిచే నిర్ణయింపబడి, ఇశ్రాయేలీయుల విరోధులందర్నీ నిర్మూలించి, వారిని ఐక్యపర్చి, చివరకు తప్పిపోయి, చెదరిపోయిన వారిని ప్రోగుచేసి, నిత్య నిబంధనకు నడిపించెను. క్రైస్తవులనేకులు గ్రహించకపోయినను, యెషువా చేయునదీ కార్యమే. ఆయన ఇదంతయూ బహు నెమ్మదిగా జరిగించుచున్నాడు. రెండు నిబంధనల మీద అవగాహనములేకపోతే ఆయన ఇది ఏవిధంగా నెరవేరుస్తున్నాడు అన్నది అర్థం చేసుకోవటం వీలుపడదు.

యషువా మరణించినప్పుడు ఇశ్రాయేలీయులలో చెదరి, త్రోవ తప్పిపోయిన వారినెట్లు ఆయన ప్రోగుచేయగలడని యూదులు గ్రహించలేక పోయిరి. అంతేగాక ఇశ్రాయేలీయుల శత్రువులను ఆయనెట్లు నాశనము చేసినది వారు గ్రహించలేకపోయిరి.  షాల్ పత్రికల మీదున్న బహు అపోహను బట్టి, యషువా దైవ ఒడంబడికను నిర్మూలించుటకు వచ్చెనని యూదులలో అనేకులు నమ్మిరి. ఈ హేతువులనుబట్టి యూదులు యషువాను తృణీకరించిరి.

త్రోవ తప్పిపోయిన పది గోత్రములను ప్రోగుచేయు కార్యక్రమము నాలుగవ మరియు అంతిమ దశకు చేరుచుండగా, (మరియు నజరేయుల ఉద్యమము పెరుగుచూనేయుండును) యషువా వారి నిజమైన మెస్సయ్యని యదులు నెమ్మదిగా గ్రహించెదరు. ప్రతి రాజ్యము, ప్రతి తెగ, ప్రతి భాషనుండి త్రోవ తప్పి, చెదరిపోయిన ఇశ్రాయేలీయులను ఆయన నిజముగా తిరిగి తీసుకువచ్చుచున్నాడనియు, ఆ రీతిగా నిత్య ఒడంబడికకు ఆయన వారిని రప్పించుచున్నాడని యూదులు నమ్ముదురు. అది జరుగుచున్నప్పుడు (యషువా అనుచరులు అనేకమంది తోర కొరకు రోషముగలిగినవారై) అప్పుడు యూద

ప్రజలు వారి మెస్సయానుండి వేరుచేయబడరు.

క్రైస్తవులకుక మరియు యూదులకు మధ్య జరిగిన పోరుకు అనేక కారణములున్నవని చరిత్ర తెలుపుచున్నది. అయినను, ఇది పురాతన కాలమందు ఇశ్రాయేలీయుల రెండువంశముల మధ్య జరిగిన యుద్ధములకు దారి చూపుచున్నది. ఈ వివాధములు యేసేపు మొదట కనిన కలనాటినుండి (ఆయన సహోదరులు అసూయ పరులైరి); అయితే దావీదు రాజు కాలము వచ్చేసరికి, ఆ అసూయ, ద్వేషము అధికమాయెను:

**43. "అందుకు ఇశ్రాయేలు వారు – రాజులో మాకు పది భాగములున్నవి; మీ కంటే మేము దావీదుకు నందు అధిక స్వాతంత్ర్యముగల వారము; రాజును తోడుకొని వచ్చుటను గురించి మీతో ముందుగా మాటలాడిన వారము మేము గదా!**
**మీరు మిమ్ముడను నిర్లక్ష్యము చేసితిరేమి? అని యూదా వారితో పలికిరి. యూదా వారి మాటలు ఇశ్రాయేలు వారి మాటలకంటె కఠినముగా ఉండెను."**
**(2 సమూయేలు 19:42–43).**

సహోదరుల మధ్య స్పర్థలు యున్నను, దావీదు రాజు వారి తెగలన్నిటిని ఏకముచేసి, ఐక్యతతో నుంచెను. దావీదు వృద్ధుడైనప్పుడు ఆయన కుమారుడైన సొలోమోను పరిపాలన చేసెను.

సొలోమోను పాలనలో అనేకమైన సమస్యలు తలెత్తెను. సొలోమోను చాలామంది అన్యస్త్రీలను వివాహమాడెను. ఇతని భార్యలు "విధేశీయు"లనబడిరి, అందుకు కారణము వారు ఎన్నడును ఇశ్రాయేలు ఆరాధనను అవలంభించలేదు.

సొలోమోను భార్యలు విదేశములలో జన్మించిరని కాదు, అసలు సమస్య ఏమిటనగా, వారు యెహోవాను సేవించుటకు (రూతువలె) అంగీకరించలేదు.

దానిని పాటించక, వారి అన్యదేవతలనే ఆరాధించిరి. విగ్రహారాధన చేయు భార్యలను తృప్తి పరచుటకుగాను, యెహోవా అతనిని స్వయంగా హెచ్చరించి నపప్పటికిని, సొలోమోను విగ్రహారాధన చేయనారంభించెను:

**1. "మోయాబీయులు, ఏదోమీయులు అమ్మోనీయులు సీదోనీయులు హిత్తీయులు అను జనులు మీ హృదయములను తమ దేవతల తట్టు త్రిప్పుదురు గనుక వారితో సహవాసము చేయకూడదనియు, వారిని మీతో సహవాసము చేయకూడదనియు, యెహోవా ఇశ్రాయేలీయులకు సెలవిచ్చియున్నాడు. అయితే రాజైన సొలోమోను ఫరో కుమార్తెను గాక, ఆజనులలో ఇంక అనేకమంది పరస్త్రీలను మోహించి,"**
**2. "కామాతురత గలవాడై వారిని ఉంచుకొనుచు వచ్చెను."**
**3. "అతనికి ఏడు వందలమంది రాజకుమార్తెలైన భార్యలును మూడు వందలమంది ఉపపత్నులును కలిగియుండిరి; అతని భార్యలు అతని హృదయమును త్రిప్పివేసిరి."**
**4. "సొలోమోను వృద్ధుడైనప్పుడు అతని భార్యలు అతని హృదయమును ఇతర దేవతల తట్టు త్రిప్పగా అతని తండ్రియైన దావీదు హృదయమువలె అతని హృదయము దేవుడైన యెహోవా యెడల యదార్థము కాకపోయెను."**
**5. "సొలోమోను అష్తారోతు అను సీదోనీయుల దేవతను మిల్కోము అను అమ్మోనీయుల హేయమైన దేవతను అనుసరించి నడిచెను."**

6. “ఈ ప్రకారము సొలోమోను యెహోవా దృష్టికి చెడు నడత నడిచి తన తండ్రియైన దావీదు అనుసరించినట్లు యదార్థహృదయముతో యెహోవాను అనుసరించలేదు.”
7. “సొలోమోను కెమోషు అను మోయాబీయుల హేయమైన దేవతకును మొలెకు అను అమ్మోనీయుల హేయమైన దేవతకును యెరూషలేము ఎదుటనున్న కొండమీద బలిపీఠములను కట్టించెను.”
8. “తమ దేవతలకు ధూపమువేయుచు బలుల నర్పించుచుండిన పర స్త్రీలైన తన భార్యల నిమిత్తము అతడు ఈలాగు చేసెను.”
9. “ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా అతనికి రెండు మారులు ప్రత్యక్షమై”
10.“నీవు యితర దేవతలను వెంబడింపవలదని అతనికి ఆజ్ఞాపించినను సొలోమోను హృదయము ఆయన యొద్ద నుండి తొలగిపోయెను. యెహోవా తనకిచ్చిన ఆజ్ఞను అతడు గైకొనకపోగా యెహోవా అతని మీద కోపగించి.”
11. “సెలవిచ్చిన దేమనగా – నేను నీతో చేసిన నా నిబంధనను కట్టడలను నీవు ఆచరింపక పోవుట నేను కనుగొనుచున్నాను గనుక యీ రాజ్యము నీకుండకుండా నిశ్చయముగా తీసివేసి నీ దాసునికిచ్చెదను.”
12. “అయినను నీ తండ్రియైన దావీదు నిమిత్తము నీ దినముల యందు నేను ఆలాగున చేయక నీ కుమారుని చేతిలో నుండి దాని తీసివేసెదను.”
13. “రాజ్యమంతయు తీసివేయను; నా దాసుడైన దావీదు నిమిత్తమును నేను కోరుకొనిన యెరూషలేము

**నిమిత్తమును ఒక గోత్రము నీ కుమారుని కిచ్చెదను." (మెలఖిము అలెప్ (1 రాజులు) 11:1–13).**

దేవాలయము కట్టుటకును, తన యింటిని కట్టుటకును ఉత్తరముననున్న ఎఫ్రాయిము వంశమునుండి అనేకమంది బానిసలను సొలోమోను తీసికొనెను. ఉదాహరణముగా, రాజైన సొలోమోను కట్టించిన తోటలను శృంగార వనములను గూర్చి ప్రసంగి గ్రంథములో చదివినప్పుడు, ఇవన్నియు యేసేపు వంశము నుండి వచ్చిన బానిసల ద్వారా కట్టబడినవి:

**4. "నేను గొప్ప పనులు చేయబూనుకొంటిని, నా కొరకు ఇండ్లు కట్టించుకొంటిని, ద్రాక్షతోటలను నాటించుకొంటిని,"**
**5. "నా కొరకు తోటలను శృంగారవనములను వేయించుకొని, వాటిలో నకల విధములైన ఫలవృక్షములను నాటించితిని."**
**6. "వృక్షముల నారు మళ్ళకు నీరు పారుటకై నేను చెరువులు త్రవ్వించుకొంటిని,"**
**7. "పని వారిని పనికత్తెలను సంపాదించుకొంటిని; నా యింట పుట్టిన దాసులు నాకుండిరి; యెరూషలేమునందు, నాకు ముందుండిన వారందరి కంటే ఎక్కువ ఎక్కువగా పసుల మందలను గొఱ్ఱె మేకల మందలను బహువిస్తారముగా సంపాదించుకొంటిని." (కొహిలెట్ (ప్రసంగి) 2:4–7).**

ఉత్తరాదినయున్న యోసేపు వంశమునుండి రాజైన సొలోమోను అసంఖ్యాకులుగా దాసులను తీసుకొనెను. అయితే యూదావంశము నుండి

దాసులను తీసుకున్నట్లుగా మనమెక్కడను చదువలేదు:

**26. “మరియు సొలోమోను సేవకుడైన యరోబాము సహో రాజుమీదికి లేచెను. ఇతడు జెరీదా సంబంధమైన ఎఫ్రాయిామీయుడైన నెబాతు కుమారుడు, ఇతని తల్లి పేరు జెరూహో, ఆమె విధవరాలు.**
**27. “ఇతడు రాజు మీదికి లేచుటకు హేతువేమనగా, సొలోమోను మిల్లో (దుర్గము) కట్టించి తన తండ్రియైన దావీదు పురమునకు కలిగిన బీటలు బాగు చేయుచుండెను.”**
**28. “అయితే యరొబాము అను ఇతడు మహో బలాడ్యుడై యుండగా యౌవనుడగు ఇతడు పనియందు శ్రద్ధగలవాడని సొలోమోను తీసికొని, యేసేపు సంతతి వారు చేయువలసిన భారమైన పనిమీద అతనిని అధికారిగా నిర్ణయించెను.”**
**(మెలఖిము అలెప్ (1 రాజులు) 11:26–28).**

సొలోమోను విగ్రహారాధన పెద్ద సమస్య అయినది. 11వ వచనములో (పైనుదహరించినది) సొలోమోను తన భార్యల అన్యదేవతలను అనుసరించు చున్నందున యెహోవా అతనిని శిక్షించి, అతని రాజ్యమును అతని కుమారుని చేతిలోనుండి తీసివేసినందున, సొలోమోను కుమారునికి రెండు గోత్రములవారే మిగిలిరి. 29వచనములో యీ తీసివేత ఎలా జరిగెను చూడగలము:

**29. “అంతట యెరొబాము యెరూషలేము నుండి బయలు వెడలిపోగా షిలోనీయుడును ప్రవక్తయునగు అహీయ అతనిని మార్గమందు కనుగొనెను; అహీయ**

క్రొత్త వస్త్రము ధరించుకొని యుండెను. వారిద్దరు తప్ప పొలములో మరి యెవడును లేకపోయెను."
30. "అంతట అహీయా తాను ధరించుకొనియున్న క్రొత్త వస్త్రమును పట్టుకొని పండ్రెండు తునకలుగా చింపి యరొబాముతో ఇట్లనెను. ఈ పది తునకలను నీవు తీసికొనుము;"
31. "ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా సెలవిచ్చిన దేమనగా జనులు న్ను విడిచిపెట్టి అష్టారోతు అను సీదోనీయుల దేవతకును, కెమోషు అను మోయబీయుల దేవతకును, మిల్కోము అను అమ్మోనీయుల దేవతకును మ్రొక్కి, సొలొమోను తండ్రియైన దావీదు చేసినట్లు నా దృష్టికి యోగ్యమైన దాని చేయకయు, నా కట్టడలను నా విధులను అనుసరింపకయు, నేను ఏర్పరచిన మార్గములలో నడవకయు నున్నారు గనుక సొలొమోను చేతిలో నుండి రాజ్యమును కొట్టివేసి పదిగోత్రములను నీకిచ్చెదను. అయితే నా సేవకుడైన దావీదు నిమిత్తమును, నేను యెరూషలేము పట్టణమును కోరుకొనినందునను ఇశ్రాయేలీయుల గోత్రములలో నుండి వానికి ఒక గోత్రము ఉండనిత్తును."
34. "రాజ్యము వాని చేతిలో నుండి బొత్తిగ తీసివేయక నేను కోరుకొనిన నా సేవకుడైన దావీదు నా ఆజ్ఞలను అనుసరించి నా కట్టడలను ఆచరించెను గనుక దావీదును జ్ఞాపకము చేసికొని అతని దినములన్నియు అతనిని అధికారిగా ఉండనిత్తును.
35. "అయితే అతని కుమారుని చేతిలో నుండి రాజ్యమును తీసివేసి అందులో నీకు

**పదిగోత్రములనిచ్చెదను."**
**(1 రాజులు 11:29-35).**

దావీదు ప్రేమించినట్లు యెహోవ యరోబాముకు (అహీయ ద్వారా) తెలిపెను. అందుకు కారణము దావీదు ఆయన ఆజ్ఞలను అనుసరించుటయే. యెరోబాము దేవుని ఆజ్ఞలను అనుసరించినయెడల ఇశ్రాయేలు సంతతిని అధికముచేసి, స్థిరముగా నిలబెట్టుదునని అహీయా ప్రవచించెను:

**37. "నేను నిన్ను అంగీకరించినందున నీ కోరిక యంతటి చొప్పున నీవు ఎలుబడి చేయుచు ఇశ్రాయేలు వారి మీద రాజువై యుందువు."**
**38. "నేను నీకు ఆజ్ఞాపించినదంతయు నీవు విని, నా మార్గముల ననునరించి నడచుచు, నా దృష్టికి అనుకూలమైన దానిని జరిగించుచు నా సేవకుడైన దావీదు చేసినట్లు నా కట్టడలను నా ఆజ్ఞలను గైకొనినయెడల, నేను నీకు తోడుగా ఉండి దావీదు కుటుంబమును శాశ్వతముగా నేను స్థిరవరచినట్లు నిన్నును స్థిరవరచి ఇశ్రాయేలు వారిని నీకు అప్పగించెదను."**
**39. "వారు చేసిన క్రియలనుబట్టి నేను దావీదు సంతతి వారిని బాధపరచుదును, గాని నిత్యము బాధింపను." (మెలఖిము అలెప్ (1 రాజులు) 11:37-39).**

గమనించండి, యూదా మీద శాపము నిత్యము కాదు. ఎఫ్రాయీమును, "క్రొత్త ఇశ్రాయేలు"గా చేయుదుననిన యెహోవా వాగ్ధానము షరతుపై ఆధారపడియున్నది. ఆయన ఆజ్ఞలను అనుసరించినంత కాలము ఇశ్రాయేలు

క్రొత్త నాయక వంశముగా నుండగలదు.

తర్వాత 1వ రాజులు పండ్రెండవ అధ్యాయములో సొలోమోను కుమారుని (రెహబాము) పాలనలో ఇశ్రాయేలు గోత్రములు తిరుగుబాటు చేసిరి. ఇది జరిపిన తర్వాత, యెరొబామును తమకు రాజుగా నియమించిరి.

తోరను ప్రజలు అనుసరించునట్లు చేయుటకు తను నాయకత్వము వహించవలసినదని యెరోబాముకు తెలియును. అయితే ఇందులో ఆయనకు ఒకపెద్ద సమస్య ఎదురైనది, తోర ప్రకారము ప్రజలు సంవత్సరమునకు మూడు పర్యాయములు యెరూషలేముకు వెళ్ళి ఆరాధించవలసియున్నది. కాని యెరూషలేము రాజైన రెహబాము రాజ్యములో (దక్షిన రాజ్యములో) యుండెను.

**26. "ఈ జనులు యెరూషలేమునందున్న యెహోవా మందిరమందు బలులు అర్పించుటకు ఎక్కిపోవుచుండినయెడల ఈ జనుల హృదయము యూదారాజైన రెహబాము అను తమ యజమాని తట్టు తిరుగును; అప్పుడు వారు నన్ను చంపి, యూదా రాజైన రెహబాము నొద్ద మరల చేరుదురు.**
**27. "రాజ్యము మరల దావీదు సంతతి వారిదగును అని," యరొబాము తన హృదయమందు తలంచి,"**

ఇశ్రాయేలు నిత్యము ఏలిక వంశముగా నుండవలెననిన, ప్రజలను యెరూషలేముకు వెళ్ళుటకు బోధించువలసినదని యెరోబాముకు తెలియును. అయితే తన ప్రజలు బలులు నర్పించుటకు యెరూషలేముకు వెళ్ళినట్లయిన, తన ప్రజలు చివరకు తనను చంపుదురు.

అందును బట్టి యెరొబాము ఒక ఏర్పాటు చేసెను:

**28. "ఆలోచనచేసి రెండు బంగారపు దూడలను**

చేయించి, జనులను పిలిచి – యెరూషలేముకు పోవుట మీకు బహు కష్టము:

29. "ఇశ్రాయేలు వారలారా, ఐగుప్తులో నుండి మిమ్మును రప్పించిన దేవుడు ఇవే, అని చెప్పి, ఒకటి బేతేలునందును, ఒకటి దాను నందును ఉంచెను."

30. "దాను వరకు ఈ రెండిలో ఒక దానిని జనులు పూజించుట వలన రాజు చేసిన కార్యము పాపమునకు కారణమాయెను."

31. "మరియు అతడు ఉన్నత స్థలమును కట్టించి మందిరముగా ఏర్పరచి, లేవీయులు కాని సాధారణమైన వారిలో కొందరిని యాజకులుగా నియమించెను."

32. "మరియు యరొబాము యూదా దేశమందు జరుగు ఉత్సవము వంటి ఉత్సవమును ఎనిమిదవ మాసము పదునైదవ దినమందు జరుప నిర్ణయించి, బలి పీఠము మీద బలులు అర్పించుచు వచ్చెను. ఈ ప్రకారము బేతేలు నందును తాను చేయించిన దూడలకు బలులు అర్పించుచుండెను. మరియు తాను చేయించిన యున్నతమైన స్థలమునకు యాజకులను బేతేలు నందుంచెను."

33. "ఈ ప్రకారము అతడు యోచించిన దానిని బట్టి యెనిమిదవ మాసము పదునైదవ దినమందు బేతేలులో తాను చేయించిన బలిపీఠము మీద బలులు అర్పించుచు వచ్చెను; మరియు ఇశ్రాయేలు వారికి ఒక ఉత్సవమును నిర్ణయించి దూపము వేయుటకై తానే బలిపీఠము ఎక్కెను."

(1 రాజులు 12:25–33).

ఉత్తరమునయున్న రాజ్యమునకు, నేటి క్రైస్తవ సంఘమునకు మధ్య సాదృశ్యములున్నట్లు మనము చూడగలము.

జరిగినదానిని గమనించుడి. యరొబాము పండుగ దినములను వసంతకాలము నుండి మార్చెను (ఏడవ మాసము నుండి ఎనిమిదవ మాసమునకు). ఆరాధనకు తప్పుడు గృహములను అతడు నియమించెను. ప్రజలు ఆరాధించుటకు కనబడునట్టి వాటిని (విగ్రహములను) నెలకొల్పెను. లేవియులలోనుండికాక సామాన్యమైన వారి నుండి యాజకులను నియమించెను. తాను నిర్ణయించిన మతాచారములు తోర నుండి వేరైనప్పటికిని, అవి న్యాయమైనవని ప్రజలకు చెప్పెను. తుచతప్పకుండగ యిదే ప్రకారము ముందుకాలములో క్రైస్తవ సంఘము అనుసరించనైయున్నది.

సంఘము కూడా వసంతకాలము నుండి శీతాకాలమునకు పండుగలను మార్చెను. యెరూషలేము నుండి ఆరాధన స్థలము తీసి రోమా పట్టణముకు మార్చెను. తప్పుడు దేవాలయమును యేర్పాటుచేసి విగ్రహములను దేవాలయములో నెలకొల్పెను (చిన్న విగ్రహాలను, చెక్కిన శిల్పములను). తరువాత లేవిలు కాని వారిని, సామాన్యమైన వారిని యాజకులుగా నియమించెను.

ఏదేను తోటలోని మాదిరికూడ ఇదే: యెహోవ ఆజ్ఞలను గైకొనిన యెడల ఆయన ప్రత్యేక దేశములో నివసించెదము ఆయన సంరక్షణలో వుండెదము. ఆయన ఆజ్ఞలను మీరినప్పుడు ఆయన దేశమునుండి బహిష్కరించి మనకు మారు మనస్సు కలుగునంత వరకు ఆయన ఖడ్గమును దూయును. ఇశ్రాయేలుకు త్వరలో ఇది జరుగనై యున్నది.

తోర (ధర్మశాస్త్రము) లేని క్రైస్తవుల వలె (తరువాత క్రొత్త ఇశ్రాయేలుగా పరిగణింపబడు) యెరొబామువంటి ఎఫ్రాయిము కొద్దికాలము మాత్రము నూతన నాయకత్వపు వంశమగును. నిత్యనిబంధనకు విధేయులుగా ఉండనందున వారిని, వాగ్దాన దేశమందు నిలువనీయరు (ఆజ్ఞలు మీరుచున్నందున).

యెరొబాము ఉత్తర దేశపు ప్రజలు ఏరీతిగ చెల్లాచెదురైరో, అదే రీతిగ కడకు క్రైస్తవులు కూడ భూమి నలుదిక్కులకు తరిమివేయబడెదరు. యెహోవ

ధర్మశాస్త్రమును అనుసరించందున ఇశ్రాయేలు దేశమునుండి వారు తరిమి వేయబడెదరు.

అయితే, తదుపరి మనము చూచునట్లుగా, ఇదంతయు పితరులకు యివ్వబడిన వాగ్దానముల నెరవేర్పుగా నుండును.

# అంతిమ హెచ్చరికలు

## (The Final Warnings)

దేవుడు ఉత్తర దేశాల వారివద్దకు ప్రవక్తలను పంపి వారు పశ్చాత్తాప పడనిచో, వారికి సంభవింపబోవు విపత్తులను గూర్చి హెచ్చరికలు చేశాడు. అట్టి ప్రవక్తలలో హోషేయ ఒకరు.

**1. "మొదట యెహోవా హోషేయ ద్వారా ఈ మాట సెలవిచ్చెను – జనులు యెహోవాను విసర్జించి బహుగా వ్యభిచరించియున్నారు, గనుక నీవు పోయి వ్యభిచారము చేయు స్త్రీని పెండ్లాడి, వ్యభిచారము వలన పుట్టిన పిల్లలను తీసికొనుము."**
**(హోషేయ 1:1,2)**

విగ్రహారాధననగా, దేవునికి వ్యతిరేకముగా జరిగించు ఆధ్యాత్మిక వ్యభిచారం. ఎఫ్రాయిము కుటుంబము అన్యదేవతలను తమకు ఆపాదించుకొని వారిననుసరించినందున హోషేయ వెళ్ళి ఒక వేశ్యను, భార్యగా చేసుకొన బద్ధుడైయున్నాడు. ఇదియే ఎఫ్రాయీము కుటుంబపు వ్యభిచారమునకు గుర్తుగా నున్నది.

**3. "కాబట్టి అతడు పోయి దిబ్లయీము కుమార్తెయైన గోమెరును పెండ్లిచేసుకొనెను."**

గోమేరు అను మాటకు, 'అంతమైనది', 'ముగిసినది' అని అర్థం. కాబట్టి దేవుడు తనలోని ఓర్పు ముగిసినదని చెప్పుచున్నారు.

**3. "ఆమె గర్భవతియై అతనికొక కుమార్తెను కనగా, యెహోవా అతనితో ఈలాగు సెలవిచ్చెను- ఇతనికి యెజ్రయేలని పేరుపెట్టుము. యెజ్రెయేలులో యెహూ యింటివారు కలుగజేసుకొనిన రక్తదోషమునుబట్టి, ఇక కొంతకాలమునకు నేను వారిని శిక్షింతును. ఇశ్రాయేలు వారికి రాజ్యముండకుండ తీసివేతును."**

యెజ్రెయేలను మాటకు గోధుమ మొలచుటకు చల్లబడునట్లుగా 'దేవుడు వారిని చెదరగొట్టును,' లేదా 'దేవుడు వారిని చల్లును' అని అర్థము. ఈ భావమునే యషువ వ్యవసాయసంబంధింత ఉపమానములలో ఉపయోగించారు.

గమనించండి, ఇచ్చట ఎఫ్రాయీమీయులు వారంతట వారే నశించెదరని చెప్పుటలేదుగాని, తానే వారి రాజ్యమును అంతము చేయుదనని వక్కాణించుచున్నాడు. దీని ఆధారము నూతన నిబంధనలో సైతము చూడవచ్చును.

**6. "పిమ్మట ఆమె మరల గర్భవతియై కుమార్తెను కనగా, యెహోవా అతనికి సెలవిచ్చిన దేమనగా – దీనికి లోరూహామా, అనగా జాలినొందనిది అని పేరు పెట్టుము. యికమీదట నేను ఇశ్రాయేలు వారిని క్షమించను. వారి యెడల జాలిపడను."**

'లోరూహామా' – అనుమాటకు 'జాలిలేని' 'దయలేని' అని అర్థము.

వ్యభిచారియైన తన భార్య చేత (గోమేరు) తాను నశించితినని దేవుడు సెలవిచ్చుచున్నాడు. అందుచేత యెజ్రెయేలును గోధుమ గింజలు చల్లినట్లు భూమియందంతట చెల్లాచెదురు చేయుదునని చెప్పుచున్నాడు. మరియు ఆమె తన క్రియల నుండి వైదొలగని కారణాన ఆమెపై తన కేమాత్రం జాలిలేదని పలుకుచున్నాడు.

తరువాత, ఎఫ్రాయీము మరెన్నటికిని తన స్వజనాంగము (అమ్మి) కాదని సెలవిచ్చుచున్నాడు. అంతేగాక వారు దేవుని స్వజనాంగము కారైరి (లో అమ్మి).

**8. "లోరూహామా (జాలినొందనిది) పాలువిడిచిన తరువాత తల్లి గర్భవతియై కుమారుని కనినప్పుడు, యెహోవా ప్రవక్తకు సెలవిచ్చిన దేమనగా – మీరు నా జనులు కారు, నేను మీకు దేవుడనై యుండను గనుక లోఅమ్మి (నాజనము కాదని) యితనికి పేరు పెట్టుము." (హూషేయ 1:8, 9).**

అతి భయంకరమైన విగ్రహారాధనతో, ఎఫ్రాయీము కుటుంబము తనను వ్యతిరేకించినను, దేవుడు వారిని యింకను, రక్షించుదునని వాగ్ధానము చేయుచున్నాడు.

**10. "ఇశ్రాయేలీయుల జన సంఖ్య అమితమై, లెక్కలేని సముద్రపు ఇసుకంత విస్తారమగును; ఏ స్థలమందు–మీరు నా జనులు కారన్నమాట జనులు వారితో చెప్పుదురో ఆ స్థలముననే–మీరు జీవముగల**

**దేవుని కుమారులై యున్నారని వారితో చెప్పుదురు.”**

ఒకవేళ ఎఫ్రాయిము నిబంధన ననుసరించుటకు తిరస్కరించినచో, ఏదేను తోటలోని ధిక్కారము పునరావృతమగును. దేవుడు ఎఫ్రాయిమును, తన ప్రత్యేకమైన దేశమునుండి తరిమివేసి, ఆమె పశ్చాత్తాపము నొందువరకు ఆమె వెనుక ఖడ్గము నుంచును.

అనేక తరములు గతించిన పిమ్మట, ఆమె పశ్చాత్తాపము నొంది నట్లుయితే దేవుడామె అనుచరులను తిరిగి తన దేశములోనికి రప్పించి, వారి సహోదరులైన యూదులతో వారిని ఏకముచేయును.

**11. “యూదావారును, ఇశ్రాయేలు వారును ఏకముగా కూడుకొని, తనపై ఒక్కరినే ప్రధానిగా నియమించుకొని, తామున్న దేశముల నుండి బయలుదేరుదురు, ఆ యెజ్రెయేలు దినము మహా ప్రభావముగల దినముగా నుండును”**

**(హూషేయ 1:10, 11).**

ఈ ఏకముగా కూడు దినము 2700 సంవత్సరముల పిమ్మటగాని నెరవేరదు. ఈ మధ్యకాలములో, తీర్పునకు ముందు పాపికి వ్యతిరేకముగా, న్యాయనిబంధన తన ఉనికిని చాటుతూ, పాపాన్నెత్తి చూపుతుంది. ఇద్దరు లేదా ముగ్గురు సాక్షుల నెత్తిచూపుతుంది. అందుచేత హూషేయతో పాటు, దేవుడు ఏలీయ ప్రవక్తను ఎఫ్రాయిము లేదా ఇశ్రాయేలీయుల మధ్య సాక్షిగా పంపియున్నాడు.

ఏలీయా కాలమందు బయలు దేవత ప్రవక్తల ఆటలను ఆయనేవిధంగా

ముగింపచేశాడో చాలామంది క్రైస్తవులకవగతమే. వారిలో కొద్దిమంది పేర్లు పశ్చిమదేశాల తర్జుమాదారుల చేతుల్లో వక్రీకరించబడ్డాయి.

లేఖనాలలో పేర్లు ప్రవచనానుసారంగా వుంటాయి. ఆ దిశలో మనం ఆలోచించినట్లయితే, మాటచేతనే సృష్టించబడిన లోకములో, మాటలయొక్క ధ్వనులు ప్రత్యేక భావాన్ని కల్గియుంటాయని మనం గ్రహింపబద్ధులమై యున్నాము.

నిజముగా, 'ఉత్తరదేశపు మనిషి'ని గూర్చి మనం చదువుచున్నప్పుడు, ఆ మాటల యొక్క భావాలు ముఖ్యమైన ఆధ్యాత్మిక వర్తమానాన్ని కల్గియున్నాయని, నవీనకాలపు భౌతిక శాస్త్రవేత్తలు తదితరులు దానిని గ్రాహ్యము చేసుకొనుటలో వారు కేవలం ప్రారంహదశలో మాత్రమే ఉన్నారని అవగతమవుతుంది.(వారు గ్రహించింది, DNA ద్వారా మానవుని ముఖ్యమైన జీవసంబంధ భావాన్ని గ్రహించిన రీతిగా, ముఖ్యమైన ఆధ్యాత్మిక సమాచారాన్ని గ్రహించగల వారివలెనున్నారు).

ఏదిఏమైనప్పటికీ, పేర్లు ప్రవచానుసారంగా ఉండి, లోకం కొన్నిమాటల శబ్దముల ద్వారా సృష్టించబడి, ఆ మాటల శబ్దములు ఆధ్యాత్మిక గుర్తులు కల్గివున్నట్లయితే, ఆ దశలో మన సృష్టికర్త యొక్క పేరు ఎంత ప్రాముఖ్యాన్ని కల్గివుంటుంది?

మన సృష్టికర్త పేరు (యెహోవా లేక యావే) లేఖనములలో దాదాపు 7,000 సార్లు మరుగుపర్చబడినదని, లేదా వేరొక నామధేయంతో పిలువబడినదని చాలామంది క్రైస్తవులకు తెలియదు. ఇది నిశ్చయముగా మూడవ ఆజ్ఞను మీరుటయే.

### 7. "నీ దేవుడైన యెహోవా నామమును వ్యర్థముగా ఉచ్చరింపకూడదు. యెహోవా తన నామమును వ్యర్థముగా ఉచ్చరింపు వారిని నిర్దోసిగా ఎంచడు."

**(నిర్గమ 20:7).**

ఈ కాలపు ఆంగ్ల తర్జుమాలో దేవుని నామము వ్యర్థముగా చేయబడనప్పటికిని, హెబ్రీభాషలో 'వ్యర్థము' అను పదము స్ట్రాంగ్ H #7723 "ఇషావా" అని వాడబడింది. ఈ పదమును ఆంగ్లభాషలు యధాతధంగా అనువదించకపోయినను, దాని నిజమైన భావము మాత్రము భిన్నమైనదే.

**7. "మీరు మీ దేవుడైన యావే నామమును దుర్వినియోగపర్చరాదు. తన నామమును దుర్వినియోగ పర్చువారిని యావే దండింపకమానడు." (షిమాట్ (నిర్గమకాండము) 20:7).**

మనం ఇషావా అను పదమును లోతుగా పరిశీలించినట్లయితే, ఆయన నామమును వ్యర్థముగా ఉచ్చరించ వద్దు, అని మాత్రమేగాక, ఆజ్ఞను విడిచిపెట్టకూడదు, మార్చకూడదు, దాని బదులుగా వేరొకటి చేర్చకూడదు, ఆయన నామమును ఏవిధంగాను మరుగుచేయకూడదు అన్నఅర్థమిస్తుంది.

కావున మనం దేవుని నామమును వ్యర్థముగా ఉచ్ఛరింపకుండుట మాత్రమేకాదుగాని, ఆయన నిజమైన నామమును భూమియందంతట ప్రచురపర్చవలెనని కోరుచున్నాడు.

**16. "నా బలమును నీకు చూపునట్లును, భూలోకమందంతట నానామమును ప్రచురము చేయునట్లును ఇందుకే నేను నిన్ను నియమించితిని." (షిమాట్ (నిర్గమ) 9:16-17).**

జనులు తన ప్రాముఖ్యతను గుర్తించి, ప్రేమించి, ఆయన నిజమైన నామమును గుర్తించి స్తుతించవలసియున్నారో లేఖనములలో పలుచోట్ల ఆయన తెలిపియున్నాడు.

**14. "అతడు నన్ను ప్రేమించుచున్నాడు గనుక నేనతని తప్పించెదను. అతడు నానామము నెరిగిన వాడు గనుక నేనతనిని ఘనపరచెదను."**
**15. "అతడు నాకు మొఱ్ఱపెట్టగా నేనతనికి ఉత్తరమిచ్చెదను. శ్రమలో నేనతనికి తోడై యుండెదను. అతని విడిపించి అతని గొప్పచేసెదను."**
**16. "దీర్ఘాయువు చేత అతని తృప్తిపరచెదను నా రక్షణ అతనికి చూపించెదను."**
**(కీర్తన 91:15, 16).**

దేవుడు తన నిజ నామమును తెలుసుకోవాలని ఎంతగా కోరు కుంటున్నప్పటికీ, కొంతమంది మాత్రమే ఆయన నిజనామము దేవుడు (LORD) కాదు అని గ్రహించటం చాలా శోచనీయం. ఖచ్చితంగా చెప్పాలంటే, దేవుడు (LORD) అనుమాట (BAAL) అని తర్జుమా చేయబడింది.

కొందరు క్రైస్తవులు దేవుని (LORD) 'దేవా' అని పిలిచినప్పుడు, వారు దేవునికి ప్రతిగా బయలుదేవతను పిలుచుచున్నారని తెలిసికొని ఖంగుతిన్నారు.

ఈ విషయం వారినెంతో కలవరపరిచింది. దేవా! అని గతంలో పిలిచినప్పుడు ఎన్నో దీవెనలు పొందామని, కాని ఆ పిలుపు యధార్థంగా బయలు దేవతకు చెందిన పిలుపని తెలుసుకొని వారు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అయినను ఎటువంటి తీర్పు, ఖండించు వైఖరి లేకుండా (LORD) దేవా అను

పదము (BAAL) బయలు దేవతకు చెందుతుందని తెలిసిన తరువాత అంతకంత అత్యున్నత నామము లేదా ఆయన నిజ నామముతో పిలుచుట గొప్పతనము గాదా?

ఒకవేళ పేర్లు ముఖ్యమైనవి కానట్లయితే, దేవునిని కూడా 'సాతానా!' అని పిలువవచ్చును గదా?

**30. "ఆ అజ్ఞానకాలములను దేవుడు చూచి చూడనట్లుగా వుండెను. ఇవ్వుడైతే, అంతటను అందరును మారుమనస్సు పొందవలెనని మనుష్యులకు ఆజ్ఞాపించుచున్నాడు"**
**(అ.కార్యములు 17:30).**

దేవునిని బయలు పేరుతో పిలుచుట పాపము కాదని తలంచుటయు, దేవుడు కూడా వారి పాపమును పాపముగా ఎంచక వారిని క్షమించునని తలచి మూడవ ఆజ్ఞను ఆద్యంతము అతిక్రమించుట క్షమార్హం కాదు. ఒకసారి దేవుని నిజనామము నెరిగిన తర్వాత, అట్టి నామముతో దేవుని పిలుచుట శ్రేయస్కరము. అట్టి పేరుతో పిలువని వానిని దేవుడు నిర్దోషిగా ఎంచడు.

**17. "ఆహాబు ఏలీయాను చూచి – ఇశ్రాయేలు వారిని శ్రమ పెట్టు వాడవు నీవే కావాయని అతనితో అనగా,"**
**18. "అతడు – నేను కాను. యెహోవా ఆజ్ఞలను గైకొనక బయలు దేవత (Lord)ననుసరించు నీవును, నీ తండ్రి యింటి వారును ఇశ్రాయేలు వారిని శ్రమపెట్టు వారైయున్నారు."**

**(మెలఖిమ్ అలెప్ (1రాజులు) 18:17-18).**

ఆదికాండము మొదటి అధ్యాయము ప్రకారం జీవము గల్గిన జీవులన్నియు, వరుసగా వాటి తల్లిదండ్రులను పోలియున్నవి. కాబట్టి తన తండ్రియైన యెరోబామును, వారి సంతతి వారనుసరించిన తప్పుడు సిద్ధాంతాలను వారు అనుసరించునట్లుగా వారిని ప్రోత్సహించుచున్న ఆహాబు రాజును ఏలీయ ఖడించెను.

**19. "అయితే యిప్పుడు నీవు ఇశ్రాయేలు వారినందరిని, యెజెబెలు పోషించుచున్న బయలు దేవత ప్రవక్తలు నాలుగువందల యాబదిమందిని నాయొద్దకు కర్మేలు పర్వతమునకు పిలువనంపుమని చెప్పెను." (మెలఖిమ్ అలెప్ (1 రాజులు) 18:17).**

అనేకమంది క్రైస్తవులు హెబ్రీభాష నేర్చుకొని యుండనందున, దేవా! (Lord) అను మాటకు అర్థము బయలు దేవత అని తెలిసివుండదు. అదేరీతిగా 'అషేరా' అనుమాటకు 'ఈష్టరు' అని కూడా తెలియక పోవచ్చు. ఈ రెండింటి తేడా తెల్సిన వారిలో చాలామంది డోలాయమీా స్థితిలో నుండి, దేవా అనియు లార్డ్ అనియు దేవుని పిలుచుట ద్వారా, ఏకకాలంలో దేవునిని, మానవుని కూడా సంతృప్తి పర్చగల్గుచున్నామనే భ్రమలో వుండియుంటారు.

**20. "ఆహాబు ఇశ్రాయేలు వారందరి యొద్దకు దూతలను పంపి, ప్రవక్తలను కర్మేలు పర్వతమునకు సమకూర్చెను. యేలీయా జనులందరి దగ్గరకు వచ్చి -**

**ఎన్నాళ్ళ మట్టుకు మీరు రెండుతలంపుల మధ్య తడబడుచుందురు? యెహోవా దేవుడైతే ఆయన ననుసరించుడి. బయలు దేవుడైతే వానిననుసరించుడని ప్రకటన చేయగా, జనులు అతనికి ప్రత్యుత్తరముగా ఒక్క మాటైనను పలుకక పోయిరి.**
**(1 రాజులు 18:20, 21).**

మానవులు అలవాట్లతో కూడిన ప్రాణులు. ఒకసారి ఒక పేరుతో సంతృప్తి చెందితే వారు దానిని మార్చుకొనుట కిష్టపడరు. అది సరియైనదైనా, కాకపోయినా, చివరికది తగురీతిగా లేకపోయినా వారు దానితోనే సంతృప్తి పొందుతారు.

ఒకసారి దేవా (LORD) అను మాటకు అర్థం బయలు (BAAL) అని తెల్సినప్పటికి ఎవ్వరు మారు మాట్లాడరు. ఎందుకనగా వారికి నిజమైన పేరు ఖచ్చితంగా తెలియదు. అది వారిలో ఎటువంటి తేడాను కలుగచేయదు. అది ఈ రీతిగా వుంటుంది.

**22. "అప్పుడు ఏలీయా, యెహోవాకు ప్రవక్తయైన వారిలో నేను ఒక్కడనే శేషించియున్నాను. అయితే బయలుకు ప్రవక్తలు నాలుగు వందల ఏబది మంది యున్నారు. మాకు రెండు ఎడ్లను యియ్యుడి. వారు వాటిలో ఒక్కదానిని కోరుకొని, దానిని తునకలుగాచేసి, క్రింద అగ్ని ఏమియు వేయకుండానే దానిని కట్టెలమీద వుంచవలెను. రెండవ ఎద్దును నేను సిద్ధముచేసి, క్రింద అగ్ని ఏమియు వేయకుండానే దానిని కట్టెల మీద**

**వుంచుదును. తరువాత మీరు మీ దేవత పేరును బట్టి ప్రార్థన చేయుడి. నేనైతే యెహోవా నామమును బట్టి ప్రార్థన చేయుదును. ఏ దేవుడు కట్టెలను తగుల బెట్టుట చేత ప్రత్యుత్తరమిచ్చునో ఆయనే దేవుడని నిశ్చయించుదమురండని ఏలియా మరల జనులతో చెప్పగా, జను లందరును ఆ మాట మంచిదని ప్రత్యుత్తరమిచ్చిరి."**

**(1 రాజులు 18:22-24)**

**25. "అప్పుడు ఏలియా బయలు ప్రవక్తలను పిలిచి, మీరు అనేకులై యున్నారు. గనుక మీరే మొదట యొక ఎద్దును కోరుకొని సిద్ధముచేసి మీ దేవత పేరునుబట్టి ప్రార్థన చేయుడి. అయితే మీరు అగ్ని ఏమియు క్రింద వేయవద్దని చెప్పగా వారు తమకు యియ్యబడిన ఎద్దును తీసికొని సిద్ధము చేసి ఉదయము మొదలుకొని మధ్యాహ్నం వరకు- బయలా, మా ప్రార్థన వినుమని బయలు పేరును బట్టి ప్రార్థన చేసిరి, గాని యొక మాటయైనను ప్రత్యుత్తరమిచ్చు వాడెవడును లేక పోగా వారు తాము చేసిన బలిపీఠము నొద్దగంతులు వేయమొదలు పెట్టిరి.**

దేవుడు కొన్ని సందర్భాలలో మన అమాయకత్వాన్ని చూచి కళ్ళుమూసుకొంటాడు. కాని సత్యాన్ని తెలుసుకొనిన పిదప దానిని తప్పక అంగీకరించాలి. ఏలీయా ప్రవక్త ఎఫ్రాయిూమీయులను అవమానించినట్లు మనం కూడా దేవుని తీర్పులో అవమానించబడకుండా వుండాలంటే, సత్యాన్ని అంగీ

కరించాలి.

**27. ''మధ్యాహ్నం కాగా ఏలీయా, వాడు దేవుడైయున్నాడు. పెద్ద కేకలు వేయుడి. వాడు ఒకవేళ ధ్యానము చేయుచున్నాడేమో, దూరమున నున్నాడేమో, ప్రయాణము చేయుచున్నాడేమో వాడు నిద్రపోవుచున్నాడేమో, మీరు ఒక వేళ లేపవలసి యున్నదేమో అని అపహాస్యము చేయగా,"**

**28. "వారు మరి గట్టిగా కేకలు వేయుచు రక్తము కారుమట్టుకు తమ మర్యాదచొప్పున కత్తులతోను, శస్త్రములతోను తమ దేహములను కోసుకొనుచునుండిరి."**

**29. "ఈ ప్రకారము మధ్యాహ్నమైన తరువాత అస్తమయ నైవేద్యము అర్పించు సమయము వరకు వారు ప్రకటనము చేయుచు వచ్చిరిగాని, మాటయైనను, ప్రత్యుత్తరమిచ్చువాడైనను, లక్ష్యము చేసినవాడైనను లేకపోయెను."**

యావే, ఎఫ్రాయిమీయుల యాజకులు తమ తప్పుతెలుసుకొనుటకు ఎంతో సమయమిచ్చెను:

**30. ''అప్పుడు ఏలీయా నా దగ్గరకు రండని జనులందరితో చెప్పగా, జనులందరును అతని దగ్గరకు వచ్చిరి. అతడు క్రిందపడద్రోయబడియున్న యెహోవా బలిపీఠము బాగుచేసి, యెహోవా వాక్కు ప్రత్యక్షమై–నీ**

**నామము ఇశ్రాయేలగునని వాగ్దానము నొందిన యాకోబు సంతతి గోత్రముల లెక్కచొప్పున పండ్రెండు రాళ్ళను తీసికొని రాళ్ళచేత యెహోవా నామమున ఒక బలిపీఠమును కట్టించి దాని చుట్టూ రెండు మానికల గింజలు పట్టునంత లోతుగా కండిక యొకటి త్రవ్వించి,"**
**(1 రాజులు 18:27-33).**

ఏలీయా దాని చుట్టూ రెండు మానికల గింజలు పట్టునంత లోతుగా కండిక యొకటి త్రవ్వించెను. ఆగింజలు రెండు సమూహములుగా విడిపోయిన ఇశ్రాయేలీయులకు గుర్తుగానున్నవి.

**33. "కట్టెలు క్రమముగా పేర్చి ఎద్దును తునకలుగా కోసి ఆ కట్టెల మీద వుంచి జనులు చూచుచుండగా మీరు నాలుగు తొట్లనిండా నీళ్ళు నింపి దహనబలి పశుమాంసము మీదను కట్టెలమీదను పోయుడని చెప్పెను."**
**34. "అదియైన తరువాత రెండవమారు ఆ ప్రకారమే చేయుడని అతడు చెప్పగా వారు రెండవమారును అలాగే చేసిరి. మూడవ మారును అలాగే చేయుడనగా వారు మూడవ మారును అలాగే చేసిరి."**
**(1రాజులు 18:33-34).**

ఏలీయా మొత్తము పండ్రెండు తొట్ల నీరు వాటిమీద పోయించెను.

**35. “ఆ నీళ్ళు, బలిపీఠము చుట్టును పొర్లి పారెను. మరియు అతడు కండికమును నీళ్లతో నింపెను.**

**36. “అస్తమయ నైవేద్యము అర్పించు సమయమున ప్రవక్తయగు ఏలీయా దగ్గరకు వచ్చి యీలాగు ప్రార్థన చేసెను. యెహోవా, అబ్రహాము, ఇస్సాకు, యిశ్రాయేలులదేవా, యిశ్రాయేలీయుల మధ్య నీవు దేవుడవై యున్నావని, నేను నీ సేవకుడనైయున్నాననియు, ఈ కార్యములన్నియు నీ శెలవు చేత చేసితిననియు, ఈ దినమున కనుపరుచుము.”**

**37.“యెహోవా నా ప్రార్థన ఆలకించుము, యెహోవావైన నీవే దేవుడవై యున్నా వనియు, నీవు వారి హృదయములను నీ తట్టుకు తిరుగ జేయుద వనియు, యీ జనులకు తెలియునట్లుగా నా ప్రార్థన అంగీకరించుము.” (1 రాజులు 18:35-37).**

దేవుడు మన అజ్ఞానాన్ని చూచి కనులు మూసికొనవచ్చును, కాని మనం ఆయన పరీక్షకు పెట్టునప్పుడు, మన మాయనను ఆయన నిజనామముతో పిలుచునప్పుడు ఆయన అగ్నినుండియే సమాధానమిచ్చును.

**38. “అతడు ఈలాగు ప్రార్థన చేయుచుండగా యెహోవా అగ్ని దిగి దహనబలి పశువును, కట్టెలను, రాళ్ళను బుగ్గిని దహించి కండిక యందున్న నీళ్ళను ఆరిపోజేసెను.”**

**39.“అంతట జనులందరు దాని చూచి సాగిలపడి -**

**యెహోవాయే దేవుడు, యెహోవాయే దేవుడు అని కేకలు వేసిరి."**

**40. "అప్పుడు ఏలీయా ఒకనినైన తప్పించుకొనిపోనియ్యక బయలు ప్రవక్తలను పట్టుకొనుడని వారికి శెలవియ్యగా జనులు వారిని పట్టుకొనిరి. ఏలీయా కీషోను వాగు దగ్గరకు వారిని కొనిపోయి అక్కడ వారిని వధించెను."**

**(1 రాజులు 18:38-40).**

అగ్నిద్వారా ఏలీయాకు సమాధాన మిచ్చినప్పుడు దేవుడు ఎవరో ఎఫ్రాయిామీయులకు తన్ను తాను బయలుపర్చుకొన్నాడు. కాని మానవులు అలవాటుతో కూడిన ప్రాణులు గనుక దేవుని నిజనామముతో పిలువక దేవా (LORD) అనియే పిలుచుచున్నారు.

అందువలన నవీన కాలపు క్రైస్తవులు కూడా ఆయనను దేవా (LORD) అని పిలుచుట ఆశ్చర్యము కాదు. ఎందుకంటే వారి పితరులు కూడా దేవుని అలాగే పిలిచారు గనుక.

**1. "ఎఫ్రాయిాము మాట్లాడినప్పుడు భయము గలిగెను. అతడు ఇశ్రాయేలు వారిలో తన్ను గొప్ప చేసికొనెను. తరువాత బయలు దేవతనుబట్టి అపరాధియై అతడు నాశనమొందెను."**

**(హూషేయ 13:1).**

మూడవ ఆజ్ఞను మార్చుట ఘోరమైన తప్పిదము. ఇది మూడవ ఆజ్ఞ మాత్రముగాక, సబ్బాతు ఆజ్ఞకు ముందుగల ప్రముఖమైన ఆజ్ఞ.

# “కబళించబడిన ఇశ్రాయేలు”

## (Israel is Swallowed-Up)

700 BCE ప్రారంభ దినాలలో అష్షూరు రాజుల చేత దేవుడు ఇశ్రాయేలు దేశములో అనేక దండయాత్రలు చేయించాడు. 722 BCE ఎఫ్రాయిామీయుల వారి దేశము నుండి తరలించి, నేటి సిరియ, యిరాకు దేశాలలో వుంచాడు.

**6. “హూషేయ ఏలుబడిలో తొమ్మిదవ సంవత్సరమందు, అష్షూరు రాజు షోమ్రోను పట్టణమును పట్టుకొని, ఇశ్రాయేలు వారిని అష్షూరు దేశములోనికి చెరగొనపోయి, గోజాను నది దగ్గరనున్న హాలహు హాబోరు అను స్థలములందును, మాదీయుల పట్టణములలోను వారిని వుంచెను.”**
**7. “ఎందుకనగా ఇశ్రాయేలీయులు ఐగుప్తు దేశములో నుండియు, ఐగుప్తురాజైన ఫరోయొక్క బలము క్రిందనుండియు, తమ్మును విడిపించిన తమ దేవుడైన యెహోవా దృష్టికి పాపము చేసి యితర దేవతల యందు భయభక్తులు నిలిపి, 8. “తమ ఎదుట నిలువ కుండ యెహోవా వెళ్ళగొట్టిన జనముల కట్టడలను, ఇశ్రాయేలు రాజు నిర్ణయించిన కట్టడలను అనుసరించుచు నుండిరి.”**

9. “మరియు యిశ్రాయేలు వారు తమ దేవుడైన యెహోవా విషయములో కపటము గలిగి దుర్బోధలు బోధించుచు అడవి గుడిసెల నివాసులును ప్రాకారములుగల పట్టణ నివాసులును తమ స్థలమునలన్నిటిలో బలిపీఠములను కట్టుకొని...”

10. “ఎత్తయిన కొండలన్నిటి మీదనేమి, సకలమైన పచ్చని వృక్షముల క్రిందనేమి అంతటను విగ్రహములను నిలువబెట్టి దేవతా స్థంభములను నిలిపి,”

11. “తమ ఎదుట నిలువ కుండ యెహోవా వెళ్ళగొట్టిన జనుల వాడుక చొప్పున, ఉన్నత స్థలములలో దూపవమువేయుచు, చెడుతనము జరిగించుచు యెహోవాకు కోపము పుట్టించి,”

12. “చేయకూడదని వేటిని గూర్చి యెహోవా తమకాజ్ఞాపించెనో వాటిని చేసి పూజించుచుండిరి.”

13. “అయినను –మీ దుర్మార్గములను విడిచిపెట్టి నేను మీ పితరులకు ఆజ్ఞాపించినట్టియు నా సేవకులగు ప్రవక్తల ద్వారా మీ కప్పగించినట్టియు ధర్మశాస్త్రమును బట్టి నా ఆజ్ఞలను కట్టడలను ఆచరించుడని సెలవిచ్చి ప్రవక్తలందరి ద్వారాను, దీర్ఘదర్శుల ద్వారాను యెహోవా ఇశ్రాయేలు వారికిని, యూదా వారికిని సాక్ష్యము పలికించినను,”

14. “వారు వినని వారై తమ దేవుని దృష్టికి విశ్వాసఘాతుకులైన తమ పితరులు ముష్కరులైనట్లు తాము ను మష్కురులైరి.”

**15. "వారు ఆయన కట్టడలను తమ పితరులతో ఆయన చేసిన నిబంధనను ఆయన తమకు నిర్ణయించిన ధర్మశాస్త్రమును విసర్జించి వ్యర్థమైదాని అనుసరించుచు వ్యర్థులై వారి వాడుకల చొప్పున వారు చేయకుడదని యెహోవా తమకు సెలవిచ్చిన, తమ చుట్టునున్న ఆ జనుల మద్యాదలననుసరించి వారివంటి వారైరి."**
**16. "వారు తమ దేవుడైన యెహోవా ఆజ్ఞలన్నిటిని అనుసరింపక పోత విగ్రహములైన రెండుదూడలను చేసి దేవతా స్థంభములను నిలిపి ఆకాశ సమూహమునకు నమస్కరించి బయలు దేవతను పూజించిరి."**
**(2 రాజులు 17:6–16).**

పదునాల్గవ వచనానుసారం ఎఫ్రాయిామీయులు వారి పితరులవలె దేవుని ధర్మశాస్త్రము ననుసరించలేదు. వారివలె నిజదేవుని యందు విశ్వాసముంచలేదు. దేవుని ధర్మశాస్త్రమునకు వారు లోబడక గ్రీకు, రోమాలకు చెందిన జ్ఞానులను, వారి పితరులను అనుసరించి, దేవుని నిబంధనను వారు గైకొనక పోవుటచేత, వారు కూడా నిజదేవునియందు సంపూర్ణ నమ్మికయుంచ లేదు.

నూతన అష్షూరు సిద్ధాంతము ద్వారా, క్రొత్తగా జయించిన జనాంగములను, ఆయా ప్రదేశాలలో పున:స్థాపించి వాని స్థానాలలో వేరే వారిని వుంచారు. అందువలన ఎఫ్రాయిామీయులు వారి దేశమైన సమరయ నుండి తీసివేయబడిన పిమ్మట యితర జనాంగముల స్థలముల నాక్రమించిరి.

**24. "అష్షూరు రాజు బబులోను,కూతా, అవ్వా,**

**హమాతు, సెపర్వయీము అను దేశములలో నుండి జనులను రప్పించి ఇశ్రాయేలు వారికి మారుగా షోమ్రోను పట్టణములలో ఉంచెను. గనుక వారు షోమ్రోను దేశమును స్వతంత్రించుకొని దాని పట్టణములలో కాపురము చేసిరి.”**
**(2 రాజులు 17:24).**

అష్షూరీయులు కొద్దిమంది మిగుల పేదవారైన ఎఫ్రాయిామీయులను విడిచి మిగిలిన వారిని కొనిపోయిరి. వారినిమిత్తమై యితర జనాంగములను తెచ్చి వారికి అంతర్వివాహములను చేసిరి, ఫలితముగా సమరయులు అనునొక క్రొత్త తెగపుట్టుకొచ్చింది.

సమరయులు ద్వివిధ సంకరజాతీయులు. వారు తొలుత, యోసేపు, అసనత్‌ల తొలి సంకరమయిన ఎఫ్రాయిాము సంతతి. ఇప్పుడు మరికొన్ని జనాంగములు సంకరమయినవి. ద్వివిధ సంకరజాతీయులైన కారణముచే ధర్మశాస్త్రేతరమైన ఎన్నో అలవాట్లను సమరయులు కలిగియున్నారు.

సమరయుల అలవాట్లలో కొన్ని అచ్చెరువొందిస్తాయి. అందుచేత వారిని ఎదుర్కొనుటకు దేవుడు సింహాలను పంపించాడు. సర్వశక్తి గల దేవుడు సంతృప్తుడు కాలేదని తలంచి అష్షూరు రాజు ఎఫ్రాయిామీయుల యాజకునొకనిని దేశములోనికి పంపించి, అష్షూరు రాజు ఎఫ్రాయిామీయుల యాజకునొకనిని దేశములోనికి పంపించి, తొలుత యెరోబాము చేత నిర్వహించబడిన ఆరాధనను తిరిగి పున: ప్రతిష్టింపచేశాడు. (అది నిషిద్ధమని, అట్టి ఆరాధన ఎఫ్రాయిామీయుల పలాయనానికి నాందియని వారికి తెలియదు).

## 27. “అష్షూరు రాజు అచ్చటి నుండి తేబడిన

**యాజకులలో ఒకనిని మీరు అచ్చటికి తోడుకొని పోవుడి. అతడు అచ్చటికి పోయి కాపురముండి ఆ దేశపు దేవుని మర్యాదను వారికి నేర్పవలెనని అజ్ఞాపించెను. కాగా షోమ్రోనులో నుండి వారు పట్టుకొని, వచ్చిన యాజకులలో ఒకడు వచ్చి బేతేలు ఊరిలో కాపురముండి యెహోవాయందు భయభక్తులుగా వుండతగిన మర్యాదను వారికి బోధించెనుగాని"**

**(2 రాజులు 17:27, 28).**

ఈ విధానములు, దేవుడు కొంత ఉదారంగా కన్పించిననూ, 33వ వచనం ప్రకారం సమరయులు దేవునికి భయపడి లోబడినప్పటికి, వారు వారి స్వంత దేవునిని యింకా ఆరాధిస్తున్నారు. దీనినే సంఘం భవిష్యత్తులో ఆచరించింది.

**33. "ఈ ప్రకారముగా వారు యెహోవా యందు భయభక్తులు గలవారై యుండి, తాము ఏ జనులలో నుండి పట్టుబడెరో, ఆయా జనుల మర్యాదచొప్పున తమ దేవతలను పూజించుచుండిరి. నేటి వరకు తమ పూర్వ మర్యాదల ప్రకారము, వారు చేయుచున్నారు. యెహోవా యందు భయభక్తులు పూనక వారితో నిబంధనచేసి మీరు యితర దేవతలకు భయపడకయు, వాటికి నమస్కరింవకయు, పూజచేయకయు, బలులు అర్పింపకయు, మహాధికారము చూపి బాహుబలము చేత ఐగుప్తు దేశములో నుండి మిమ్ము రప్పించిన**

**యెహోవా యందు భయభక్తులు కలిగి ఆయనకు మాత్రమే నమస్కారముచేసి బలులు అర్పింపవలెనని ఇశ్రాయేలని పేరు పెట్టబడిన యాకోబు సంతతి వారికి సెలవిచ్చిన దేవుని సేవింపకయు."**
**(2 రాజులు 17:33-35).**

ధర్మశాస్త్రమునుండి యీ రెండు నిబంధనలు మీరి మత భ్రష్టత్వమునకు చేరువగుట వలన యూదులు సమరయులను తిరస్కరించారు. ఈ కారణంగానే బావిదగ్గరనున్న స్త్రీ యేసు ఆమెతో మాట్లాడుట విని అచ్చెరువొందింది.

**9. "ఆ సమరయ స్త్రీ యూదుడవైన నీవు సమరయ స్త్రీనైన నన్ను దాహమునకిమ్మని ఏలాగు అడుగు చున్నావని ఆయనతో చెప్పెను. ఏలయనగా యూదులు సమరయులతో సాంగత్యము చేయరు."**
**(యోహాను 4:9).**

బావిదగ్గరగల యీ స్త్రీ గురించి రాబోవు అధ్యాయములలో వివరంగా తెలుసుకొందుము. ఆయా ప్రాంతాల నుండి వచ్చిన సమరయులతో, అష్షూరీయులలో యరోబాము ఆరాధన దాని విధానము యదార్థమైనదని వారితో నమ్మబల్కుచు వారిని ఒప్పించుచుండిరి. అష్షూరీయులు, ఎఫ్రాయిామీయులలో విస్తరించియున్న మత విశ్వాసములను అంగీకరించి ఆచరించుడని వారిని ప్రోత్సహించుచు వచ్చిరి గనుక వారాలాగు చేయుచు వచ్చిరి.

వీటిలో ఏ ఒక్కటియు ఎఫ్రాయిామీయులైన యూదుల దృష్టినుండి తప్పిపోలేదు. ఇశ్రాయేలు తప్పుడు ఆరాధన నిమిత్తం పట్టుబడినప్పుడు కొందరు

యూదులు వాటిని ప్రత్యేక గ్రంథమైన ‘టాల్మడ్’ నందు లిఖించారు.

‘టాల్మడ్ ట్రాకేట్ యబమిట్’ 17A నందు ఎఫ్రాయీమీయులు తమ భూముల నచ్చట వదలినట్లు గ్రంథస్థంచేశారని, అందువలన ఎఫ్రాయీమీయులు వారిని ఆశ్చర్యకరులైన కుమారులని పిల్చుచు వారికి తండ్రులుగా మారారాని వ్రాశారు. యూదులు వీరిని ప్రత్యేక కుమారులని చెప్పుచూ, ధర్మశాస్త్రమును వారే మాత్రం అనుసరించలేదని, హెబ్రీ భాషకూడా మాట్లాడలేరని అందుకే వారు ప్రత్యేకమైన కుమారులని చెప్పుదురు.

ఎఫ్రాయీమీయులు ఇశ్రాయేలు దేశములో ఎన్నడు నివసించలేదు, ఎన్నడు హెబ్రీ భాష మాట్లాడలేదు, వారెన్నడు ధర్మశాస్త్రమును గైకొనలేదు. అందువలన గురువులు, ఎఫ్రాయీము సంతానం ఇశ్రాయేలీయులు అని పిలువబడుటకు అర్హత లేదని నిర్ణయించారు. అంతేగాక వారు అన్యులలో వేరు పర్చబడకూడని జనాంగమని నిర్ణయించి వారిని ‘అన్యులు’ అని నిర్ధారించారు. యీ విధంగా వారు అన్యులను ముద్రను పొందారు.

యూదామత గురువుల నిర్ణయాలే దైవనిర్ణయాలని యూదులు గుర్తించుట వలన, ఈ నిర్ణయాలను ధర్మశాస్త్రానుకూలమని నమ్మారు. ఈ హేతువు చేత ఎఫ్రాయీమీయులు వారు విడిపోయినప్పటి నుండి అనగా మొదటి దశాబ్దం నుండి తాము అధికారిక అన్యులమని తలంచుచున్నారు. అప్పడే నూతన నిబంధన వ్రాయబడుచున్నది.

లేఖనములు మాత్రమే ఇశ్రాయేలీయులతో సంబంధం కల్గియున్నవి. అది లోకమందు ఏ యితర దేశముతో పొత్తు కల్గిలేదు. అందువలన క్రొత్త నిబంధనలోని అన్యుల సంబంధ బాంధవ్యాలు, నశించి పోయిన ఇశ్రాయేలు పది గోత్రాలలోని అన్యుల సంబంధాలతో సరితూగుచున్నాయి.

ఎఫ్రాయీమీయులు శీఘ్రగతిని అష్షూరీయుల జాతీయ సంస్కృతిలో పాలిభాగస్థులగుట చేత వారి వ్యక్తిత్వము ఎంతో ఉన్నతస్థాయి నుండి

పడిపోయినది. ఇది హూషేయ 8:8లోని ప్రవచన నెరవేర్పు కొరకు జరిగింది.

**8. "ఇశ్రాయేలు వారు తిని వేయబడుదురు. ఎవరికిని యిష్టము కాని ఘటము వంటి వారై అన్యజనులలో నుందురు." (హూషేయ 8:8).**

నీవు ఎదైన తినుచున్నప్పుడు, నిన్న నీవు భుజించినదానికి, యిప్పుడు తినుచున్న దానికి గల తేడాను తెల్పుట కష్టమే అవుతుంది. అదే రీతిగా అష్షూరు రాజ్యములో మిళితమైన ఎఫ్రాయీము సంతానములో గూడా అలాగే జరిగింది.

తప్పిపోయిన పది గొత్రములవారుకూడా భూదిగంతముల వరకు చెదరగొట్టబడి, విస్తరించిరనియు, తద్వారా పితరులకిచ్చిన వాగ్దానము నెరవేరబడెనని యూదా మతగురువులకు తెలుసు. వారి కవగతము కాని దొక్కటే, అదేమనగా పది గోత్రముల వారు దేశములోనికి ఎప్పుడు, ఏవిధంగా రప్పింబడుదురాయని. ఎందుకనగా వారి తరములు (గోత్రములు) అత్యంత వేగముగా నశించి పోవుచున్నవి.

'మెస్సయ్యా' అను మాటకు పరిపూర్ణ నిర్వచనమేమనగా 'చెదరిపోయిన జనాంగములను (వంశములను) తిరిగి ఏర్చికూర్చి, దేశములో సమీకరించి వారిని నిత్యనిబంధనలోనికి తీసుకురాగల దేవునిచే ఏర్పరచబడిన నాయకుడు' అయితే వారి వంశములంతరించు చుండగా మానవుడైన నాయకుడేరీతిగా ఎఫ్రాయీము సంతానమును దేశములో సమీకరించగలడు?

ఎవరైనను, ఎప్పుడైనను ఎఫ్రాయీము సంతతిని తిరిగి దేశములోనికి, నిత్యనిబంధనలోనికి సమీకరించగలరా? ఎవ్వరు, ఎప్పటికి వారెవ్వరైనది చెప్పజాలరు.

# నమూనా ఏర్పరచబడుట

## (Establishing the Pattern)

సృష్టికర్తకు వ్యతిరేకంగా పాపం చేయుటచేత పది గోత్రముల వారు ఇశ్రాయేలు దేశములో నుండి తరిమివేయబడినారు. అయితే, దైవసంకల్పము చొప్పున సమస్తము సమకూడి దేవుని చేతిలో రూపుదిద్దుకొనునని దేవుని శక్తి తెల్పుచున్నప్పుడు, ఆ దైవ సంకల్పం ఏమిటి? ఆ గోత్రముల వారేల పాపము చేసి వెళ్ళగొట్టబడినారు? దీనికేదైనా చట్టబద్ధమైన వ్యూహంగాని, నమూనా గాని యున్నదా?

ఆదియందు దేవుడు ఆదామును నేలమంటితో నిర్మించెను:

**7. "దేవుడైన యెహోవా నేలమంటితో నరుని నిర్మించి**
**వాని నాసికారంధ్రములలో జీవ వాయువును ఊదగా,**
**నరుడు జీవాత్మ ఆయెను."**
**(ఆదికాండము 2:7)**

ఆదామవ్వలు, ఉత్తమమైన వేరొక స్వయం నిర్ణయంతో కృపనుండి ఆరిపోకుండా ఉండేవారేనని అనేకమంది క్రైస్తవులు తలంచుదురు.

**13. "అప్పుడు దేవుడైన యెహోవా స్త్రీతో నీవు చేసినది**
**ఏమిటని అడుగగా..."**
**(అదికాండము 3:13).**

కాని యదార్థం అదేనా? ఆదాము, హవ్వలు స్వయం నిర్ణయాధి కారముతో నిలువబడినప్పటికీ, యీ భూమికి పునాదులు వేయబడకమునుపే రక్షణ ప్రణాళిక ఏర్పరచబడినదని అపొస్థలుడైన పౌలు తెల్పుచున్నాడు.

**6. "ఎట్లనగా తన ప్రియుని యందు తాను ఉచితముగా మనకను గ్రహించిన తన కృపామహిమకు కీర్తి కలుగునట్లు, తన చిత్త ప్రకారమైన దయాసంకల్పముచొప్పున, యేసుక్రీస్తు ద్వారా తనకు కుమారులనుగా స్వీకరించుటకై, మనలను ముందుగా తన కోసము నిర్ణయించుకొని, మనము తన యెదుట పరిశుద్ధులమును నిర్దోషులమునై యుండవలెనని జగత్తు పునాది వేయబడకమునుపే, ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను."**
**(ఎఫెసీ 1:6).**

రక్షణ ప్రణాళిక ముందుగానే ఏర్పాటు చేయబడియున్నట్లయితే, ఆదాము హవ్వలు నిశ్చయముగా పాపముచేసి, రక్షింపబడుట నిశ్చయముగా అవసరమైయున్నది. అప్పుడు ఎఫ్రాయీము జనాంగానికి కూడా సరిసమానమైన వారున్నట్లయితే అది ఆశ్చర్యకరమైనదే.

ఆదాము నిక్కముగా తను వచ్చిన ఏదేను తోటలోనికి తిరిగి వెళ్ళునని అనేకమంది క్రైస్తవులు నమ్ముచున్నారు, కాని ఇది లేఖనములకు భిన్నమైన సిద్ధాంతము. మావాళి యావత్తు నూతననగరములో జీవంతో నుందురు.

**2. "మరియు నేను నూతనమైన యెరూషలేము అను**

**ఆ పరిశుద్ధ పట్టణము తన భర్త కొరకు అలంకరింపబడిన పెండ్లికూమార్తెవలె సిద్ధపడి పరలోకమందున్న దేవుని యొద్దనుండి దిగివచ్చుట చూచితిని.”**
**(ప్రకటన 21:2).**

మట్టి మానవులు భూమిలో ప్రారంభమై క్రమంగా పట్టణమునకు ఎగబ్రాకితే, దేవుడు ఆదాము, హవ్వలను నశించిపోవు ప్రాణులుగా నిర్మించెనని మనము నమ్మగలమా? ఒకవేళ వారు శారీరకముగా నశించిపోవచ్చు గాని, ఆధ్యాత్మికంగా ఎదుగుదలను పొందుచు వెళ్లవలసినవారుగా నున్నారు. ఖరీదైన లోహపు రాయి వలె మట్టి మానవులు కూడా నలుగగొట్టబడి, పొడిచేయబడి, అగ్నితో కష్టాలు అనబడు కొలిమిలో వెండిబంగారువలె మెరుగు పెట్టబడవలెను.

మానవాళి ఆధ్యాత్మిక శోధనలు పొందునప్పుడు, ఆధ్యాత్మిక ఎదుగుదల పొందగోరు వారి అంతిమ నిర్ణయం ఏమిటి? మట్టితో చేయబడిన ఈ మట్టి మానవుణ్ణి ఆధ్యాత్మిక స్వరూపుడుగా రూపు దిద్దగలమా?

ఆదామవ్వలు తెలియక తొలుత దేవుని ఆజ్ఞ మీరితే, తర్వాత సమస్త మానవాళి చెడిపోవుటకు ప్రారంభించింది:

**11. “భూలోకము దేవుని సన్నిధిని చెడిపోయి యుండెను. భూలోకము బలత్కారముతోనిండియుండెను. దేవుడు భూలోకమును చూచినప్పుడు అదిచెడిపోయి యుండెను. భూమి మీద సమస్తశరీరులు తమ మార్గములను చెరిపేసుకొని యుండిరి.”**
**(ఆదికాండము 6:11, 12).**

ఆ సమయమందు దేవుడు తన మాటకు విధేయుడగునొక మనుష్యుడు నోవాహు అను వానిని పిలిచెను. అతడు తన మాటను వినినట్లయితే, అతని ప్రాణమును, తన యింటివారి ప్రాణమును రక్షించుకొనునని తలంచెను.

**17. "ఇదిగో నేను జీవ వాయువుగల సమస్తశరీరులను ఆకాశము క్రిందనుండ కుండ నాశనము చేయుటకు భూమి మీదికి జలప్రవాహము రప్పించుచున్నాను. లోకమందున్న సమస్తమును చనిపోవును. అయితే, నీతో నా నిబంధన స్థిరపరచుదును. నీవును నీతోకూడా నీ కుమారులనును, నీ భార్యయు, నీ కోడండ్రును ఆ నీడలో ప్రవేశింపవలెను."**
**(ఆదికాండము 6:17, 18).**

పిమ్మట దేవుడు అబ్రహామును పిలిచి తన మాటకు విధేయడవు కమ్మని అతని గృహాన్ని కుటుంబమును విడిచి తనను వెంబడించ వలసినదిగా దేవుడు కోరెను. మరియు అతడు సమస్తమును ఎరిగినవాడై తనకు తెలియని దేశమునకు ప్రయాణమైవెళ్ళెను.

**1. "యెహోవా నీవు లేచి నీ దేశము నుండియు, నీ బంధువుల యొద్దనుండియు నీ తండ్రి యింటి నుండియు బయులు దేరి నేను నీకు చూపించు దేశమునకు వెళ్ళుము."**
**(ఆదికాండము 12:1).**

ఈ అబ్రహామే తరువాత దేవుని మాటకు విధేయుడై తన ఏకైక కుమారుని బలియిచ్చుటకై సిద్ధపడెను.

**2. "అప్పుడాయన నీకు ఒక్కడైయున్న నీ కుమారుని, అనగా నీవు ప్రేమించుచున్న ఇస్సాకును తీసికొని మోరియాదేశమునకు వెళ్ళి అక్కడ నేను నీతో చెప్పబోవు పర్వతములలో ఒకదాని మీద దహన బలిగా అతని నర్పించుమని చెప్పెను."**
**(ఆదికాండము 22:2).**

నిశితంగా పరిశీలించితే నోవాహు దేవుని మాటకు విధేయుడయ్యాడు. అయితే దానికి బహుమతిగా తన ప్రాణముతోపాటు తన కుటుంబ సభ్యులను కూడా రక్షించుకొన్నాడు. దీనికి భిన్నంగా, అబ్రహాం యొక్క విధేయత విస్తరించిన తన కుటుంబముతో సంబంధబాంధవ్యాలను వదలుకొనుటకు, చివరకు ఆయన ఏకైక కుమారుని కూడా వదలుకొనుటకు సిద్ధపడేలా చేసింది.

అప్పుడు లేఖనములేమి బయల్పరచుచున్నవనగా తనకు విధేయులగు వారి సమర్పణ అంతకంతకు హెచ్చింపచేయుదునని, ఏలాగనగా నోవాహు కేవలం తన విధేయతవలన తన వారందరినీ రక్షించుకొనగలిగాడు. అయితే, అబ్రహాం నుండి ఆ విధేయత వ్యక్తిగత సమర్పణ వరకు హెచ్చిస్తూవచ్చింది. విధేయతను ప్రకటించు యీ పద్ధతి చివరకు బంగారు దూడను చేయు వరకు వెళ్లింది.

ఇశ్రాయేలీయులు తమ కంటికి కనిపించే దేవతను, అనగా బంగారు దూడను చేసుకొని పూజించి దేవునికి వ్యతిరేకముగా పాపము చేశారు. దేవుడు ఇశ్రాయేలు జనాంగమును నాశనము చేసి వారిస్థానే మోషే ద్వారా, ఉన్నత శ్రేణి జనాంగమును సృష్టించాలని తలపోశాడు. అయితే మోషే యిశ్రాయేలీయుల

తప్పిదమునుబట్టి వారిని శిక్షింపక వారిని క్షమించుమని వేడికొనుట ద్వారా తన స్థానమును పదిలపర్చుకొన్నాడు:

**9. "మరియు యెహోవా యిట్లనెను, నేను యీ ప్రజలను చూచియున్నాను. ఇదిగో వారు లోబడనొల్లని ప్రజలు."**
**10. "కావున నీవు ఊరకుండుము. నా కోపము వారి మీద నుండును. నేను వారిని కాల్చివేసి, నిన్ను గొప్ప జనముగా చేసెదనని మోషేతో చెప్పగా,"**
**11. "మోషే తన దేవుడైన యెహోవాను బ్రతిమాలుకొని, యెహోవా నీవు మహాశక్తి వలన, బాహుబలము వలనా ఐగుప్తు దేశములోనుండి రప్పించిన నీ ప్రజలమీద నీ కోపము నుండనేల,"**
**12. "ఆయన కొండలలో వారిని చంపునట్లును భూమి మీదనుండి వారిని నశింపజేయునట్లును కీడు కొరకే వారిని తీసికొని పోయెనని ఐగుప్తీయులు ఏల చెప్పుకొనవలెను? నీ కోపాగ్ని నుండి మళ్ళుకొని నీవు నీ ప్రజలకు ఈ కీడు చేయక దానిగూర్చి సంతాప పడుము."**
**13. "నీ సేవకులైన అబ్రహామును, ఇస్సాకును, ఇశ్రాయేలును జ్ఞాపకము చేసికొనుమ. నీవు వారితో ఆకాశ నక్షత్రములవలె మా సంతానము అభివృద్ధి చేసి నేను చెప్పిన యీ సమస్త భూమిని మీ సంతానమున కిచ్చెదననియు, వారు నిరంతరము దానికి హక్కుదారులగుదురనియు వారితో నీతోడని**

**ప్రయాణమచేసి చెప్పితివనెను.”**
**14. “అంతట యెహోవా తన ప్రజలకు చేసెదనని చెప్పిన కీడును గూర్చి సంతాపపడెను.”**
**(ఆదికాండము 32:9-14).**

స్వభావరీత్యా మానవుడు ఎంత సంతానాన్నయినా పొందాలను కొంటాడు. కాని మోషే తన ద్వారా స్వంత దేశాన్ని నిర్మించుకోవాలని కాక, తన సహోదుల ప్రాణాలను కాపాడాలని నిర్ణయించుకొన్నాడు.

మోషే ఆ రీతిగా చేయుట ద్వారా వారిని ఆధ్యాత్మిక మార్గంలో నడిపించే అవకాశాన్ని పొంది వ్యక్తిగతంగా గెలిచాడు. ఈ రీతిగా తన జీవితాన్ని ఫణంగా పెట్టి, తన జనాంగాన్ని కాపాడుకొనే రాబోవు మెస్సయ్యాకు ఛాయారూపంగా నిలిచాడు.

**13. “తన స్నేహితుల కొరకు ప్రాణము పెట్టు వానికంటే ఎక్కువైన ప్రేమగల వాడెవడును లేడు.”**
**(యెహాను 15:13).**

కావున ఇశ్రాయేలీయుల మతము కేవలం ఒక మతము మాత్రమే కాదుగాని, అదొక అధ్యాత్మిక మార్గం. లోక విలువలకు భిన్నంగా వుంటుంది. ఇశ్రాయేలీయుల ఆరాధన తనకు బదులుగా వేరొకరిని నాయకునిగా చేయుటను గూర్చి నేర్చుకోవాలని కోరుతుంది.

**3. “కక్ష చేతనైననూ, వృదాతిశయము చేతనైనను**

**ఏమియుచేయక, వినయమైన మనస్సుగలవారై యొకనినొకడు తనకంటె యోగ్యుడని ఎంచుచు,**
**4. "మీలో ప్రతివాడును తన సొంత కార్యములను మాత్రవేు గాక యితరుల కార్యములను కూడ చూడవలెను."**
**(ఫిలిప్పీ 2:3, 4)**

ఈ పద్ధతినిబట్టి ధూళి భూపరిమితమైన పెండ్లి కుమార్తెకు తర్ఫీతునిస్తూ, దినదినాభివృద్ధి నొదు ఆరాధనను పాటిస్తు, యితరుల పట్ల ప్రేమనను కల్లియుండాలని కోరుచున్నాడు. ప్రతివాడు మించిన చేయట నేర్చుకొనవలెను. ఎవరును తన స్వంత శక్తిని, బలమును నమ్మియుండరాదు. సహాయము కొరకు దేవుని పైనే ఆధారపడియుండవలెను. ప్రతివాడు పెండ్లికుమారుని స్వరమును వినుట అలవర్చుకొనవలెను. పిమ్మట దానికి లోబడవలెను.

నోవాహు నుండి అబ్రహాం, మోషే చివరకు మెస్సయ్యా వరకు దేవుని స్వరమును విని దానికి లోబడి జీవించటం చూస్తూవచ్చాం.

వ్యక్తిగత త్యాగమును అనుదినము పెంపొందించుకొనుట ద్వారా పెండ్లికుమార్తె ప్రేమతో, ఆరాధనతో నింపబడుతుంది. తాను చేయు ప్రతికార్యమందును ఆ ప్రేమ ప్రతి బింబంగ జేయబడుతుంది. ఇదియే నిజమైన మత విశ్వాసము. మరియు ధర్మశాస్త్రమునకు హృదయము వంటిది. అపొస్తలుడు పౌలు కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రిక13వ అధ్యాయములో ఎంత అందముగా వక్కానించుచున్నాడో గమనించుడి:

**1. "మనుష్యుల భాషలతోను, దేవదూతల భాషలతోను, నేను మాట్లాడినను, ప్రేమలేని వాడనైతే మ్రోగెడి**

కంచును, గణగణలాడు తాళమునై యుందును. 2. ప్రవచించు కృపావరముగల్గి మర్మములన్నియు జ్ఞానమంతయు ఎరిగిన వాడనైనను, కొండలను పెకలింపగల పరిపూర్ణ విశ్వాసముగల వాడనైనను ప్రేమలేని వాడనైతే నేను వ్యర్థుడను. 3. బీదల పోషణ కొరకు నా ఆస్థి అంతయు యిచ్చినను, కాల్చబడుటకు నా శరీరమును అప్పగించినను ప్రేమలేని వాడనైతే నేను వ్యర్థుడను. 4. ప్రేమ దీర్ఘకాలము సహించును, దయచూపించును. ప్రేమ మత్సరపడదు. ప్రేమ డంబముగా ప్రవర్తింపదు. అది ఉప్పొంగదు. 5. అమర్యాదగా నడవదు. స్వప్రయోజనమును విచారించుకొనదు. త్వరగా కోపపడదు. అపకారమును మనస్సులో నుంచుకొనదు. 6. దుర్నీతి విషయమై సంతోషపడక సత్యమునందు సంతోషించును. 7. అన్నిటిని తాళుకొనును. అన్నిటిని నమ్మును. అన్నిటిని నిరీక్షించుకొనును. అన్నిటిని ఓర్చును. 8. ప్రేమ శాశ్వతకాముండును. ప్రవచనములైనను నిరర్థకమగును. భాషలైనను నిలిచిపోవును, జ్ఞానమైనను నిరర్థకమగను. 9. మనము కొంత మట్టుకు ఎరుగుదుము. కొంత మట్టుకు ప్రవచించుచున్నాముగాని, 10. పరిపూర్ణమైనది వచ్చినప్పుడు, పరిపూర్ణముకానిది నిరర్థకమగును. 11. నేను పిల్లవాడనై య్యున్నప్పుడు పిల్లవానివలె మాట్లాడితిని. పిల్లవానివలె తలంచితిని. పిల్లవానివలె యోచించితిని.

**ఇప్పుడు పెద్దవాడను, పిల్లవాని చేష్టలు మానివేసితిని.**
**12. ఇప్పుడు అద్దములో చూచినట్లుగా సూచనగా**
**చూచుచున్నాను. అప్పుడు ముఖాముఖిగా చూతుము.**
**ఇప్పుడు కొంతముట్టుకే యెరిగియున్నాము. అప్పుడు**
**నేను పూర్తిగా ఎరుగబడిన ప్రకారము పూర్తిగా**
**ఎరుగుదును. 13. కాగా విశ్వాసము నిరీక్షణ, ప్రేమ**
**యీ మూడును నిలుచును. వీటిలో శ్రేష్ఠమైనది**
**ప్రేమయే"**
**(1 కొరింథీ 13:1-13).**

నిజంగా ప్రేమ అన్నింటికన్నా గొప్పది. ఆత్మ అనగా ప్రేమ అని మనకు తెలుసు.

**7. "ప్రియులారా, మనము ఒకని నొకడు ప్రేమింతము.**
**ఏలయనగా ప్రేమ దేవుని మూలముగా కలిగినది.**
**ప్రేమించు ప్రతివాడును దేవుని మూలముగా పుట్టిన**
**వాడై దేవుని నెరుగును."**
**8. "దేవుడు ప్రేమా స్వరూపి. ప్రేమలేనివాడు దేవుని**
**ఎరుగడు."**
**(1 యోహాను 4:7, 8).**

అయితే వివాహ నిబంధనలు పాటించనట్లయితే మన ప్రేమ సంపూర్ణం కాదు.

**3. "మరియు మనమాయన ఆజ్ఞలను గైకొనిన ఎడల దీనివలననే ఆయనను ఎరిగియున్నామని తెలిసికొందుము."**

**4. "ఆయనను ఎరిగియున్నామని చెప్పుకొనుచు ఆయన ఆజ్ఞలను గైకొనని వాడు అబద్ధికుడు. వానిలో సత్యము లేదు"**

**5. "ఆయన వాక్యము ఎవడు గైకొనునో వానిలో దేవుని ప్రేమ నిజముగా పరిపూర్ణమాయెను."**

**6. "ఆయన యందు నిలిచి యున్నానని చెప్పుకొనువాడు ఆయన ఏలాగు నడుచుకొనెనో ఆలాగే తాను నడుచుకొన బద్ధుడైయున్నాడు. మన మాయన యందున్నామని దీనివలన తెలిసి కొనుచున్నాము."**

**(1 యోహాను 2:3-6).**

దేవుడు చెప్పున దేమనగా, మట్టి ముద్దగా నున్న పెండ్లి కుమార్తె తన శబ్దమును బట్టి స్వరమును విని ఆయనను గుర్తించును. ఆదెంతటి త్యాగమును కోరినను నిష్కల్మషమైన ప్రేమతో ఆయన ధర్మశాస్త్రమును నెరవేర్చును. అయితే ధూళిదూసరితమైన ఆ మానవ జాతి యింకను బలహీనముగా నున్నదని, మరికొంతవేగముగా అది నేర్చుకొనవలెనని దేవునికి తెలుసు. అందువలన దాని పురోభివృద్ధి కొరకు కావలసినదంతయు సమకూర్చుచున్నాడు.

చరిత్రను గమనించినట్లయితే, వివాహసంబంధ విధులను నెరవేర్చవలసిన అవసరం ఉందని క్రైస్తవులు తెలుసుకోనవసరం లేదు. ఎందుకంటే వారు సత్య సువార్తను బయలుపరచుచు సమస్త దేశములలో దేవునికి శిష్యులను తయారుచేయుచున్నారు. ఏలయనగా యిప్పుడు ఎఫ్రాయీము యొక్క బహిష్కరణ

సమయం అంతం కానున్నది. (దీని విషయమై రాబోవు అధ్యాయములలో చదవుకొందాము), క్రైస్తవులు కేవలం మెస్సయ్యాను అనుసరించువారుగా మాత్రమే కాక స్వచ్ఛమైన, మాదిరికరమైన, జ్ఞానయుక్తమైన స్పృహతో ఆయనను ప్రేమించబద్ధులమైయున్నాము. అంతియేగాక ప్రతివ్యక్తి ఆయన జీవించిన రీతిగా, జీవించుచు ఆయన చేసినట్లుగా చేయబద్ధులమైయున్నాము.

మానవాళి నిజమైన సువార్తను అంగీకరించకముందు, మనుష్యులు కేవలం క్రైస్తవంలోని మార్పులను మాత్రమే అంగీకరించేవారు. పతనమయిన ఆదాము యింకా పడిపోయి మిగిలిన సత్యాన్ని అంగీకరించుటకు సిద్ధముగా లేదు. క్రైస్తవం యొక్క అంతిమ లక్ష్యం యేసుని నమ్ముట మాత్రమేకాదు. దాని ఘనత దానిదే, క్రైస్తవులు యూదులను హింసలకు గురిచేసినా, నజరేనీయులను బహిష్కరించినా లోకమునకెన్నియో మేలులు కలుగజేశారు. వారి జ్ఞానసహితమైన మతవిశ్వాసము వారిలో నాగరికతను పెంపొందించి మానవునిలోని పూర్వపు చెడును తుడిచివేసింది.

యూదులకు వ్యతిరేకంగా వారు చేసిన యాకృత్యములు క్రైస్తవులు (కొంత వరకు రోమన్ కథోలిక్ క్రైస్తవులు కూడా) లోకానికి నాగరికతను అందించుటలో తోడ్పడినారు. ఉదాహరణకు తమ బిడ్డలను, “మానవజీవిత త్యాగము” పేరిట బలియిచ్చుటను వారు నిలిపివేశారు. ఈ బలులు ప్రత్యేకమైన స్థలాలలో యివ్వబడతాయి.

రోమా రాజ్యంలో కథోలిక్ మతము అధికార మతముగా చేయబడిన పిమ్మట, తమ శిశువులను, దయ్యములకు బలిగా వారిని దహించనీయక వారిని రోమా పౌరులు దేవాలయములోనికి ఆహ్వానించెడివారు. అచ్చట వారు దయ్యముల నిమిత్తం కొవ్వొత్తులు వెలిగించెడి వారు. ఆ రీతిగా శిశువులు బదికెడివారు.

తోరా కోణంనుంచి చూస్తే క్రైస్తవం అనేది ఒక నిర్జీవమైన హేయమైన విధానంగా అగుపడుతుంది, కాని వాస్తవికంగా చూస్తే క్రైస్తవులు (రోమన్ కేథలిక్కు

క్రైస్తవులు కూడా) ఈ లోకానికి ఎంతో అభివృద్ధిని తీసుకొని వచ్చారు అని చెప్పాలి. పోపు, ఎలోహీమునకు ప్రతినిధిగా తాను ఈ లోకానికి వున్నానని చెప్పు కుంటున్నప్పటికీ, ఈ లోకం ముందుకంటేకూడా ఎంతో పురోగతిని సాధించింది. యషువా చెబుతున్న కారణాలలో ఇది ఒకటి:

**38. "అంతట యోహాను బోధకుడా ఒకడు నీ పేరట దయ్యములను వెళ్ళగొట్టుట చూచితిని. వాడు మనలను వెంబడించువాడు కాడు. గనుక వానిని ఆటంకపరచితమని చెప్పెను."**
**39. "అందుకు యేసు వానిని ఆటంకపర్చకుడి. నా పేరట అద్భుతముచేసి నన్ను చులకనగా నిదింపగలవాడెవడును లేడు."**
**40. "మనకు విరోధికానివాడు మన పక్షముగా నున్నవాడే.**
**41. "మీరు క్రీస్తువారని నా పేరట మీకు గిన్నెడు నీళ్ళు త్రాగనిచ్చువాడు తనకు రావలసిన ఫలము పోగొట్టుకొనడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను." (మార్కు 9:38-41).**

క్రైస్తవులు నజరేనీయులను మరణముపొందునంతగా హింసించి నప్పటికినీ, క్రైస్తవులు కూడా వారి బహుమానం పొందుతారు, ఎందుకనగా, పితురులకు ఇచ్చిన వాగ్దానములు నెరవేరబడుటకుగాను క్రైస్తవం హెచ్చింప బడవలసివచ్చింది

కొందరు క్రైస్తవులు మరికొందరికంటే ప్రేమ సిద్ధాంతమందు

నిజాయితీగానున్నారు. కాని దేవునికా తారతమ్యం తెలియును. అయితే తీర్పు దినమందు వారికి తెలిసిన ప్రతిసంగతిని గూర్చి దేవుడు ఎన్నికచేయును.

ఏదిఏమైనప్పటికి క్రైస్తవానికి చెందినరోజు అతిత్వరలో అంతం కాబోతుంది. రాబోయే అధ్యాయంలో మనం చదువుబోవుచ్నుట్లుగా, ప్రవచనములు చెప్పుచున్న రీతిగా ఎఫ్రాయీము యొక్క అంతము అతి చేరువలో నున్నది. పున: సమీకరణకు సమయం దాపుననేయున్నది.

# ప్రవచనములు సిద్ధింపజేయుట

## (Fulfilling the Prophecies)

యెహెజ్కేలు, ఎడమ ప్రక్కకు తిరిగి 390 రోజులు పడుకోవలసినదిగా దేవుడు చెప్పాడు. ఒక్కొక్క దినం ఎఫ్రాయీము ఇశ్రాయేలు దేశానికావలి భాగాన గడిపే ఒక్క సంవత్సరంతో సమానం.

**4. "మరియు నీ ఎడమ ప్రక్కను పండుకొనియుండి ఇశ్రాయేలు దోషమును దానిమీద మోపవలెను. ఎన్ని దినములు నీవు ఆ తట్టు పండుకొందువో అన్ని దినములు నీవు వారి దోషమును భరింతువు."**
**5. "ఇశ్రాయేలు వారి దోషమును నీవు భరించునట్లుగా వారు దోషము చేసిన సంవత్సరముల లెక్క చొప్పున నీకు మూడు వందల తొంబది దినములు నిర్ణయించియున్నాను."**
**(యెహెజ్కేలు 4:4, 5).**

ఇశ్రాయేలు 390 సంవత్సరములు రాజ్యమునుండి వెళ్ళగొట్ట బడవలసియుండాలి, కాని దీనికి అదనంగా ఒక విషయం వుంది: లేవీయకాండము మనకు చెబుతోంది, శిక్షించబడినపిమ్మట ఆ వ్యక్తి దేవుని ధర్మశాస్త్రమును పాటింపక పోయినచో అతని దోష శిక్ష ఏడురెట్లు చేయబడుతుంది అని తెలుపుతుంది.

**14. "మీరు నా మాట వినక, నా ఆజ్ఞలన్నిటిని**

**అనుసరింపక,"**

**15. "నాకట్టడలను నిరాకరించిన ఎడల నా ఆజ్ఞలన్నిటిని అనుసరింపక నా నిబంధనను మీరునట్లు మీరు నా తీర్పుల విషయమై అసహ్యించుకొనిన** ఎడలను,"

**16. "నేను మీకు చేయునదేమనగా, మీకన్నులను క్షీణింవజేయు నట్టియు, ప్రాణమును ఆయాసవరచునట్టియు, తావజ్వరమును, క్షయరోగమును మీ మీదికి రప్పించెదను. మీరు విత్తిన విత్తనములు మీకు వ్యర్థములగును. మీ శత్రువులు వాటి పంటను తినెదరు."**

**17. "నేను మీకు పగవాడనగుదును. మీ శత్రువుల ఎదుట మీరు చంపబడెదరు, మీ విరోధులు మిమ్మును ఏలెదరు. మిమ్మును ఎవరును తరుమక పోయినను మీరు పారపోయెదరు."**

**18. "ఇవన్నియు సంభవించినను మీరింక నా మాటలు వినని ఎడల నేను మీ పావములను బట్టి మరి ఏడంతలుగా మిమ్మును దండించెదను.**
**(లేవీ 26:14-18).**

అష్షూరీయులు జయించుట ప్రారంభించి 734 BCE అయినచో, పిమ్మట 390 సంవత్సరాల కాలమునకు 344 BCEవద్దకు తెస్తుంది. ఎఫ్రాయీము ఆ సమయంలో ధర్మశాస్త్రాన్ని గైకొనినట్లు ఎక్కడా కనిపించదు. కావున అతని శిక్షాకాలం ఏడురెట్లు ఎక్కువ చేయబడింది.

390 సంవత్సరములు ఏడురెట్లు అనగా అది 2730 సంవత్సరాల

శిక్షాకాలం. కావున 734 BCE కి 2730 సంవత్సరములు కలిపినచో 1996 CE అగును. ఈ లెక్క సరియైనదే అయితే ఎఫ్రాయీమీయుల ఉద్యమ ప్రారంభాన్ని మనమిప్పుడు చూడగలిగేవారము. ఇప్పుడు మనము చూస్తున్నది అదే.

ఒకవేళ 1996కు కొద్ది దశాబ్దాల పూర్వము ప్రారంభించినట్లయితే 1996కి ముందుగానే ప్రబలివుండేది. ఈ సంభవం లేఖనమునందలి ప్రవచనములద్వారానే వివరించబడాలి.

ఒకవేళ ఎవరైనా ఎఫ్రాయీమీయుల ఉద్యమం దేవుని ద్వారా కాదు, మనుష్యుల ద్వారా ఏర్పాటునచేయబడిందని ఎవరైనా అంటే దానికి లేఖనముల సాక్షాధారాలుండాలి. ఈ సమయంలో మనం పరిశీలించాల్సిన పెద్ద సాక్ష్యము హూషియా గ్రంథము మాత్రమే.

హూషేయ గ్రంథము ప్రముఖముగా ఎఫ్రాయీము గూర్చి మాట్లాడుతుంది. కావున ఎఫ్రాయీము గూర్చి హూషేయ ప్రవచనం ఈ రీతిగా నున్నది:

> **2. "రెండు దినములైన తరువాత ఆయన మనలను బ్రదికించును. మనము ఆయన సముఖమందు బ్రదుకునట్లు మూడవ దినమున ఆయన మనలను సిద్ధపర్చును."**
> **(హూషేయ 6:2)**

ప్రవచనం ప్రకారం ఒక్క దినం యావేకు వేయిసంవత్సరములని పేతరు పలికిన మాటను మరువకుడి.

> **8. "ప్రియులారా ఒక సంగతి మరచిపోకుడి, ఏమనగా**

**ప్రభువు దృష్టికి ఒక దినము వెయ్యిసంవత్సరముల వలెను, వెయ్యి సంవత్సరములు ఒకదినము వలెనున్నవి."**
**(2 పేతురు 3:8).**

ప్రవచనానుసారమైన ఒక దినం నిజంగా వేయిసంవత్సరాలయితే హూషేయ 6:2 ప్రకారం రెండు దినాలు రెండు వేల సంవత్సరాలవుతుంది. ఈ ప్రకారం హూషేయ 6:2 ఏమిచెబుతున్నదంటే, రెండు వేల సంవత్సరాల అనంతరం ఎఫ్రాయిూమీయులు (మూడవ రోజున) లేచి వారు దేవుని దృష్టిలో జీవించెదరు.

ఆ మూడవ రోజెప్పుడు ప్రారంభమవుతుంది? అనునది యిప్పుడుదయించే ప్రశ్న. 'మూడవరోజు' అను ఈ మాట యషువాకు చెందిన ప్రవచనమని మన కొొక సూచనయిస్తుంది.

**31. "ఏలయనగా ఆయన తన శిష్యులకు బోధించుచు – మనుష్య కుమారుడు మనుష్యుల చేతికి అప్పగింప బడుచున్నాడు. వారాయనను చంపెదరు. చంపబడిన మూడు దినములకు ఆయన లేచునని వారితో చెప్పెను."**
**(మార్కు 9:31).**

నిర్వచనం రీత్యా మెస్సయ్యా అనగా, తప్పిపోయి, చెదరిపోయిన ఇశ్రాయేలీయుల జనాంగములను తిరిగి వారి దేశమునకు మరియు నిత్య నిబంధన వద్దకు వారిని చేర్చుటకు దేవునితో ఏర్పాటు చేయబడిన నాయకుడని అర్థము.

యేసు ఒక్కడే యిట్టి చారిత్రాత్మక పురుషుడు. మరియు అయనే ఆ కార్యమును నిర్వహించదగిన వాడు.

నవీన విద్యావేత్తలు చెప్పు దానిని బట్టి మెస్సియ్యా ఖచ్చితంగా 4 BCE లోగాని లేదా యించుమించు అదేసమయంలో గాని జన్మించియుండవచ్చు. ఆ ప్రకారం 4 BCE తర్వాత రెండు వేల సంవత్సరం అనగా అది 1996 CE, అదే సంవత్సరంలోనే ఎఫ్రాయీమీయులు, నాజరేయి ఇశ్రాయేలీయుల ఉద్యమం ప్రారంభమై పేరు ప్రఖ్యాతులు పొందింది.

కాని ఎఫ్రాయీమీయులు చెల్లా చెదురు చేయబడడానికి మరింతలోతైనా భావముందా? ప్రతి కార్యము సృష్టికర్త చేతి ద్వారానే జరుగుచున్నదని మనకు తెలియజేయబడినట్లయితే ఆయన చిత్త మేమైయుంది.

దేవుడు మన పితరులకు ఎన్నో ప్రవచానుగతమైన వాగ్దానములు చేశాడు. ఉదాహరణకు అబ్రహాం లేదా ఆయన సంతానం ద్వారా భూమియందలి సమస్త వంశములు ఆశీర్వదించబడునని దేవుడు తొలుత అబ్రహాముకు వాగ్దానము చేశాడు.

**1. "యెహోవా నీవు లేచి నీ దేశము నుండియు, నీ బంధువుల యొద్దనుండియు బయలుదేరి నేను నీకు చూపించు దేశమునకు వెళ్ళుము."**

**2. "నిన్ను గొప్ప జనముగాచేసి నిన్ను ఆశీర్వదించి నీ నామమును గొప్ప చేయుదును. నీవు ఆశీర్వాదముగా నుందువు."**

**3. "నిన్ను ఆశీర్వదించు వారిని ఆశీర్వదించెదను. నిన్ను శపించు వారిని శపించెదను. భూమి యొక్క సమస్త వంశములు నీయందు ఆశీర్వదించ బడునని అబ్రాముతో**

**అనగా,"**
**(ఆదికాండము 12:1-3).**

ఆబ్రహాముకు తెలియపర్చబడిన ప్రకారం, ఆయన ఒక్క జనాంగమునకు మాత్రమే తండ్రిగాదు కాని, అనేక దేశములకు అతడు తండ్రిగా చేయబడెను:

**4. "దేవుడతనితో మాట్లాడి, యిదిగో నేను నియమించిన నా నిబంధన నీతో చేసియున్నాను. నీవు అనేక జనములకు తండ్రివగుదువు."**
**5. "మరియు ఇకమీదట నీ పేరు అబ్రాము అనబడదు. నిన్ను అనేక జనములకు తండ్రిగా నియమించితిని, గనుక నీ పేరు అబ్రహాము అనబడును."**
**6. "నీకు అత్యధికముగా సంతానాభివృద్ధి కలుగజేసి నీలోనుండి జనములు వచ్చునట్లు నియమించుదును. రాజులును నీలో నుండి వచ్చెదరు."**
**7. "నేను నీకును, నీ తువాత నీ సంతానమునకును దేవుడనై యుండునట్లు నాకును, నీకును, నీతరువాతి వారి తరములలో నీ సంతతికిని మధ్య నా నిబంధనను నిత్య నిబంధనగా సిద్ధపరచెదను."**
**8. "నీకును నీ తువాత నీ సంతతికిని నీవు పరదేశివై యున్న దేశమును అనగా కనానను దేశమంతటిని నిత్య స్వాస్థ్యముగా యిచ్చి వారికి దేవుడనైయుందునని అతనితో చెప్పెను."**
**(ఆదికాండము 17:4-8).**

అనేక జనములనగా నెవరు? మహమ్మదీయులు కూడా అబ్రహాము సంతానమే, కాని వారు వాగ్దాన పుత్రులు కారు. వాగ్దాన పుత్రులనగా ప్రత్యేకించి యిస్సాకు ద్వారా కల్గిన వారు మాత్రమే.

**19. "దేవుడు, నీ భార్యయైన శారా నిశ్చయముగా కుమారుని కనును. నీ వతనికి ఇస్సాకు అని పేరు పెట్టుదువు. అతని తరువాత అతని సంతానము కొరకు నిత్య నిబంధనగా నా నిబంధనను అతనితో సిద్ధపరచెదను."**
**20. "ఇష్మాయేలును గూర్చి నీవు చేసిన మనవి నేను వింటిని. ఇదిగో నేనతనిని ఆశీర్వదించి అతనికి సంతానాభివృద్ధి కలుగజేసి అత్యధికముగా నేను అతని విస్తరింపజేసెదను. అతడు పండ్రెండు మంది రాజులను కనును. అతనిని గొప్ప జనముగా చేసెదను."**
**21. "అయితే వచ్చు సంవత్సరము ఈ కాలమందు శారా నీకు కనబోవు ఇస్సాకుతో నా నిబంధనను సిద్ధపరిచెదనని చెప్పెను."**
**(ఆదికాండము 17:19-21).**

ఇష్మాయేలుకు కూడా స్వాస్థ్యము కలదు. ఆయనలో పండ్రెండు మంది రాజులున్నారు. నిజముగా ఇస్లాంకు చెందిన పండ్రెండు రాజ్యములున్నవి. అయితే రక్షణ యిష్మాయేలు ద్వారా కాదుగాని, యూదుల ద్వారా (యేసు) అని అర్థం, (యోహాను 4:22). ఆ వాగ్ధానం ఇస్సాకు ద్వారా పిమ్మట ఇశ్రాయేలు (యాకోబు) ద్వారా నెరవేరునని ప్రవచించబడియున్నది.

ఆదికాండము 35:10-12 కూడా ఇశ్రాయేలు ఒక వంశమునకు తండ్రియనియు మరియు అనేక సమూహాలకు తండ్రియని చెప్పెను:

**9. "యాకోబు పద్దన రామునుండి వచ్చుచుండగా దేవుడు తిరిగి అతనికి ప్రత్యక్షమై అతని నాశీర్వదించెను."**
**10. "అప్పుడు దేవుడు అతనితో-నీ పేరు యాకోబు; ఇకమీదట నీ పేరు యాకోబు అనబడదు, నీ పేరు ఇశ్రాయేలు అని చెప్పి అతనికి ఇశ్రాయేలు అను పేరుపెట్టెను."**
**11. "మరియు దేవుడు-నేను సర్వశక్తిగల దేవుడను, నీవు ఫలించి అభివృద్ధి పొందుము. జనమును జనముల సమూహమును నీవలన కలుగును, రాజులును నీ గర్భవాసమున పుట్టెదరు.**
**12. "నేను అబ్రాహామునకును ఇస్సాకునకును ఇచ్చిన దేశము నీకిచ్చెదను, నీ తరువాత నీ సంతానమునకు ఈ దేశమునిచ్చెదనని అతనితో చెప్పెను."**
**(ఆదికాండము 35:9-12)**

కుటుంబపరమైన అనేక అనుకూల ప్రతికూలతలున్నప్పటికి నేటి యూదులు యషువ కాలమునాటి ప్రవచనానుసారమైన యూదులగుట అవశ్యమైయున్నది. కాబట్టి పదకొండవ వచనములోని యాకోబు నుండి రాజ్యము, రాజ్య సమూహములు వచ్చునను మాటను పరిశీలించినచో, రాజ్యము అను దానికి యూదా సామ్రాజ్యమని, అన్వయించుకోవచ్చును. కాని రాజ్య

సమూహాలనగా నేమి?

ముస్లిం రాజ్యములు యిష్మాయేలు ద్వారా కల్గినవి. గనుక వాటిని యిందులో లెక్కింపజాలము. అయితే ప్రొటస్టాంటు క్రైస్తవ దేశాలు వాటిలో లెక్కింపదగినవిగా నున్నాయి. వీటి ద్వారానే ఎఫ్రాయిామీయులు ఈ రాజ్యాలలో మిళితమవుటకు లేక ఏకమవుటకు ప్రయత్నాలు సాగిస్తున్నాయి.

జాగ్రత్తగా గమనించితే యిది కూడా అర్థవంతమైనదే. భూమియందంట క్రైస్తవులు మాత్రమే యూవేను ఆరాధించుచున్నారు. ఒక్క దైవగ్రంథమే గలిగియున్నారు. ముస్లింలు అందుకు భిన్న వైఖిరి గలవారు గనుక అందుచేరరు. అంతియేగాక, యూదా, ఎఫ్రాయిాము దేశాలమధ్య సఖ్యతలేక నిరంతర పోరాటాలతో నిడియుండుటచేత అవికలవవు.

తరువాత యాకోబు కలలో నిచ్చెన వద్దనుండి చూచినట్లయితే గోత్రాలు ఏవిధముగా ఒకటొకటిగా వెడలిపోయాయో ప్రవచనాల ద్వారా మనం గ్రహింపగలం. ఈ ప్రవచనంలో ఎన్నో ప్రముఖ్యమైన సంగతులు తెలియ పర్చబడియున్నాయి. వాటిని, సాంప్రదాయ బద్ధమైన యూదులు, క్రైస్తవ విద్యావేత్తలు కూడా గ్రహింపకున్నారు.

**10. "యాకోబు బెయేర్షబా నుండి బయలుదేరి హారానువైపు వెళ్ళుచు"**

**11. "ఒక చోట చేరి ప్రొద్దుగ్రుంకినందున అక్కడ ఆ రాత్రి నిలిచిపోయి, ఆ చోటి రాళ్ళలో ఒకటి తీసుకొని తనకు తలగడగా చేసికొని అక్కడ పండుకొనెను.**

**12. "అప్పుడతడు ఒక కలకనెను. అందులో ఒక నిచ్చెన భూమి మీద నిలుబడియుండెను. దాని కొన ఆకాశము నంటెను. దాని మీద దేవుని దూతలెక్కుచు, దిగుచు**

**నుండిరి."**

**13. "మరియు యెహోవా దానికి పైగా నిలిచి - నేను నీ తండ్రియైన అబ్రహాము దేవుడను. ఇస్సాకు దేవుడను, యెహోవాను. నీవు పండుకొనియున్న యీ భూమిని నీకును, నీ సంతానమునకును యిచ్చెదను."**

**14. "నీ సంతానము భూమి మీద లెక్కకు యిసుక రేణువులవలెనగును. నీవు పడమటి తట్టును, తూర్పు తట్టును, ఉత్తరపు తట్టును, దక్షిణపు తట్టును వ్యాపించెదవు. భూమియొక్క వంశములన్నియు నీ మూలముగాను, నీసంతానము మూలముగాను ఆశీర్వదించబడును."**

**15. "ఇదిగో నేను నీకును తోడైయుండి నీవు వెళ్ళు ప్రతిస్థలమందు నిన్ను కాపాడుచు ఈ దేశమునకు నిన్ను మరల రపించెదను. నేను నీతో చెప్పినది నెరవేర్చు వరకు నిన్ను విడువనని చెప్పగా,"**

**(ఆదికాండము 28:10-15).**

పదునాల్గవ వచనం చాలా ప్రాముఖ్యతను సంతరించుకొన్నది. దానిలో రెండు అర్థాలు నిబిడీకృతమై యున్నాయి.

గలతీ 3:16లో అపొస్తలుడైన పౌలు 'సంతానము' అనగా ఏకవచనం, అది యషువాకు చెందినది - అని చెప్పుచున్నాడు.

**16. "అబ్రహామునకును, అతని సంతానమునకును వాగ్దానములు చేయబడెను. ఆయన అనేకులను గూర్చి**

**అన్నట్లు – సంతానములకును అని చెప్పక, ఒకని గూర్చి అన్నట్లే సంతానమునకును అనెను. ఆ సంతానము క్రీస్తు"**
**(గలతీ 3:16).**

అపొస్తలుడైన పౌలు వ్రాసిన అనేక సంగతులు, క్రైస్తవులను అనేక సంవత్సరాలపాటు తప్పుదారి పట్టించిన ఎన్నో విషయాలలో యిది ఒకటి. ఎందుకంటే ఆ వాక్యములోని భావము బయలు పర్చబడే సమయమింకను రాలేదు,

అయితే యాకోబు యొక్క నిచ్చెనను గూర్చిన దర్శనము, యావత్తు భూమి యషువా ద్వారా ఆశీర్వదించబడునని తెలుపుచున్నది. అది నిశ్చయముగా నిజము. సమస్త దేశములు కూడా ప్రొటెస్టాంటు క్రైస్తవుల చేత అపారమైన సాంకేతిక పరిజ్ఞానంతో విలసిల్లుచున్న పారిశ్రామిక ప్రగతి, తద్వారా అపారమైన లాభములను పొందుచున్నాయి. అనేక దేశాలలో లెక్కకు మిక్కిలిగా గల సొసైటీలు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను పొందుచున్నవి. అవన్నియు తొలుత ప్రొటెస్టాంటు క్రైస్తవ సమాజములుగానున్నవే. (నమ్మకమైన సమాజంలోనే అవి మనగలవని కొందరు చెప్పుచున్నారు).

భాషాపరంగా పరిశీలించినట్లయితే 14వ వచనంలో రెండు ముఖ్యమయిన ఆశీర్వాదాలున్నాయి. యషువా మెస్సయ్యలో ఆశీర్వదించబడుటతో పాటు, భూమియందలి జనములన్నియు యాకోబు ద్వారా లేదా ఇశ్రాయేలు ద్వారా ఆశీర్వదింపబడవలసియున్నవి. సునిసితంగా, అక్షరార్థమైన భావంతో దీనిని పరిశీలించినట్లయితే, ఇశ్రాయేలు సంతానము వారు, భూమి యందలి యితర జనాంగముల వారితో వర్ణాంతర వివాహములు చేసుకొనుట ద్వారా, భూమి మీదగల జనాంగములన్నియు దీవించబడునని తెలియుచున్నది. (ఇది యషువా ద్వారా సాధ్యము కాదు. ఎందుకనగా ఆయనకు సంతానం లేదు).

అప్పుడు భూమి యందలి సమస్త జనాంగములు యాకోబు అసలు సంతానంతో సంకరము పొందవలెను. అప్పుడు లోకమందలి జనాంగములన్నియు యిశ్రాయేలు సంతతి కాగలదు. ఈ విధంగా వాగ్దానమునకు పాత్రులగుదురు.

ఒకప్పుడు వారు వాగ్దాన పుత్రులుగా నున్నారు. ఏలాగనగా, విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షణ, అను ఒడంబడిక ద్వారా యషువాను మెస్సయ్యగా అంగీకరించేవారు.

అనేకమంది క్రైస్తవులు లైంగిక వారసత్వమును సవాలుచేశారు. అందు క్రైస్తవులు విశ్వాసము ద్వారా రక్షణను గూర్చి ఎత్తిచూపెడి వారు.

**26. "యేసు క్రీస్తునందు మీరందరు విశ్వాసము వలన దేవుని కుమారులైయున్నారు.**

**27. "క్రీస్తు లోనికిబాప్తిస్మము పొందిన మీరందరు, క్రీస్తుని ధరించుకొని యున్నారు."**

**28. "యిందులో యూదుడని, గ్రీసు దేశస్థుడని లేదు, దాసుడని స్వతంత్రుడని లేదు. పురుషుడని స్త్రీ అని లేదు. యేసు క్రీస్తునందు మీరందరు ఏకముగా నున్నారు."**

**29. "మీరు క్రీస్తు సంబంధులైతే ఆ పక్షమందు అబ్రాహాము యొక్క సంతానమై యుండి వాగ్దాన ప్రకారము వారసులైయున్నారు."**

**(గలతీ 3:26-29).**

మెస్సయ్యా పని యేమిటో గ్రాహ్యం చేసుకొనక క్రైస్తవులు గలతీ 3:26-29ని తప్పుగా అర్థము చేసుకొనుచున్నారు. యషువాను నమ్ముట ద్వారా లైంగిక వారసత్వములు ప్రాముఖ్యము కావు. ఈ వాక్యము దానిని చెప్పుట లేదు.

పౌలు యొక్క లేఖలు అనేకసార్లు గందరగోళ పరుస్తాయని గ్రహించితే, యీ వాక్య భాగము మెస్సయ్యా ఇశ్రాయేలీయులను వాగ్దానము క్రిందికి లేదా ఒప్పందములోనికి తెచ్చుటకై వచ్చినాడని అవగతమవుతుంది. ఇంకొక రకంగా చెప్పాలంటే ఆయన అబ్రహాం యొక్కయు ఇశ్రాయేలుయొక్కయు సంతతి మిత్తమై వచ్చాడు.

ఇక్కడొక ప్రశ్న ఉదయిస్తుంది. వాగ్దానము చేయబడిన వారి కొరకు మాత్రమే ఎందుకు మెస్సయ్యా వచ్చాడు? మెస్సయ్యా అను మాటకు నిర్వచనము, తప్పిపోయి, చెల్లాచెదురైన యిశ్రాయేలు సంతానాన్ని తిరిగి తీసుకురాగల ఆధ్యాత్మిక నాయకుడు.

వాస్తవముగా క్రైస్తవము అనగా మెస్సయ్యాకు పూర్తి వ్యతిరేకమని అర్థం. వాగ్దానమునకు ఏ మాత్రం సంబంధం లేని, ఎన్నడు వారసులు కాని కొందరిని తృప్తి పరుచుటకొరకు ఇశ్రాయేలు సంతానముతో పనిచేయువారు. ఈ వివరణ లేఖనములకు పూర్తి విరుద్ధం.

తరువాత ప్రశ్న, అందరిలో సహజంగా ఆశ్చర్యాన్ని రేకెత్తించే ప్రశ్న యాకోబు సంతతికి చెందని వారు ఎవరైనా బ్రెజిల్ అడవులో వున్నట్లయితే వారి సంగతి ఏమిటి? అతడు గాని లేదా అమెగాని విశ్వాసము ద్వారా కృపచేత రక్షింపబడుదురనెడి ఒడంబడికకు వచ్చెదరా?

దీనికి సంబంధించిన సూటియైన సమాధానము లేఖనములకు వ్యతిరేకముగా వస్తుంది. ప్రతి కుంటుంబము, ప్రతి దేశము కూడా అబ్రహాము సంతానముగుట వలన ఆశీర్వదింబడుతుంది అని మనం తెలుసుకొనుచున్నాము. మనం యెహోవా అబద్దికుడు అని పిలుచుటకు యిష్టపడితేనే ఆయన గ్రంథమందలి ప్రతి మాటను మనము నమ్మము.

ఇశ్రాయేలు జనాంగము ఉత్తర, దక్షిణ అమెరికా ఖండాలలో (586 BCE) బబులోను పతనానికి ముందే జీవించి యున్నారనుటకు

దాఖలాలున్నాయనునది సరియైన వివరణలతో కూడిన సమాధానం. నవీన భూగర్భ శాస్త్రజ్ఞులు కూడా ప్రాచీన ట్రాన్స్ అట్లాంటిక్ సముద్రయానాలు చేసి వర్తకము చేశారని దాఖలాలున్నాయి. మరెందుచేతనో అట్లాంటిక్‌ను దాటి ప్రయాణించిన వారి సంఖ్యలు చేర్చలేదు. కారణం తెలియదు.

ఇశ్రాయేలీయుల సుదీర్ఘ చరిత్రలో మూడుసార్లు దేశము నుండి తరిమివేయబడినట్లు దాఖలు పర్చబడింది. వీరిలో చాలామంది తిరిగి స్వదేశాలకు చేరలేదు. ప్రాచీన కాలపు ఇశ్రాయేలీయులు సముద్రయానాలు చేసినారని గుర్తుచేసికొనినప్పుడు, మూడువేల సంవత్సరాల కాలంలో యాకోబు సంతతి వారైన వీరు నేల నాలుగు చెరుగులా విస్తరించియుంటారని గుర్తుంచుకోవాలి. వారు ఎంత దూరము ప్రయాణించి, ఎంత కాలమున్నారు అన్నది ఈ చిన్న ప్రయోగము ద్వారా మనమూహించుదము. మూడు కప్పుల క్లోరిన్ బ్లీచింగ్ పౌడరుని చిన్న స్విమ్మింగ్ పూల్‌లో కలపండి. ఆ క్లోరిన్ కరగడానికి కొంత సమయం పడుతుంది. కాని అది దానిలోనే ఉందన్న విషయం మనకు తెలుసు.

అన్ని కాలములలో కూడా వ్యాపారరీత్యా ఉన్నత స్థాయిలోనే యూదులు పేరొందారు. లేఖనములు పరిశీలించినట్లయితే మొదటి శతాబ్దంలోనే వారు ఆఫ్రికా దేశాలలో వ్యాపార లావాదేవీలు నిర్వహించారని మనకు అవగత మవుతుంది. ఉదా: ఇథియోఫియాకు చెందిన యూదుడొకడు యాత్రికుడాగా వచ్చెను.

**27. "అప్పుడు ఐతియోపీయుల రాణియైన కందాకే క్రింద మంత్రియై ఆమె యొక్క ధనాగారమంతటి మీాదనున్న ఐతియోఫీయుడైన నపుంసకుడు ఆరాధించుటకు యెరూషలేమునకు వచ్చియుండెను." (అ.కార్యములు 8:27).**

ఐతియోపీయా, దక్షిణాఫ్రికా మార్గంలో మూడవ వంతు వుంటుంది. నైజీరియా కూడా అంత దూరంలో వుంటుంది. 'నైజర్' – అను మాటకు అర్థం నలుపు. అందువలన నైజీరియాకు చెందిన యూదులు కూడా ప్రవక్తలలో, ఉపాధ్యాయులలో లెక్కింపబడినారు.

**1. "అంతియొకయలోనున్న సంఘములు బర్నబా, నీగెరనబడిన సుమెయోను, కురేనీయుడైన లూకియ, చతుర్థాధిపతియైన హేరోదుతో కూడా పెంచబడిన మనయేసు, సౌలు అను ప్రవక్తలును, బోధకులును ఉండిరి."**
**(అ.కార్యములు 13:1).**

ఇశ్రాయేలీయుల జనాంగములు వలసలు వెళ్ళినప్పటికి ప్రతి వాడు యేసునందలి విశ్వాసము ద్వారానే రక్షింపబడును గాని, పుట్టుకనుబట్టిగాదు.

**7. "కాబట్టి, విశ్వాస సంబంధులే అబ్రాహాము కుమారులని మీరు తెలుసుకొనుడి."**
**(గలతీ 3:7).**

యూదా, ఎఫ్రాయీముకు చెందిన జనాంగములు భూమి నలుదిశలా చెదరిపోయి, ఆయా జాతుల, భాషల, తెగలతో కలిసిపోయారు. ఒకసారి కుటుంబాలు, దేశాలు, ఆయా భాషలు మాట్లాడువారు, ఇశ్రాయేలు తెగలతో కలిసి, ఇశ్రాయేలీయుల దీవెనలలో పాలుపొందిన తరువాత లోకమందలి అన్ని జాతుల వారు తెగల వారు ఇశ్రాయేలీయులతో పాటు రక్షణ వాగ్దానమును

పొందిరి. అట్టి సమయంలో ఎవరు యషువా యొక్క మాటను వినాలి? ఎవరు కాదు? అనే ప్రశ్న ఉదయిస్తుంది.

ఆయన గొఱ్ఱెలు ఆయన స్వరమును వినును, తిరిగి తన సోదరులతో (యూదులతో) కలిసిపోవుదురని యేసు చెప్పుచున్నాడు.

**14. "నేను గొఱ్ఱెల మంచి కాపరిని."**
**15. "తండ్రి నన్ను ఏలాగున ఎరుగునో, నేను తండ్రిని ఏలాగు ఎరుగుదునో, అలాగే నేను నా గొఱ్ఱెలను ఎరుగుదును. నా గొఱ్ఱెలు నన్ను ఎరుగును. మరియు నా గొఱ్ఱెల కొరకు నా ప్రాణమును పెట్టుచున్నాను."**
**16. "ఈ దొడ్డిని కాని వేరే గొఱ్ఱెలను నాకు కలవు. వాటిని కూడా నేను తోడుకొని రావలెను. అవి నా స్వరము వినును. అప్పుడు మంద ఒక్కటియు గొఱ్ఱెల కాపరి ఒక్కడును అగును."**
**(యోహాను 10:14-16).**

రెండువేల సంవత్సరాలనంతరం ఆయన గొఱ్ఱెలు ఆయన స్వరమును విని తిరిగి స్వదేశం చేరిన ఎడల, యితర ప్రవచనములు కూడా అలాగే నెరవేరును. ఉదాహరణకు యిర్మియా 31:6లోని 'కావలివారు' అను పదము, 'నాట్ జ్రిమ్' అను హెబ్రీ పదమైయున్నది. ఇదే పదము హెబ్రీ భాషలో క్రైస్తవులు అనే అర్థాన్నిస్తుందికూడా.

**6. "ఎఫ్రాయిాము పర్వతముల మీాద కావలివారు కేకవేసి సీయోనునకు మన దేవుడైన యెహోవాయొద్దకు**

పోవుదము రండని చెప్పు దినము నిర్ణయమాయెను.”
(యిర్మీయా 31:6).

# నూతన నిబంధనలో రెండు గృహాలు

## (The Two Houses in the New Covenant)

నూతన నిబంధనలోని రెండు గృహాలకు చెందిన వివరణలు మనం అర్థం చేసుకోవాలంటే, ఇశ్రాయేలీయుల ముఖ్యమయిన మూడు పలాయనములను గురించి తెలుసుకోవాల్సిన అవసరం వుంది.

ఇశ్రాయేలీయుల మొదటిది మరియు అతి పెద్దదైన పలాయనం 'అష్షూరీయులు వెదజల్లబడుట' అనునది. దీనిలో ఇశ్రాయేలు ఉత్తర ప్రాంతపు పది గోత్రాల వారు పట్టుబడి, ఒకడు భూమి మీద గోధుమ గింజలను చిమ్మునట్లు, ఆయా ప్రాంతాలలో విసిరివేయబడినారు. "డియస్పోరా" అను మాటకు గింజలు నాటుట అని అర్థమిస్తుంది. ఆవిధంగా చెల్లాచెదురైన ఎఫ్రాయిూమీయులలోని ప్రథమ ఫలములే తిరిగి వచ్చుట ప్రారంభించారు.

"డియాస్ఫొరా" అను మాటకు అర్థం, "గొప్ప చిందరవందర" అని కూడా కలదు. ఈ సంఘటన 734 BCE నుండి ఆయా సందర్భాలలో జరిగి 722 BCE వరకు జరుగుతూనే వచ్చింది. అయితే, చెల్లా చెదురుచేయుట అన్నది ఎఫ్రాయిూమీయులకు జరిగే కార్యము గనుక ఎవరిని చెరపట్టాలి అనే విషయంలో అష్షూరీయులు కచ్చితమైన అభిప్రాయానికి రాలేకపోయారు. అందు వలన ఎఫ్రాయిమీయులను చెరపట్టుటకు వచ్చినప్పుడు వారు యూదులను కూడా పెద్దసంఖ్యలో కొనిపోయారు. అందుకే యాకోబు తన పత్రికలో కేవలం 10 గోత్రముల వారు చెరపట్టబడినారని వ్రాయుచున్నాడు.

### 1. "దేవుని యొక్కయు, ప్రభువైన యేసుక్రీస్తు యొక్కయు దాసుడైన యాకోబు అన్యదేశములయందు

**చెదరియున్న పండ్రెండు గోత్రముల వారికి శుభమని చెప్పి వ్రాయునది.”**
**(యాకోబు 1:1).**

చెల్లాచెదురు చేయుట - అను పదము ఉత్తర దేశాలలోని లేదా ఎఫ్రాయిముకు చెందిన పది గోత్రముల వారికి చెందుతుంది. అయితే యాకోబు పది గోత్రములకు ప్రతిగా పండ్రెండు గోత్రములకు అని వ్రాయుచు తన సంఖ్యయే సరియైనదని వక్కాణించుచున్నాడు.

అయితే యాకోబు మాత్రమే కాదుగాని, అపొస్తులుడైన కేఫా (పేతురు) కూడా ఈ విషయం గూర్చి వ్రాయుచున్నాడు.

**“యేసుక్రీస్తు అపొస్తలుడైన పేతురు, తండ్రియైన దేవుని బవిష్యద్ జ్ఞానమునుబట్టి, ఆత్మవలని పరిశుద్ధత పొందినవాడై విధేయులగుటకును, యేసుక్రీస్తు రక్తము వలన ప్రోక్షింపబడుటకును ఏర్పరచబడిన వారికి అనగా పొంతు, గలతీయ, కప్పదొకియ, ఆసియా, బితునియ అను దేశముల యందు చెదిరిన వారిలో చేరిన యాత్రికులకు శుభమని చెప్పి వ్రాయునది. మీకు కృపయు సమాధానమును విస్తరిల్లునుగాక.”**
**(1 పేతురు 1:1, 2).**

తన గ్రంథమందు కేఫా, అన్యులనగా, పశ్చిమ దేశాలలోని అన్యులవంటి వారు కాదని తెలుపుచున్నాడు. లేదా, ‘ఎన్నుకొనబడిన జాతి’ మరియు, ‘ప్రత్యేకింపబడిన దేశము అని కూడా తెలుపుచు, పశ్చిమ దేశాలలోని అన్యులు

వంటివారు కాదని తెలుపుచున్నాడు. అంతేగాక ఆయన హూషియాను ఉటంకిస్తూ వారు ఎఫ్రాయిాములోని వాగ్దానములో పున: ప్రతిష్టించబడిన జనాంగము అని కూడా పలుకుచున్నాడు.

**9. "అయితే మీరు చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచిన వాని గుణాతిశయములను ప్రచురముచేయు నిమిత్తం ఏర్పరచబడ వంశమును, రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధ జనమును, దేవుని సొత్తయిన ప్రజలునైయున్నారు. ఒకప్పుడు ప్రజగా వుండక యిప్పుడు దేవుని ప్రజయైతిరి. ఒకప్పుడు కనికరింపబడక యిప్పుడు కనికరింపబడిన వారైతిరి."**
**(1 పేతురు 2:9, 10).**

'కేఫా' అన్యులను 'అమ్మి' (నాస్వజనాంగము) మరియు "రుహమా" (దయపొందిన) అని పిలుచున్నాడు. ఎందుకనగా ఎఫ్రాయిాము ఒకప్పుడు జనాంగము కాదు. (లో అమ్మి) కాని వారు మరొకసారి జీవముగల దేవుని కుమారులు. (నెరవేర్పు హూషేయ 1:10).

అపొస్తలుడైన పౌలు కూడా హూషేయాను ఉటంకిస్తూ, అన్యులనగా నిజమైన ఎఫ్రాయిామీయులని పలుకుచున్నాడు.

**24. "అనగా యూదులలో నుండి మాత్రమే కాక, అన్యజనములలో నుండియు ఆయన పిలిచిన మన ఎడల తన మహిమైశ్వర్యమును కనుపరచవలెననియున్న**

**నేమి?"**

**25. "ఆ ప్రకారం, నా ప్రజలు కాని వారికి నా ప్రజలనియు, ప్రియురాలు కాని దానికి ప్రియురాలనియు పేరు పెట్టుదును."**

**26. "మరియు జరుగున దేమనగా మీరు ప్రజలు కారని యేచోటను వారితో చెప్పబడెనో ఆచోటనే వారికి దేవుని కుమారులని పేరుపెట్టబడును. అని హూషేయలో చెప్పుచున్నాడు."**

**(రోమా 9:24-26).**

ఇచ్చట పౌలు హూషేయను ఉటంకించి మాట్లాడుచు, వారు గతం లేని అన్యులు కాదుగాని, వారు ఇశ్రాయేలు గృహములోనుండి నిజముగా తప్పిపోయిన గొఱ్ఱెలే (ఎఫ్రాయిామీయులు) నని, వారి యూదా సహోదరులు కలకాలం వెలివేయబడియుండలేదని పలుకుచున్నాడు.

**1. "అలాగైన ఎడల నేనడుగునదేమనగా, దేవుడు తన ప్రజలను విసర్జించెనా? అట్లనరాదు. నేను కూడా ఇశ్రాయేలు వాడను. అబ్రహాము సంతాన మందలి బెన్యామీను గోత్రమందు పుట్టినవాడను."**

**2. "తాను ముందెరిగిన తన ప్రజలను దేవుడు విసర్జింపలేదు."**

**(రోమా 11:1, 2).**

యెరోబాము కాలమందు జరిగిన దానిని మనమిప్పుడు మరియొకసారి

చూచుచున్నాము. ఇశ్రాయేలు వంశము పురోభివృద్ధి నొందు దేశమై యున్నప్పుడే యూదులు బాధింపబడవలసిన వారుగానున్నారు. కాని శాశ్వతముగా కాదు.

**39. "వారు చేసిన క్రియలను బట్టి నేను దావీదు సంతతి వారిని బాధపరచుదును గాని నిత్యము బాధింపను."**
**(1 రాజులు 11:39).**

అయితే యూదులు బాధింపబడుచున్నప్పుడే, యీ శ్రమలు శాశ్వతకాలము కాదని పౌలు వివరించుచున్నాడు.

**11. "కాబట్టి నేనడుగునది ఏమనగా వారు పడిపోవునట్లుగా తొట్రిల్లిరా? అట్లనరాదు."**
**(రోమా 11:11).**

ఎఫ్రాయిము సత్య సువార్తను భూమియందంతట ప్రచురము చేసిన వెంటనే యూదా తిరిగి తన సంతతికి చేరుకొనును. (అనగా ఆమె యషువాను అంగీకరించును) అని పౌలు తెలుపుచున్నాడు.

**25. "సహోదరులారా, మీ దృష్టికి మీరే బుద్ధిమంతులమని అనుకొనకుండునట్లు యీ మర్మము మీరు తెలుసుకొనగోరుచున్నాను. అదేమనగా న్యజనుల ప్రవేశము సంపూర్ణ మగువరకు ఇశ్రాయేలునకు కఠినమనస్సు కొంతమట్టుకు కలిగెను."**
**26. "వారు ప్రవేశించునప్పుడు,**

**27. “విమోచకుడు సీయోనులో నుండి వచ్చి యాకోబులో నుండి భక్తిహీనతను తొలగించును. నేను వారి పాపములను పరిహరించి నప్పుడు నా వలన వారికి కలుగు నిబంధన యిదియే. అని వ్రాయబడినట్లు ఇశ్రాయేలు జనులందరును రక్షింపబడుదురు.” (రోమా 11:25-27).**

రెండు జనాంగములు కూడా కొంత కాలము అంధకారములో నుందురు. ఎఫ్రాయీముకు యషువ ఎవరో తెలుసు గాని ధర్మశాస్త్రమనగానేమో తెలియదు. అందువలన వారు సత్య సువార్తను భూదిగంతముల వరకు మిక్కిలి వేగవంతముగా ప్రచురపరుచుదురు.

అందుకు ప్రతిగా యూదా యేసుకు బదులు, ధర్మశాస్త్రము మీద దృష్టించు వారుగా నుందురు. అందువలన ఎఫ్రాయీము తన స్వాస్థ్యము కొరకు తిరిగి వచ్చు వారుగానున్నారు.

యిందున్న గొప్ప రహస్యమేమంటే, ఈ రెండు తెగలవారు రెండు వేర్వేరు మార్గములలో నున్నారు. దేవుడు ఎఫ్రాయీమీయులను క్రైస్తవ మార్గములోను, అనగా వారు యషువా యందు విశ్వాసముగల్గి ధర్మశాస్త్ర విషయములో దాని అవసరతను గుర్తెరగలేకయున్నారు. అది వారి తప్పుదమైయుడగా, దేవుడు వారిని సత్కార్యము కొరకై వినియోగించనైయున్నాడు.

దానికిభిన్నముగా యూదా వారు ధర్మశాస్త్రమునకు విధేయులు కావలయునను ప్రయత్నములో, యషువాను గ్రహింపలేక దానిలోని నిజమైన పరిపూర్ణతను అనుభవించలేకవుంటారు. అయితే పౌలు మాట్లాడుచు యూదా ధర్మశాస్త్రమున కాకర్షింబడుదురనియు, కాని వారి ఆశీర్వాదములు వాగ్దానపుత్రులుగా వారి ఎంపిక విషయములో దేవుడు పశ్చాత్తాప పడడని

పలుకుచున్నాడు.

**28. "సువార్త విషయమైతే వారు మిమ్మును బట్టి శత్రువులుగాని, ఏర్పాటు విషయమైతే పితరులనుబట్టి ప్రియులైయున్నారు. ఏలయనగా దేవుడు తన కృపావరముల విషయములోను, పిలుపు విషయములోను పశ్చాత్తాపపడడు."**
**(రోమా 11:28, 29).**

అయితే క్రైస్తవులుగాని, సనాతన యూదులుగాని పరలోకములో ప్రవేశింపరు. కాని యషువాను గూర్చిన సాక్ష్యము, ధర్మశాస్త్రమును గైకొనువారే సాతానుని పారద్రోలి రాజ్యమును స్వతంత్రించుకొందురు.

**17. "అందుచేత ఆ ఘటసర్పము ఆగ్రహము తెచ్చుకొని దేవుని ఆజ్ఞలు గైకొనుచు, యేసును గూర్చి సాక్ష్యమిచ్చుచు ఉన్నవారైన ఆమె సంతానములో శేషించిన వారితో యుద్ధము చేయుటకై సముద్రతీరమున నిలిచెను."**
**(ప్రకటన 12:17).**

ధర్మశాస్త్రమును గైకొనుట, యషువా యందు విశ్వాసముంచుట ఎంత ఆవశ్యకమో ప్రవక్తలు కూడా వక్కాణించుచున్నారు.

**20. ''ధర్మశాస్త్రమును, ప్రమాణ వాక్యమును**

**విచారించుడి. ఈ వాక్య ప్రకారము వారు బోధించని ఎడల వారికి అరుణోదయము కలుగదు.”**
**(యెషయా 8:20).**

యషువ పెండ్లికుమారుడు. ధర్మశాస్త్రము ఆయన యొక్క నియమ నిబంధన. మనము ఆయన నంగీకరించి, ఆయన ధర్మశాస్త్రమును అనుసరించనిఎడల మన ఆరాధన సంపూర్ణమైన ఆరాధన కాదు.

రెండు జనాంగముల ఆరాధన చాలా కుతూహలమైనది. ఎఫ్రాయిము, భర్తను ప్రేమించుచు, ఆయన నియమాలు పాటించని భార్యవంటిది. అందుకు భిన్నముగా యూదా యషువా ఏమి అడుచుగున్నాడో దానిని నామమాత్రంగా చేయుచు ఆయన నియమాలను పాక్షికంగా నిర్వర్తించుచు, ఆయనను తన గృహమందు బందీగాచేయనుద్దేశించుచున్నది. వీరిరువురు కూడా ఆయనను పరిణయమాడ నుద్దేశించుచున్నారు.

# రెండు గృహాలకు మరికొన్ని ఉదాహరణలు:

## (More Two House References)

నూతన నిబంధనలో ఈ రెండు తెగలనుగూర్చి మరికొన్ని సాదృష్యాలు దాగియున్నాయి. వాటి పేర్లు గుర్తు రూపంలో నుండుట చేత చాలా మంది క్రైస్తవులు వాటిని అవగాహన చేసుకోలేకపోవుచున్నారు.

అష్షూరీయుల దండయాత్రలో పదిగోత్రముల వారు పట్టుబడిన నూరేండ్ల అనంతరం దక్షిణ రాజ్యములలోని యూదులు తామంత తామే వలసపోయిరి. ఈ రెండవసారి (యూదులు) బబులోనుకు వలస వెళ్ళి నట్లుగా గుర్తించబడింది.

ఆ బబులోను చెర దాదాపు డెభై ఎళ్ల అనంతరం ముగిసింది. ఆ సమయం ముగిసిన పిమ్మట దాదాపు 10 శాతం మంది యూదులు తమ స్వదేశానికి తిరిగి, ఎజ్రా, నెహెమ్యాల కాలంలో వచ్చారు.

మిగిలిన 90 శాతం మంది జీవన విధానం సరళంగా వున్నందున బబులోనులోనే వుండిపోయారు. ఎఫ్రాయిామీయులవలె వారు కూడా వర్ణాంతర వివాహాలు చేసుకొని ఆ ప్రాంతీయ సాంప్రదాయాలు అలవర్చుకొన్నారు. తత్ఫలితంగా క్లోరిన్‌బ్లీచ్ ప్రయోగం వలె యుద్ధములోను, వ్యాపార శ్రేణులలోను వారు భూమి నలుచెరగులా వ్యాపించారు. ఈ హేతువుచేత కేఫా ఎఫ్రాయిామీ సోదరుల పిలుపును వర్ణించుచున్నాడు.

**13. "బబులోనులో మీ వలె నేర్పరచబడిన ఆమెయు, (అనగా, బబులోనుకు వలసపోయిన 90 శాతంమంది యూదులు) నా కుమారుడైన మార్కును మీకు వందనములు చెప్పుచున్నారు."**

**(1 పేతురు 5:13).**

గుర్తు రూపంలో వ్రాయునది కేఫా ఒక్కరేకాదు. ఆయన రెండవ పత్రికలో యోహాను కూడా లేయా, రాహేలులకు బదులుగా, వారి గుర్తులు నిమిత్తం వారి కుమారులైన యూదా, యేసేపులను వాడియున్నాడు. ఈ యిరువురు కుమారులు కూడా, వారి రెండు కుటుంబాలకు గుర్తులుగానున్నారు.

**1. "పెద్దనైన నేను,(అనగా యూదా గృహము) ఏర్పరచబడినదైన అమ్మగారికిని (రాహేలు) ఆమె పిల్లలకును (ఎఫ్రాయిూము సంతతికిని)శుభమని చెప్పి వ్రాయునది. నేనును, నేను మాత్రమేగాక, సత్యము నెరిగిన వారందరును మనలో నిలుచుచు మనతో ఎల్లప్పుడు వుండు సత్యమును బట్టి మిమ్మును నిజముగా ప్రేమించుచున్నారు."**
**(2 యోహాను 1:12).**

యోహాను యూదుడని, యూదా లేయాకు జన్మించాడని గుర్తుంచుకొని దీనిని మనం చదవాలి.

**13. "ఏర్పరచబడిన నీ సహోదరి (లేయా), పిల్లలు (అనగా యూదా సంతతి) నీకు వందనములు చెప్పుచున్నారు."**
**(2 యోహాను 1:13).**

యషువా కూడా ఎఫ్రాయీమీయులలో తప్పిపోయిన వారు తిరిగి వస్తారని ప్రవచన రూపములో తెలుపుచు తప్పిపోయిన కుమారుని ఉపమానములో తెలిపియున్నాడు. సంఘము కూడా ఈ ఉపమానమును గూర్చి తెలుపుతూ తప్పిపోయి తిరిగి గృహానికి తిరిగివచ్చిన ఒక కుమారుని సుందరమైన కథ అని చెప్తుతుంది, కాని రెండు జనాంగములను గూర్చి బోధింపదు.

ఎఫ్రాయీము అను పేరు యొక్క భావం 'తప్పిపోయిన' అని వస్తుంది. యూదా, ఎప్రాయీము కంటే వయస్సులో పెద్దవాడు. మనం "ప్రొటస్టాంటు దిద్దుబాటు" లో దాని ప్రవచనార్థమైన భావాన్ని, ప్రచనానుసారం పరిశీలించి నట్లయితే యిది తప్పిపోయిన పదిగోత్రముల పునరాగమనమును తెలుపుతుంది. (ఆ మనుష్యుడు దేవుడే).

**11. "మరియు ఆయన యిట్లనెను, ఒక మనుష్యునికి యిద్దరు కుమారులుండిరి."**

**12. "వారిలో చిన్నవాడు తండ్రి ఆస్థిలో నాకువచ్చు భాగమిమ్మని తన తండ్రినడుగగా అతడు వారికి తన ఆస్థిని పంచిపెట్టెను."**

**13. "కొన్ని దినములైన తరువాత ఆ చిన్న కుమారుడు సమస్తమును కూర్చుకొని దూరదేశమునకు ప్రయాణమైపోయి అచ్చట తన ఆస్థిని దుర్వ్యాపారము వలన పాడుచేసెను."**

**14. "అదంతయు ఖర్చు చేసిన తరువాత, ఆ దేశమందు గొప్ప కరువు రాగా వాడు యిబ్బంది పడసాగి, వెళ్ళి ఆ దేశస్థులలో ఒకని చెంత చేరెను. అతడు పందులను మేపుటకు తన పొలములోనికి వానికి పంపెను."**

**16. "వాడు పందులు తిను పొట్టుతో తన కడుపు నింపుకొన ఆశపడెను గాని యెవడును వానికేమియు యియ్యలేదు."**

**17. "అయితే బుద్ధివచ్చినప్పుడు వాడు- నా తండ్రి యొద్ద ఎంతో మంది కూలి వాండ్రకు అన్నము సమృద్ధిగా నున్నది. నేనైతే ఇక్కడ ఆకలికి చచ్చిపోవుచున్నాను.**

**18. "నేను లేచి నా తండ్రి యొద్దకు వెళ్ళి, తండ్రి నేను పరలోకమునకు విరోధముగాను నీ ఎదుటను పాపము చేసితిని."**

**19. "ఇకమీదట నీ కుమారుడనని అనిపించుకొనుటకు యోగ్యుడను కాను, నన్ను నీ కూలి వారిలో ఒకరిగా పెట్టుకొనుమని అతనితో చెప్పుదుననుకొని లేచి తండ్రియొద్దకు వచ్చెను."**

**(లూకా 15).**

యాకోబు నిచ్చెన దర్శనము నెరవేర్పుగా తప్పిపోయిన పదిగ్రోత్రములవారు భూమినలుదిక్కులకు చెదరిపోయిరి. అయితే ఎఫ్రాయీమీయులలోని ఒక సమూహం ఉత్తర, పడమర దిక్కులకు మూడు వలస మార్గముల ద్వారా వెళ్ళిపోయిరి. మూడు మార్గముల ద్వారా వెళ్ళిన సమూహం కేంద్రీకరింపబడి, తర్వాత వారే ప్రొటస్టాంటు నార్త్, వెష్టర్న్ ఐరోపాగా పిలువ బడినారు.

నార్త్‌వెష్టర్న్ ఐరోపాగా పిలువబడిన ఎఫ్రాయీమీయులు, కథోలిక్కుల చీకటియుగమందు (1260 సంవత్సరాల తర్వాత చిన్న కొమ్ముకు యివ్వబడిన సమయం) వారు దేవుని మరింత సూటిగా వెదకటం ప్రారంభించారు. దానికి ఫలితంగా దేవుడు వారిని మరెక్కువ ఆశీర్వదించి వారి సంస్కృతినంతటిని

అభివృద్ధిచేశాడు. వైజ్ఞానిక రంగంలో వారి పురోగమనాన్ని అభివృద్ధిని ముందెన్నడు, ఎవ్వరు చూడనంతగా అభివృద్ధిచేశాడు.

**20. "వాడింక దూరముగా నున్నప్పుడు (నజరేయుల విశ్వాసమునకు మరియు తోరాకు దూరముగా నున్నప్పుడు) తండ్రి వానిని చూచి, కనికరపడి, పరుగెత్తి వాని మెడమీద పడి ముద్దుపెట్టుకొనెను. (అతడు ఇంకను ప్రొటస్టాంటు క్రైస్తవుడుగా ఉన్ననూ)"**
**21. "అప్పుడు ఆ కుమారుడు (ఎఫ్రాయీము) అతనితో- తండ్రీ! నేను పరలోకమునకు విరోధముగాను, నీ ఎదుటను పాపము చేసితిని, ఇకమీదట నీ కుమారుడనని అనిపించుకొనుటకు యోగ్యుడను కాననెను."**
**22. "అయితే తండ్రి తన దాసులను చూచి ప్రశస్త వస్త్రమును (అక్షరార్థముగా చెప్పాలంటే యేసేపు వస్త్రము) త్వరగా తెచ్చి వీనికి కట్టి, వీని చేతికి ఉంగరము పెట్టి పాదములకు చెప్పులు తొడిగించుడి."**
**23. "క్రొవ్విన దూడను తెచ్చి వధించుడి మనము తిని సంతోష పడుదము. ఈ నా కుమారుడు (ఎఫ్రాయీము) చనిపోయి మరల బ్రదికెను, తప్పిపోయి దొరికెనని చెప్పెను. అంతట వారు సంతోషపడసాగిరి"**
**(లూకా 15:20-23).**

ఈ ఉపమానమందు తండ్రి ఎఫ్రాయీమును చూచి వాడింక దూరముగా

నున్నప్పుడే పరుగెత్తి, వాని మెడ మీద పడి ముద్దుపెట్టు కొనెను. వారు దేవుని వెదకినందుననే యితర దేశాల వారిని విడిచి దేవుడు ప్రొటస్టాంటు వారిని అంతగా దీవించాడని తెలుపుటకే యిది వ్రాయబడింది. యూదాలోని అసంతృప్తిని నిరాశను పెంపొందడానికిది దోహదపడేలా చేసింది. ఎందుకనగా యూదా వేలకొలది ఏండ్లుగా ధర్మశాస్త్రాన్ని కాపాడుకొంటూ, ఎట్టి ఆశీర్వాదాన్ని కాని, సంపదలను కాని కోరియుండలేదు:

> **25. "అప్పుడు అతని పెద్ద కుమారుడు (యూదా) పొలములో నుండెను. వాడు (పొలమునుండి) వచ్చుచు యింటి దగ్గరకురాగా (అనగా, దేవాలయము), వాద్యములును, నాట్యమును జరుగుట విని,"**
> **26. "దాసులలో ఒకనిని పిలిచి, ఇవి ఏమటని అడుగగా,"**
> **27. "ఆ దాసుడు అతనితో నీ తమ్ముడు (ఎఫ్రాయీము) వచ్చియున్నాడు. అతడు తన యొద్దకు సురక్షితముగా వచ్చినందున నీతండ్రి క్రొవ్విన దూడను వధించెననెను."**
> **28. "అయితే అతడు (యూదా) కోపపడి లోపలికి వెళ్ళనొల్లకపోయెను. గనుక అతని తండ్రి వెలుపలికి వచ్చి (లోపలికి రమ్మని ) బతిమాలుకొనెను."**
> **(లూకా 15).**

ఏశావు వలె ధర్మశాస్త్రమును ధిక్కరించినప్పటికి ఎఫ్రాయీమును తిరిగి ఇశ్రాయేలు దేశములోనికి తిరిగి వచ్చుటను గూర్చి యూదా యొక్క అసంతృప్తిని గమనించుడి.

**29. "అందుకతను (యూదా) తన తండ్రితో - ఇదిగో ఇన్ని యేండ్లనుండి నిన్ను సేవించుచున్నానే, నీ యాజ్ఞను నేనెన్నడు మీరలేదే, అయినను నా స్నేహితులతో సంతోషపడునట్లు నీవు నాకెన్నడును ఒక మేకపిల్లనైన యియ్యలేదు.**

**30. "అయితే నీ ఆస్థిని వేశ్యలతో (విగ్రహారాధన, తప్పుడు మతాచారములు, తప్పుడు పండుగ దినాలు, తప్పుడు పండుగ జరిపించు స్థలాలు మొదలగునవి) తినివేసిన యీ నీకుమారుడు రాగానే (అతను ఎఫ్రాయామును తన తమ్ముడుగా పిలుచుటలేదు) వీనికొరకు క్రొవ్విన దూడను వధించితివని చెప్పెను."**

**31. "అందుకతడు, కుమారుడా నీవెల్లప్పుడు నాతో కూడా యున్నావు. నావన్నియు నీవి. మనము సంతోషపడి ఆనందించుట యుక్తమే. ఈ నీ తమ్ముడు చనిపోయి తిరిగి బ్రదికెను, తప్పిపోయి దొరికెనని చెప్పెను."**

**(లూకా 15:29-31).**

యూదా స్వభావమును గమనించుడి, వేలాది ఏండ్లుగా అతడు ధర్మశాస్త్రమునకు విధేయుడై యుండెను. పెక్కుసార్లు పెక్కు కార్యక్రమాలలో, క్రైస్తవ దండయాత్రలలో, తన తమ్ముడిచేత హింసించబడినాడు. తన తమ్ముడైన ఎఫ్రాయాము ధర్మశాస్త్రమునుండి దూరముగా పోయి బంగారు దూడలను పూజించి ధర్మశాస్త్రాన్ని తారుమారుచేయాలని ప్రయత్నించాడు. అయినప్పటికీ తండ్రి ప్రశస్త వస్త్రమును తెమ్మని సేవకులకాజ్ఞాపించి (యేసేపుయొక్క రంగు రంగుల అంగీ

అని అర్థం) అందమైన ఉంగరాన్ని తొడిగించి, సేవకులు మాత్రమే చెప్పులు లేకుండా వుందురు గనుక, మంచి చెప్పుల జతను తొడిగించెను. వీటన్నిటిని చూచి యూదా ఉగ్రుడయ్యాడు. ఇంతటి అన్యాయమెక్కడైనా వుందా?

ఊహాతీతమైన ఈ సంఘటనలను అర్థం చేసుకోవాలంటే, ముఖ్యంగా మనం యేసేపు యొక్క రంగుల అంగీ దేనిని సూచిస్తున్నది అన్నది తెలుసుకోవాలి.

లేఖనములలో, ప్రారంభం నుండియే అంతం కూడా తెలుస్తుందని కొన్ని సార్లు చెప్పబడింది, ఆదికాండములో యేసేపు తన దోషము లేక పోయినప్పటికి దాసునిగా అమ్మబడి, తరువాత తను చేయని తప్పు నిమిత్తం చెరసాలకు పంపబడినాడు. నజరేనీయులు యషువాను విశ్వసించటం చేత వారిని శిక్షిస్తూ సమాజమునుండి మరియు ఆలయం నుండి ఏ రీతిగా బహిష్కరించారో దానికి ఇది సూచనగా వుంది.

యేసేపు ఫరో చక్రవర్తిని గౌరవపూర్వకంగా సేవించాడు. దైవదత్తమైన ఆయనలోని శక్తిసామర్థ్యాలు ఆయనను అధికారంలోనికి, ప్రతిష్టతకు తోడ్కొని వచ్చాయి. ఆ క్రమంలో ఆయన తన అధికారమును కాపాడుకొంటూ, తన అన్నలు, తండ్రితో పాటు యంకను అనేకమంది ప్రాణాలు కాపాడేస్థాయికి ఆయన ఎదిగాడు. దీనిని, యా సందర్భంగా పోల్చి చూచుకుంటే, అమెరికా దేశంలో క్రైస్తవులు అధికార స్థాయిలో రెండవ స్థానంలో నున్నారని అవగతమవుతుంది. అంతేగాక, ఇశ్రాయేలు దేశంలోని తమ సోదరులైన యూదులను కాపాడు కోవడానికి ఎటువంటి దేశాధినేతనైనా పదవీచ్చుతుణ్ణి చేయడానికి వెనుకాడరని తెలుస్తుంది.

ఇక్కడ ఒకవిషయం మనం గమనించాలి, తమ సొంత జనుల నుండి తమ్మును తాము వేరుపరుచుకోవడం (కొన్ని తర్జుమాలలో 'ప్రతిష్టించు' కోవడం) అనునది లేఖనములలో ఎంతో గొప్పవిషయంగా చెప్పబడుతోంది, మరియు దానికి ఎంతో విలువైన ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ వుంటాయి. దీనికి కారణం

చాలా సామాన్యమైనది: యావే మనిషిని ఒక సంఘజీవిగా సృష్టించాడు. నరుడు ఒంటరిగా వుండుట మంచిది కాదు (ఆదికాండము 2:18). అయినను కొన్ని ప్రత్యేక పరిస్థితులలో మనిషి యావేను ఇంకా బాగా సేవించడానికి తన సొంత జనుల నుండి (మరియు వారి సాధారణ జీవితం నుంచి కూడా) తన్ను తాను వేరుపరచుకోవాలసివుంటుంది. లేఖనాలలో వ్రాయబడినట్లుగా వీరు 'లోకంనుండి ప్రత్యేకించబడినవారు'గా చెప్పబడుతున్నారు ('పరిశుద్ధత' అన్న పదానికి సరైన అర్థం ఇదియే)

హెబ్రీయుల తలంపులలో దీని భావం, లోకములో జీవిస్తారుగాని లోకములోని వారుగారు. దీనినే ప్రత్యేకించుట అనికూడా అందురు. అంతేగాక, ప్రత్యేక పర్చుట అనగా, ప్రత్యేక బహుమతి పొందుట అనికూడా అనవచ్చును. అందువలన ప్రత్యేక పర్చబడిన వారు ప్రత్యేక స్థాయిలో దైవ ధ్యానం మరియు సజీవయాగముగా సమర్పించుకొను స్వభావమును కలిగియుండవలెను. (సజీవయాగము గురించి మరింత వివరంగా ఒడంబడికచేయబడిన సంబంధం అన్న అంశంలో మరింత వివరంగా ధ్యానించవచ్చును).

ప్రత్యేక పర్చబడుటలోకూడా, తనకు తాను స్వయంగా సమర్పించు కొనినచో అంతులేని దేవుని దీవెనలు స్వంతమవుతాయి. యోసేపును తన కుటుంబము నుండి వేరుచేయుట ఆయనలో బారాన్ని పెంచింది. అయినను ఆయన మిక్కిలి గౌరవముతో రాజును సేవించాడు. తద్వారా ఆయనకు ప్రశస్థమైన దీవెన యివ్వబడింది.

యోసేపు కివ్వబడిన దీవెనలను పరిశీలించినచో ఆయన జీవించబోయే దేశము అమెరికా దేశమును పోలి, అనేక ఆశీర్వాదాలతో నిండియుంది.

## 22. "యోసేపు ఫలించెడి కొమ్మ. ఊటయొద్ద ఫలించెడి కొమ్మ. దాని రెమ్మలు గోడమీదికి ఎక్కి వ్యాపించును."

**23. “విలుకాండు అతని వేధించిరి. వారు బాణములు వేసి అతని హింసించిరి.”**

**24. “యాకోబు కొలుచు పరాక్రమశాలియైన వాని హస్తబలము వలన, అతని విల్లు బలమైనదగును. ఇశ్రాయేలునకు బండయు, మేపెడివాడును ఆయనే, నీకు సహాయము చేయు నీ తండ్రి దేవుని వలనను, పైనుండి మింటి దీవెనలతోను,**

**25. “క్రింద దాగియున్న అగాధ జలముల దీవెలనతోను, స్తనముల దీవెనలతోను, గర్భముల దీవెనలతోను, నిన్ను దీవించు సర్వశక్తుని దీవెనల వలనను అతని బాహుబలము దిట్టపరచబడును.**

**26. “నీ తండ్రి దీవెనలు, నా పూర్వీకుల దీవెనలపైని చిరకాల పర్వతముల కంటె హెచ్చుగ ప్రబలమగును. అవి యోసేపు తల మీదను తన సహోదరుల నుండి వేరు పర్చబడినవాని నడినెత్తి మీదను వుండును.” (ఆదికాండము 49:22-26).**

యోసేపు తన కార్య నిర్వాహణార్థమై తన్ను తాను సమర్పించుకొనిన విధానమును బట్టి ప్రవక్తయైన మోషే యేసేపుకు ప్రత్యేకమైన దీవెనలిచ్చుచున్నాడు.

**13. “యోసేమును గూర్చి యిట్లనెను. ఆకాశ పరమార్థముల వలన మంచు వలన క్రింద క్రుంగియున్న అగాధజలముల వలన,”**

**14. “సూర్యుని వలన కలుగు ఫలములోని శ్రేష్ట**

**పదార్థముల వలన, చంద్రుడు పుట్టించు శ్రేష్ట పదార్థములవలన,"**

**15. "పురాతన పర్వతముల శ్రేష్ట పదార్థములవలన, నిత్య పర్వతముల శ్రేష్ట పదార్థముల వలన,"**

**16. "సంపూర్ణంగా ఫలించు భూమికి కలిగిన శ్రేష్టపదార్థముల వలన యెహోవా అతని భూమిని దీవించును. పొదలో నుండిన వాని కటాక్షము యోసేపు తలమీదికి వచ్చును. తన సహోదరులలో ప్రఖ్యాతినొందిన వాని నడినెత్తి మీదకు వచ్చును." (ద్వితి.కాండము 33:13-16).**

ఈ దీవెనలు అమెరికా దేశమునకు చెందినవిగా తోచుచున్నవి. మిగిలిన అన్ని యితర దేశములకంటే ఎక్కువగా దీవించబడిన వివిధజాతులు గల దేశం యిదే. ఇప్పటి అమెరికా దేశమును చూచినట్లయితే, ఆధునిక ఎఫ్రాయీమీయుల ప్రతినిధులున్న దేశముగా కన్పట్టుచున్నది. అంతేగాక, ప్రపంచమంతటిలో గల ఎఫ్రాయీమీయులను నడిపించు రాజ్యముగా బాసిల్లుతుంది.

మానవ దృక్పదంతో చూచినట్లయితే, యూదా యోసేపును బానిసగా అమ్మాడు. అయితే దానినే దైవిక దృక్పదంతో యోచించినచో దేవుడే యూదా చేత యేసేపును తన అన్నల కంటే ముందే పంపించి తద్వారా వారికి ప్రాణ రక్షణ చేశాడు. పిమ్మట గొప్ప విడుదల జరుగుతుంది.

**5. "అయినను నేనిక్కడికి వచ్చునట్లు మీరు నన్ను అమ్మివేసినందుకు దు:ఖపడకుడి. అది మీకు సంతాపము పుట్టింప నియ్యకుడి. ప్రాణరక్షణ కొరకు**

**దేవుడు మీకు ముందుగా నన్ను పంపించెను."**
**7. "ప్రాణముతో కాపాడుటకును దేవుడు మీకు ముందుగా నన్ను పంపించెను."**
**(ఆదికాండము 45:5, 7).**

యేసేపు యొక్క విడుదల ప్రవచనానుసారమైనది. యేసేపు యొక్క వివిధ జాతుల జనాంగముల కివ్వబడు ఆశీర్వాదంలో, యూదులు, ఇశ్రాయేలీయులు, కనానీయులతో పాటు లోకమందలి సమస్త జనులమీద నుండును. అయితే అమెరికా దేశములోని ప్రొటెస్టాంటు (ఎఫ్రాయీమీయులు) క్రైస్తవులు మాత్రము ఆధునిక యిశ్రాయేలీయులకు మిత్రులుగానున్నారు. ఈ సత్యాన్ని పరిశీలిస్తే నాట్యముచేస్తూ తండ్రి ముందుకు వచ్చిన చిన్న కుమారుని ఆహ్వానించిన రీతిగా ఎఫ్రాయీము కూడా ఆహ్వానించబడతాడు. ఆ ఆనంద సవ్వడులే పెద్ద కుమారుని చెవులలో గింగురుమని తండ్రిని వ్యతిరేకింపజేస్తాయి.

దీనిని ఈ రీతిగా పరిశీలించినట్లయితే ఎఫ్రాయీము వాగ్దానమును విడిచిపెట్టి వెళ్ళిన పాపము కేవలం అతని తప్పులుగా కాకపోవచ్చును. ఎఫ్రాయీము పాపము చేశాడు. అతడు కూడా సంకరము ద్వారా వచ్చిన కుమారుడే. అతని తల్లియైన అసనత్ ఐగుప్తుకు చెందిన ప్రధాన యాజకుని కుమార్తె. ఆమె ఎఫ్రాయీమునకు వివిధ జాతుల పిల్లలు పుట్టునట్లు చేసి వాగ్దానమునకు దూరముగా నుండునట్లుచేసింది.

దేవుడు యేసేపును ఐగుప్తు వెళ్ళుటకు, అక్కడి అసెనతును పరిణయ మాడుటకు అంగీకరించాడు. ఆ రీతిగా ఎఫ్రాయీము పాపముచేసి భూమి నలుదిక్కులకు విస్తరించాడు. తద్వారా పాపములో పడిపోయిన ఆదాము సంతాన మంతయు యషువాను అంగీకరించే అవకాశమును పొందారు.

అయితే భూమినలుదిశలో విస్తరాంచుటలో ఎఫ్రాయీము నిరంతర

పోరాటము గల్గియున్నాడు. దానిని అణచివేయు ప్రయత్నములో వారి హృదయమందొక నూతన నిబంధన వ్రాయబడవలెను. తద్వారా వారు మరియొకసారి సీయోనుకు మరలుదురు.

యషువ మెస్సయ్యా ద్వారా ప్రతివారికి రక్షణ అవసరమైయున్నది. అయితే, తప్పిపోయి చెదిరిపోయిన ఎఫ్రాయీమీయులకు, యూదులకంటే మరెక్కువ అవసరమైయున్నాడు. అందుకే, యేసు నేను ఎఫ్రాయీము సంతతి కొరకే మొదటగా వచ్చానని చెప్పుచున్నాడు. ఎందుకనగా యోసేపు (ఇశ్రాయేలు) యొక్క జనాంగమునకు ఆయన సహాయము అధికముగా కావలసియున్నది.

**24. "ఆయన - ఇశ్రాయేలు యింటివారై నశించిన గొర్రెల యొద్దకేగాని మరి ఎవరి యొద్దకునునేను పంపబడలేదనెను." (మత్తయి 15:24).**

లేఖనములోని ప్రవచనముల నెరవేర్పులో ఎఫ్రాయీము యొక్క పాత్ర గురించి అపొస్తలులకు తెలుసునని మనం ముందే గ్రహించాము. అంతేగాక, యీ రెండు వంశముల వారు తప్పక తిరిగి ఏకమవుతారని తెలుసుకొని యున్నాము.

**6. "కాబట్టి వారు కూడి వచ్చినప్పుడు- ప్రభువా యీ కాలమందు ఇశ్రాయేలునకు రాజ్యమును మరల అనుగ్రహించెదవా అని ఆయనను అడుగగా ఆయన" (అ.కార్యములు 1:6).**

నిజమైన రాజ్యమును పున: స్థాపించవలసిన సమయమొచ్చొనప్పుడు

ఇశ్రాయేలు దేశము అందుబాటులో లేదు. ఆసమయంలో యేసు యొక్క శిష్యులు భూమి నలుచెరగులకు వెళ్ళిన యేసేపు సంతానమును తిరిగి ప్రోగుచేయుచుండిరి. శిష్యుల యొక్క సంతానము, ఎఫ్రాయీము యొక్క తప్పిపోయిన సంతానమును యషువా ద్వారా అనుగ్రహించబడిన ఆ గొప్ప విడుదల ద్వారా తిరిగి వారిని నిబంధనలోనికి క్రమంగా తెచ్చుట కారంభింతురు.

# క్రైస్తవులు అను నామమెందుకు?

## (Why the name Christians?)

CE నాల్గవ శతాబ్దమునాటికి క్రైస్తవులు మరియు నజరేనీయులు అను ప్రత్యేకమైన రెండు తెగలవారిని తెలిసికొనియున్నాము. కాలక్రమేణా క్రైస్తవులు నజరేనీయులను మాత్రమే కాదుగాని, ఇశ్రాయేలు వంశంలోని తెగలవారందరిని చిత్రహింసలు పెట్టుచు వచ్చిరి.

అయితే ఎందుకు క్రైస్తవుడు అను పేరు ఎన్నుకోబడింది? క్రైస్తవునికి బదులుగా వేరొక నామమెందుకు ఎన్నుకొనబడలేదు? ఆ మాటకేదైనా ప్రత్యేకమైన భావమున్నదా?

నూతన నిబంధనలోని చాలా వాక్యభాగాలు చూచినట్లయితే, తొలి శతాబ్దంలోని క్రైస్తవులలో ఒకటి కంటే ఎక్కువ మత భాగాలున్నట్లు తేలింది. ఉదాహరణకు, అపొస్తలుల కార్యములు గ్రంథములో హెబ్రీయులు మరియు గ్రీకుబాష మాట్లాడు యూదులు ఉన్నట్లుగా చెప్పబడింది,

> **1. "ఆదినములలో శిష్యుల సంఖ్య విస్తరించుచున్నప్పుడు అనుదిన పరిచర్యలో తమలోని విధవరాండ్రను చిన్నచూపు చూచిరని హెబ్రీయుల మీద గ్రీకు భాష మాట్లాడు యూదులు సణగసాగిరి."**
> **(అ.కార్యములు 6:1).**

అయితే, కింగ్‌జేమ్సు తర్జుమా ప్రకారం "హెల్లేనీయులు"అను మాటకు బదులుగా "గ్రీకులు" అని తర్జుమా చేయబడింది.

హెల్లెనీయులు అనుమాట గ్రీకు మాటకు పర్యాయపదంగా వాడబడినదని సంఘము చెప్పుచున్నది. ఇది సరిమైన కారణము కాకపోవచ్చును, ఎందుకనగా అపొస్తలుల కార్యములు పదియవ అధ్యాయము ముగియు వరకు సత్య సువార్త యూదులు కాని వారికి అందించుటకు అనుమతించబడలేదు. అపొస్తలుల కార్యములు 6వ అధ్యాయము అన్యులైన వారు సంఘములో చేర్చబడకుండా మునుపటి యెరూషలేం సమాజం తెలుపుతోంది. కాబట్టి హెబ్రీ, హెల్లెనీయులు అను మాటలు యూదుల ప్రథమ సమాజములోని దిగువ శ్రేణి నాయకులకు వర్తించవలసింది.

అయితే హెబ్రీ, హెల్లెనీయులు ప్రథమ యూదా సమాజములో భాగమయినట్లయితే, మరియు హెబ్రీయులెవరు? హెల్లెనీయులెవరు? ఒకవేళ ఈ పేరులు తొలి సమాజములోని నజరేయులు, క్రైస్తవులు ధరించిన మారుపేరులా?

అంతియొకయ (టర్కి) సంఘములోని శిష్యులు మొట్ట మొదటి క్రైస్తవులుగా పిలువబడినారు.

## 26. "మొట్టమొదటి అంతియొకయలో శిష్యులు క్రైస్తవులనబడిరి." (అ.కార్యములు 11:26).

ఈ విషయం ఎల్లప్పుడు సామాన్యమైన విషయంగా (మాటగా) ఎంచవలసినదిగా సంఘము మనకెల్లప్పుడు తెలుపుతోంది. శిష్యులు సర్వసాధారణంగా క్రైస్తవులు అని సంబోధించబడ్డారు. అందువలన క్రైస్తవులు, నజరేనీయులు అనుమాటలు వారి యిష్టానుసారం మార్చి పిలుచుచుండేవారు.

దీనిలోని మిక్కిలి విచారకరమైనదేమంటే, సంఘనాయకుడు, ఫాదర్

ఎపిఫానియసీ వివరిస్తూ నజరేనీయులు, క్రైస్తవులలో నొక ప్రత్యేకమైన తెగ అని వివరణయిచ్చారు. పిమ్మట అపొస్తులు లెవరు తాము క్రైస్తవులమని చాటుకోలేదు, కాని యితరులు మాత్రమే వారిని ఆపేరుతో పిలిచేవారు. యితరులు తమను క్రైస్తవులు అని సంబోధించినప్పుడు అపొస్తులులు దానిని ఖండించలేదు. ఇందులో గూఢమైన డ్రామా వుంది.

**25. "అందుకు పౌలు యిట్లనెను- మహాఘనత వహించిన ఫేనస్తూ, నేను వెర్రివాడను కానుగాని సత్యమును, స్వస్థబుద్ధియుగల మాటలనే చెప్పుచున్నాను."**
**26. "రాజు ఈ సంగతులనెరుగును గనుక అతని ఎదుట నేను ధైర్యముగా మాటలాడుచున్నాను. వాటిలో ఒకటియు అతనికి మరుగై యుండలేదని రూఢిగా నమ్ముచున్నాను. ఇది ఒక మూలను జరిగిన కార్యముగాదు."**
**27. "అగ్రిప్ప రాజా! తమరు ప్రవక్తలను నమ్ముచున్నారా? నమ్ముచున్నారని నేనెరుగుదునున."**
**28. "అందుకు అగ్రిప్ప, ఇంత సులభంగా నన్ను క్రైస్తవుని చేయ జూచున్నావే అని పౌలుతో చెప్పెను."**
**29. "అందుకు పౌలు సులభముగానో, దుర్లాభముగానో తమరు మాత్రమే కాదు. నేడు నా మాట వినువారందరును ఈ బంధకములు తప్ప నా వలె ఉండునట్లు దేవుడనుగ్రహించుగాక అని చెప్పెను." (అ.కార్యములు 26:25-29).**

అపొస్తలుడైన పౌలు గొలుసులతో బంధింపబడియున్నాడు. రాజైన అగ్రిప్ప క్రైస్తవుడుగా దాదాపు మార్చబడినాడు. ఈ సమయంలో పౌలు క్రైస్తవులకు, నజరేయులకు గల వ్యత్యాసమును తెలియజేయు సంక్లిష్ట స్థితిలో ఉన్నాడు. ఎఫ్రాయిమీయులు తొలుత క్రైవులుగా చేయబడుదురని పౌలు అర్థం చేసుకొన్నాడు.

### 3. "మొదట భ్రష్టత్వము సంభవించి నాశన పాత్రుడగు పాపపురుషుడు బయలుపడితేగాని ఆ దినము రాదు." (2 థెస్సలొనీకయులకు 2:3).

ఆ సమయానికి పౌలు థెస్సలొనీకయులకు రెండవ పత్రిక వ్రాశాడు, దేవుని సంఘం 'తోరా' లేదా ధర్మశాస్త్రం నుండి కొంత కాలం వుండి వుండాలని అర్థం చేసుకొన్నాడు. రెండు ప్రవచనదినాలు (అనగా 2 వేల సంవత్సరాలు కాలం) ఎఫ్రాయిమీయులు పరిపూర్ణ నజరేనీయులుగాకాక, క్రైస్తవము అనబడు తాత్కాలిక నామములో రావలసియున్నది. విషయం అదే అయినందు వలన పౌలు నిలువబడి అగ్రిప్పరాజును నజరేనీయుడుగా మారుటకు బలవంతం చేశాడు. ఆ పరిస్థితిలో అతడు క్రైస్తవుడయిననుచాలు.

చెదిరిపోయిన ఎఫ్రాయిమీయులు కూడా తిరిగివచ్చి మొదట క్రైస్తవులుగా చేయబడి, పిమ్మట పరిపూర్ణ నజరేనీయులుగా మారవచ్చునని కేఫా (పేతురు) కూడా తలపోశాడు. అందువలన తన మొదటి పత్రికను చెదరిపోయిన ఎఫ్రాయిమీయులకు వ్రాయుచున్నాడు.

### 16. "ఎవడైనను క్రైస్తవుడైనందుకు బాధననుభవించిన ఎడల అతడు సిగ్గుపడక ఆ పేరును బట్టియే దేవుని మహిమపరచవలెను."

**(1 పేతురు 4:16).**

చెదిరిన ఎఫ్రాయిామీయులు తొలుత క్రైస్తవులుగా చేయబడిన పిమ్మట వారి వారి వంశస్థులు నజరేయులుగా చేయబడిరని కేఫా (పేతురు) అర్థం చేసుకొనినాడు, ఆయనే ఎఫ్రాయిామీయులకు తెలుపుచూ మెస్సయ్యా నిమిత్తమై శ్రమననుభవించినెడల, అందుకు వారు సిగ్గు పడనక్కరలేదని వ్రాయుచున్నాడు.

ఇది ఎంతో కుతూహలాన్ని రేకెత్తించు అంశం. క్రైస్తవ్యం దినదినాభివృద్ధి చెందుతున్న యీ తరుణంలో, అపొస్తలులు తమనితాము క్రైస్తవులుగా చెప్పుకొనలేదు ఎందుకని? ఎఫ్రాయిామీయులు సంఘములో చేర్చుకొన బడినట్లయితే, నజరేనీయులు ఎందుచేత క్రైస్తవులు వారిని బహిష్కరించు వరకు యూదామత సిద్ధాంతాలు పట్టుకొని వ్రేలాడుచున్నారు?

పశ్చిమ దేశవాసులు, తూర్పు దేశవాసుల సిద్ధాంతాలను మచ్చుకు అనుసరించేవారు. ఇది విచారకరము, ఎందుకంటే ఇశ్రాయేలు భూభాగము మధ్య ఆసియాలో వుండటంచేత ఇశ్రాయేలీయుల విశ్వాసము పశ్చిమ దేశస్థుల ఆచారములకన్న, కొంతవరకు తూర్పుదేశవాసుల వలె వుంటుంది.

పారిశ్రామిక, వైజ్ఞానిక పురోగతి యంతయు కూడా కొన్ని వందల యేండ్లనుండి ప్రొటస్టాంటు పశ్చిమ దేశమునందే యున్నందున, పశ్చిమ దేశవాసులు తామే అన్నిటికి కేంద్రబింధువుగా తలపోస్తారు. ఈ హేతువుచేత మధ్య ఆసియా స్థితిగతులు, పశ్చిమ వాసుల చెవిని బడినప్పుడు, ప్రాముఖ్యత లేనిదానిగా లేదా ఆశ్చర్యకరమైన దానిగా ఎంచేవారు. ఇది మంచిది కాదు. ఈ లోకమును సృష్టించినప్పుడు దేవుడీరీతిగా పలికాడు.

## 6. ''మరియు దేవుడు జలముల మధ్య నొకవిశాలముగలిగి ఆ జలములను వేరుపరచును గాకని

**పలికెను.”**

**7. “దేవుడు ఆ విశాలము చేసి విశాలము క్రింది జలములను విశాలము మీది జలములను వేరుపరపగా ప్రకారమాయెను.”**

**(ఆదికాండము 1:6,7).**

దేవుడు మాట పలుకగా లోకము సృష్టింపబడుట మాత్రమే కాదుగాని, అది ప్రత్యేకమైన రూపుదిద్దుకుంది. దీనిని బట్టి మాటలయొక్క ధ్వనులు కూడా ముఖ్యమని తెలుసుకొనుచున్నాము. ఆధునిక శాస్త్రవేత్తలు 'స్ట్రింగ్' సిద్ధాంతమును పయోగించుట ద్వారా వాటిని అర్థము చేసుకోవలయునని యిప్పుడిప్పుడే ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ సిద్ధాంతాన్నే “స్పిరిచుయల్లీ బౌండెడ్ హార్మోనిక్స్” అని అంటారు. ఈ సిద్ధాంతాన్ని గూర్చి రాబోవు, “ఉత్తర దేశపు మానవుడు” అను భాగంలో చదువుదాము. ప్రస్తుతం కంప్యూటర్లు, వాటి కార్యక్రమములను గూర్చి పరిశీలించుదము.

కంప్యూటరులో కార్యక్రమమును రూపుదిద్దు వానివలె, నిర్దిష్టమైన కంప్యూటరు బాషలో, తగిన ఆజ్ఞలను జారీచేసినప్పుడు, కంప్యూటరు అనేక కార్యక్రమాలు తదనుగుణంగా చేస్తుంది. యెహోవా కూడా నిర్దిష్టమైన హెబ్రీ పదములను ఆయా స్థాయిలలో ప్రయోగించి ఆయా పనులు చేయించాడు. అప్పుడు దేవుడు హెబ్రీ భాషను తన కార్యక్రమ భాషగా ఎంచుకొన్నట్లుగా భావించాలి.

కార్యక్రమ భాష క్లుప్తంగా వుండాలి. నిర్దిష్టమైన ఆజ్ఞ ఒక హై లెవెల్ కంప్యూటరు భాషలో (Cobol, or C++) వచ్చినట్లయితే దానిని నిర్ధారిత మిషీన్ భాషలు (Unix) ద్వారా ప్రయోగించాలని ప్రయత్నిస్తే అవి గుర్తించబడవు. అదే రీతిగా క్రైస్తవుడు అను పదమును ఒక విశ్వాసికి అన్వయింపజేస్తే ఆ మాట

హెబ్రీ భాషలో నిరర్ధకమైపోతుంది. ఏ భావము గోచరించదు. అందుచేత హెబ్రీయుల మస్తిష్కంలో క్రైస్తవుడిగా పిలిపించుకోవాలని పించదు. అయితే అత్యంత ప్రాముఖ్యమైన సంగతే మనగా, ఇశ్రాయేలు సంతానము విదేశీ దేవతల పేర్లనుచ్ఛరించుటగాని, వారిని ఆరాధించుటగాని చేసెడివారు గాదు.

అదేవిధంగా, గ్రీకులో 'క్రైస్తవుడు' అను పదము మెస్సయాను విశ్వసించు విశ్వాసిని సూచించటం సబబైన విషయం అయివుండవచ్చు, గాని హీబ్రూలో మాత్రం అది అర్థరహితమైనది. దానికి తర్జుమా లేదు. ఒకరిని క్రైస్తవుడు అని పిలవటం సహేతుకంగా లేదన్నది హెబ్రీయుల భావం.

మరిముఖ్యంగా, ఇశ్రాయేలీయుల పిల్లలు అన్యదేవతలను పూజించటం గాని, లేదా కనీసం వారి పేరును ప్రస్తావించటం కూడా చేయకూడదని ఆదేశించబడ్డారు.

**13. "నేను మీతో చెప్పిన వాటినన్నిటిని జాగ్రత్తగా గైకొనవలెను. వేరొకదేవుని పేరు ఉచ్చరింపకూడదు. అది నీ నోటనుండి రానియ్యతగదు."**
**(నిర్గమకాండము 23:13).**

ఇశ్రాయేలీయులలో యితర దేవతలను ఆరాధించుట నిషేధించబడగా గ్రీకులు, రోమీయులు, బబులోనీయుల యితర దేవుళ్ళను వారి ఆలయములందు చేర్చెడివారు. గ్రీకు,రోమా దేవాలయాలలో హిందూ దేవుడైన శ్రీకృష్ణుని వారంగీకరించారు.

హిందూ మత గ్రంథాలలో శ్రీకృష్ణుడు దేవుడైన విష్ణువు యొక్క నరావతారము. యుద్ధము జరగబోవు సాయం సమయమున కృష్ణుడు అర్జునుడను యువకునితో, "సహోదరులను, కుటుంబీకులను సంహరించుటకు వెనుకంజ

వేయవలదని, యుద్ధమందు యోధునివలె తన కర్తవ్యమును నిర్వహించుమని, విచక్షణారహితంగా వారిని చంపుమని" చెప్పాడు.

గ్రీకులు యషువాను మెస్సయ్యాకు బదులుగా క్రీస్తు అని పిలుచుదురు. ఎందుకనగా, 'క్రీస్తు' అనబడు గ్రీకు పదము హెబ్రీ భాషలోని మెస్సయ్యా పదమునకు సమానమైన అర్థాన్నిస్తుంది. ఈ సంగతి ఎవరైనా మీకు చెప్పగలరు. కృష్ణుడు కూడా విష్ణువు యొక్క నరావతారమని కావున, మెస్సయ్యా, క్రీస్తు అను రెండు పదములు కూడా ఒకే అర్థాన్నిస్తున్నాయని, విద్యావేత్తలు చెప్పుదురు.

అయితే లోకంలో పదములు, వాటి యొక్క ఉచ్ఛారణలు నిర్దిష్టమైన అర్థాలతోయుండగా, ఒకచోట అన్యదేవతారాధనను నిషేధిస్తుండగా హెబ్రీభాషలోని మెస్సయ్యాను క్రీస్తుగా (కృష్ణుడు) పిల్చుట కష్టమైన విషయం కాదని గ్రహించగలం.

ఈ రీతిగా తలపోయవచ్చు. ఆధ్యాత్మిక చింతనతో యషువాను, క్రీస్తుగా పిలుస్తూ, ఆయనను హిందూదేవుడైన కృష్ణుడితో సరిపోలుస్తూ, కృష్ణుడు యవనస్థుడైన అర్జునునితో సహోదరులను, బంధువులను సంహరించుమని ఉద్బోధించాడు. యుద్ధమందు అది అతని పవిత్ర కార్యమని బోధపరిచాడు అని తలపోస్తుంటారు. అందువలన క్రైస్తవులు తమ అన్నదమ్ములను, అక్కచెల్లెండ్రను ఇశ్రాయేలీయులను యితర కుటుంబాల వారిని నిర్మోహమాటంగా సంహరించారు, వారు దానిని తమ పవిత్ర కార్యంగా ఎంచారు, అటువంటివారికి ఆధ్యాత్మిక హద్దులు నేర్పరచుట కష్టతరముగానున్నది.

క్రైస్తవ సిపాయిలు యుద్ధరంగ ప్రవేశం చేసి చిత్రహింసలు పెట్టారు. దండయాత్రలు నిర్వహించారు. యూదులలో మరణించిన వారు (యూదులు, ఎఫ్రాయీమీయులు, నజరేనీయులు) వేలకొలది నున్నారు.

# ఎక్కువ యూదులు, గ్రీకులు, మరియు అన్యులు

## (More Jews, Greeks, and Gentiles)

ప్రవక్తయైన యిర్మియా, యూదులతో మీరు ధర్మశాస్త్రమును అంగీకరించకపోయినచో, మీరు కూడా పరవాసులుగా చేయబడుదురని చెప్పిన దినాలలో, ఎఫ్రాయిము జనాంగం వందేళ్ళకు పైగా పరవాసులుగా నున్నారు. అయితే వారు ఎఫ్రాయిమువలె అష్షూరు దేశమునకు గాక బబులోనుకు కొనిపోబడిరి.

యూదా వారితోపాటు 70 ఏండ్లు పరవాసిగా నుండెను. ఆ పిమ్మట యావే వారిని స్వదేశమునకు తీసికొని వచ్చెను.

**10. "యెహోవా యీ ఆజ్ఞయిచ్చు చున్నాడు – బబులోను రాజ్యమునకు డెబ్బది సంవత్సరములు గతించిన తరువాతనే మిమ్మును గూర్చి నేను పలికిన శుభవార్త నెరవేర్చి ఈ స్థలమునకు మిమ్మును తిరిగి రప్పించునట్లు నేను మిమ్మును దర్శింతును."**
**(యిర్మియా 29:10).**

బబులోనులో పరవాసిగా నుండుట, ఐగుప్తులో ఇశ్రాయేలీయులు దాస్యములో నుండుటకంటే భిన్నమైనది. వారిని బానిసలుగా చెరగొని పోయినప్పటికి, యూదులు యిష్టానుసారం వర్తకం చేసుకోవచ్చు. వ్యాపార

కార్యకలాపాలు నిర్వహించవచ్చు. అంతేగాక వారు వర్ణాంతర వివాహాలు చేసుకోవచ్చు. బబులోనువారి ఆర్థిక స్థితిబలమైనదిగనుక, దాసులుగా వారి జీవితం, ఇశ్రాయేలులోని గతజీవితంకంటే విలాసవంతంగా ఉండెడిది. యూదులు చాలామంది వారి స్వాస్థ్యమును మర్చిపోయిరి, వారు కూడా బబులోనీయులమనెడి తలంపుగలిగి యుండిరి.

బబులోని జీవిత విధానాన్ని పరిశీలించినట్లయితే, ప్రతి వాడు తప్పక తన స్వదేశానికి తిరిగి రావలెననిన ధర్మశాస్త్రమును విధిగా పాటించవలెను. శిథిలావస్థలోనున్న ఒక దేశానికి తిరిగివచ్చుట అంత సులభం కాదు. మిగిలియున్న వారు వచ్చుటకు నిర్ణయించుకొన్నట్లయితే, ఆ ప్రాంతమందున్న వారి దాడులనెదుర్కొన గలిగియుండాలి.

**7. "సన్బల్లటును టోబీయాయును అరబీయులును అమ్మోనీయులును అష్డోదీయులును, యెరూషలేముయొక్క గోడలు కట్టబడెననియు, బీటలన్నియు కప్పబడెననియు వినినప్పుడు,"**
**8. "మిగుల కోపపడి యెరూషలేము మీదికి యుద్ధమునకు వచ్చి, పని ఆటంకపరచవలెనని వారందరు కట్టుకట్టి మమ్మును కలతపరచగా," (నెహెమ్యా 4:7, 8).**

జరిగినదేమిటో గమనించుడి: పరవాసంలో మూడు లేక నాలుగు తరముల అంత మంది యూదుల మనుమళ్ళకు అవకాశమియ్యబడెను. వారు తమ స్వాస్థ్యమును గురించి ఎంతో శ్రద్ధకలిగి, బబులోనులోని సౌకర్యవంతమైన జీవితమును వదలి, ఇశ్రాయేలు దేశమునకు తిరిగి వచ్చి, అక్కడ వారు ధర్మశాస్త్రం

గురించి దశమభాగం గురించి తిరిగి తలంచటం చేస్తారు. బబులోనులో జీవించుట కంటే యిది చాలా కష్టతరముగా నుండెడిది కాని దాదాపు 483 సంవత్సరాల తర్వాత దానిని వారి సంతానము స్వతంత్రించుకొందురు. వారి పిల్లల పిల్లలు మెస్సయ్యాను చూస్తారు.

**25. "యెరూషలేమును మరల కట్టించవచ్చునని ఆజ్ఞ బయలుదేరు సమయము మొదలుకొని అభిషిక్తుడగు అధవతి వచ్చువరకు ఏడు వారములు పట్టునని స్పష్టముగా గ్రహించుము. అరువది రెండువారములు తొందరగల సమయములందు పట్టణపు రాచవీదులును, కందకములును మరల కట్టబడును."**
**(దానియేలు 9:25).**

బబులోను రాజైన అర్తహశస్త BCE 457వ సంవత్సరమందు యెరూషలేమును మరల కట్టించుకోవచ్చు అను నాజ్ఞ యిచ్చినట్లు చరిత్రపుటలలో లిఖింప బడియున్నది. అప్పటినుండి అధిపతియగు మెస్సయ్యా వచ్చువరకు 7 మరియు 62 వారముల కాలము పట్టునని వ్రాయబడియున్నది. 7 మరియు 62 వారాలు వెరసి 69 ప్రవచన వారాలు పట్టవచ్చునని స్పష్టపర్చబడింది.

69 ప్రవచన వారములు, వారమునకు 7 రోజుల ప్రవచన దినముల చొప్పున మొత్తం 483 రోజులవుతుంది. అనగా మొత్తం 483 సంవత్సరాలుగా గుర్తించనగును.

అప్పుడు మనం ఈ 483 సంవత్సరాలను BCE 457 తో కలిపినచో మనకు 26 CE వచ్చును. ఆ సంవత్సరమే, కచ్చితంగా యేసు తన పరిచర్యను ప్రారంభించిన సంవత్సరము. దీనిని సవాలుచేయునట్టి, లేదా మించిన మరియొక్క

నెరవేర్పు మరెక్కడా లేదు. కాబట్టి యషువా మాత్రమే మెస్సయ్య అని రుజువయినది.

కాబట్టి మెస్సయ్యా అనగా యేసు 26 CE లో మెస్సయ్యగా వస్తాడని యూదా బోధకులకు కూడా తెలుసు. ఇందుచేతనే పరిశయ్యులు బాప్తీస్మమిచ్చు యోహాను వద్దకు వెళ్ళి ఆయనే ఒకవేళ మెస్సయ్యా నేమోనని తెలుసుకోగోరినారు. అంతేగాక యూదులలో చాలామంది, బబులోనులోని తమ విలాసవంతమైన జీవితము నుండి మరలిరారైరి. కాబట్టి యూదులలో మిగిలినవారు సైతం, తమ సంతానం,తామిప్పటి నుండియే ఎదురుచూచుచున్న మెస్సయ్యాను చూచెదరనియు, ఇశ్రాయేలులోని తమ స్వాస్థ్యమును పొందుదురని తలంచెడివారు.

మిగిలిన పదిశాతం మంది తిరిగివచ్చిన యూదులు, ధర్మశాస్త్రమును పాటించు పెద్దగొప్ప సమూహమైరి. అందుకు ప్రతిగా వారిలో చాలామంది విశ్వాసులు, యూదా బోధకులు, ప్రవక్తలు (హగ్గయి, జకర్యా, ఎజ్రా 5:1) వాంటివారు సైతం, ఇశ్రాయేలీయులు వారి విదేశీ పత్నులతో వచ్చియుండిరి. వీరు ఎన్నడు ఇశ్రాయేలు మత విశ్వాసములోనికి మారినవారు కారు. వారు విగ్రహారాధన చేసెడివారు. నాయకులు కూడా హద్దుమీరిన వారవటం విచారకరం.

**1. "ఈ సంగతులు సమాప్తమైన తరువాత పెద్దలు నా యొద్దకు వచ్చి ఇశ్రాయేలీయులును, యాజకులును, లేవీయులును, కనానీయులు, హిత్తీయులు, పెరిజ్జీయులు, యెబూసీయులు, అమ్మోనీయులు, మోయాబీయులు, ఐగుప్తీయులు, అమోరీయులు అను దేశపు జనములలో నుండి తమ్మును తాము వేరు పరచుకొనక, వారు చేయు అసహ్యమైన కార్యములను**

**తామే చేయుచు,"**

**2. "వారి కుమార్తెలను పెండ్లిచేసికొనుచు, తమ కుమారులకును తీసికొనుచు, పరిశుద్ధ సంతతిగా ఉండవలసిన తాము ఆ దేశపు జనులతో కలిసికొనినవారైరి. ఈ అపరాధము చేసినవారిలో పెద్దలును అధికారులును నిజముగా ముఖ్యులై యుండిరని చెప్పిరి."**

**(ఎజ్రా 9:1-2).**

ఎజ్రా, నెహెమ్యాలు జనాంగములను సంధించి ధర్మశాస్త్రమునకు విధేయులు కావలసినదని ఉద్బోధించిరి. వారిలో కొందరు పశ్చాత్తాపమొంది దానినుండి వెనుకకు మరలిరి. కాని చాలా మంది మాటవిననొల్లని వారైరి.

ఎవరైతే ధర్మశాస్త్రమునకు లోబడియుండరో, అట్టివారిని, ఇశ్రాయేలు జనులలోనుండి కొట్టివేయమని ధర్మశాస్త్రము బోధిస్తున్నది.

**31. "వాడు యెహోవాను తృణీకరించిన వాడగును. గనుక అట్టివాడు నిశ్చయముగా జనులలో నుండకుండ కొట్టివేయబడును. వాడు యెహోవా మాటను అలక్ష్యముచేసి ఆయన ఆజ్ఞను మీరినందున నిశ్చయముగా కొట్టివేయబడును. వాని దోషశిక్షకు వాడేకారకుడు."**

**(సంఖ్యాకాండము 15:31).**

ధర్మశాస్త్రమును పఠించిన పిమ్మట, మత విశ్వాసియైన వాడెవడును

కొట్టివేయబడుటకు యిష్టపడలేడు. ఎందువలన? వారెన్నడు ధర్మశాస్త్రమును సంపూర్ణంగా ఆచరించిన వారుకాదు. మొదటగా, భక్తి శ్రద్ధలతో దాని నాచరించినవారికంటే, నామమాత్రపు విశ్వాసులే లెక్కకు మిక్కిలిగానున్నారు. రెండవదిగా, మెస్సయ్యా చివరిసారి వచ్చినప్పుడు (26 CE) ఆయన అందరిని పరిశయ్యులుగా మార్చగలడనే ఆశతో మత బోధకులున్నారు.

అయితే సంఖ్యాకాండం పదిహేనవ అధ్యాయమునుబట్టి, ఎవరైతే ధర్మశాస్త్రమునకు విధేయులుగా నుండరో అట్టి యూదులు కొట్టివేయబడుదురని తేటతెల్లమగుచున్నది. బోధకులు ధర్మశాస్త్రమును కొంతవరకు మాత్రమే ఆచరించిన యూదులనిగాని, లేదా అన్యులు అనిగాని (ఎఫ్రాయిామీయులుగా పిలువబడినారు కావున) పిలువబడరు.

యూదా మత బోధకులు వేరొక పేరుతో పిలువబడుటవసరమై యున్నది. అందుచేత వారు హెల్లెనైజ్‌న్ యూదులుగా పిలువబడుటకు నిశ్చయించుకొనిరి. ఎందుచేతననగా వారు యితరదేశాల వారి అలవాట్లను, వారి పారంపర్యా చారములను ఆచరించుచుండిరి. దీని ద్వారా వారింకను యూదుల సంతతి వారుగా గుర్తించబడవలసి యున్నారు. వారు ఇక ఏమాత్రము ఇశ్రాయేలు దేశీయులు కారు.

అంతేగాక వారు (అష్షూరీయులు) చెదరగొట్టబడిన వారిగా (బబులోను) పరవాసులుగా, పర్యాయపదాలతో పిలువబడుట జ్ఞాపకం చేసుకొనుడి. యేసుతో నెక్కడికి వెళ్ళియున్నది, యూదుల బోధకులు ఎందుకు గుర్తించలేకపోయినది కూడా యూదులు గ్రహింపకున్నారు. మెస్సయ్యా గ్రీకుదేశస్థులలో చెదరిపోయిన వారియొద్దకు వెళ్ళి, గ్రీకు దేశస్థులకు బోధించునా? వారిని ప్రోగుచేయునా?

## 35. "అందుకు యూదులు మనము యీాయనను కనుగొనకుండునట్లు ఈయన ఎక్కడికి

**వెళ్ళబోవుచున్నాడు? గ్రీసుదేశస్థులలో చెదరిపోయిన వారియొద్దకు వెళ్ళి గ్రీసు దేశస్థులకు బోధించునా? (యోహాను 7:35).**

కింగ్‌జేమ్స్ తర్జుమాలో 'గ్రీకు' అనుమాటను 'అన్యులుగా' వాడుచున్నాడు. ఈ రెండు రకాల తర్జుమాల ద్వారా పాశ్చాత్యులు అభ్యంతరపడునట్టిదైనను యూదులకు యిది సమస్యకానేకాదు. ఎందుకనగా స్ట్రాంగ్ #1672 ప్రకారం అన్యులు అనుమాట 'హెల్లెనీయ' అనివాడబడింది.

**సూచన: 1672 హెల్లేన్. హెల్లెన్ గ్రీకు దేశీయుడు. లేదా హెల్లాస్ నివాసి. గ్రీకు మాట్లాడువ్యక్తి. ప్రత్యేకించి యూదుడు కానివాడు. (అన్యుడు. గ్రీకు. కె.జె.వి).**

లేఖనములీ విషయంలో ఏమిచెప్పుచున్నాయో మనం గ్రహించాలంటే, లేఖనములు పాశ్చాత్యా విద్యావేత్తలచేత వ్రాయబడలేదని, మత సంబంధమైన యూదులచే వ్రాయబడినవని ముందుగా గుర్తుంచుకోవాలి. యిది యూదా పెద్దలచే వ్రాయబడినది గనుక యిందలి బాషా ప్రయోగము అంత సరళముగానుండదు.

అపొస్తలుల కార్యములు 6వ అధ్యాయములో తొలి క్రైస్తవ సమాజమందు రెండు రకాల మాటలు వాడబడ్డాయి. ఒకటి హెబ్రీయులు రెండు హెల్లెనీయులు.

**1. "ఆదినములలో శిష్యుల సంఖ్య విస్తరించుచున్నప్పుడు అనుదిన పరిచర్యలో తమలోని విధవరాండ్రను చిన్నచూపుచూచిరని హెబ్రీయుల మీద గ్రీకు భాష మాట్లాడు యూదులు సణగసాగిరి."**

**(అ.కార్యములు 6:1).**

అ.కార్యములు పదవ అధ్యాయం వరకు అనగా నాలుగు పూర్తి అధ్యాయముల అనంతరం సువార్త యూదులు కానివారికి అందించబడలేదని మనం గుర్తుంచుకోవాలి. మొట్టమొదటి సమూహం హెబ్రీయులు. వీరు నజరేనీయులుగా గుర్తించబడినారు. తరువాతి సమూహము క్రైస్తవులు. క్రైస్తవులు అనుమాట మొదటగా అ.కార్యములు 11వ అధ్యాయములో వాడబడింది.

# సున్నతిని గ్రహించుట

## (Understanding Circumcision)

లేఖనములంతటిలో సున్నతి అనునది ఎక్కువగా అపార్థముచేసుకొనే అంశం. కాని అది అవసరం. సున్నతి అనునది సామాన్యమైనదే కాని ముక్కుసూటిగా పోవునది, సంపూర్ణ అర్థాన్ని కలిగివున్నది. అయితే అపొస్తలుడైన పౌలు పత్రికలను అపార్థం చేసుకొనుట ద్వారా గలిబిలి ఎక్కువయ్యింది.

మనం యిప్పటికే నజరేనీయులైన ఇశ్రాయేలీయులే అచ్చమైన విశ్వాసము గలిగిన అపొస్తలులని గ్రహించియున్నాము. నజరేనీయులు నాల్గవ శతాబ్దం వరకు భౌతికమైన సున్నతి ఆచరించారని సంఘనాయకులుకూడా చెప్పుచున్నారు. రోమా క్రైస్తవులు ఈ రీతిగా ముద్రించుచున్నారు.

**నజరేనీయులు వారికి (సాంప్రదాయ సిద్ధమైన యూదులకు) ఏ విధముగాను భిన్నముగా లేరు. యేసుని అంగీకరించుట మినహాయించితే వారు యూదా చట్టముద్వారా నిర్దేశించబడిన ఆచారములను, సిద్ధాంతములను వారు పాటించుచున్నారు. వారు మృతుల పునరుత్థానమునందును, లోకము దేవునిచే సృష్టించబడినదనియు నమ్ముచున్నారు. వారు దేవుడు ఒక్కడేననియు, యేసు దేవుని కుమారుడనియు బోధించుచున్నారు.**

**వారు హెబ్రీ భాషలో ఉన్నత విద్యావంతులు. ధర్మశాస్త్రమును పఠింతురు. అందుచేత వారు నిజమైన**

**క్రైస్తవులకు వ్యతిరేకులు. ఎందుకనగా వారు నేటికిని యూదుల మతాచారాలైన సున్నతి గైకొనుట, సబ్బాతును కాపాడుట మొదలైన వాటిని బహు నిష్టతో నెరవేర్చుచున్నారు. (చర్చి ఫాదర్ ఎపిఫానియస్. ఆయన సిద్ధాంత గ్రంథము "ఎగైనిస్ట్ హెరెసీస్" పనారియన్ 29, 7 పుట 41, 402).**

ధర్మశాస్త్రము పెండ్లి కుమారుని నిబంధనగా ఇశ్రాయేలీయులకిచ్చినట్లు మనకు తెలియును. యషువ కూడా ఆయన పెండ్లికుమారుని నిబంధనలోని ఏచిన్న విషయములోనైనను కొట్టివేయుటకు రాలేదని తేటగా చెప్పుచున్నాడు.

**17. "ధర్మశాస్త్రమునైనను ప్రవక్తల వచనములనైనను కొట్టివేయ వచ్చితినని తలంచవద్దు. నెరవేర్చుటకేగాని కొట్టివేయుటకు నేను రాలేదు.**
**18. "అకాశమును, భూమియు గతించి పోయిననేగాని ధర్మశాస్త్ర మంతయు నెరవేరు వరకు దాని నుండి యొక పొల్లయినను, ఒక సున్న అయినను తప్పిపోదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను."**
**19. "కాబట్టి యీ ఆజ్ఞలు మిగుల అల్పమైన ఒకదానినైనను మీరి మనుష్యులకు ఆలాగున చేయబోధించువాడెవడో వాడు పరలోక రాజ్యములో మిగుల అల్పుడనబడును. అయితే వాటిని గైకొని బోధించువాడెవడో వాడు పరలోక రాజ్యములో గొప్పవాడనబడును."**

**(మత్తయి 5:17-19).**

యషువా, ధర్మశాస్త్రములోని అత్యల్పమైన దానినైనను, తాను కొట్టివేయుటకు రాలేదని చెప్పుచున్నాడు. సంఘము పౌలు వ్రాతలను ఉదహరిస్తూ ధర్మశాస్త్రము కొట్టివేయబడినదని చెప్పుచున్నది. దీనిని నిశితంగా పరిశీలించినచో, యషువా యొక్క స్వంత మాటలను అతిక్రమించుచున్నట్లుగా అగుపడుచున్నది.

ధర్మశాస్త్రము ముఖ్యమైనది గనుక, ఏ విషయమైనా సంఘ నియమాలతో ఒప్పింపబడనట్లయితే, అదేసమయంలో సంఘము అనుసరించు అనేకమైన వాటిని తప్పులుగా పరిగణించవచ్చును. ఎందుకనగా ధర్మశాస్త్రము సమస్తమును చేయును.

ప్రేమ ధర్మశాస్త్రమును కొట్టివేసెనని పౌలు చెప్పుచున్నాడా? అలా జరగలేదు. తన సేవాకాలము ముగియునప్పుడు ధర్మశాస్త్రమందున్న వాటినన్నిటిని తాను నమ్ముచున్నట్లు నిర్ద్వందముగా చెప్పియున్నాడు.

**"ధర్మశాస్త్రమందును ప్రవక్తల గ్రంథములయందును, వ్రాయబడి యున్నవన్నియు నమ్మి"**
**(అ.కార్యములు 24:14).**

నజనేనీయులు శుద్ధిబొందుటకయ్యెడి రుసుమును వారి తరపున చెల్లించుటకై పౌలు చాలా ధనమును వెచ్చించియున్నాడు.

**23. "కాబట్టి మేము నీకు చెప్పినట్లు చేయుము. మొక్కుకొనియున్న నలుగురు మనుష్యులు మా యొద్దయున్నారు."**

**24. " నీవు వారిని వెంటబెట్టుకొనిపోయి, వారితో కూడా**

**శుద్ధిచేసికొని, వారు తలక్షౌరము చేయించుకొనుటకు వారికయ్యెడి తగులుబడి పెట్టుకొనుము; అప్పుడు నిన్ను గూర్చి తాము వినిన వర్తమానము నిజము కాదనియు, నీవును ధర్మశాస్త్రమునుగైకొని యథావిధిగా నడుచుకొనుచున్నావనియు తెలిసికొందురు. (అ.కార్యములు 21:23,24).**

పౌలు ఆ రీతిగా అధిక మొత్తములో ధనమును ఖర్చుపెట్టుటకు గల కారణము తాను ధర్మశాస్త్రములో అత్యల్పమైన దానినైనను సరే పాటింతునని వారికి తన క్రియల ద్వారా చూపుటకే చేసియున్నాడు. తనకు ధర్మశాస్త్రమునందు సంపూర్ణ విశ్వాసమున్నదనుటకే యీ ప్రత్యేక ప్రదర్శన. ఆయన, మరియు యితర అపొస్తలులు కూడా పౌలు ధర్మశాస్త్రమునకు వ్యతిరేకంగా బోధించుచున్నారను పుకార్లను త్రోసిరాజనుటకు ఈ కార్యము దోహదము చేయుచున్నది.

అయితే, పౌలు తాను ధర్మశాస్త్రమును పాటించుచన్నానన్నది రుజువుచేయుటకు కొన్ని వేల డాలర్లు వెచ్చించినప్పటికీ, కేఫా తాను జీవించి యున్నకాలములో (మొదటి శతాబ్దము), కొందరు ధర్మశాస్త్రము కొట్టివేయ బడినదని (సున్నతితో కలిపి) సూచించుటకు పౌలు మాటలను వాడుకుంటున్నారని చెపుతున్నాడు.

**15. "మరియు మన ప్రభువుయొక్క దీర్ఘ శాంతము రక్షణార్థమైనదని ఎంచుకొనుడి. అలాగు మన ప్రియ సహోదరుడగు పౌలు కూడా తనకు అనగ్రహింపబడిన జ్ఞానము చొప్పున మీకు వ్రాసియున్నాడు."**

**16. ''వీటిని గూర్చి తన పత్రికలన్నిటిలోను**

**బోధించుచున్నాడు. అయితే వాటిలో కొన్ని సంగతులు గ్రహించుటకు కష్టమైనవి, వీటిని విద్యావిహీనులు, అస్థిరులైన వారును, తక్కిన లేఖనములను అపార్థముచేసినట్లు తమస్వకీయ నాశనమునకు అపార్థముచేయుదురు.**
**17. "ప్రియులారా, మీరు ఈ సంగతులు ముందుగా తెలుసుకొని యున్నారు. గనుక మీరు నీతివిరోధులు తప్పుబోధవలన తొలగింపబడి, మీకు కలిగిన స్థిరమనస్సును విడిచి పడిపోకుండ కాచుకొనియుండుడి."**
**(2 పేతురు 3:15–17).**

క్రైస్తవులు, పౌలు మాటలను వక్రీకరించుచు, ధర్మశాస్త్రము కొట్టివేయబడినదని చెప్పుటకు ఆ మాటలను ఒక సాకుగా వాడుతున్నారు.

దేవుడు యిట్టి అమాయకులను క్షమించుచుండగా (అ.కార్యములు 17:30) యషువా మాత్రం, ఈ ఆజ్ఞలలో మిగుల అల్పమైనదానిని మీరినవాడు, పరలోకరాజ్యములో మిగుల అల్పుడనబడును అని చెప్పుచున్నాడు:

**19. "కాబట్టి యీ యాజ్ఞలలో మిగుల అల్పమైన యొకదానినైనను మీరి, మనుష్యులకు ఆలాగున చేయబోధించువాడెవడో వాడు పరలోకరాజ్యములో మిగుల అల్పుడనబడును."**
**(మత్తయి 5:19).**

సున్నతి అనునది ఆజ్ఞలన్నిటిలో అతి మిక్కిలిచిన్నది. ఇది ధర్మశాస్త్రము యొక్క నిరంతర ముందు మూడు ముఖ్యమైన గుర్తులలో ఒకటిగానున్నది.

అందువలన ఎవరైతే దీనిని పాటించరో అట్టివారు కొట్టివేయబడుదురు.

**9. "మరియు దేవుడు, నీవును నీవు మాత్రమేగాక నీతరువాతి వారి తరములలో నీ సంతతియు నా నిబంధనను గైకొనవలెను."**

**10. "నాకును, నీకును నీతరువాత నీ సంతతికిని మధ్య మీరు గైకొనవలసిన నానిబంధన ఏదనగా, మీలో ప్రతి మగవాడును సున్నతి పొందవలెను."**

**11. "మీరు మీగోప్యాంగచర్మమున సున్నతి పొందవలెను. అదినాకు నీకు మధ్యనున్న నిబంధనకు సూచనగా వుండును.**

**12. " ఎనిమిది దినముల వయస్సుగలవాడు అనగా నీయింట పుట్టిన వాడైనను, నీ సంతానముగాని అన్యుని యొద్ద వెండితో కొనబడినవాడైనను మీ తరములలో ప్రతి మగవాడు మీలో సున్నతి పొందవలెను."**

**13. "నీ యింట పుట్టినవాడును నీ వెండితో కొనబడినవాడును, తప్పక సున్నతి పొందవలెను. అప్పుడు నా నిబంధన మీ శరీరమందు నిత్య నిబంధనగా ఉండును."**

**14. " సున్నతి పొందని మగవాడు, అనగా ఎవని గోప్యాంగచర్మమున సున్నతి చేయబడదో అట్టి వాడు తన జనులలోనుండి కొట్టివేయబడును. వాడు నా నిబంధనను మీరి యున్నాడని అబ్రహాముతో చెప్పెను." (ఆదికాండము 17:9-14).**

సున్నతి అనునది కేవలం ఆజ్ఞ మాత్రమే కాదు. ఇది ఆజ్ఞయొక్క గుర్తుగా నున్నది. దీని ద్వారా ప్రజలు తాము తమ శరీరాన్ని, జీవితాన్ని దేవునికి సంపూర్ణంగా సమర్పించుకొనుట కిష్టపడు నిర్ణయాన్ని ప్రతిబింబించుచు నిత్య నిబంధనకు గుర్తుగా నున్నది. అనగా ఎవడైనను సున్నతి చేయించుకొనని ఎడల, అట్టివాడు తన అవిధేయతను బట్టి జనములో నుండి కొట్టివేయబడిన వాడగును.

నిత్యనిబంధనకు గుర్తుగానున్న మరియొక గుర్తు ఏడవదిన సబ్బాతు:

**13. "ఇశ్రాయేలీయులతో – నిజముగా మీరు నేను నియమించిన విశ్రాంతి దినములనాచరింపవలెను. మిమ్మును పరిశుద్ధపరచు యెహోవాను నేను అని తెలిసికొనునట్లు అది మీ తరతరములకు నాకును, మీకును గురుతగును."**

**14. " కావున మీరు విశ్రాంతి దినము నాచరింపవలెను. నిశ్చయముగా అది మీకు పరిశుద్ధము. దానిని అపవిత్రపరచువాడు, తన ప్రజలలో నుండి కొట్టివేయబడును."**

**15. "ఆరు దినములు పనిచేయవచ్చును. ఏడవ దినము యెహోవాకు ప్రతిష్టితమైన విశ్రాంతి దినము. ఆ విశ్రాంతి దినమున పనిచేయు ప్రతివాడును తప్పక మరణ శిక్షనొందును."**

**16. "ఇశ్రాయేలీయులు తమ తరతరములకు విశ్రాంతి దినాచారము ననుసరించి ఆ దినము నాచరింపవలెను; అది నిత్యనిబంధన."**

**17. " నాకును, ఇశ్రాయేలీయులకును అది ఎల్లప్పుడును**

**గురుతైయుండును. ఏలయనగా ఆరుదినములు యెహోవా భూమ్యాకాశములను సృజించి ఏడవ దినమున పనిమాని విశ్రమించెనని చెప్పుము"**
**(నిర్గమ 31:13-17).**

నిత్యనిబంధనలోని మూడవ గుర్తు పస్కా పండుగ:

**13. "మీరున్న యిండ్లమీద ఆ రక్తము మీకు గురుతుగానుండును. నేను ఆ రక్తమును చూచి మిమ్మును నశించేయక దాటిపోయెదను. నేను ఐగుప్తు దేశమును పాడు చేయుచుండగా మిమ్ము సంహరించుటకు తెగులు మీ మీదికి రాదు,"**
**14. "కాబట్టియీ దినము మీకు జ్ఞాపకార్థమైనదగును. మీరు యెహోవాకు పండుగగా దాని నాచరింపవలెను. తరతరములకు నిత్యమైన కట్టడగా దాని నాచరింపవలెను."**
**15. "ఏడుదినములు పులియని రొట్టెలను తినవలెను. మొదటి దినమున మీ యిండ్లలో నుండి పొంగినది పారవేయవలెను. మొదటి దినము మొదలుకొని ఏడవ దినము వరకు పులిసిన దానిని తిను ప్రతిమనుష్యుడు ఇశ్రాయేలీయులలో నుండి కొట్టివేయబడును."**
**(నిర్గమకాండము 12:13-15).**

ధర్మశాస్త్రము యొక్క గురుతులింకా ఎన్నో యున్నవి. గాని యీ మూడు

అనంతమైనవి. ఎవడైనను యీ మూడు ముఖ్యమైన వాటిని పాటించుటలో విఫలుడగునో వాడు ఇశ్రాయేలు దేశమునుండి కొట్టివేయబడును.

అయితే, ప్రేమ అనునది ధర్మశాస్త్రమునకు హృదయమువంటిది. అయితే ముఖస్తుతిగా నొనర్చినట్లు క్రైస్తవులు వాటిని నిర్వహిస్తారు. నిర్మాణాత్మకంగా నిర్వహించినచో సబ్బాతు, పస్కా పండుగ మరియు సున్నతి అనునవి ఎంత ప్రాముఖ్యమైనవో తెలుస్తుంది. అయితే ప్రేమగలిగి ఆచరించుచున్నట్లయితే అవి ఎంత ప్రాముఖ్యాన్ని సంతరించుకొన్నాయో అవగతమవుతుంది.

సాధారణంగా క్రైస్తవులేమి ప్రక్కన పెడతారనగా హెబ్రీయుల ఊహ ప్రకారం విధేయత. ప్రేమగలదను విషయాన్ని ఋజువుపరిచేది విధేయత. బాప్తీస్మమిచ్చు యోహాను చెప్పిన ప్రకారం ఎవ్వరు నిజమైన విధేయత కలిగియుండరో వారిలో యదార్థమైన విశ్వాసము శూన్యము. మనము ధర్మశాస్త్రమును నెరవేర్చుటనుబట్టి మనలోని ప్రేమను వెల్లడి పరచుచున్నాము అని బాప్తిస్మమిచ్చు యోహాను చెబుతున్నాడు:

**2. “మనము దేవుని ప్రేమించుచు ఆయన ఆజ్ఞలను నెరవేర్చు వారమైతిమా దేవుని పిల్లలను ప్రేమించుచున్నామని దాని వలననే ఎరుగుదుము.”**
**3. “మన మాయన ఆజ్ఞలను గైకొనటయే దేవుని ప్రేమించుట. ఆయన ఆజ్ఞలు భారమైనవి కావు.”**
**(1 యోహాను 5:2, 3).**

ఆ తరువాత యషువా మాట్లాడుచు, ‘ధర్మశాస్త్రము కొట్టివేయుటకు వచ్చితినని తలంచవద్దనియు, ఆకాశము, భూమియు నశించిపోయననే గాని ఒక పొల్లయినను, ఒక సున్న అయినను తప్పిపోదని చెప్పుచున్నాడు.

**18. "ఆకాశము భూమి గతించిపోయిననే గాని ధర్మశాస్త్రమంతయు నెరవేరువరకు దానినుండి ఒక పొల్లయినను, ఒక సున్న అయినను తప్పిపోదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను."**
**(మత్తయి 5:18).**

అయితే భూమ్యాకాశాలు యింకా గతించకమందే, సంఘము ధర్మశాస్త్రమందలి మూడు గుర్తులు నశించిపోయినవి, లేదా ప్రక్కకు పెట్టబడినవని చెప్పుచున్నది. క్రీస్తు తొలి ఆగమన సమయంలో వాటిని కొట్టి వేశాడని చెప్పుతుంది.

యషువా నిజంగా ఆలాగుచేసెనా?

సంఘము పౌలు మాటలను ఉటంకించుచు ధర్మశాస్త్రములోని ఈ మూఖ్యమైన మూడు గుర్తులను నెరవేర్చాడని, అంతగాక యషువా చెప్పిన మాటలకంటె, పౌలు చెప్పిన మాటలనే మనం నిశితంగా పరిశీలించాలని చెప్పుతుంది. ఇది సబబుగా వున్నదనిపిస్తోందా?

అపొస్తలుడైన కేఫా (పేతురు) నిజమైనదేదో మనకు బయల్పర చుచున్నాడు. అపొస్తలుడైన పౌలు మాటలు సుభంగా అపార్థం చేసుకోబడుతాయి. అందుచేత మనము జాగ్రతత్తగా వాటిని గమనించి, అపార్థమునకు తావివ్వకుండా ధర్మశాస్త్రముతో అంటుకట్టబడిన వారముగా వుండాలి.

**17. "ప్రియులారా, మీరు ఈ సంగతులు ముందుగా తెలుసుకొని యున్నారు. గనుక మీరు నీతి విరోధుల తప్పు బోధవలన తొలగింపబడి మీకు కలిగిన స్థిరమనస్సును విడిచి పడిపోకుండ కాచుకొని**

**యుండుడి."**
**(2 పేతురు 3:17).**

కాబట్టి వీటిని గతరెండువేల సంవత్సరముల పాటు భూమి నలుచెరగుల వ్యాప్తి చేయుటలో (సువార్తను) క్రైస్తవులు ప్రతిసారి విపులీకరించుటద్వారా, క్రొత్త నిబంధనను మనమనేకసార్లు అపార్థము చేసుకొనగలమని లేఖనములు మనకు ప్రతిసారి చూపుచున్నవి.

మనము మరియొకటి కూడా గమనించాలి. అదేదనగా పౌలు తొలి శతాబ్దపు యూదుడు. అందువలన ఆయన కొంత మంది ప్రజలనుద్దేశించి కొన్ని మాటలను వారికర్థమయ్యేరీతిగా వాడుచుండవచ్చును. అవి ఉపయోగింప బడకూడని పదములని మనకు తెలియకపోయినట్లయితే అవి సులభముగా అపార్థము చేసుకోబడతాయి.

భౌతికమైన సున్నతి నేటి దినాలలో పాటించనవసరము లేదనుకొను వేలాదిమంది ప్రజలలో నీవును ఒకడవైతే అపొస్తలుడైన పౌలు పత్రికలలోని మాటల భావాలతో ఏకీభవించుట లేదేమో నిన్ను నేవే ప్రశ్నించుకొనుము.

అదేసమయములో అపొస్తుల కార్యములు 15వ అధ్యాయం గూర్చి (యెరూషలేము కౌన్సిల్‌గా పిలువబడుచున్న) సంఘము బోధించిన దానిపై నీకు నమ్మకము లేకపోతే, దానిని పరిశీలించుకొనుము. ఈ భాగము కూడా చాలా కాలము అపార్థము చేయబడుతూవుంటుందని మనం చూస్తాం.

పౌలు వ్రాసిన పత్రికలను గూర్చి మాట్లాడుటకు ముందు అపొస్తలుల కార్యములు 15వ అధ్యాయమును అర్థము చేసుకొందాము. అయితే 15వ అధాయయము చదువకముందు, మొట్టమొదటి అన్యుడు దేశములోనికి తీసికొనిరాబడిన అపొస్తలుల కార్యములు 10వ అధ్యాయమును పరిశీలించుదము.

# “తిరిగివచ్చు ఎఫ్రాయిీమియుడైన కొర్నేలి”

## (Cornelius the Returning Ephraimite)

అ.కార్యములు 10వ అధ్యాయము వరకు, శిష్యులు సువార్తను ప్రచురము చేయుట కేవలము యూదులకు మాత్రమేనని పరిమితి విధించిరి. అందువలన వారు సువార్తను యూదుల లోని అన్ని తెగలకు ప్రచురపరిచిరి. (యూదా మతమును స్వీకరించిన అన్యుడు, కనానీయుడైన సీమోను కూడా నున్నారు, మార్కు 3:18). అయినను అన్ని సందర్భాల్లో వారు యూదులకు మాత్రమే సువార్తను అందించినట్లుగా అగుపడుతోంది.

అ.కార్యములు 10వ అధ్యాయము వరకు యూదయ ప్రాంతమంతయు సువార్త ప్రచురించబడినట్లుగా చూసాం. ఇప్పుడు ఎఫ్రాయిీములోని అన్యులకు అందించబడవలసి యున్నది. ఈ కారణం చేతనే మనము కొర్నేలీని గురించి తెలుసుకోబోతున్నాము.

**1. ‘‘ఇటలీ వటాలమనబడిన వటాలములో శతాధిపతియైన కొర్నేలీ అను భక్తివరుడొకడు కైసరయలో నుండెను.**

**2. “అతడు తనయింటి వారందరితో కూడా దేవుని యందు భయభక్తులు గలవాడైయుండి ప్రజలకు బహుధర్మము చేయుచు ఎల్లప్పుడును దేవునికి ప్రార్థన చేయువాడు.”**

**3. “పగలు యించుమించు మూడు గంటలవేళ దేవుని దూత అతని యొద్దకు వచ్చి –కొర్నేలీ అని పిలుచుట**

**దర్శనమందు తేటగా అతనికి కనబడెను."**

**4. "అతడు దూతవైపు తేరిచూచి భయపడి ప్రభువా ఏమని అడిగెను. అందుకు దూత – నీ ప్రార్థనలును, నీ ధర్మకార్యములును దేవుని సన్నిధికి జ్ఞాపకార్థముగా చేరినవి."**

**5. "ఇప్పుడు నీవు యెప్పేకు మనుష్యులను పంపి, పేతురు అను మారుపేరుగల సీమోనును పిలిపించుము."**

**(అ.కార్యములు 10:1–5).**

కొర్నేలీ దైవబక్తిగలవాడు. దేవుని యందు భయభక్తులుగల మనుష్యుడై యుండి యూదులకు అనేక మంచి కార్యములు చేసియుండెను. సత్క్రియలెన్నో చేసినప్పటికిని, కొర్నేలీ యూదా మతమును స్వీకరించలేదు. అందువలన అన్యుడుగానే మిగిలిపోయాడు.

మతసంబంధమైన యూదులు సాధారణముగా కలిసిమెలసి వుండరు. అయితే సమరయులతో కలిసియుంటారు. ఈ ప్రారంభ దినాలలో, నజరేనీయులు నిబంధనకింకను విధేయులైయుండెడివారు. అయితే కొర్నేలీ కేఫా (పేతురు)ను కలుసుకొమ్మని చెప్పబడినప్పుడు కేఫాకు దర్శనము ద్వారా అన్యులకు కూడా బోధించవలసినదని తెలియజేయబడింది. అయితే సంఘము, ఈ దర్శనాన్ని అపార్థం చేసుకొనినది.

**9. "మరునాడు వారు ప్రయాణమైపోయి పట్టణమునకు సమీపించి నప్పుడు పగలు ఇంచుమించు పండ్రెండు గంటలకు పేతురు ప్రార్థనచేయుటకు మిద్దెమీదికెక్కెను."**

10. ‘‘అతడు మిక్కిలి ఆకలిగొని భోజనము చేయగోరెను. ఇంటివారు సిద్ధము చేయుచుండగా అతడు పరవశుడై”

11. “ఆకాశము తెరువబడుటయు, నాలుగు చెంగులు పట్టి దింపబడిన పెద్ద దుప్పటివంటి యొకవిధమైన పాత్ర భూమిమీదికి దిగివచ్చుటయు చూచెను.”

12. “అందులో భూమి యందుండు సకల విధములైన చతుష్పాద జంతువులును, ప్రాకు పురుగులును, ఆకాశపక్షులును ఉండెను.”

13. “అప్పుడు – పేతురూ, నీవు లేచి చంపుకొని తినమని ఒక శబ్దమతనికి వినబడెను.”

14. “అయితే పేతురు – వద్దు ప్రభువా, నిషిద్ధమైనది అపవిత్రమైనది ఏదైనను నేనెన్నడును తినలేదని చెప్పగా,”

15. ‘‘దేవుడు పవిత్రము చేసినవాటిని నీవు నిషిద్ధమైనవాటినిగా ఎంచవద్దని మరల రెండవమారు ఆ శబ్దము అతనికి వినబడెను.”

16. “ఈలాగు ముమ్మారు జరిగెను. వెంటనే ఆ పాత్ర ఆకాశమున కెత్తబడెను.”

17. “పేతురు తనకు కలిగిన దర్శనమేమై యుండునో అని తనలో తనకు ఎటుతోచక యుండగా, కొర్నేలి పంపిన మనుష్యులు సీమోను ఇల్లు ఏదని విచారించి తెలిసికొని,”

18. “వాకిట నిలిచి యింటివారిని పిలిచి – పేతురు

**అను మారుపేరుగల సీమోను ఇక్కడ దిగియున్నాడా? అని అడిగిరి.**

**19. "పేతురు ఆ దర్శనమునుగూర్చి యోచించుచుండగా ఆత్మ - ఇదిగో ముగ్గురు మనుష్యులు నిన్ను వెదకుచున్నారు."**

**20. "నీవు లేచి క్రిందికి దిగి, సందేహింపక వారితో కూడ వెళ్లుము; నేను వారిని పంపియున్నానని అతనితో చెప్పెను."**

**(అ.కార్యములు 10:9-20).**

ఈ దర్శనము పిమ్మట సంఘము చెప్పునదేమనగా అ.కార్యములు 10వ అధ్యాయం తరువాత ధర్మశాస్త్రమందలి పవిత్రమైన ఆహారమును తెలుపు అధ్యాయములు అకస్మాత్తుగా మృతమైనవి లేదా తీసివేయబడినవి, అంతేగాక యిప్పుడు పాములు, తేళ్ళు, పందులు, గొంగళిపురుగులు మొదలైనవవాటితో సహా మనిషి కోరినవన్నియు యధేచ్ఛగా తినవచ్చును. అయితే, దర్శన భావమును గూర్చి కేఫా తెల్పినది యిదికాదు. అందుకు భిన్నమైన దానిని తెలిపాడు.

కేఫా దర్శన మందుండగా, వెళ్ళి, కొర్నేలికి సువార్తను బోధించుమని ఆత్మ అతనికి తెలిపింది. దీని ద్వారా కేఫా గ్రహించినదేమంటే దర్శన మందలి వివిధరాకాల జంతువులు లోకమందలి అనేక దేశాలను చూపుచున్నవి. ఏ మానవుడు కూడా నిషేదింపదగినవాడుగా గాని అపవిత్రమైన వాడు అనిగాని ఎంచగూడదు. అని అతడుగ్రహించాడు.

**28. "అప్పుడతను - అన్యజాతి వానితో సహవాసము చేయుటయైనను, అట్టి వాటిని ముట్టుకొనుట యైనను**

**యూదునికి ధర్మము కాదని మీకు తెలియును. అయితే ఏ మనుష్యుడును నిషేదింపదగిన వాడనియైనను, అపవిత్రుడనియైనను చెప్పకూడదని దేవుడు నాకు చూపించియున్నాడు."**
**(అ.కార్యములు 10:28).**

గమనించండి, కేఫాయొక్క ఉద్దేశ్యము అయోమయం కలుగజేస్తున్నది. ఇతర దేశాల వారికి బోధించకూడదని ధర్మశాస్త్రము నిషేధించుట లేదు. అది దానిని ప్రోత్సహించుచున్నది. అయితే కేఫా సూచిస్తున్న చట్ట మేమిటి?

కేఫాకు కలిగిన యీ దర్శనము ఆహారమును గూర్చికాదు. మనుష్యులను గూర్చి వచ్చిన దర్శనమది. ఈ దర్శనములో కేవలం ఆహారం మాత్రమే చూపించుటకు గల కారణమేదనగా, యూదా బోధకుల కల్పితమైన ఆహారంను గూర్చిన, సహవాసములను గూర్చిన చట్టములను ఈ రీతిగా దేవుడు త్రోసి వేయుచున్నాడు. లేఖనములు మానవులను, సంఘుజీవులుగా వుండాలని సలహాయిస్తున్నాయి.

ఒకడు, తాను ఎవరితో సహవాసము చేస్తాడో వారిలాగే అతడు మారిపోతాడు అని లేఖనము చెబుతున్నది. లోకముతో స్నేహము చేయువాడు, చెడిపోవునని చెప్పబడుతోంది (సామెతలు 13:20) ఈ కారణముల చేత యెహోవాను సేవింపని వారితో సహవాసము చేయరాదని సూచిస్తుంది.

ముఖ్యముగా హెబ్రీయుల సంస్కృతిలో తినుట, త్రాగుట అనునవి వారికి చెందిన కార్యక్రమాలలో అత్యంత ప్రాముఖ్యమైనవి. అందువలన, సామాన్యంగా మంచి పద్దతి ఏమంటే విశ్వాసులు కానివారితో తినుటను విసర్జించటం. అలాచేయనట్లయితే విశ్వాసులుకూడా అవిశ్వాసులయ్యే ప్రమాదముంది. కొంతమంది దీనిని ద్వేషించారు. అయితే దీనిని గ్రహించుట

అంత కష్టం కాదు. ఎందుకనగా సువార్త కొన్నిచోట్ల ప్రబలముగా వ్యాప్తినొందుచున్నప్పుడు విశ్వాసియైనవాడు, అవిశ్వాసితో కలిసి తినుచు, త్రాగుచున్నట్లయితే అట్టి ప్రచారము పేలవమవుతుంది.

అందువలన అరబ్బీ బోధకులు దానిని దక్షిణ రాజ్యములందు సామాన్య నిబంధనగాను పిమ్మట పారంపర్యాచారముగాను చేసియున్నారు. అన్యులతో కలిసిమెలసి యుండరాదనెడి నిబంధను వారికి బోధించుట కంటె, యూదులైన వారు యూదులు కాని వారితో భుజించగూడదనెడి నిబంధనను వారికి విధించారు. ఇది నేటికిని ఆదేశాలలో ఆచరణలో యున్నది.

యూదా బోధకులు విధించిన మానవనిర్మిత నిబంధన వలన, సువార్తను యూదులు కానివారి మధ్య స్వేచ్ఛగా బోధించుట అంత సౌలభ్యం కాదు అని కేఫా భావించివుంటాడు. సకల లోకమునకు సువార్త ప్రకటించాలని యేసు ఆదేశించిన ఆ కార్యమును నెరవేర్చుటకు కేఫాను ఇది అడ్డుకొనివుంటుంది.

**18. ''అయితే యేసు వారి యొద్దకు వచ్చి పరలోకమందును, భూలోకమందును నాకు సర్వాధికారము యియ్యబడియున్నది.**

**19. " కాబట్టి మీరువెళ్ళి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి. తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తీస్మమిచ్చుచు,"**

**20. "నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతోకూడ ఉన్నానని వారితో చెప్పెను."**

**(మత్తయి 28:18–20).**

కొర్నేలి యూదులకు ఎన్ని మేలులు చేసినప్పటికీ, ఆయన యూదా మతములోనికి అధికారికంగా ప్రవేశింపలేదు. (రోమీయుడుగానే ఉండిపోయాడు). రబ్బీయులచే నిర్మితమైన చట్టము కేఫావంటి యూదులను కొర్నేలితో కలిసి తినుటకు, సహవాసము చేయుటకు ప్రతిబంధకముగా నిలిచినది. సువార్త యూదయా దేశమంతటా కేవలం ప్రచురపర్చుటకు మాత్రమే అయితే, అది ప్రచురింపబడినంత కాలము, ప్రతిబంధకము కాలేదు. ఒకసారి యూదులకు సువార్త ప్రచురింపబడిన తర్వాత రబ్బీయుల నూతన చట్టము వారి మధ్య అడ్డుగోడగా నిలిచింది. కావున అది తీసివేయబడాలి. రక్షణ భాగ్యము, పతనమైన ఆదాము కసంతతి యంతటికి వాగ్దానము చేయబడినందున, దేవుడు ఈ సువార్త సర్వ లోకమునకు సత్వరమే వ్యాపించాలని అభిలషిస్తున్నాడు. కాని లోకమందలి నివాసులు సువార్త నంగీకరించుటకు సిద్ధముగాలేరు, ఎందుకనగా ధర్మశాస్త్రమును మొదటినుండి అంగీకరించాలేమోనన్న భావంతో ఉన్నారు. అందువలన యావే అపొస్తలులను దైవావేశంతో నింపి వారితో సువార్తను సంఘములో అంగీకరించునట్లు శులభ శైలిలో వ్రాయించి, తద్వారా ప్రజలు తన కుమారుని త్యాగమును సులభంగా అంగీకరించునట్లు చేసెను. అప్పుడు రెండువేల సంవత్సరాలనంతరం పరమతండ్రియైన యావే, ఎఫ్రాయీము సంతతి వారికి సర్వ సత్యాన్ని అందించి అందు ఒక్కటొక్కటిగా వారంగీకరించునట్లు వారిని మేల్కొలిపాడు.

# పారంపర్యము మరియు సృజనాత్మకత సంఘర్షణ

## (Tradition and Inspiration Clash)

కొర్నేలి సువార్తను అంగీకరించుటతో ఎఫ్రాయీము సంతతి రెండువేల సంవత్సరాల సుదీర్ఘ పయనానంతరం స్వగృహానికి తిరిగి వచ్చుటకు తొలి అడుగువేసింది. అయితే కేఫా యెరూషలేముకు వచ్చినప్పుడు సున్నతి నొందని వారితో ఆహారమును భజించుట చట్టరీత్యా నేరమని అచ్చుటి వారు అభ్యంతర పరచిరి.

**1. "అన్యజనులును దేవుని వాక్యమంగీకరించిరని అపొస్తలులును యూదయ యందంతటనున్న సహోదరులును వినిరి."**
**2. "పేతురు యెరూషలేమునకు వచ్చినప్పుడు, సున్నతి పొందినవారు,**
**3. "నీవు సున్నతి పొందని వారియొద్దకు పోయి వారితో కూడా బోజనము చేసితివని అతనితో వాదము పెట్టుకొనిరి."**
**(అ.కార్యములు 11:1-3).**

వారితో వాదము పెట్టుకొనిన సమూహమును, "సున్నతీయులు" లేక "సున్నతినొందిన వారు" అని అందురు. ఈ సమూహమే అపొస్తలుల కార్యములు

పదిహేనవ అధ్యాయమునందలి వారు. వారిని గూర్చి రాబోవు అధ్యాయములలో తెలిసికొందము.

కేఫా రబ్బీయుల చట్టమును మీరినాడని, (ఆయన అక్కడికి వెళ్ళి అన్యులతో కలిసి భోజనము చేసెనని) వారభ్యంతరపడినప్పుడు, తనకు గల్గిన దర్శన భావమును గూర్చి తెలిపి, తన్ను తాను బలపర్చుకొనుచు, కొర్నేలి, అతని మనుష్యులు కూడా అపొస్తలులు పొందినటువంటి ఆత్మ వరములు పొందినారని చెప్పి, జరిగిన సంగతులను బట్టి వారినేలాగు దేవుడు నిలువబెట్టినాడో తెలిపినాడు.

ప్రవచనములన్నియు దేవుని రెండవ రాకడను వివరించుచున్నవి. బహుషా, కొర్నేలి 'మరలి వచ్చుచున్న ఎఫ్రాయీమీయుల అన్యులలో' మొట్టమొదటి వాడవ్వచ్చును.

**17. ''కాబట్టి ప్రభువైన యేసు క్రీస్తునందు విశ్వాసముంచిన మనకు అనుగ్రహించినట్లు దేవుడు వారికి కూడా సమాన వరము అనుగ్రహించి యుండగా, దేవుని అడ్డగించుటకు నేను ఏపాటి వాడనని చెప్పెను."**
**18. "వారు యీ మాటలు విని మీరేమియు అడ్డు చెప్పక అట్లయితే అన్యజనులకును దేవుడు జీవార్థమైన మారు మనస్సు దయచేసియున్నాడని చెప్పుకొనుచు దేవుని మహిమ పరచిరి."**
**(అ.కార్యములు 11:17, 18).**

"సున్నతీయులు" అను సమూహమును గూర్చి, వారి విశ్వాసమును గూర్చి మరి ఎక్కువగా వచ్చే అధ్యాయమందు తెలుసుకొందాము. అయితే వారు యేసుని నమ్మిన వారనియు, కేఫాకు, కొర్నేలితో జరిగిన సంభవములప్పుడు

అచటున్నవారు గనుక వారిని గూర్చి ముచ్చటించుట సముచితం. దానిని గుర్తుచేసుకొనుచూ యీ క్రింది వర్ణన గమనించుదము.

**19. "స్తెఫను విషయములో కలిగిన శ్రమనుబట్టి, చెదిరిపోయిన వారు యూదులకు తప్ప మరి ఎవనికిని వాక్యమును బోధింపక ఫెనీకే, కుప్ర, అంతియోకయ ప్రదేశముల వరకు సంచరించిరి."**

**20. "కుప్రీయులు కొందరును, కురేనీయులు కొందరును వారిలో నుండిరి. వీరు అంతియొకయికువచ్చి గ్రీసు దేశపువారితో మాట్లాడుచు ప్రభువైన యేసుని గూర్చిన సువార్తను ప్రకటించిరి."**

**21. "ప్రభువు హస్తము వారికి తోడైయుండెను గనుక నమ్మిన వారనేకులు ప్రభువు తట్టు తిరిగిరి."**

**22. " వారిని గూర్చిన సమాచారము యెరూషలేములోనున్న సంఘపు వారు విని బర్నబాను అంతియొకయ వరకు పంపిరి."**

**23. "అతడు వచ్చి దేవుని కృపను చూచి సంతోషించి, ప్రభువును స్థిరహృదయముతో హత్తుకొనవలెనని అందరిని హెచ్చరించెను.**

**24. "అతడు పరిశుద్ధాత్మతోను విశ్వాసముతోను నిండుకొనిన సత్పురుషుడు, బహు జనులు ప్రభువు పక్షమున చేరిరి.**

**25. "అంతట అతడు సౌలును వెదకుటకు తార్సునకు వెళ్ళి అతనిని కనుగొని అంతియొకయకు తోడుకొని**

**వచ్చెను."**

**26. "వారు కలిసి యొక సంవత్సరమంతయు సంఘములో ఉండి బహుజనులకు వాక్యమును బోధించిరి. మొట్టమొదట అంతియొకయలో శిష్యులు క్రైస్తవులనబడిరి."**

**(అ.కార్యములు 11:19-26).**

అపొస్తలుల కార్యములు 11వ అధ్యాయంలో శిష్యులు సాంప్రదాయ గ్రీకులకు సువార్తను బోధించుటకు తొలుతగా ప్రారంభించారు. ఇది చాలా సుందరమైన సిద్ధాంతమే కాని పరిపూర్ణము కాలేదు.

ఇరువదియవ వాక్యమును పరిశీలించినట్లయితే, శిష్యులు యూదులకు మాత్రమే సాక్ష్యమిచ్చుచున్నారని తెలుపుతుంది. క్రొత్త నిబంధనంతయు చిందర వందర చెందిన భాషవంటిది. దీనిలోని పరిపూర్ణమైన భావాన్ని గమనించినట్లయితే, శిష్యులు వారి యితర హెబ్రీయులతో వాక్యాన్ని పంచుకొంటున్నారని అవగతమవుతుంది. (బావము: ఇతర మతావలంబికులు, తోరా-జలస్ యూదులు).

మొదటగా పౌలు కూడా విశ్రాంతిదినమందు సునగోగుల కెళ్ళెడివాడు. కాబట్టి పదకొండవ అధ్యాయమందు నిజముగా జరిగిన దేమనగా, శిష్యులు ప్రప్రథమముగా, కలిసి సువార్తను బోధించిన వారు. "అంతియొకయ సునగోగులోని హెల్లెనీయులైన యూదులు."

సంఘము తెలుపు దాని కిది భిన్నంగావుంది.

అపొల్లొ దేవాలయానికి వెళ్లి, అక్కడగల క్రైస్తవులను కలుసుకొనుటకు మారుగా శిష్యులు యిక్కడొక చట్టబద్దమైన కార్యమును నిర్వహించారు. వారు అంతియొకయకు వచ్చినప్పుడు అక్కడగల స్థానిక సునగోగులో ఆరాధనలో

పాల్గొన్నారు. అక్కడ వారు హెల్లెనీయ యూదులకు సాక్ష్యమివ్వాలని తలంచారు. ఈ గ్రీకు యూదులు యేసుని అంగీకరించిన వారు. అందువలన వారిపై కూడా ఆత్మ కురిపింపబడింది.

హెల్లెనీయ యూదులు కొన్ని సమయాలలో గ్రీకు యూదులు అని పిలువ బడడానికి గల కారణము వారు ఎక్కువగా హెబ్రీ భాషను పరిగణలోనికి తీసికొనరు. యింకా చెప్పాలంటే, దీనిని వారు నేర్చుకొనరు కూడా. ఆదిమ భాషయైన హెబ్రీ భాషను నేర్యుకోవాలనెడి ఆవశ్యకత గలదని గ్రీకులెన్నడూ గుర్తించరు.

గ్రీకులకు హెబ్రీభాషను నేర్చుకోవాలన్న కుతూహలమున్నను, అది అంత ప్రాముఖ్యమైనది కాదనే దృక్పథంతో వుంటారు. సరియైన తర్జుమాతో కూడినది (ఉదా: గ్రీకు, సెప్టాజెంట్, లాటిన్ వాల్గెట్ మొదలగునవి) వచ్చువరకు లేదా వారికి తెలిసిన భాషలో వచ్చువరకు ఆగుతారు. దేవుడు తన నిజమైన భాషలో వ్రాయించిన గ్రంథమును ఆభాషలో చదవాలని, వ్రాయాలని నేర్చుకోవాలని ఎన్నడు తలంచరు. వారి దృష్టిలో గ్రీకు భాష హెబ్రీ భాషకంటే మెరుగైనది. అంత సమున్నతమైనది – అని వారి భావన. అందువలన హెబ్రీయులు వారిని గ్రీకులని పిలిచారు.

హెబ్రీ భాషపై ఎటువంటి మక్కువలేనందున, హెబ్రీ భాషలోని కొన్ని పదములకు ఇతర భాషలలోని పర్యాయపదములను పొందుపర్చుచున్నారు. అందువలన 'క్రీస్తు' అను గ్రీకు మాటకు (క్రీస్తు అను పదము 'కృష్ణ' అను పదమునుండి తీయబడింది). హెబ్రీ భాషలోని మెస్సయ్యా అను పదమును ఉపయోగించుచున్నారు. ఈ పద ప్రయోగం వలన గ్రీకులు ఎట్టి యిబ్బందుల నెదుర్కొనలేదు.

హెల్లెనీయులు గాని క్రైస్తవ సంతతిగాని హెబ్రీ పదములకు సరిసమానమైన యితర భాషలలోని మాటలను ఉపయోగించుట సరియైనదిగానే

భావించుచున్నారు. హెబ్రీయులు యిట్టి అలవాటును తిరోగమనచర్య అని అనుచున్నారు. మనము గుర్తుంచుకోవలసిన దేమంటే అప్పుడు నూతన నిబంధనకు చెందిన నజరేనియన్ రచయితలందరు యూదులే. యూదులు వారి ఆచార ప్రకారం మిగిలిన వారినందరిని తగినంత దూరంలో నుంచారు.

అంతియొకయలోని సునగోగులలో హెల్లెనీయులను సంధించుటెందుకో మనమూహించగలం. వారిని సంధించినప్పుడు హెల్లెనీయులపై గూడ పరిశుద్ధాత్ముడు కుమ్మరింపబడినాడు.

ఈ సంభవము అప్పటి నవీన క్రైస్తవులలో కొంత అలజడిరేపినప్పటికిని, క్రైస్తవ సమాజములలో ఇశ్రాయేలు దేశమును స్వంతత్రించుకోవాలనెడి ఆశను రెకెత్తించింది. అయితే తొలి శతాబ్దమందు, ఇది నిజమైన వార్తయేయైనదందున పౌలు యీ క్రింది విధముగా వ్రాశాడు.

**26. "యేసుక్రీస్తు నందు మీరందరు విశ్వాసమువలన దేవుని కుమారులైయున్నారు."**
**27. "క్రీస్తులోనికి బాప్తిస్మముపొందిన మీరందరు క్రీస్తును ధరించు కొనియున్నారు."**
**28. "ఇందులో యూదుడని గ్రీస్తుదేశస్థుడని లేదు, దాసుడని స్వరతంత్రుడని లేదు, పురుషుడని స్త్రీ అని లేదు; యేసు క్రీస్తునందు మీరందరును ఏకముగా ఉన్నారు."**
**29. "మీరు క్రీస్తు సంబంధులైతే ఆ పక్షమందు అబ్రాహాముయొక్క సంతానమైయుండి వాగ్దాన ప్రకారము వారసులైయున్నారు."**
**(గలతీ 3:26-29).**

ఇక్కడ, పౌలు హెల్లేనీయుల లేదా హెబ్రీయుల ఆరాధనా విధానమును సూచించుట లేదు. పౌలు యూదుడని మనం గ్రహించాలి. ప్రాణులన్నియు వాటిజాతి ప్రకారం పిల్లలను పెట్టననియు (ఆదికాండము 1వ అధ్యాయం) యూదులకు తెలుసు గనుక, సంతానము తల్లిదండ్రులను పోలియుండునని వారికి ఖచ్చితంగా తెలియును. నేటికీ సాంప్రదాయ యూదులు దీనిపై శ్రద్ధవహిస్తున్నారు.

అయితే దీనికి భిన్నంగా, యషువా యొక్క అర్పణ ఏబేధము లేకుండా యూదులనేమి, గ్రీకువారినేమి, అన్యులనేమి అందరినీ వాగ్దానము క్రిందికి తెచ్చునని పౌలు వ్రాయుచున్నాడు.

బబులోను నుండి వచ్చిన వారు, వారి సంతతిని ఆ దేశంలోని అన్యుల అలవాట్ల కాలుష్యం నుండి కాపాడుకొనుట కెంతయో శ్రమించారు. గ్రీకు యూదుల సహోదరులనుండి వేరుచేయుటకు కూడా చాలా బాధలుపడినారు (వారి పితరులు ధర్మశాస్త్రమునందు ఎక్కువ విధేయత చూపకపోవుటయేగాక బబులోనును వదిలి వచ్చుటకు కూడా మక్కువ చూపలేదు). అంతియేగాక, హెబ్రీయులు గ్రీకు వారిని నేరుస్థులవలె పరిగణించెడివారు, ఎందుకంటే గ్రీకు వారు యెహోవా ధర్మశాస్త్రమును మీరిన వారుగనుక.

నవీన సమాజములో పెద్దలు నేరస్థులుగా జీవించినట్లయితే, ఆ కుటుంబమందలి వారి బిడ్డలు గూడా నేరస్థులుగానే పరిగణింపబడుచున్నారు. అందువలన బిడ్డలు గతం నుండి వేరుగా మంచి జీవితం జీవించుచున్నట్లయితే, దేవుడు వారిని తప్పకుండా కాపాడును. అలాగే మనలను కూడా. పౌలు మనకు తెలపాలని తలపోసినది కూడా ఇదియే.

అందువలన యూదుల మతగురువులు చెడ్డ కుటుంబములకు చెందిన వారితో (ధర్మశాస్త్రమును తృణీకరించినవారు) కలిసి అన్నపానములు పుచ్చుకొనరాదని, వారితో కలువరాదని బోదించుచున్నారు. అట్టి యూదులకు యిటువంటి సహవాసము యూదుల ధర్మశాస్త్రము నిషేధించుచున్నది. ఈ

చట్టములు చాలా బలముగలవైనందున కేఫాకూడా అయోమయంలోపడి, పౌలు, బర్నబాసులు ఏమిచేయుదురోనని కనిపెట్టియున్నాడు.

**11. "అయితే కేఫా అంతియొకయకు వచ్చినప్పుడు అతడు అపరాధిగా తీర్చబడెను గనుక,"**
**12. "నేను ముఖాముఖిగా అతనిని ఎదిరించితిని, ఏలయనగా యాకోబు నొద్దనుండి కొందరు రాకమునుపు అతడు అన్యజనులతో భోజనము చేయుచుండెను. గాని వారు రాగానే సున్నతి పొందిన వారికి భయపడి వెనుకతీసి వేరైపోయెను."**
**13. "తక్కిన యూదులును అతనితో కలిసి మాయవేషము వేసుకొనిరి. గనుక బర్నబాకూడా వారి వేషధారణముచేత మోసపోయెను."**
**14. "వారు సువార్త సత్యము చొప్పున క్రమముగా నడచుకొనకపోవుట నేను చూచినప్పుడు, అందరి ఎదుట కేఫాతో నేను చెప్పినదేమనగా, నీవు యూదుడవైయుండియు యూదులవలె కాక అన్యజనుల వలెనే ప్రవర్తించు చుండగా, అన్యజనులు యూదులవలె ప్రవర్తింపవలెనని ఎందుకు బలవంతము చేయుచున్నావు?"**
**(గలతీ 2:11-14).**

ఎవరి పితరులు ఆజ్ఞాతిక్రమము చేసిరో వారితో అన్నపానములు చేయరాదని రబ్బీయుల నియమము. అయితే వారు ప్రత్యేకమైన బల్లయొద్ద

భుజింపవచ్చును.

అయితే సమస్య ఏమంటే, అన్యులు, హెల్లెనీయులు ఎవరి మారుమనస్సును బట్టి దేవుడు వారిని నిబంధన పరిధిలోనికి అహ్వానించుచుండగా, కేఫా, రబ్బీయుల నియమము చొప్పున, వారి కొరకు ప్రత్యేకమైన బల్లవేయించు టెందులకు? (ప్రత్యేకమైన బల్లయొద్ద భుజించుట) .

మరిముఖ్యముగా కొర్నేలికి సువార్తను బోధించిన అనంతరం కూడా యిట్టి నియమమునేల పాటించుచున్నాడు?

కేఫా ఆత్మచేత నింపబడినవాడైనప్పటికి ఆయన కూడా సామాన్య మానవుడే. సున్నతి పొందిన వారిని శంకించడానికి మానవుడిగా భయపడినాడు.

తరువాతి రెండు అధాయయములను పరిశీలించినచో, సున్నతి పొందినవారు నమ్మకము కలిగిన పరిశయ్యులలో నొక తెగ. (సనాతన యూదులకు ముందున్నవారు). వారు యేసుని మెస్సయాగా అంగీకరించినవారు. అయినను, క్రియల మూలముగానే రక్షణ గలదని నమ్ము యూదుల ధర్మశాస్త్రమును గైకొనెడివారు. కూతుహలమైన సంగతి మరొకటి ఏమంటే, ఆధునిక సనాతన యూదులు చాలామంది రహస్యంగా యషువాను నమ్ముచున్నారు. అలాగే చాలామంది మెస్యయ్యాను నమ్ము యూదులు కూడా ఆవిధంగానే నమ్ముచున్నారు.

రెండవ అధ్యాయమును గమనించినట్లయితే, సున్నతీయుల వారి సిద్ధాంతములు అరబ్బీ బోధకుల బోధకు, చాలాసార్లు యేసుక్రీస్తు పలుకులు కూడా వ్యతిరేకముగానున్నాయి. ధర్మశాస్త్రమునకు, కొన్ని వాటికవే వ్యతిరేకంగా కన్పట్టుచున్నవి.

మనం గమనించినట్లయితే, యషువా అరబ్బు బోధకుల పారంపర్యాచారములను పాటించినను వారి మాటలు ఆత్మావేషముతో నిండినవి కావని మనకు తెలుసు. ఇవి యూదా బోధకుల నియమాలు. కొన్ని సార్లు ధర్మశాస్త్రమునకు ఇవి వ్యతిరేకంగా వుంటాయని యషువా సెలవిచ్చుచున్నాడు.

1. “ఆ సమయమున యెరూషలేమునుండి శాస్త్రులును, పరిశయ్యులును యేసునొద్దకు వచ్చి,”

2. “నీ శిష్యులు చేతులు కడుగుకొనకుండ భోజనము చేయుచున్నారే వారెందు నిమిత్తం పెద్దల పారంపర్యాచారములను అతిక్రమించుచున్నారని అడిగిరి.”

3. “అందుకాయన మీరును మీ పారంపర్యాచారము నిమిత్తమై దేవుని ఆజ్ఞను ఎందుకు అతిక్రమించుచున్నారు?”

4. “తల్లిదండ్రులను ఘనపరచుమనియు, తండ్రినైనను తల్లినైనను దూషించువాడు తప్పక మరణముపొందవలెననియు దేవుడు సెలవిచ్చెను.”

5. “మీరైతే ఒకడు తన తండ్రినైనను, తల్లినైనను చూచి, నావలన నీకేది ప్రయోజనమగునో అది దేవార్పితమని చెప్పిన ఎడల అతడు తన తండ్రినైనను, తల్లినైనను ఘనపరచనక్కరలేదని చెప్పుచున్నారు.”

6. “మీరు మీ పారంపర్యాచారము నిమిత్తమై దేవుని వాక్యమును నిరర్థకముచేయుచుచున్నారు.”

7. “వేషధారులారా–”

8. “ఈ ప్రజలు తమ పెదవులతో నన్ను ఘనపరచుదురు గాని వారి హృదయము నాకు దూరముగా నున్నది. 9. మనుష్యులు కల్పించిన పద్ధతులు దైవోపదేశములని బోధించుచు వారు నన్ను వ్యర్థముగా ఆరాధించుచున్నారు.”

(మత్తయి 15:1-9).

ఈ లేఖన భాగమందు యషువా ధర్మశాస్త్రమునకు వ్యతిరేకముగా మాట్లాడుచున్నాడని సంఘము మనకు బోధించుచున్నది. ఇది చాలా కఠినమైన సంగతి. నిజం చెప్పాలంటే యషువా పెద్దల పారంపర్యాచారమునుండి ధర్మశాస్త్రమును కాపాడుచున్నాడు. ఈ బోధకుల నియమాలను, క్రైస్తవ పెద్దలు కూడా అనుసరించుచున్నారన్నది సత్యము.

యూదులు యషువాను తిరస్కరించుటకుగల మరో కారణము, ఏదనగా పితరుల గుణలక్షణములు గల్గియుండుట కష్టమేమి కాదని యషువా బోదించుచున్నాడు. ఆయన బోధనల ప్రకారం చివరి నిమిషమందైనను, ఎఫ్రాయిము నిబంధనలోనికి తిరిగివచ్చుట సాధ్యమే. ఆ విధముగా చివరి నిమిషంలో తిరిగివచ్చినను, యూదులకువలెనే, ఎఫ్రాయిమీయులు కూడా శాశ్వతమైన యీవులలో సరిసమాన భాగస్థులగుదురు.

**1. ఏలాగనగా-పరలోకరాజ్యము ఒక ఇంటి యజమానుని పోలియున్నది. అతడు తన ద్రాక్షతోటలో పనివారిని కూలికి పెట్టుకొనుటకు ప్రొద్దున బయలుదేరి,**
**2. దినమునకు ఒక దేనారము చొప్పున పనివారితో ఒడబడి, తన ద్రాక్షతోటలోనికి వారిని పంపెను.**
**3. తరువాత అతడు దాదాపు తొమ్మిది గంటలకు వెళ్లి సంత వీధిలో ఊరక నిలిచియున్న మరికొందరిని చూచి,**
**4. మీరును నా ద్రాక్షతోటలోనికి వెళ్ళుడి, యేమి న్యాయమో అది మీకిత్తునని వారితో చెప్పగా వారును వెళ్ళిరి.**

5. దాదాపు పండ్రెండుగంటలకును, మూడు గంటలకును, అతడు మరల వెళ్లి, ఆలాగే చేసెను.

6. తిరిగి దాదాపు అయిదు గంటలకు వెళ్ళి, మరికొందరు నిలిచియుండగా చూచి-ఇక్కడ దినమంతయు మీరెందుకు ఊరకనే నిలిచియున్నారని వారిని అడుగగా,

7. వారు ఎవడును మమ్మును కూలికి పెట్టుకొనలేదనిరి. అందు కతడు-మీరును నా ద్రాక్షతోటలోనికి వెళ్ళుడనెను.

8. సాయంకాలమైనప్పుడు ఆ ద్రాక్షతోట యజమానుడు తన గృహనిర్వాహకుని చూచి-పనివారిని పిలిచి, చివర వచ్చినవారు మొదలుకొని మొదట వచ్చిన వారివరకు వారికి కూలి ఇమ్మని చెప్పెను.

9. దాదాపు అయిదు గంటలకు కూలికి కుదిరినవారు వచ్చి ఒక్కొక దేనారముచొప్పున తీసికొనిరి.

10. మొదటి వారు వచ్చి తమకు ఎక్కువ దొరకుననుకొనిరి గాని వారికిని ఒక్కొక దేనారముచొప్పుననే దొరకెను.

11. వారది తీసికొని - 12. చివర వచ్చిన వీరు ఒక్కగంట మాత్రమే పనిచేసినను, పగలంతయు కష్టపడి యెండబాధ సహించిన మాతో వారిని సమానము చేసితివే అని ఆ యింటి యజమానుని మీద సణుగుకొనిరి.

13. అందుకతడు వారిలో ఒకని చూచి-స్నేహితుడా,

**నేను నీకు అన్యాయముచేయలేదే, నీవు నాయొద్ద ఒక దేనారమునకు ఒడబడలేదా?**

**14. నీ సొమ్ము నీవు తీసికొని పొమ్ము, నీ కిచ్చినట్టే కడపటవచ్చిన వీరికిచ్చుటకును నాకిష్టమైనది,**

**15. నా కిష్టమువచ్చినట్టు నా సొంత సొమ్ముతో చేయుట న్యాయము కాదా? నేను మంచివాడనైనందున నీకు కడుపుమంటగా ఉన్నాదా? అని చెప్పెను.**

**16. ఆ ప్రకారమే కడపడివారు మొదటి వారగుదురు, మొదటివారు కడపటివారగుదురు.**

**(మత్తయి 20:1-16).**

బబులోను నుండి తిరిగివచ్చుటలో ఎన్నో త్యాగాలను చేసి ఎంతో సహనము చూపి, ఎన్నో శ్రమలు, హింసలు, అన్యాయాలు, క్రైస్తవ దండయాత్రలను (తమ సోదరుడైన ఎఫ్రాయీము చేతిలో) ఎదుర్కొనవలసివచ్చిన యూదా జనాంగమునకు ఈ సందేశము నచ్చదు.

# అది గ్రీకు సృజనాత్మక ఆలోచనయా?
## (Was it a Greek Inspiration?)

అ.కార్యములు 11వ అధ్యాయము 22వ వచనములోని హెల్లెనీయ యూదుల ఎన్నికకు సంబంధించిన వర్తమానము తొలుత యెరూషలేములోని అపొస్తలులకు తెలియపర్చబడింది.

ఆ తరువాత అపొస్తలుడైన కేఫా, పౌలు, బర్నబాలు ఏవిధముగా పనిచేయుచున్నారో చూచుటకై అంతయొకయకు వచ్చినప్పటికి ఆయన అక్కడికి సరాసరి రాలేదు. అంతేగాక ఆయన మిగిలిన అపొస్తలులు, ముందుగా బర్నబాను అక్కడికి పంపించుటకై నిర్ణయించిరి.

**19. స్తెఫను విషయములో కలిగిన శ్రమను బట్టి చెదరిపోయినవారు యూదులకు తప్ప మరిఎవరికిని వాక్యము బోధింపక ఫెనీకే, కుప్ర, అంతియొకయ ప్రదేశముల వరకు సంచరించిరి.**
**20. కుప్రీయులు కొందరును, కురేనీయులు కొందరును వారిలో యుండిరి. వీరు అంతియొకయకువచ్చి గ్రీసు దేశపు వారితో మాట్లాడుచు ప్రభువైన యేసును గూర్చిన సువార్త ప్రకటించిరి.**
**21. ప్రభువు హస్తము వారికి తోడైయుండెను గనుక నమ్మిన వారనేకులు ప్రభువు తట్టు తిరిగిరి.**
**22. వారిని గూర్చిన సమాచారము యెరూషలేములో నున్న సంఘము వారు విని బర్నబాను అంతియొకయ**

**వరకు పంపిరి.**

**23. అతడు వచ్చి దేవుని కృపను చూచి సంతోషించి ప్రభువును స్థిర హృదయముతో హత్తుకొనవలెనని అందరిని హెచ్చరించెను.**

**24. అతడు పరిశుద్ధాత్మతోను, విశ్వాసముతోను నిండుకొనిన సత్పురుషుడు. బహు జనులు ప్రభువు పక్షమున చేరిరి.**

**25. అంతట అతడు సౌలును వెదకుటకు తార్సునకు వెళ్ళి అతనిని కనుగొని అతియొకయకు తోడుకొనివచ్చెను.**

**26. వారు కలిసి ఒక సంవత్సరమంతయు సంఘములో వుండి బహుజనులకు వాక్యమునుబోధించిరి. మొట్టమొదట అంతియొకయలో శిష్యులు క్రైస్తవులనబడిరి.**

**(అ.కార్యములు 11:19–26).**

అపొస్తలులు తమకు తాము అంతియొకయకు వెళ్ళకుండా బర్నబాను పంపించటం ఎవరికి అవగతము కాదు. అందుకెన్నో హేతువులుండవచ్చును. అపొస్తలులు విద్యావిహీనులైన హెబ్రీయులు. సునగోగులలో నేర్చికొనెడినయిన హెబ్రీ, మరియు అరబ్బీ భాషలు తప్ప మరో భాష తెలియదు.

యూదులు అహంభావులుగనుక, అన్యుల భాషలను నేర్చుకొనుట కిచ్చయించరు. వారిది దైవికమైన భాషయని, దానిని మాత్రమే అభ్యషించాలనెడి దృక్పథము కలిగిన వారు. అంతకు ముందే బర్నబా గ్రీకు భాష మాట్లాడి యున్నందువలన శిష్యులతనిని పంపించాలని ఆలోచనచేసిరి. హెల్లేనీయులతో

అతడు సులభంగా సంభాషించి వర్తమానము నందించగలడని భావించారు.

అంతియొకయకు వచ్చిన పిమ్మట, అక్కడ ఎంతో దైవావేశపూరితుడైన గ్రీకులను చూచి తానెంతో ముద్దుడయ్యాడు. పిమ్మట అక్కడ నుండి తార్షీకు (దక్షిణ టర్కీ) అపొస్తలుడైన పౌలు కొరకు వెళ్ళనైయున్నాడు. పౌలు (విద్యావంతుడైనందున) కొంత గ్రీకును కూడా నేర్చుకొనివుండవచ్చును. బర్నబా, పౌలులు కలసి దాదాపు మరుసటి సంవత్సరమంతా వారితో గడిపి హెల్లేనీయులైన వారికి హెబ్రీయుల ఆరాధనా విధానాన్ని బోధించారు.

మతావలంభికులైన యూదులు (నజరేనీయులు, అపొస్తలులు) లేఖనములను హెబ్రీ భాషలోగాని, అరబ్బీ భాషలో గాని వ్రాయుచుండిరి. అపొస్తలుల కార్యములు 11:26 వాక్యమందు ప్రత్యేకంగా వ్రాయబడింది. ఇక్కడ అపొస్తలులు మొట్టమొదటగా గ్రీకు భాష ప్రకారం అంతియొకయలోని వారు మొదటి క్రైస్తవులు అని పిలువబడినారు.

## 26. మొట్టమొదట అంతియొకయలో శిష్యులు క్రైస్తవలనబడిరి. (అ.కార్యములు 11:26).

ఈ లేఖన భాగాన్ని అతిసులభంగా నమ్మదగు సమాచారమని సంఘము బోధిస్తుంది. కాని నిజమైన శిష్యుడెప్పుడు దానిని కఠినంగానే చూస్తాడు.

ఏలోహీము పలికిన దేవోక్తులు యూదుల పరము చేయబడెను (అనగా ఆధ్యాత్మిక హెబ్రీయులు)

**"అట్లయితే యూదునికి కలిగిన గొప్పతనమేమి? సున్నతి వలన ప్రయోజనవేమి? ప్రతి విషయమందును అధికమే. మొదటిది దేవోక్తులు యూదుల పరము**

**చేయబడెను"**
**(రోమా 3:1, 2)**

ఈ దిగువ పరిశీలించినచో యూదులు మాట్లాడిన భాష హెబ్రీ భాష. అలాగైన శిష్యులెందుకు గ్రీకువారని పిలువబడుచున్నారు?

లేఖనములు దైవావేశము వలన కలిగినవని నమ్ముచున్నప్పుడు, అందులో ఏభాగము కూడా అనుకొనని రీతిగా చేర్చబడలేదు. దానిలో ఏ ఒక్కటియు మానవుని వినోదార్థము చేర్చబడలేదు. ప్రతి పదము కూడా పరిపూర్ణ సిద్ధికొరకే వ్రాయబడింది. అందువలన అ.కార్యములు 11:26 వచనములోగల భావమేమి?

ఈ ధర్మశాస్త్ర నిబద్ధికులైన హెబ్రీశిష్యులు సునగోగు భాషలైన హెబ్రీ మరియు అరబ్బీ భాషలు తప్ప తక్కిన ఏభాషలను వారు ఉద్దేశ్యపూర్వకంగానే నేర్చుకొనరు. (అన్యభాషలన్నియు తప్పుల తడకగ వుంటాయన్నది వారి ఉద్దేశ్యం). మతపరంగా గ్రీకు పదమును వాడుటను వారు తిరస్కరిస్తుండగా, అంతి యొకయలో వారు గ్రీకు పదముతో ఎందుకు పిలువబడినారు?

అపొస్తలుడైన పౌలు ఎందువలన అట్టి జగుప్సాకరమైన నిర్ణయాన్ని తీసికొనినాడో మనకు తెలియదు. అంతియొకయలో శిష్యులను గ్రీకు పదముతో సంభోదించుట ఆత్మకు యిష్టమాయెనని మనకు తెలుపుటకు గలకారణములు:

1. అపొస్తలులు వారియొక్క వాడుక భాషగా హెబ్రీభాషనుగాని/లేదా అరబ్బీ భాషనుగాని వాడుతూ యుండవచ్చును, మరియు

2. నూతన నిబంధన వ్రాతలు ఆత్మావేశముతో హెబ్రీభాషలోగాని/లేదా అరబ్బీ భాషలోగాని యుండవచ్చును, మరియు

3. హెల్లెనీయులైన యూదులు గ్రీకు భాషలో మాట్లాడేవారు

4. ఏమిజరిగినదో, దానిపై పరిష్కారముకాని రహస్యమేదైన

యున్నయెడల, దానిని ఆత్మ రెండువేల సంవత్సరాలనంతరం పరిష్కరించుటకు విడిచియుండవచ్చు.

అ.కార్యములు 11వ అధ్యాయం యషువ ఆరోహణమైన దాదాపు 10 సంవత్సరాలనంతరము వ్రాయబడియుండవచ్చును. అప్పుడు యూదులు వారి నిత్యావాడుక భాషగా గ్రీకు భాషనే ఉపయోగించుచున్నట్లయితే, గ్రీకు భాష హెబ్రీభాషవలెనే వారికి వినుటకు శ్రవణానందకరంగా వున్నట్లయితే శిష్యులు తమంత తామే అ.కార్యములు 11వ అధ్యాయంనకు ముందే క్రైస్తవులని పిలువబడియుండెడివారు.

పశ్చిమదేశ సంఘము తెలుపుచున్నరీతిగా, గ్రీకు భాష వారు అనునిత్యము ఉపయోగించు వాడుక భాషగా మొదటి శతాబ్దపు యూదయ ప్రాంతమందున్నది. కాని అది చరిత్రకు వ్యతిరేకముగానున్నది. యోసేపు గ్రీకు భాష మాట్లాడాడు. కారణం ఆయన తాను రాజకీయంగా ఎదగాలని దానిని నేర్చుకొన్నాడు. ఆయన దినములలో, యితర యూదుల కంటె అత్యున్నత స్థాయి విద్యను సముపార్జించాడు. ఆయన తన కార్య క్రమములన్నియు ఎక్కువగా గ్రీకు భాషలో వ్రాసినప్పటికి, చదువను, వ్రాయను నేర్చిన అతికొద్ది మంది యూదులలో తానొకడనని ఆయన వ్రాశాడు. అయినను ఆయన దానిలో అనర్గళంగా మాట్లాడలేకపోయేవాడు. హెబ్రీయులు, గ్రీకు భాషను నేర్చుకోవడానికిష్టపడేవారు కారని ఆయన తెలుపుచున్నాడు:

> **“యూదులకు సంబంధించిన విషయాలలో నేను వారికంటే ఎక్కువగా చదివానని వారు ఒప్పుకుంటున్నను, గ్రీకు భాషను నేర్చుకోవడానికి నేనెంతో కష్టపడవలసివచ్చింది. ఆభాషలోని మూల సూత్రాలను నేర్చుకోవడం కష్టమే అయ్యింది. నేను ఎంతో**

**కాలం నుండి నాస్వంతభాష మాట్లాడుటకు అలవాటు పడియున్నాను గనుక, నేను గ్రీకును తగిన రీతిగా ఉచ్ఛరించలేకపోయేవాడిని. మా దేశ పరిస్థితిని బట్టి చూస్తే యితర దేశ భాషలను నేర్చుకొనెడి వారలను అంతగా ప్రోత్సహించదు. వారి కాలంలో ఆ సంభాషణ ఎంతో సరళంగా మృదువుగా వుండేది. కనుక ఈ ఇతర భాషను అభ్యషించటం ఒక సామాన్యమైన విషయంగా వారు నిర్ధారించేవారు.**

**(ఫ్లేవియస్ జోసఫస్, జ్యూస్ యాంటికిటీస్, బుక్ 20, చాప్టర్ 11, 2వ పేరాగ్రాఫ్).**

విద్యావేత్తగా చూచినను, (గ్రీకు భాషను నేర్చుకొనుటలో ఎంత శ్రమపడినప్పటికినీ) ఆ భాషను ఉచ్చరింపవలసిన రీతిలో దానిని ఉచ్చరింపలేక పోయేవాడు. అటువంటప్పుడు, విద్యావిహీనులైన చేపలు పట్టు జాలరులు, అప్పుడే నాజరీన్ అపొస్తలలుగా స్థిరపడుచున్నవారు దానినే విధంగా ఉచ్చరింపగలరు? దానిని నేర్చుకొనుటకు ఇష్టముకాని లేదా సమయమునుగాని ఎలా కలిగి యుండగలరు? అటువంటి నజరేనీయులు వారు వ్రాసిన పత్రికలను, వారు పలుకలేని, చదువను వ్రాయను తెలియని భాషలో వ్రాశారంటే మనం నమ్మగలమా?

కాబట్టి విద్యావిహీనులైన యూదా అపొస్తలులు వారు వ్రాసిన పత్రికలను వారికి తెలిసిన భాషలో అనగా హెబ్రీ లేదా అరబ్బీ భాషలలో వ్రాసివుంటారు అని భావించటం సమంజసము కాదా?

లేఖనములు దైవిక భాషయైన హెబ్రీభాషలో సవ్యంగా వ్రాయబడినదని యూదులు నమ్ముచున్నారు. లేదా దాని అనుబంధ భాషయైన అరబ్బీలోనైనా

వ్రాయబడివుంటుందని నమ్ముచున్నారు. ఈ హేతువు చేత సునగోగులలో వాడుకలోగల అధికారభాష హెబ్రీ భాష లేదా అరబ్బీ భాష.

నజరేనీయులు కూడా యూదులే. వారు అప్పుడప్పుడు సునగోగులలో పత్రికలను పెద్దగా చదవమని కోరబడుతుంటారు. అట్టి సమయాన పత్రికలన్నియు హెబ్రీలోగాని, అరబ్బీలోగాని వ్రాయబడియుండాలి.

అపొస్తలులు గ్రీకు భాషలో తమ పత్రికలను వ్రాసినట్లయితే అంత నిర్మాణాత్మకంగా వాటిని ఎంచేవారు గాదు. మరియు వాటిని సునగోగులలో చదివెడి వారుగాదు.

అందువలన అపొస్తలులు తమ పత్రికలను మొదట హెబ్రీభాషలోగాని, అరబ్బీ భాషలోగాని వ్రాసివుంటారు. వాటిని వెంటనే గ్రీకులోనికి అనువదించే ప్రక్రియను ఆపివుండరు. దానికి రుజువు, వైద్యుడైన లూక, పౌలు యొక్క ఒక పత్రికను గ్రీకు భాషలో అనువదించటం. ఆ అనువాదం వెంటనే చేయటం జరిగింది.

డెడ్ సీ స్క్రోల్స్ లోని ఎక్కువ భాగం (మొదటి శతాబ్దమందు వ్రాయబడినవి) హెబ్రీలోను, కొంత అరబ్బీ భాషలోను వ్రాయబడింది. కొద్ది భాగం మాత్రమే గ్రీకులో వ్రాయబడింది. ఆ భాగం ద్వారా మనం, గ్రీకు భాష యేసుకాలంలో అనుదిన వాడుక భాషకాదని తెలుసుకొనుచున్నాము.

పెక్కుమంది విద్వావేత్తలు అరేబియా భాషలోనొక భాగమైన 'సిరియా అరబ్బీ' అనునది, గలలియా ప్రాంతమందు వాడుక భాషగానున్నదని అంగీకరిస్తారు. ఈ భాష అపొస్తలులు ఎక్కువ మందిచే మాట్లాడబడుభాష. హెబ్రీభాష దేవాలయ మందను సునగోగులలోను వాడబడు భాషగా చేయబడింది. ఈ హేతావుచేత హెబ్రీ భాష యెరూషలేము పట్టణమందును, పరిసర ప్రాంతములందును బహు విరివిగా మాట్లాడబడింది.

యషువా ఆయన శిష్యులు మాట్లాడిన భాష 'సిరియా అరబ్బీ'

విద్యావేత్తలతో అంగీకరించబడింది. ఈ రెండు భాషలు వేరైనప్పటికీ, ఈ వైపు మాట్లాడు వ్యక్తి అవతలివైపు వక్త మాట్లాడు భాషను అర్థం చేసుకొనెడివాడు. ఈరెండు భాషలు సమ్మేళనమైనందున, ఈ రెండు భాషలను సునగోగులలో ఉపయోగించెడివారు.

అదే నిజమయినట్లయితే యెరూషలేములోని హెబ్రీ భాష మాట్లాడు వారు కెఫాను గుర్తించి యషువా యొక్క శిష్యుడుగా ఆయన భాష వినుట ద్వారా ఎందుకు గుర్తించలేకపోయారు? (ఆయన భాష అరబ్బీ భాష అయివుంటుంది).

## 70. అతడు మరల నేను కాననెను. కొంతసేపైన తరువాత దగ్గర నిలిచియున్నవారు మరల పేతురును చూచి నిజముగా నీవు వారిలో ఒకడవు నీవు గలిలయుడవు గదా అనిరి (మార్కు 14:70)

తూర్పు సంఘమందు పురాతన కాలము నుండి అరబ్బీ భాషలో క్రొత్త నిబంధన గ్రంథముంది. అది యాదృశ్చికము కాదు. అరబ్బీ భాష మాట్లాడు కేఫా వద్దనుండి వారా గ్రంథాన్ని పొందారని తూర్పు సంఘం చెప్పుచున్నది. అది నిజమో కాదో యిప్పుడు అప్రస్తుతం, కాని పురాతన మందలి అరబ్బీ భాషలోని క్రొత్త నిబంధన గ్రంథమొకటి యిప్పటికిని నిలిచి యుండి కొన్ని దశాబ్దాల కాలము నుండి వాడుకలో నున్నది.

గలలీయుడైన యషువా, ఆయన శిష్యులలో చాలామంది అరబ్బీ మాట్లాడినారు. అనేక మంది చర్చినాయకులు (పాపియా, ఇరేనియా, ఆరిజిన్, యూష్‌బియస్, ఎఫిఫానియస్, జెరోమ్ మొదలగువారు) కూడా అరబ్బీ మాట్లాడగలరు. అపొస్తలుడైన మత్తయి యెరూషలేము నుండి వచ్చియుండ

వచ్చును. తొలిసారిగా తన పత్రికను హెబ్రీలోనే ప్రారంభించాడు, పిమ్మట అది యితర భాషలలోనికి అనువదింపబడింది. యూస్బియాస్ మాట్లాడుతూ,

**మత్తయి హెబ్రీ భాషలోనే తన పదములను కూర్చుకొనినాడు. ఆయన సమర్థుడు గనుక ప్రతిమాటను తర్జుమా చేసుకొనినాడు.**
**(పాపియాస్ 150–170 CE , యెసుబియాస్ చేత చెప్పబడిన మాటలు, Eccl. Hist 3:39)**

ఎరేనియస్ మాట్లాడుతూ,

**మత్తయి హెబ్రీ భాషలో ఒక శుభ సందేశాన్ని వ్రాసియిచ్చాడు**
**(ఇరేనియస్ 170 CE, Against Hist 3:1)**

ఆరిజిన్ మాట్లాడుతూ,

**మొట్టమొదటి సువార్త వ్రాయబడింది మత్తయి ద్వారా. ఆయన వృత్తి రీత్యా పన్నులు వసూలుచేయు సుంకరి. ఆ పిమ్మట యెస్సయ్యా అయిన యేషువాకు శిష్యుడయ్యాడు. దానిని ఆయన యూదులలోని విశ్వాసులతో దానిని వారి స్వంత భాష హెబ్రీ భాషలో వ్రాయించి ప్రచురించాడు**
**(ఆరిజిన్ సిర్కా 210 CE , యూస్బియాస్ Eccl. Hist**

**6:25).**

మత్తయి సువార్త తొలుత హెబ్రీ భాషలోనే వ్రాయబడినదనుటకు ఎన్నియో ఆధారాలున్నవి. దీనిని జాగ్రత్తగా ఆలోచించినచో సరియైన అర్థం వస్తుంది.

మత్తయి యెరూషలేము నుండి వచ్చినవాడైతే, ప్రారంభంలో ఆయన భాష హెబ్రీ అయివుంటుంది. ఎందుకనంటే దేవాలయ పరిసరప్రాంతమందు అనుదిన వాడుక భాష హెబ్రీయే. కాబట్టి ఆయన దానిని, హెబ్రీలో వ్రాయుట సహజమే.

సంఘ నాయకులైన అలెగ్జాండ్రియాకు చెందిన క్లిమెంట్, యూసబియాన్, మరియు జెరోము మున్నగువారు, అపొస్తలుడైన పౌలు కూడా తన పత్రికను హెబ్రీయులకు గ్రీకులో కాక హెబ్రీలో వ్రాసాడు అని చెబుతుంటారు.

> **హెబ్రీ పత్రికను తొలుత హెబ్రీలో వ్రాసి పిమ్మట గ్రీకుకు అనువదించారు. హెబ్రీయులకు వ్రాసిన పత్రిక తొలుత పౌలు ద్వారా హెబ్రీయులకు హెబ్రీ భాషలో వ్రాయబడింది. తరువాత లూకా ద్వారా తర్జుమా చేయబడి గ్రీకుల మధ్య విడుదల చేయబడింది. (అలెగ్జాండ్రియాకు చెందిన క్లిమెంటు, హైపొటైపోసస్, యూసబియాన్ Eccl. Hist 6:14:2)**

> **పౌలు హెబ్రీయుడే గనుక హెబ్రీలో వ్రాసెను. అది ఆయన మాతృభాష. అనర్గళంగా మాట్లాడగలిగిన భాష. ది ఎంత శీఘ్రముగా హెబ్రీ భాషలో వ్రాయబడిందో, అంత**

**శీఘ్రగతిన గ్రీకు భాషలోనికి అనువదింపబడింది (జెరోము 382 CE, 'ఉదహరింపదగు మనుష్యుల జీవితాలు', 5వ పుస్తకం)**

ఇంకా ఎన్నో దృష్టాంతములు గలవు. కాని ఇలా చాలా పేజీలు నింపుకుంటూపోవటంకన్నా మనకు మనమే ఒక చిన్న ప్రశ్న వేసుకొందాం: హెబ్రీ మాట్లాడగల దేశీయ శ్రేణి వక్త, (సౌలులాగా), హెబ్రీయులకు ఎందుచేత గ్రీకు భాషలో వ్రాసాడు? అసలు ఆ తలంపే అర్ధరహితంగా వున్నది; ఎందుకంటే, మరిముఖ్యంగా నూతన నిబంధన యొక్క ప్రాచీన ప్రతులు, అపొస్తలుల మాతృ భాషయైన అరమేక్‌లో నున్నవి గనుక; మరియు ప్రాచీన కాలము నుండి కూడా యిది వాడుకలోనే యున్నది.

నూతన నిబంధన వ్రాతలు, వ్యాకరణరీత్యాకూడా హెబ్రీ భాషలోను, అరబ్బీ భాషలోను సక్రమముగానేయున్నప్పటికీ, అవి అప్పుడప్పుడు గ్రీకులో చేయబడిన తప్పులుతడక తర్జుమాగా అగుపడుతుంది. ఉదాహరణకు, గ్రీకులు ఎప్పుడుకూడా "మరియు", "కొరకు" అను పదాలు వాక్య ప్రారంభమున ఉపయోగించరు. కాని హెబ్రీ, అరబ్బీ భాషలలో యివి అంగీకరించబడతాయి. ఉదాహరణకు,

**9. అప్పుడు జనులందరు యెహోవా నామమును బట్టి ఏకమనస్కులై ఆయనను సేవించునట్లు, నేను వారికి పవిత్రమైన పెదవులనిచ్చెదను" (జెఫన్యా 3:9)**

నూతన నిబంధన గ్రంథము గ్రీకు భాషలో అంగీకరింపబడలేక

పోవుటకు యింకా ఎన్నో భాషపరమైన యితర కారణాలున్నాయి. అంతేగాక మత్తయి సువార్త గ్రీకు భాషలో వ్రాయబడినదనుటకు రుజువుగా సంఘము మత్తయి సువార్తలో ఒక భాగమును వాడుదురు. సంఘ ఫాదిరిలు కూడా, మత్తయి సువార్త వాస్తవంగా హిబ్రూలో వ్రాయబడినదని చెబుతుండగా, ఇది ఈ విధంగా వ్రాయబడటం ఆసక్తికరమైన విషయం. దానిని మరొకసారి పరిశీలిద్దాం.

> **15. అందుకాయన మీరైతే నేను ఎవడనని చెప్పుకొనుచున్నారని వారినడిగెను.**
> **16. అందుకు సీమోను పేతురు, నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువని చెప్పెను.**
> **17. అందుకు యేసు సీమోను బర్‌యోనా నీవు ధన్యుడవు. పరలోకమందున్న నా తండ్రి యీ సంగతి నీకు బయలుపరచెనేగాని నరులు నీకు బయలుపర్చలేరు.**
> **18. మరియు, నీవు పేతురువు. ఈ బండమీద నా సంఘమును కట్టుదును. పాతాళలోక ద్వారములు దాని ఎదుట నిలువనేరవని నేను మీతో చెప్పుచున్నాను (మత్తయి 16:15-18)**

'మెస్సయ్యాకు విరోధియైన పోపు' అనెడి అధ్యాయములో చూచినట్లుగా, కేఫా అను పదము గ్రీకు భాషలో 'పెట్రోస్' అనబడుతోంది. దీనికి భిన్నంగా, యషువా తన సంఘమును బండమీద కట్టుదును అనుచున్నాడు, అనగా గ్రీకులో అది 'పెట్ర.' మన వాదనను సమర్థించుకొనుటకు ఈ గ్రీకు మాటను తీసుకొనుచున్నప్పటికీ, ఈ లేఖన భాగము పోపు యొక్క అపొస్తలుల క్రమము

అను ఉద్దేశ్యమును బలపరచదు. ఇది ఏమని చెబుతున్నదంటే, యషువా ఎవరన్నది వెల్లడిచేయబడిన (17వ వచనం చూడుము) ఆ దైవిక ప్రత్యక్షత అనెడి బండ (పెట్ర) మీద తన సంఘమును కట్టుచున్నాడు అని తెలుపుతోంది. 'బండ' మీద అనుటకు ఇది పూర్తి భావమైయున్నది.

అపొస్తలుల క్రమమును గూర్చిన సంఘ వాదన గ్రీకులో కూడా అసంబద్ధముగానున్నది. గ్రీకు భాషలో వాడబడిన పదముల క్రమము (పెట్రో/పెట్ర) గమనించినప్పుడు నూతన నిబంధన గ్రంథము గ్రీకు భాషలోనే వ్రాయబడి యున్నదని సంఘము నమ్ముచున్నది. పురాతన మత్తయి గ్రంథ ప్రతులను పరిశీలించినట్లయితే ప్రాచీన హెబ్రీ ప్రతులలో కూడా యిట్టి పద ప్రయోగములు ఉన్నాయని ఎరిగినట్లయితే ఈ వాదన పేలవమగును.

షెమ్ – టోవ్ హెబ్రీ మత్తయి గ్రంథమందు 'రాయి' అనుమాటకు (eh-ven) అనియు 'నిర్మించుట' అను మాటకు (ev-neh) అనియు పదజాలము వాడబడింది.

**18. మరియు నీవు పేతురువు (కేఫా–eh-ven). యీ బండమీద నా సంఘమును కట్టుదును (ev-neh). పాతాళ లోక ద్వారములు దాని ఎదుట నిలువనేరవని నేను నీతో చెప్పుచున్నాను**
**(మత్తయి 16:18)**

'డ్యుటిల్లెట్' – హెబ్రీ మత్తయి గ్రంథమందు యిట్టి పదబంధమునే చూడగలము. ఇక్కడ కేఫా – అను పదము పురుషుని గాను, రాయి అను పదము స్త్రీగాను చూపబడింది.

క్రైస్తవులకు చెందిన చరిత్రలన్నిటిలో గ్రీకు భాషయొక్క ప్రభావము

చాలా ఎక్కువగా కనబడుతుంటుంది. అందులో తన జనాంగముతో, హెబ్రీ భాష యిక అవసరములేని భాష అనియు, సువార్త యిప్పటికే విస్తృతముగా ప్రకటింపబడినదని తెలియబడుతుంది.

వారింకను తమతమ భాషలలో మాట్లాడుచున్నప్పటికిని, అన్యులును, హెల్లెనీయులును నూతన నిబంధనలోనికి రండియని అహ్వానిస్తూ ఎలోహీము తన కృపను వెల్లడిపరచుచున్నాడు. నూతన నిబంధనలోనికి వచ్చుటకు వారిలో పెక్కుమంది సువార్త విషయములో క్రైస్తవుల విధివిధానాలననుసరించాలని వారిలో వారే హెచ్చరించుకొనినారు. ఈ క్రైస్తవ విధివిధానం పూర్తిగా సరియైనది కానప్పటికి ధర్మశాస్త్రములోని అతి ప్రాముఖ్యమైన అంశం ఏమిటన్నది ఇంకను అది వారికి బోధిస్తూవచ్చింది.

అయితే క్రైస్తవ మూలమైన చరిత్ర అంతముకానున్నది. ఎఫ్రాయీము తిరిగి వచ్చుట కారంభించినందున, ఎలోహీము, వారినింకా తనకు సమీపముగా రమ్మని ఆహ్వానిస్తున్నాడు. ఆయన వారిని నిజమైన ధర్మశాస్త్రము వద్దకు మాత్రమేగాక వారిని శాశ్వతమైన దేవ భాషవద్దకు కూడా రమ్మని ఆహ్వానించుచున్నాడు.

# విశ్వమంతటిలో అత్యంత సుందరమైన దిగ్భ్రమము

## (The World's Most Beautiful Puzzle)

లేఖనము సృష్టి అంతటిలో మిక్కిలి ఆశ్చర్యకరమైన గ్రంథము. దీనిని చదివిన ప్రతిసారి ఒకేరచయిత (ఆత్మ) చేత రచింపబడిన గ్రంథముగానేకాక, చదివిన ప్రతిసారీ నిత్యనూతనంగా అనిపించుతుంది.

చిన్నకాగితం ముక్కలవలె గోచరించు ఈ లేఖనములు, విశ్వమంతటిలో మిక్కిలి ఆశ్చర్యాన్ని గల్గించు అద్భుతమని చాలామంది విద్యావంతులని సంభ్రమాశ్చర్యాలలో నింపుతుంది. అనేక నర్మగర్భాలతో 85–90 శాతం వరకు ముక్కలను కలిపినచో చివరకది ఏ రూపాన్ని దాల్చుతుందో నీవు ఊహించగలవు. ఎవరైనా 85–90 శాతం లేఖనముల ముక్కలను కలిపి పరిశీలించినచో, అది తల్లక్రిందులైన బొమ్మవలె నుంటుంది. దానిని మించిన వింత మరొకటిలేదు.

క్రైస్తవులు కూడా 85–90 శాతం వరకు మాత్రమే దానిని అర్థం చేసుకొంటున్నారు. ఆ కొద్ది మాత్రానికే వారు లేఖనములన్నింటిని క్షుణ్ణంగా గ్రాహ్యం చేసుకొన్నామనుకొంటారు. అందుచేత వారు మిగిలిన 10–15 శాతం భావాన్ని గ్రహించడానికిష్టపడరు. అలాచేసినందువలన వారలవాటుపడిన, తలక్రిందులుగా అలవాటుచేసుకొనిన భావాలను సరిచేసుకోవలసివుంటుంది.

శారీరకమైన సున్నతిని మెస్సయ్యా తీసివేశాడని నమ్ముచు సంఘము ఎంతో దృఢమైన నమ్మకంతో వుంది. అయితే (మోషే ధర్మశాస్త్రమందలి) సున్నతితో సహా మెస్సయ్యా ఎటువంటి ఆజ్ఞను కూడా కొట్టి వేయలేదని ఆ విధంగా ఎట్టి ప్రవచనం లేదని తేటతెల్లమవుతుంది. అంతేగాక దానికి యధార్థస్థితి భిన్నమయినది.

ధర్మశాస్త్రమును మనమింకను తప్పనిసరిగా గైకొనాలని లేఖనమందలి ఎన్నో యితర భాగములు తెల్పుచున్నవి. ఉదాహరణకు, ప్రకటన గ్రంథమందు ధర్మశాస్త్రమును గైకొనుచు, యేసుని విశ్వసించు వారే పరిశుద్ధులని తెలుపుతుంది.

**12. దేవుని ఆజ్ఞలను, యేసుని గూర్చిన విశ్వాసమును గైకొనుచున్న పరిశుద్ధుల ఓర్పు యిందులో కనబడును. (ప్రకటన 14:12)**

అయితే సంఘము అపొస్తలులకు ధర్మశాస్త్రమును తగిన రీతిగా మార్చి, మరల తిరుగ వ్రాయుటకు శక్తి సామర్థ్యాలున్నాయని తెలుపుచున్నది. మత్తయి సువార్తలోని ఒక లేఖన భాగాన్ని ఆధారముచేసుకొని 'అపొస్తలుల ఉత్తరాధికారము' అనెడి తమ వాదనను సమర్థించుకుంటోంది.

**17. అందుకు యేసు సీమోను బర్‌యోనా, నీవు ధన్యుడవు. పరలోకమందున్న నా తండ్రి నీకు ఈ సంగతి బయలుపరిచెనే గాని నరులు నీకు బయలుపర్చలేరు.**
**18. మరియు నీవు పేతురువు ఈ బండమీద సంఘమును కట్టుదును. పాతాళ లోక ద్వారములు దాని ఎదుట నిలువనేరవని నేను నీతో చెప్పుచున్నాను.**
**19. పరలోక రాజ్యము యొక్క తాళపు చెవులు నేను నీకిచ్చెదను. నీవు భూలోక మందు దేనిని బంధించుదువో అది పరలోక మందు బంధింపబడును. భూలోక మందు దేనిని విప్పుదువో అది పరలోకమందును విప్పబడునని అతనితో చెప్పెను.**

**(మత్తయి 16:17-19).**

ఈ వాక్య భాగమును ఈ రీతిగా తెలుపుచూ, "అపొస్తలులు దైవాంశసంభూతులని, వారికి భూమి మీద దేనినైనను బంధించుటకుగాని, విప్పుటకు గాని సామర్థ్యమున్నదని, పరలోకము దానిని సమర్థించునని అది యేసు యొక్క అధికారమని, చెప్పుచున్నది. "మెస్సయ్యాకు విరోధియైన పోపు" అను అధ్యాయమును పరిశీలించినచో దానియొక్క ఋజువైన తర్జుమా,

**19. నేను నీకు పరలోకపు తాళపు చెవినిత్తును. నీవు భూలోకమందు దేనిని బంధించుదువో, పరలోకమందు అప్పటికే బంధింపబడెనని, నీవు భూలోకమందు దేనిని విప్పుదువో అది అప్పటికి విప్పబడెనని చెప్పెను (మత్తయి 16:18).**

అపొస్తలులకు పరలోకసంబంధమైన వాటిని బంధించుటకు దైవికమైన శక్తి యివ్వబడలేదని తెలుస్తోంది. అంతేగాక అపొస్తలులు దేవుని పరిశుద్ధాత్మ స్వరమును విందురని, దేవుడు అప్పటికే వేరుపర్చిన వాటిని బంధింతురని తెలుస్తోంది.

ఈ వాక్యభాగము దేవుడు తన చిత్తము చొప్పున అప్పటికే న్యాయము తీర్చిన చట్టమును విడుదల చేయుటకు అపొస్తలులకు అధికారమివ్వలేదని విశదీకరిస్తుంది. అయితే వారు ఆయన చిత్తమునకు లోబడి ప్రవర్తింతురని మాత్రము విపులీకరిస్తుంది.

అయితే లేఖనములు సులభముగా అపార్థములతో వ్రాయబడుటకు అపొస్తలులను ఆత్మ ప్రేరేపించునని తెలుసుకొనుచున్నాము. ఈ రీతిగా వారిని

ప్రేరేపించుట రెండువేల సంవత్సరములకు పూర్వమే హూషేయ 6:2 లో తెల్పబడిన ప్రకారం, అపార్థములు నిలిచియుండునట్లు వ్రాయబడినవి.

సంఘము తాను గ్రహించిన భావాలు 85-90 శాతమును తప్పుగా వ్యాఖ్యానించుటవసరము. ఎందుకంటే యేసుకు సంబంధించిన సువార్త మిక్కిలి వేగవంతముగా భూదిగంతముల వరకు గ్రహించుటవసరము.

ధర్మశాస్త్రములోని ఏ ఆజ్ఞను కూడా మెస్సయ్యా కొట్టివేస్తాడని ప్రభోదించు ప్రవచనమేదియు లేదనునది నిజము. అంతేగాక యావే, 'తన ధర్మశాస్త్రములోని అత్యల్పమైనదైనను కొట్టి వేయబడదనియు, అలాగైన ఎడల ఇశ్రాయేలీయులు శాశ్వతముగా నిర్మూలనము చేయబడుదురని చెప్పుచున్నారు.

**36. ఆ నియమములు నా సన్నిధినుండ కుండ పోయినయెడల ఇశ్రాయేలు సంతతి వారు నా సన్నిధిని ఎన్నడును జనముగా వుండకుండ పోవును. ఇదే యెహోవా వాక్కు. యెహోవా సెలవిచ్చునదేమనగా పైనున్న ఆకాశ వైశాల్యమును కొలుచుటయు, క్రిందనున్న భూమి పునాదులను పరిశోధించుటయు శక్యమైన యెడల ఇశ్రాయేలు సంతానము చేసిన సమస్తమును బట్టి నేను వారినందరిని త్రోసివేతును. యెహోవా వాక్కుయిదే**

**(యిర్మియా 31: 36, 32)**

యూదులు నిజముగా దుర్మార్గులును, పాపులును అయినట్లయితే యావే వారిని శాశ్వతముగా నిర్మూలించి యూండేవాడని తెలుపుటకు సంఘము ఈ ప్రవచనమును ఉపయోగించుచున్నది. అయితే ప్రవచనమందు యిదొక

ఆటంకపర్చు బండగా నుండునని మనకు తెలియును. అంతేగాక యావే పలుచోట్ల, 'యాకోబు సంతతి ఎన్నటికి లయముకాదు' అని మనకు తెలుపుచున్నాడు,

**6. యెహోవానైన నేను మార్పులేని వాడను గనుక యాకోబు సంతతి వారైన మీరు లయము కలేరు (మలాకీ 3:6)**

నిచ్చెనను గూర్చిన యాకోబు కలలో, ఇశ్రాయేలీయులకు చెందిన అనేక గోత్రముల వారిని ఇశ్రాయేలు దేశమునకు తిరిగి తెత్తునని, వారికా భూమి యిత్తునని యాకోబుకు వాగ్దానము చేశాడు.

**15. యాకోబు బయెర్షాబా నుండి బయలుదేరి హారాను వైపుకెళ్లుచు, ఒక చోట చేరి ప్రొద్దుగ్రుంకినందున అక్కడ ఆరాత్రి నిలిచిపోయి, ఆ చోటి రాళ్ళలో ఒకటి తీసికొని తనకు తలగడగా చేసుకొని అక్కడ పండుకొనెను. అప్పుడతడు ఒక కలకనెను. అందులో ఒక నిచ్చెన భూమి మీద నిలువబడియుండెను. దాని కొన ఆకాశమునంటెను. దాని మీద దేవుని దూతలు ఎక్కుచు, దిగుచు నుండిరి. మరియు యెహోవా దానికిపైగా నిలిచి, నేను నీ తండ్రియైన అబ్రహాము దేవుడను. యిస్సాకు దేవుడనైన యెహోవాను. నీవు పండుకొనియున్న యీ భూమిని నీకును, నీ సంతానమునకును యిచ్చెదను. నీ సంతానము భూమి మీద లెక్కకు యిసుక రేణువుల వలెనగును. నీవు పడమటి తట్టును, తూర్పు తట్టును,**

**ఉత్తరపు తట్టును దక్షిణపుతట్టును వ్యాపించెదవు. భూమి యొక్క వంశములన్నియు నీ మూలముగాను, నీ సంతానము మూలముగాను ఆశీర్వదింపబడును. ఇదిగో నేను నీకు తోడైయుండి నీవు వెళ్ళు ప్రతి స్థలమందు నిన్ను కాపాడుచు యీ దేశమునకు నిన్ను మరల రప్పించెదను. నేను నీతో చెప్పునది నెరవేర్చు వరకు నిన్ను విడువనని చెప్పగా...**
**(ఆదికాండము 28:10-15)**

అయితే దేవుడు అబద్ధికుడు అని మనము తెలుపుటకు సన్నద్ధమైన యెడల, ఆయన జనులు యింకను యిక్కడేయున్నారు. ఆయన ధర్మశాస్త్రము యింకను వారిపైనున్నది.

కొందరు తలంచుచున్న రీతిగా క్రైస్తవులు ప్రవచనానుసారంగా, తప్పిపోయిన పది గోత్రముల సంతానముగా ఎంచినట్లయితే, ధర్మశాస్త్రమంతయు వీరికి పూర్తిగా వర్తించబడదు అని భావిస్తుంటారు. మెస్సయ్యా ధర్మశాస్త్రమందు అత్యల్పమైనది కూడా కొట్టివేయబడదు అని తెలిపినప్పటికి యేసు మరణ సమయమందు ధర్మశాస్త్రము మార్చబడెనని వీరు సాధారణంగా నమ్ముదురు. దీని విషయమై మనమేమందుము?

ఆదికాండము మొదటి అధ్యాయము ద్వారా జీవముగల సమస్త జీవులు వాటి జాతుల ప్రకారం సంతానాన్ని పొందునని తెలుసుకొనుచున్నాము. వారిలో యేసేపుకు అసెనతుకు కలిగిన సంతానము సంకరపరచబడిన జాతి. అయితే అసెనతు యొక్క అన్యమత యాజకత్వ పద్ధతులు ఎఫ్రాయిూమీయులలో ఆధ్యాత్మిక జీవితాన్నవలంభించే దృక్పథాన్ని కలిగియున్నప్పటికి హెబ్రీయేతర జీవితం జీవించునట్లు చేశాయి.

యెరోబాము యొక్క ఎఫ్రాయీము తమ ఆనందాలకనుకూలంగా ధర్మశాస్త్రాన్ని మార్చి వ్రాసుకోవాలని తలంచినట్లు మనకు తెలుసు. నిజమైన ఆరాధనగా దీనిని మార్చుకోవాలనెడి కోర్కె వున్నప్పటికి, అది ఆవిధంగా వుండాలనే వారు కోరుకొన్నారు.

అందువలన ఎలోహీము ధర్మశాస్త్రాన్ని క్రైస్తవులు అంగీకరించుట కిష్టపడుటలేదు అని తెలుసుకొన్నప్పుడు అందులో ఆశ్చర్య పడనక్కర లేదు. వారందుకంగీకరించుట కంటే వారి యిష్టానుసారం ఆరాధించుటకే మొగ్గు చూపుతున్నారు. స్థూలంగా క్రైస్తవం అంటే యిదే.

అన్నింటికంటే, వారు అంగీకరించడానికిష్టపడని ధర్మశాస్త్ర భాగమేదైనా ఉన్నదనుకొంటే అది పురుషులలో పెద్దల సున్నతిని గూర్చియే. అపొస్తలుడైన పౌలు యొక్క పత్రికలను అపార్థము చేసుకొందురని కేఫా చెప్పిన రీతిగా క్రైస్తవ బోధకులు సున్నతి గూర్చి అపార్థము చేసికొని అది కొట్టివేయబడినదని చెబుతూ, వాటిని తప్పుగా వివరించుచున్నారు.

**15. మరియు మన ప్రభువు యొక్క దీర్ఘశాంతము రక్షణార్థమైనదని ఎంచుకొనుడి. ఆలాగు మన ప్రియసోదరుడైన పౌలు కూడా తనకు అనుగ్రహింపబడిన జ్ఞానము చొప్పున మీకు వ్రాసియున్నాడు.**

**16. వీటిని గూర్చి తన పత్రికలన్నిటిలోను బోధించుచున్నాడు. అయితే వాటిలోకొన్ని సంగతులు గ్రహించుటకు కష్టమైనవి. వీటిని విద్యావిహీనులు, అస్థిరులైనవారును తక్కిన లేఖనములను అపార్థము చేసినట్లు తమ స్వకీయ నాశనమునకు అపార్థము**

**చేయుదురు.**

**17. ప్రియులారా, మీరు యీ సంగతులు ముందుగా తెలిసికొని యున్నారు. గనుక మీరు నీతివిరోధుల తప్పు బోధవలన తొలగింపబడి మీకు కలిగిన స్థిర మనస్సును విడిచి పడిపోకుండా కాచుకొని యుండుడి.**

ఈ సమయములో అపొస్తలుల కార్యములు 21వ అధ్యాయమును మరచిపోకూడదు. యిక్కడ అపొస్తలుడైన యాకోబు, పౌలును ముఖాముఖిగా ఎదుర్కొంటున్నాడు. యెరూషలేములోని అపొస్తలులు సున్నతిపై, పౌలు వ్యతిరేకంగా బోధించినాడని, దాని విషయంలో, ధర్మశాస్త్రాన్ని గైకొనుటలో ప్రత్యక్షంగా నిరూపించుకొనవలయునని, ఆవిధముగా పౌలు మోషే ధర్మశాస్త్ర మంతయు సున్నతితో సహా తాను ఉన్నది ఉన్నట్లు బోధించుచున్నాడని ఇశ్రాయేలీయులందరు తెలుసుకొందురని సవాలుచేశాడు.

**20. వారు విని దేవుని మహిమ పరచి అతని చూచి-సహోదరుడా యూదులలో విశ్వాసులైన వారు ఎన్నివేలమంది ఉన్నారో చూచుచున్నావుగదా. వారందరును ధర్మశాస్త్రమందు ఆశక్తిగలవారు,**

**21. అన్యజనులలో ఉన్న యూదులు తమ పిల్లలకు సున్నతి చేయకూడదనియు మన ఆచారములచొప్పున నడవకూడదనియు నీవు చెప్పుట వలన వారందరు మోషేను విడిచిపెట్టవలెనని నీవు బోధించుచున్నట్టు వీరు నిన్ను గూర్చి వర్తమానము వినియున్నారు.**

**22. కావున మనమేమి చేయుదము నీవు వచ్చిన సంగతి**

**వారు తప్పక విందురు.**
**(అపొస్తలుల కార్యములు 21:20-22)**

ఈ వాక్య భాగము అపొస్తలుల కార్యములలో కలపబడుటకుగల కారణమేదనగా, పౌలు సున్నతికి వ్యతిరేకముగా బోధించుచున్నాడన్న నిజాన్ని అపొస్తలులు వినియున్నారని తెల్పుట కొరకు. కాని ఆ పుకారు వాస్తవం కాదని నిరూపించబడింది.

ఆయనపై వచ్చిన పుకార్లు వాస్తవము కాదని నిరూపించుకొనుట కొరకు పౌలు సున్నతితో సహా మోషే ధర్మశాస్త్రమంతయు గైకొనవలెననెడి వాదనను సమాజము ఎదుట నిరూపించుకొనుటయు అంతేగాక అతని యొక్కయు, మరియు నలుగురు మనుష్యుల యొక్కయు శుద్ధికార్యక్రమమును నిరూపించుకొనెను.

**23. కాబట్టి మేము నీకు చెప్పినట్టు చేయుము మ్రొక్కుబడియున్న నలుగురు మనుష్యులు మా యొద్ద ఉన్నారు.**
**24. నీవు వారిని వెంటబెట్టుకొనిపోయి వారితో కూడ శుద్ధిచేసికొని, వారు తలక్షౌరము చేయించుకొనుటకు వారికయ్యెడి తగులుబడి పెట్టుకొనుము; అప్పుడు నిన్ను గూర్చి తాము వినిన వర్తమానము నిజము కాదనియు, నీవు ధర్మశాస్త్రమును గైకొని యథావిధిగా నడుచుకొనుచున్నావనియు తెలిసికొందురు.**
**(అ.కార్యములు 21:23, 24)**

ఈ సంఘటన పౌలు యొక్క సువార్త సేవ ముగింపులో జరిగినది

కావున, ఈ లేఖనభాగములు మనకేమి తెలుపుచున్నవనగా, సున్నతి అనునది కొట్టి వేయబడినదని నిరూపించుటకై ఎవరైనా అపొస్తలుడైన పౌలు యొక్క రుజువును తార్కాణముగా చపినట్లయితే అట్టివాడు లేఖనములను తప్పు దోవపట్టిస్తున్నట్లే.

క్రైస్తవులు పదిహేనవ అధ్యాయమును (యెరూషలేము సభ) సున్నతి అనునది కొట్టివేయబడినదనుటకు చూపుదురు. ఎందుకనగా అపొస్తలుల కార్యములు అనబడు ఈ గ్రంథమును వ్రాసినది లూకా గనుక. సంఘము చెప్పునదేమనగా, అపొస్తలుల కార్యములు పదిహేనవ అధ్యాయములో అపొస్తలులు భౌతికమైన సున్నతి అన్యులకు వర్తించదని (కేవలం యూదులకు మాత్రమేనని) చెప్పిన దానిని గురించి వల్లింతురు.

వాస్తవముగా అపొస్తలుల కార్యములు పదిహేనవ అధ్యాయము ఈ రీతిగ బోధించుచున్నదా? దాని భావమేమి?

అపొస్తలుల నియమము ప్రకారము సున్నతి అనునది కేవలం యూదులకు మాత్రమే వర్తించినచో, యూదులు యింకను వాగ్దానబిడ్డలుగా గుర్తింపబడుటకిది అవకాశమిచ్చుటలేదా? యూదులయొక్క ప్రత్యేకత కొట్టివేయబడినది అన్న సంఘ సిద్ధాంతమునకు ఇది ఏవిధంగా బలపరుస్తోంది?

నిత్యనిబంధనకు వ్యతిరేకముగా అపొస్తలులు తమ నియమమును ప్రకటించిరా? సంఘముయొక్క ఈ వివరణ, సాతాను హవ్వతో మాట్లాడుచు, 'దేవునియొక్క ఆజ్ఞలన్నియు పాటించనక్కర లేదని' చెప్పిన అబద్దమును పోలియున్నదా?

# తోరా ధర్మశాస్త్రము మరియు మతబోధకుల పారంపర్యాచారము

## (Rabbinic Tradition and Torah Law)

'సున్నతీయులు' అను వర్గమునకు చెందినవారు యషువాను నమ్మువారని మనకు తెలుసు. ఎందుకనగా, 'కేఫా' కొర్నేలితో కలిగిన అనుభవాన్ని వివరించినప్పుడు అక్కడ వారున్నారు:

**2. పేతురు యెరూషలేమునకు వచ్చినప్పుడు సున్నతి పొందిన వారు,**
**3. నీవు సున్నతి పొందని వారి యొద్దకు పోయి వారితో కూడా భోజనము చేసితివని అతనితో వాదము పెట్టుకొనిరి.**
**(అ.కార్యములు 11:2,3).**

పేతురు అంతియొకయలో పౌలును, బర్నబాను దర్శించినప్పుడు అక్కడగల సున్నతీయులనుచూచి భయపడెను, ఎందుకనగా 'విశ్వాసులైన పరిశయ్యులు' యాకోబు పంపగా వచ్చినవారు (యాకోబు, ఆ కాలములో యెరూషలేము సమాజమునకు నాయకుడిగా వుండెను). దీనిని గూర్చి త్వరలో తెలుసుకొందురు.

**11. అయితే కేఫా అంతియొకయకు వచ్చినప్పుడు**

**అతడు అపరాధిగా తీర్చబడెను గనుక నేను ముఖాముఖిగా అతని నెదిరించితిమి.**
**12. ఏలయనగా యాకోబు యొద్దనుండి కొందరు రాకమునుపు అతడు అన్యజనులతో భోజనము చేయుచుండెను. గాని వారు రాగానే సున్నతి పొందిన వారికి భయపడి వెనుకతీసి వేరైపోయెను.”**
**(గలతీ 2:11–12).**

ఈ సున్నతీయులు మరియు అ.కార్యములు పదునైదవ అధ్యాయములో ‘కొందరు మనుష్యులు’ ఈ రెండు వర్గములవారు ఒక్కరే అని మనం భావించవచ్చు. వారి మధ్య వివాదంలో ఉన్న అంశం కూడా ఒక్కటే, అదే సున్నతి.

**1. కొందరు యూదయనుండి వచ్చి, మీరు మోషే నియమించిన ఆచారముచొప్పున సున్నతి పొందితేనేగాని, రక్షణపొందలేరని సహోదరులకు బోధించిరి.**
**2. పౌలునకును బర్నబాకును వారితో విశేశ వివాదమును, తర్కమును కలిగినప్పుడు, ఈ అంశము విషయమై పౌలును, బర్నబాయు తమలో మరికొందరును యెరూషలేమునకు అపొస్తలుల యొద్దకు, పెద్దల యొద్దకును వెళ్ళవలెనని సహోదరులు నిశ్చయించిరి.**
**(అ.కార్యములు 15:1,2).**

సంఘము చెప్పునదేమనగా పౌలు, బర్నబాలిరువురు, యీ విషయములో

'సున్నతీయులతో' విభేదించుటకుగల కారణమేదనగా, ప్రస్తుతము భౌతికమైన సున్నతి నాచరించనవసరం లేదని వారికి తెలియును. తొలుత, వినుటకు అదిమంచిగానే యున్నను, నిశితముగా పరిశీలించిన మీదట అది అంతగా సమంజసముగా లేదని తెలుస్తున్నది.

గడచిన అధ్యాయమునుండియు (సంఘ కాపరి ఎపిఫానియస్ వ్రాతల ద్వారా) మనకు తెలిసినదేమనగా, ప్రారంభమునుండి గడచిన నాల్గవ శతాబ్దము వరకు నజరేనీయులు సున్నతిని, ఆచరించుచూనే యున్నారనియు, చివరకు రోమా క్రైస్తవులు దానిని కొట్టివేయువరకు దానిని ఆచరించిరి అని మనకు తెలుయుచున్నది.

> **"నేటి వరకు వారు యూదుల కట్టబడలయిన సున్నతి, సబ్బాతు నాచరించుట మొదలగు వాటిని ఆచరించుట చేత, నిజక్రైస్తవులకు వారు వేరైయుండిరి. (సంఘకాపరి ఎపిఫానియస్, సిద్ధాంత గ్రంథము, "ఎగైనిస్ట్ హెరిసీస్" పనారియన్ 29, 7, పేజి నెం 42, 402)**

గలతీ రెండవ అధ్యాయమందు పౌలు కూడా వ్రాయుచు, సున్నతి అనునది యాకోబు ద్వారా అనగా యెరూషలేము మహాసభ ద్వారా వచ్చినదని చెప్పుచున్నాడు:

> **12. అయితే కేఫా అంతియొకయకు వచ్చినప్పుడు, అతడు అపరాధిగా తీర్చబడెను గనుక నేను ముఖాముఖిగా అతని ఎదిరించితిని. ఏలయనగా**

**యాకోబు నొద్దనుండి కొందరు రాకమునుపు అతడు అన్యజనులతో భోజనము చేయుచుండెను గాని వారు రాగానే సున్నతి పొందిన వారికి భయపడి వెనుక తీసి వేరైపోయెను.**
**(గలతీ 2:12).**

సున్నతి అను దానిని యషువా శిలువ మీద కొట్టివేసెననుటకు యిదొక ఋజువని అపొస్తలుల కార్యములు 15వ అధ్యాయమునుటంకిస్తూ, సంఘము చెప్పుచున్నది. దీని ప్రకారము, సంఘపు నిర్ణయమే నిజమయినచో (భౌతిక సున్నతి పొందుట కొట్టివేయబడెనని), యెరూషలేము మహా సభవారిచే పంపబడినవారు యిది పౌలు ఏమాత్రం విశ్వసించని సిద్ధాంతమని బోధించుచుండగా పౌలు వారిని ఖండించుటకుగల కారణమేమి. అయితే ఇది సరియైనది కాదు, ఎందుకనగా పౌలు మరియు నజరేనీయులు కూడా భౌతిక సున్నతిని గూర్చి బోధించుచున్నట్లుగా మనము చూడగలము.

అయితే నజరేనీయులు సున్నతిని అలవాటు ప్రకారము ఆచరించుచునే యుండి మనలను అయోమయస్థితిలో పడవేయుచున్నారు. పౌలునకును, సున్నతీయులకును హృదయవిదారకమైన ఒక సమస్య తలెత్తింది. అది భౌతికమైన సున్నతి కాకపోయినట్లయితే అది మరేమిటి?

నూతననిబంధన శూన్యస్థితిలో అభివృద్ధిచెందినట్లుగా నమ్మవలసినదని క్రైస్తవులకు బోధించటం జరిగినది. కాని అది నిజముకాదు. నూతన నిబంధన తొలుత మొదటి శతాబ్దపు భక్తిపరులైన యూదులచే వ్రాయబడింది. ఈ కారణము వలననే క్రొత్తనిబంధన అంతయు పెక్కు క్రైస్తవులను అపార్థములోనికి నడిపించు పలుపదములచే నిండియున్నది. దానిని మనసునందుంచుకొని, తొలి శతాబ్దపు యూదాస్థితిగతులను మనస్సునందుంచుకొని మనము నూతన నిబంధనను

విపులీకరించాలి.

పౌలు యాకోబుల వాదననుబట్టి భౌతిక సున్నతి యింకను నిలిచియున్నదా లేదా అని తెలిసికొనుట సాధ్యమేనా? ఈ సున్నతి తీసివేయ బడినదనుటకు ఏదయినా సిద్ధాంతపరమైన సాంకేతిక వివరణ యున్నదా? లేక దానిని ఆచరించదగును అనుటకేదైనా నిరూపణ యున్నదా?

రబ్బానీయుల నియమాలు, నిర్మాణాత్మకాల గురించి వాదించి, వివరణాత్మకంగా తెలుసుకొనుటకు యూదులు గంటలకొలది సమయాన్ని వాదనలలో గడుపుతారని అందరికి తెలుసు. సనాతన యూదామతము, దానికి ముందుగల పరిశయ్యుల మతముల ప్రకారం రబ్బానీయుల నియమానుసారం ఎవడైనను ధర్మశాస్త్రమును క్లుప్తంగా ఆచరించినను, లేదా ధర్మశాస్త్రమును సరియైన పద్ధతిలో ఆచరించకపోయినను, అనగా ధర్మశాస్త్రమును సంపూర్ణంగా నెరవేర్చనిచో అతడు రక్షింపబడడు.

అలాగైతే అన్యులైన వారు సున్నతిని ఆచరించకూడదు అన్నది సున్నతీయుల వాదనకాదు కాని,(పౌలు దానితో ఏకీభవించివుంటాడు గనుక) అన్యులైన వారు మత గురువుల నియమానుసారం తు.చ.తప్పకుండా సున్నతి పొందవలెను మరియు వారు యూదుల ఆరాధనలో పాలుపొందటం గురించి వారి వాదనయైయున్నదా? (దీనిని పౌలు వ్యతిరేకించాడు) అసలు వారి వాదన దేనిగురించి అన్నది రాబోయే అధ్యాయంలో గురించి తెలుసుకుంటాం.

ప్రముఖ క్రైస్తవ కల్పనకథకు విరుద్దంగా, సున్నతి పొందుట అనునది యిప్పుడు గోచరముగాని మొదటి శతాబ్దపు క్రీస్తు సంఘములోని ఒక భాగానికి ముంగుర్తుగానున్నది. ఈ సున్నతి సిద్దాంతాన్ని తామెరిగియున్నామని, పరిశయ్యుల ద్వారా నేర్చుకొనియున్నామని సున్నతీయుల సమూహం యింకా నమ్ముతూనే యుంది. యషువా మెస్సయ్యా అయినప్పటికి (ఆయన చెదరిపోయిన పదిగోత్రముల వారిని తిరిగి సమీకరిస్తాడని) రక్షణ అనునది కేవలం ఒక వ్యక్తి

యొక్క క్రియల మూలముగా మాత్రమే సిద్ధించునని పరిశయ్యులు వీరికి బోధించిరి.

ఇది నేటి నవీన క్రైస్తవునికి అనగా రక్షణ తన క్రియలు మూలముగా కలుగునని నమ్మువారికి వ్యతిరేకముగా యుండి యుండవచ్చును. పరిశయ్యులు వారి అనుచరుల కెంత బలంగా దీనిని బోధించారో గమనించినట్లయితే ఈ సున్నతిని గూర్చిన తప్పుడు సిద్ధాంతం, ఏరీతిగా వీరిలో యింత ప్రబలంగా వ్యాపించిందో సులభంగా గ్రాహ్యం అవుతుంది.

ఈనాటి సనాతన యూదులు నూతన నిబంధనను నమ్మిన పరిశయ్యుల యొక్క ఆధ్యాత్మిక సంతతి. వారిపేరు మార్చబడినను, వారి వంశం మాత్రము మార్పులేనిదైయున్నది. అందువలన మొదటి శతాబ్దమందు పరిశయ్యులు దేనిని నమ్మి ఆచరించారో దానినే వారి సంతతి (సనాతనులు) ఇప్పుడు నమ్ముచున్నారు.

నేటి సనాతనులు, ఒకవ్యక్తి యూదుడు (ఇశ్రాయేలీయుడు) అయితేనే గాని రక్షణ కలదని నమ్ముచు తోరా ధర్మశాస్త్రమందలి విధులను సక్రమముగా నెరవేర్చినట్లయితే రక్షింపబడునని నమ్ముచున్నారు. అందువలన సనాతన యూదుడు తోరా ధర్మశాస్త్రాన్ని సక్రమంగా నెరవేర్చవలెనని నమ్ముచు, దానిగూర్చి నొక్కి వక్కాణించుచున్నాడు.

సనాతనుడైన బోధకుడు, ధర్మశాస్త్రాన్ని సక్రమంగా నెరవేర్చ వలయుననిన, యూదులు వచించన రీతిగాను, దానిని గైకొనుటలో తీసికొనదగు ప్రతిచర్యను చెప్పబడిన వాటిలో తు.చ.తప్పకుండా ఆచరించవలెను. అందుకు ఏమాత్రము భిన్నముగా జరిగినను, అది సక్రమముగా పాటించబడలేదని భావము.

రాబోయే అధ్యాయములో చూపబడురీతిగా ధర్మశాస్త్రమును సక్రమముగా నెరవేర్చుటలో అప్పుడు తప్పనిసరిగా పాటించవలసిన వాటిని యషువ తన శిష్యులకు తెలిపిన రీతిగా పాటించుచు, తోరా ధర్మశాస్త్రమునకు వ్యతిరేకముగా నుండకుండా వాటిని నిర్వహించవలెను. అయితే, ఎప్పుడైనా, ఎక్కడైనా తోరాతో రబ్బానీయుల నియమములు విభేదించునో, అట్టిచోట మానవ నిర్మితమైన యీ

నియమములు తప్పులే. మత్తయి పదిహేనవ అధ్యాయమును గమనించుడి:

**1. ఆ సమయమున యెరూషలేమునుండి శాస్త్రులును, పరిశయ్యులును, యేసునొద్దకు వచ్చి**
**2. నీ శిష్యులు చేతులు కడుగుకొనకుండ భోజనము చేయుచున్నారే. వారెందు నిమిత్తము పెద్దల పారంపర్యాచారమును అతిక్రమించుచున్నారని అడిగిరి.**
**3. అందుకాయన, మీరును మీ పారం పర్యాచారము నిమిత్తమై దేవుని ఆజ్ఞను ఎందుకు అతిక్రమించుచున్నారు?**
**4. తల్లిదండ్రులను ఘనపరచుమనియు, తండ్రినైనను, తల్లినైనను దూషించువాడు తప్పక మరణము పొందవలెననియు దేవుడు సెలవిచ్చెను.**
**5. మీరైతే ఒకడు తన తండ్రినైనను తల్లినైనను చూచి నావలన నీకేది ప్రయోజనమగునో అది దేవార్పితమని చెప్పిన ఎడల అతడు తన తండ్రినైనను, తల్లినైనను ఘనపరచనక్కర లేదని చెప్పుచున్నారు.**
**6. మీరు మీ పారంపర్యాచారము నిమిత్తమై దేవుని వాక్యమును నిరర్థకము చేయుచున్నారు.**
**(మత్తయి 15:1-6).**

అనేకమంది క్రైస్తవులు బోధకుల నియమములను ఉల్లంఘించుట ద్వారా యషువా తన తండ్రి తోరా ధర్మశాస్త్రమునుల్లంఘించుచున్నాడని నమ్ముదురు. అయితే అది సరియైనదే. యషువా ఖండించినది, తోరాకు విరుద్దంగావున్న

మతగురువుల నియమాలను, అవి తోరాను నిరర్థకము చేయుచున్నవి గనుక:

## 6. మీరు మీ పారంపర్యాచారము నిమిత్తము దేవుని వాక్యము నిరర్థకము చేయుచున్నారు (మత్తయి 15:6).

తోరా పరిశుభ్రతను గూర్చి బోధిస్తుంది. అయితే రబ్బానీయుల నియమము చేతులు కడుగుకొనుటలో ఆరోగ్యము దాగియున్నదను దానిని తెలుపుతుంది. సునగోగులలోను, గృహములందును యింకను అమలులోనున్న నియమేమేదనగా ప్రత్యేకమైన కప్పులో తమ చేతులు కడుగుకొనవలెను. ప్రత్యేక మత సిద్ధాంతం అనుసరించుచు, ప్రత్యేక ప్రార్థన చేసుకొనుచుండవలయును. అప్పటి వరకు అతడు తినుటకు చట్టరీత్యా పవిత్రుడు కాడు.

ఈ రీతిగా చేతులు కడుగుకొనుట పాతనిబంధనలో నెచ్చటా కనిపించదు.అయితే యిది తరువాత చేర్చబడిన రబ్బానీయుల నియమము. దేవుని కుమారుడు తినుటకు తన చేతులు పరిశుభ్రంగా నున్నవనే తలంచాడు. రబ్బానీయుల నియమముచొప్పున అతడు చేతులు కడుగుకొను ప్రహసన మంతయు చేయనక్కరలేదని, మరియు బోధకులు అడిగినప్పుడు, తోరాకు వ్యతిరేకముగా అట్టి నిబంధనలు విధించవలదని వారిని హెచ్చరించాడు.

## 3. అందుకాయన – మీరు మీ పారంపర్యాచారము నిమిత్తమై దేవుని ఆజ్ఞను ఎందుకు అతిక్రమించు చున్నారు? (మత్తయి 15:3).

పరిశయ్యుల తోరా ధర్మశాస్త్ర నిర్వహణను యషువా ప్రశ్నించాడు అని సంఘము చెప్పుచున్నది. అది యదార్థమే. పరిశయ్యులు తన తండ్రి తోరా ధర్మశాస్త్రము ప్రకారము కాకుండా వేరే విధంగా నడుచుకుంటూ దానిని పాటిస్తున్నట్లు నటిస్తున్నందుకు యషువా వారిని గద్దిస్తున్నాడు. పరిశీలించినట్లయితే అనేకమంది క్రైస్తవ పాస్టర్లు తోరాకు బదులు మరొక దానిని బోధించుచున్నట్లు, అనేకమంది తోరాకు బదులు మరొక దానిని బోధించుచున్నట్లు అనేకమంది బోధకులు (పాస్టర్లు) యిట్టి కార్యమునే జరిగించుచున్నారు.

క్రైస్తవుడు తాను సంపూర్ణ స్వాతంత్ర్యంతో జీవించాలని తలపోస్తాడు. ధర్మశాస్త్రమును పాటించుటయనగా బానిసత్వముగా ఎంచుతాడు. రాజైన దావీదు, తాను దేవుని ధర్మశాస్త్రాన్ని క్షుణ్ణంగా గ్రైకొన్నానని, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో జీవిస్తున్నానని వ్రాశాడు:

**45. నేను నీ ఉపదేశములను వెదకు వాడను. నిర్భంధము లేక నడునచుకొందును.**
**46. సిగ్గుపడక రాజుల ఎదుట నీ శాసనములను గూర్చి నేను మాటలాడెదను.**
**47. నీ ఆజ్ఞలను బట్టి నేను హర్షించెదను. అవినాకు ప్రియములు.**
**48. నాకు ప్రియముగానున్న నీ ఆజ్ఞలతట్టు నా చేతులెత్తెదను. నీ కట్టడలను ధ్యానించుదును.**
**(కీర్తన 119:45-48)**

తాను తోరాను పాటిస్తున్నాను అని చెప్పటమేకాకుండా, అవి తనకు ఎంతో ప్రియములు అని చెబుతున్నాడు.

**92. నీ ధర్మశాస్త్రము నాకు సంతోషమియ్యని ఎడల, నా శ్రమయందు నేను నశించియుందును. (కీర్తన 119:92)**

అయితే దావీదు ధర్మశాస్త్రమందు ఆనందిస్తున్నాడు కదాఅని, ఆయన రబ్బానీయుల కట్టడాలయందుకూడా ఆనందిస్తున్నాడు అని చెప్పలేం.

రబ్బానీయుల కట్టడలు, ఆధ్యాత్మికయూదుల జీవితాలను ఏవిధముగా ప్రభావితము చేస్తాయో పశ్చిమ దేశవాసులు గ్రహించుట కష్టమే కాని ప్రతి దానికి నియమనిబంధనాలున్నాయని గ్రహించాలి. నియమనిబంధనలతో కట్టడములమధ్య జీవిస్తున్న యూదుల గురించి తెలపటానికి, నీతిపరులు తమ కాలి బూటులను ఏవిధముగా ముడివేసుకోవాలి అన్నది చెప్పుటకు కూడా ఒక నియమము కలదు.

**ఏమనుష్యుడైనను మొదటగా తన కుడికాలు బూటునే ధరించాలి. కాని దానికి ముడి వేయకూడదు. తరువాత ఎడమ కాలి బూటు ధరించి, దానికి ముడి వేయాలి. ఆ పిమ్మట కూడికాలి బూటు ముడివేయాలి (షల్చన్ అర్చ్, ఓరక్ హయీమ్ 2:4)**

సనాతన యూదులు మోషే ధర్మశాస్త్రమునకు మానవ నిర్మితమైన విధులను జోడించుట మానవుల నుత్తేజపరచుటయేనని భావిస్తారు, రబ్బానీయులు తోరా ధర్మశాస్త్రమును గూర్చి చెప్పునప్పుడు, మానవ నిర్మితమైన జోడింపులు వున్నాయని గుర్తిస్తారు. రబ్బానీయుల శాస్త్రము చెప్పునదేమనగా దేవుడు ఒకేసారి ధర్మశాస్త్రాన్నునుగ్రహించాడు. అది యిప్పుడు బోధకుల పరిధిలోనున్నది. కాని

రబ్బీయులు దానిని ఏమిచేశారోనని దేవుడు ఎన్నడును చెప్పలేదు. (టాల్మడ్ ట్రాక్టేట్ బాబా మట్టియా 59బి) మరియు దేవుని అధికారముకంటెను, బోధకుల అధికారము ఎక్కువ అని అవి బోధించుచున్నవి.

**వారు ఒకవేళ కుడిని ఎడమయనిగాని, ఎడమను కుడియనిగాని చెప్పిన ఎడల నీవు దానినే వినవలెను. [షిఫ్రే డ్యూటరానమీ 154 (11)]**

నజరేనీయులు (రాజైన దావీదు చెప్పినట్లు) మోషే ధర్మశాస్త్రము సంతోషమిచ్చునని గ్రహించినచో, రబ్బీనేయులు కూర్పుచేసిన తోరా ధర్మశాస్త్రము వారికి ఎంతో భారంగాను ఒక కాడిని మోస్తున్నట్లుగాను భావించెదరు, దానిని ఆ పేరుతోటే వారు పిలుస్తున్నారు. (అ.కార్యములు 15, 10-28 వచనములను చూడుము)

మెస్సయ్యా అను మాటకు అర్థం ఇశ్రాయేలీయుల విరోధులను నిర్మూలముచేసి, నశించిన, తప్పిపోయిన ఇశ్రాయేలు సంతతిని తిరిగి ప్రోగుచేసి తోరా ధర్మశాస్త్రము వద్దకు తిరిగి తెచ్చునట్టి, దేవునిచే ఏర్పాటు చేయబడిన ఆధ్యాత్మిక నాయకుడు అని సాంప్రదాయకమైన ఇశ్రాయేలీయుల భావన. యేసు నెరవేరుచున్న కార్యమును బట్టి అపొస్తలులు ఈ సంగతిని గ్రాహ్యము చేసుకొనినారు.

దీనికి భిన్నముగా ఆధునిక క్రైస్తవులు మెస్యయ్యా అనగా దైవదత్తమైన ఆధ్యాత్మిక నాయకుడు అనియు ఇశ్రాయేలు జనాంగమును నశింపజేస్తాడు అనియు ఆయన అన్యులను బానిసత్వమునుండి విడుదల దయచేసి వైవాహిక నిబంధనకు దగ్గరగా చేర్చుతాడు అని నమ్ముదురు. నిజమైన అన్యులు (వారు ఉపయోగించే పదము) వివాహ నిబంధనకు  వారసులుగా వుండరని భావిస్తారు.

అయితే ఈ రెండింటికి భిన్నముగా సున్నతీయులు నిర్వచించున దేమనగా, మెస్సయ్యా అనగా దేవునిచే ఏర్పాటుచేయబడిన ఆధ్యాత్మిక నాయకుడు, తప్పిపోయి, నశించిపోయి, చెదరిపోయిన ఇశ్రాయేలు సంతానమును పున:సమీకరించుననియు, పరిశయ్యులు బోధించునట్లుగా రబ్బానీయుల ధర్మశాస్త్రమును తు.చ.తప్పకుండా పాటించవలసిందిగా బోధించుననియు చెప్పుకొందురు. అయితే పౌలు విషయంలో ఇది మినహాయింపుగా వున్నది.

క్రింద వివరించిన రీతిగా పౌలు మరియు బర్నబాలు సున్నతీయులతో విభేదిస్తూ, యషువా అనుచరులు రబ్బానీయుల కల్పిత నియమ నిబంధనలన నుసరించనక్కరలేదని, మోషే ధర్మశాస్త్రమే కావలసినదని వారికి ఉద్భోదించారు. ఆవిధంగా పౌలు, బర్నబాలు తమ వాదనయందు విజేతలయినట్లుగా లేఖనములలో కనుగొందురు.

ఆ వివాదమందు వారేరీతిగా విజేతలయ్యారు? ఏ అంశాలపై వారు గెలుపొందారు?

ఇప్పుడు అ.కార్యములు 15వ అధ్యాయాన్ని చదివి యెరూషలేము మహాసభలో ఏ అంశాలపై వాదప్రతివాదనలు జరిగాయో పరిశీలింతము.

# అపొస్తలుల కార్యములు పదునైదవ అధ్యాయమును గ్రహించుట

## (Understanding Acts Chapter Fifteen)

అ.కార్యములు 15వ అధ్యాయము, భౌతికమయిన సున్నతిని పాటించనవసరం లేదని, అపొస్తలులు నిర్ధారించిన పిమ్మట వ్రాయబడినదని సంఘము చెప్పుచున్నది. కాని దానిని నిశితంగా గమనించినట్లయితే, అ.కార్యములు 15వ అధ్యాయము ఆవిధముగా చెప్పుటలేదని గ్రహించగలము.

తొలి శతాబ్దపు ఆధ్యాత్మిక యూదుల భాషలో అది వ్రాయబడినదని మనం నమ్మకపోయినట్లయితే దానిని, ముఖ్యముగా తొలివాక్యంలోనే అపార్థం చేసుకొంటాము.

**1. కొందరు యూదయ నుండి వచ్చి – మీరు మోషే నియమించిన ఆచారము చొప్పున సున్నతి పొందితేనేగాని రక్షణ పొందలేరని సహోదరులకు బోధించిరి.**
**(అ.కార్యములు 15:1).**

ఇక్కడ ముఖ్యముగా గమనించవలసిన అంశము సున్నతి కాదు గాని, 'ఆచారము.' మోషే ధర్మశాస్త్రము, మరియు మోషే ఆచరాము అను రెండు మాటలు ఒకే భావమునకు పర్యాయపదాలు కావు అని మనం గమనించాలి. మోషే నియమించిన ఆచారం అనుమాట, అన్యులు ఇశ్రాయేలీయుల ఆరాధనలో

పాల్గొనుటకు ముందు సున్నతి పొందుట రబ్బానీయులచే ఏర్పరచబడిన నియమాలలో నొకభాగమైయున్నది. అందువలన సున్నతీయులు అంతియొకయకు వచ్చినప్పుడు, హెల్లనీయులైన యూదులు మరియు అన్యులు తిరిగివచ్చినప్పుడు, అన్యులను యూదులలో చేర్చు ప్రక్రియలో భాగంగా, రబ్బానీయుల పారంపార్యచారములను తప్పక పాటించాలనే నియమమును తెలుపుటకే యీ నియమమును పాటించాలని చెప్పారు. వారు విశదీకరించిన దేమంటే, అన్యులపై రబ్బానీయుల కట్టడలు యింకను నిలిచియేయున్నవని, దానిని తప్పక అన్యులు పాటించాలని చెప్పుచున్నది. అన్యులు రక్షించబడవలెనన్న యీ నియమాలు వారు తప్పక పాటించాలి.

అయితే అప్పటికే వారిపై ఆత్మ కుమ్మరింపబడియున్నందున అన్యులు రక్షింపబడియున్నారని పౌలు మరియు బర్నబా ఎరిగియుండిరి. రబ్బానీయుల నియమములను పాటించుటలో ఏమియులేదని యషువ కూడా చెప్పి యున్నాడనియు, అన్యులలో దేవుని నమ్మిన వారికెందువలన రక్షణ కలుగదో దానికి తగిన కారణం అనూహ్యమని పౌలు బర్నబాలు తెలుపుచున్నారు.

**2. పౌలుకును, బర్నబాకును వారితో విశేష వివాదమును, తర్కమును కలిగినప్పుడు, ఈ అంశము విషయమై పౌలును, బర్నబాయు తమలో మరికొందరును యెరూషలేమునకు అపొస్తలుల యొద్దకును, పెద్దల యొద్దకును వెళ్ళవలెనని సహోదరులు నిశ్చయించిరి.**

**3. కావున వారు సంఘము వలన సాగనంపబడిరి. ఫేనీకే, సమరయ దేశముల ద్వారా వెళ్ళుచు, అన్యజనులు దేవుని వైపు తిరిగిరను సంగతి తెలియపరచి**

**సహోదరుల కందరికిని మహాసంతోషము కలుగజేసిరి.**
**(అ.కార్యములు 15:2, 3).**

మూడవ వచనమందలి, 'అన్యజనులు దేవుని వైపు తిరిగిర'ను పదము అన్యులు, ఇశ్రాయేలీయుల ఆరాధనలోనికి మరలిరి అను భావాన్నిస్తుంది. ఇది మరొక నూతన తలంపును రేకెత్తిస్తుంది.

తొలి శతాబ్దమందు అన్యులు దేవునివైపు తిరుగుటకు రబ్బానీయులొక ప్రత్యేక పద్దతిని నెలకొల్పారు. ఈ పద్ధతే నేటికిని కొనసాగుచున్నది. ఈ దినములలో కూడా యూదుల సంతతిలోనికి ఎవరైనా తిరిగిరాబడిన ఎడల, అట్టివాడు రబ్బానీయులచే అంగీకరించబడకముందే సున్నతి పొందవలెను. మరియు 'ముంచుట' బాప్తీస్మము పొందవలెను. తర్వాత అతడు అధికారికమైన కొన్ని శిక్షణా తరగతులకు హాజరై అక్కడ సనాతన యూదామతము యొక్క సిద్ధాంతములను నేర్చుకొని దానికి లోబడి జీవించవలెను.

ఈ మతమార్పిడి పద్ధతి యషువ నరావతారమెత్తక ముందే స్థాపించబడి, స్థిరపరచబడియున్నది.

**15. అయ్యో వేషదారులైన శాస్త్రులారా, పరిశయ్యులారా! ఒకని మీ మతములో కలుపుకొనుటకు మీరు సముద్రమును, భూమియు చుట్టివచ్చెదరు. అతడు కలిసినప్పుడు, అతను మీకంటె రెండంతలు నరకపాత్రునిగా చేయుదురు.**
**(మత్తయి 23:15).**

రబ్బానీయులచే స్థాపించబడిన యీ పద్ధతికి వ్యతిరేకముగా తోరా

ధర్మశాస్త్రమందు వ్రాయబడిన పద్ధతి బహుసూక్ష్మమయినది. తన అన్య ఆరాధనా విధానములను ప్రక్కను బెట్టి సున్నతి పొందవలెను. పిమ్మట తోరా ధర్మశాస్త్రమును నేర్చుకొనవలయును.

**48. నీ యొద్ద నివశించు పరదేశి యెహోవా పస్కాను ఆచరింపగోరిన ఎడల అతనికి కలిగిన ప్రతి మగవాడు సున్నతి పొందవలెను. అప్పుడు సమాజములో చేరి దానిని ఆచరింపవచ్చును. అట్టివాడు మీ దేశములో పుట్టిన వానితో సమానుడనబడును. సున్నతి పొందని వాడు దానిని తినకూడదు.**
**49. దేశస్థునికిని, మీలో నివసించు పరదేశికిని దీనిగూర్చి ఒకటే విధి యుండవలెను.**
**(నిర్గమ 12:48, 49).**

రూతును సమాజములో చేర్చుకొనిన విధానం:

**16. అందుకు రూతు నావెంబడి రావద్దనియు, నన్ను విడిచి పెట్టుమనియు నన్ను బ్రతిమాలుకొనవద్దు. నీవు వెళ్ళుచోటికే నేను వచ్చెదను. నీవు నివసించిన చోటే నేను నివసించెదను. నీజనమే నా జనము. నీ దేవుడే నా దేవుడు.**
**(రూతు 1:16).**

తోరా ధర్మశాస్త్రమందు సూచించిన విధానము చాలా సులభమైన

రీతిలోవుండినప్పటికిని రబ్బానీయులు వేరే ఆలోచనలు కలిగియుండిరి. మొదటి శతాబ్దమునాటికి ఆ విధానము జటిలముగా మారిపోయినది.

అన్యులు, హెల్లెనీయులైన యూదులు దేవుని తట్టు తిరిగిన తరువాత ఆత్మ వారిని కమ్ముకొనుట పౌలు, బర్నబాలు చూచారు. అందుచేత రబ్బానీయుల కట్టడలను వారు సమర్థించలేక పోయారు. ఒకవేళ అట్టి కట్టడ ఏదైనా వుండివున్నట్లయితే, వారు దానిని ఆధునీకరించి, యిప్పటి పద్ధతికి మార్పు చేసియుండెడి వారు.

యూదామతము సిపాయిల పద్ధతిలో నడిపించబడుతుందని మెచ్చు కోవడానికి క్రైస్తవులు తరుచుగా వెనుకాడుతుంటారు. దానికి వ్యతిరేకముగా క్రైస్తవ ఉద్దేశ్యాలను ప్రచురపర్చబడుటకు బదులుగా ముఖ్య నిర్ణయాలను జారీచేయు అధికారము పౌలుకు లేదు. ఎందువలననగా, ఆయన గాని, బర్నబా గాని యెరూషలేము మహాసభకు నాయకులుగా గాని, లేక పెద్దలుగా గానిలేరు.

అపొస్తలులందరిలో పౌలు అత్యంత విద్యావంతుడై యుండినప్పటికిని, ఆయన తన వ్యక్తిగత ఉద్దేశ్యాలను తెలుపుటకు బదులుగా దానిని యెరూషలేము మహాసభకు విన్నవించాడు. యెరూషలేములో పెద్దలు, అపొస్తలులు ఈ విషయాన్ని భిన్నరీతులలో పరిశీలించి, పిమ్మట ఒక స్థిరనిర్ణయానికి వచ్చి అప్పుడు దానిని వ్యక్తపరిచేవారు.

**4. వారు యెరూషలేమునకు రాగా, సంఘపు వారును, అపొస్తలులును పెద్దలును వారిని చేర్చుకొనిరి. దేవుడు తమకు తోడైయుండి చేసిన వన్నియు వారు వివరించిరి.**
**5. పరిశయ్యుల తెగలో విశ్వాసులైన కొందరు లేచి అన్యజనులకు సున్నతి చేయింపవలెననియు, మోషే ధర్మశాస్త్రమును గైకొనుడని వారికి ఆజ్ఞాపింపవలెనని**

**చెప్పిరి.**
**(అ.కార్యములు 15:4, 5).**

5వ వచనమందు ప్రత్యేకమైన యొక పదమున్నది. అది, “పరిశయ్యుల తెగలో విశ్వాసులైన కొందరు.” ఇది సున్నతీయుల మరియొక పేరు. రబ్బానీయుల కట్టడల విధానాలతో కొనసాగుచున్న అంశమిదే. 1వ వచనమ మందు సున్నతీయులు కూడా మోషే కట్టడలకు అనుకూలముగా వాదించిరి. ఆ మోషేకట్టడలను పరిశీలించుదము.

నిబంధనలలో మొదటిది, ధర్మశాస్త్రమును వల్లెవేయునప్పుడు పాటించు క్రమము చాల ముఖ్యమయినది. ఆ పద్దతి యీనాటి పద్దతికి సరిపోల్చబడినదిగా సున్నతీయులు గుర్తించారు. “అనగా క్రొత్తగా వచ్చి చేరిన వారిని” మొదట సున్నతికి పిలిచేవారు. ఆ పిమ్మట మిగిలిన ధర్మశాస్త్రమంతటికి విదేయులగుట ప్రారంభమవుతుంది. పరదేశీయులు కేవలం సున్నతి పొందుట ద్వారానే పస్కాలో పాల్గొనవచ్చును. అలాగే రూతు మనస్సు స్వచ్ఛమైనది కావున జనాంగములోనికి అనుమతించబడింది. కాని ఎందువలన అన్యుల నుండి వచ్చి చేరినవారు ప్రత్యేక తరగతులకు హారజరగునో, ధర్మశాస్త్రమును ఏరీతిగా నెరవేర్చవలెనో నేర్చుకొనవలసిన అగత్యమేమి? వారప్పటికే ఆత్మవరములు పొందినవారు కారా?

**6. అప్పుడు అపొస్తలులును, పెద్దలును ఈ సంగతిని గూర్చి ఆలోచించుటకు కూడివచ్చిరి. బహుతర్కము జరిగిన తర్వాత పేతురు లేచి వారితో యిట్లనెను-**
**7. సహోదరులారా, ఆరాభమందు అన్యజనులు నా నోటి సువార్త వాక్యము విని విశ్వసించు లాగును మీలో నన్ను దేవుడేర్పరచుకొనెనని మీకు తెలియును.**

**8. మరియు హృదయములను ఎరిగిన దేవుడు మనకు అనుగ్రహించినట్లుగానే వారికిని పరిశుద్ధాత్మను అనుగ్రమించి వారిని గూర్చి సాక్ష్యమిచ్చెను.**
**9. వారి హృదయములను విశ్వాసమువలన పవిత్రపరచి మనకును, వారికిని ఏ భేదమైనను కనుపరచలేదు. (అ.కార్యములు 15:6,9).**

దేవుడు అన్యులకు వారు భౌతికంగా సున్నతి పొందక ముందే ఆత్మను అనుగ్రహించియున్నందున, రబ్బానీయుల విధివిధానములను (అనగా మొదట సున్నతి పొంది పిదప తోరా ధర్మశాస్త్రమును ఏవిధంగా పాటింటవలయును అన్నది క్షుణ్ణంగా తెలుసుకొనుటకు ప్రత్యేక శిక్షణా తరగతులకు హాజరుకావలయును అన్న దానిగురించి) అనుసరించవలసిన అగత్యము లేదని కేఫా చెప్పుచున్నాడు. వాస్తవంగా అతను రబ్బానీయుల ఆజ్ఞలను ఒక కాడితో పోలుస్తున్నాడు:

**10. గనుక మన పితురులైనను, మనమైనను మోయలేని కాడిని శిష్యుల మెడమీద పెట్టి మీరెందుకు దేవుని శోధించుచున్నారు?**
**11. ప్రభువైన యేసు కృపచేత మనము రక్షణ పొందుదుమని నమ్ముచున్నాము గదా. అలాగే వారును రక్షణ పొందుదురు అనెను.**
**12. అంతట ఆ సమూహమంతయు ఊరకుండి బర్నబాయు, పౌలును తమ ద్వారా దేవుడు అన్యజనులలో చేసిన సూచక క్రియలను, అద్భుతములను వివరించగా**

**ఆలకించెను.**

**(అ.కార్యములు 15:10-12).**

దావీదు మహారాజు ధర్మశాస్త్రము తనకు "సంతోషము" కలుగజేయుచున్నదనియు, యోహాను దేవుని ఆజ్ఞలు భారమైనవి కావు అనియు తెలుపుచున్నారు. కేఫా పదవ వచనమందు దానిని కాడి అని పిలుచుచున్నాడు. అనగా ధర్మశాస్త్రమంతయు రబ్బానీయుల నియమము ప్రకారమే ఆచరించవలెను. దేవుని అధికారము కంటే రబ్బానీయుల అధికారము గొప్పదని తలంచుచు, రబ్బానీయుల నియమాలు వాటి యదార్థస్థితి కంటే కఠిన తరముగా చేసిరి.

నేటి విశ్వాసులు రబ్బానీయుల నియమాలు పాటించనవసరము లేదను నిర్ణయాలు స్థాపించినచో అది నిజముగా తొలి శతాబ్దపు యూదులకు మంచి వార్తయే యగును. ఇది లేఖనములలో వ్రాయదగు గొప్ప నిర్ణయము కాగలదు.

**13. వారు చాలించిన తరువాత యాకోబు యిట్లనెను- సహోదరులారా నా మాట ఆలకించుడి.**
**14. అన్యజనులలో నుండి దేవుడు తన నామము కొరకు ఒక జనమును ఏర్పరచుకొనుటకు వారిని ఏలాగు మొదట కటాక్షించెనో సుమెయోను విరించియున్నాడు.**
**15. యిందుకు ప్రవక్తల వాక్యములు సరిపడియున్నవి.**
**16. ఎట్లనగా- ఆ తరువాత నేను తిరిగి వచ్చెదను. మనుష్యులలో కడకు వారును నానామము ఎవరికి పెట్టబడెనో ఆ సమస్తమైన అన్యజనులును ప్రభువును వెదకునట్లు పడిపోయిన దావీదు గుడారమును తిరిగి కట్టెదను. దాని పాడైన నాటిని తిరిగి కట్టి దాని**

**నిలువబెట్టెదనని అనాదికాలము నుండి ఈ సంగతులను తెలియ పరచిన ప్రభువు సెలవిచ్చుచున్నాడు. (అ.కార్యములు 15:13-18).**

ఇప్పటి వరకు గమనించినట్లయితే, దేవుడు వాగ్దానము చేసిన రీతిగా ఇశ్రాయేలీయులను పున:స్థాపించునని యాకోబు చెప్పుచున్నాడు. (అందువలన ఆదాము సంతతిలో పడిపోయిన వారందరు రక్షణ స్వాస్థ్యమును పొందుదురు). అయినను అతను రబ్బానీయుల మతమార్పిడి విధానమును నుండి కొన్ని విధానాలను వెల్లడిచేస్తూ, రబ్బానీయుల మతమార్పిడి పద్ధతులు దైవావేశము వలన కలిగినవను సున్నతీయుల నమ్మకాన్ని (మిగత పరిశయ్యులు కూడా దీనిని అవలంభిస్తున్నారు) వమ్ముచేసెను.

**19. కాబట్టి అన్యజనులలో నుండి దేవుని వైపు తిరుగుచున్నవారిని మనము కష్టపెట్టక,**
**20. విగ్రహ సంబంధమైన అపవిత్రతను, జారత్వమును గొంతు పిసికి చంపినదానిని, రక్తమును విసర్జించుటకు వారికి పత్రిక వ్రాసి పంపవలెనని నా అభిప్రాయము.**
**21. ఏలయనగా సమాజమందిరములలో ప్రతి విశ్రాంతి దినమున మోషే లేఖనములు చదువుట వలన మునుపటి తరముల నుండి అతని నియమమును ప్రకటించు వారు ప్రతి పట్టణములో ఉన్నారని చెప్పెను.**

ఇక్కడగల భాషను జాగ్రత్తగా గమనించుడి. 21వ వచనములో అందందు చెదరిపోయిన వారున్న ప్రతి పట్టణములోను, అనేక తరముల వారికి

మోషే ధర్మశాస్త్రము బోధించబడినదని యాకోబు వ్రాయుచున్నాడు. యాకోబు ఎందువలన ఆరీతిగా వ్రాయుచున్నాడు? దానికి సముచితమైన కారణమే యుండియుంటుంది.

సంఘము చెప్పునది యదార్థమైనట్లయితే (మోషే ధర్మశాస్త్రము మరియు సున్నతి కొట్టివేయబడిన ఎడల) మోషే ధర్మశాస్త్రము అనాదికాలము నుండి ఆయా పట్టణాలలో బోధింపబడుతున్నదని మనకు చెప్పుటలో గల కారణం మనకు తెలియదు. సంఘము చెప్పునదే యదార్థమైనచో యాకోబు మాటలు అందుకు సరిపోల్చబడవు. ఈ మాటలు అంతకు మునుపు పలకబడిన మాటలకు అనుబంధంగా లేవు. అంతేగాక అవి యాకోబును చిన్నపిల్లల చేష్టలవలె కనుపరచుచున్నవి.

ఒకవేళ అన్యులను దేవునివైపుకు త్రిప్పుటలో రబ్బానీయుల చట్టపరమైన పద్ధతులు అసమ్మతమైనవని యాకోబు వాదిస్తున్నట్లుగా మనం భావించినట్లయితే, అతని వాదన అర్ధవంతముగా ఉన్నదని చెప్పవచ్చు.

ఇచ్చట యాకోబు చెప్పునదేమనగా తిరిగి వచ్చుచున్న ఎఫ్రాయిామీ యులు ముఖ్యమైన యీ నాలుగు (28వ వచనం) అంశములను పాటించినచో వారు సునగోగులలోనికి వెళ్ళుటకు అనుమతించబడుదురు. ఎందుకనగా వారు సహవాస కూటమిని (భోజనపు బల్ల) అపవిత్రము చేయలేదు. ఆ పిమ్మట సంవత్సర కాల వ్యవధిలో, అనాది కాలమందు తోరా బోధింపబడిన రీతిగా వారు కూడా తోరాను ఆచరింతురు.

నామమాత్రపు 'నోవా కుమారుల' (బనాయ్ నోవహ్క్) యొక్క మతమార్పిడి విధానములకు మరియు యూదుల విధానములకు మధ్య చాలా స్పష్టమైన పోలికలు ఉన్నాయని, యూదా మతములోని ఆధునిక కాలపు విద్యార్థులు గమనించగలరు. ఈ రెండు పద్ధతులకున్న పోలికలనుబట్టి చూస్తే, అన్యులైన ఎఫ్రాయిామీయులు తిరిగివచ్చుటకొరకు తమ అధికారిక విధానమునమును

ఏర్పాటుచేయునప్పుడు, అపొస్తలులు, రబ్బానీయుల గ్రంథములోనుండి బనాయ్ నోవహ్క్ తిరిగివచ్చు ప్రక్రియనుండి కొన్ని పద్ధతులను సేకరించి వుండవచ్చునని అనిపిస్తున్నది.

'నోవాకుమారులు' తిరిగి వచ్చు ప్రక్రియలు అన్యులు యిశ్రాయేలీయుల సంతతితో కూడివచ్చి తోరాలో నిక్షిప్తమైన ఆజ్ఞలను పాటించుటకు ఏడాది పాటు శిక్షణ పొందుదురు. ఏడాది పాటు శిక్షణ పొందు పద్ధతి ఎందుకనిన, యూదుల సునగోగులలో తోరా ధర్మశాస్త్రమును సంవత్సరం పాటు క్రమముగా వల్లెవేయుదురు. మరలి వచ్చిన వారు ముఖ్యమైన ఆ నాలుగు (28వ వచనము) నియమములను పాటించుచున్నట్లయితే, వారు సునగోగులలోనికి అనుమతించ బడుదురు. అక్కడ తోరా ధర్మశాస్త్రము బిగ్గరగా వల్లెవేయ బడుచుండగా, ఏడాదిపాటు వారక్కడ దానిని నేర్చుకొందురు. తరగతులకు హాజరై, ఆజ్ఞలను వెంటనే నేర్చుకొనుటకు బదులుగా సునగోగులకు వెళ్ళి మంచి సహవాసమును పెంపొందించుకొనుటయే గాక, సంవత్సరాంతమునకు వారు దానిని పూర్తిగా అభ్యసిస్తారు.

అపొస్తలులు ఈ పద్ధతిని మాత్రమే ఏర్పరచివుంటారు:

**22. అప్పుడు సహోదరులలో ముఖ్యులైన బర్సబా అనుమారు పేరుగల యూదాను సీలను తమలో ఏర్పరచుకొని పౌలుతోను,బర్సబాతోను అంతియొకయకు పంపుట యుక్తమని అపొస్తలులకును, పెద్దలకును, సంఘమంతటికిని తోచెను.**

**23. వీరు వ్రాసి వారిచేత పంపినదేమనగా, అపొస్తలులును, పెద్దలైన సహోదరులును అంతియొకయలోను, సిరియాలోను కిలికియలోను**

నివసించుచు అన్యజనులుగా నుండిన సహోదరులకు శుభము.

24. కొందరు మాయొద్ద నుండి వెళ్ళి, తమ బోధచేత మిమ్మును కలవరపరచి మీ మనస్సులను చెరుపుచున్నారని వింటిమి. వారికి మేమధికార మిచ్చియుండలేదు.

25. గనుక మనుష్యులను ఏర్పరచి మన ప్రభువైన యేసుక్రీస్తు పేరుకొరకు తమ్మును తాము అప్పగించుకొనిన బర్నబా, పౌలు అను మన ప్రియులలో కూడా మీయొద్దకు పంపుట యుక్తమని మాకందరికి ఏకాభిప్రాయము కలిగెను.

27. కాగా యూదాను, సీలను పంపియున్నాము. వారును నోటి మాటలతో యీ సంగతులు మీకు తెలియజేతురు.

(అ.కార్యములు 15:22-27).

28వ వచనంలోని ముఖ్యమైన మాటలను గమనించుడి:

28. విగ్రహములకు అర్పించిన వాటిని,

29. రక్తమును, గొంతుపిసికి చంపిన దానిని జారత్వమును విసర్జింపవలెను. ఈ అవశ్యమైన వాటికంటే ఎక్కువైన ఏభారమును మీ మీద మోపకూడదని, పరిశుద్ధాత్మకును, మాకును తోచెను. వీటికి దూరముగా వుండుటకు జాగ్రత్త పడితిరా అది

**మీకు మేలు. మీకు క్షేమము కలుగునుగాక.**
**(అ.కార్యములు 15:28, 29).**

అన్యులనుండి తిరిగి చేరినవారు రక్తము, వ్యభిచారము, విగ్రహారాధన, గొంతుపిసికి చంపిన దానిని విసర్జించినట్లయితే వారు సునగోగులలోనికి అనుమతించబడుదురు. అది మునుపటి తరములనుండియున్న నియమము.

**21. ఏలయనగా సమాజమందిరములలో ప్రతి విశ్రాంతి దినమున మోషే లేఖనములు చదువుట వలన మునుపటి తరముల నుండి అతని నియమమును ప్రకటించు వారు ప్రతిపట్టణములో ఉన్నారని చెప్పెను.**
**(అ.కార్యములు 15:21).**

ఈ క్రొత్త సమాచారమునుబట్టి యీ క్రింద తెలపబడిన రెండు వచనములు వివరించబడుచున్నవి.

**28. విగ్రహములకు అర్పించినవాటిని, రక్తమును, గొంతు పిసికి చంపినదానిని, జారత్వమును విసర్జింపవలెను. ఈ అవశ్యమైన వాటికంటే ఎక్కువైన ఏ భారమును మీ మీద మోవకూడదని పరిశుద్ధాత్మకును మాకును తోచెను. వీటికి దూరముగా నుండుటకు జాగ్రత్త పడితిరా అది మీకు మేలు. మీకు క్షేమము కలుగును గాక!**
**(అ.కార్యములు 15:28, 29)**

రాబోవు అధ్యాయములో విశదీకరింపబడు రీతిగా తిరిగి వచ్చు ఎఫ్రాయిూమిూయులు సునగోగుకు వెళ్ళి మోషే ధర్మశాస్త్రమందలి మాటలను వినుట మాత్రమే చాలదని అపొస్తలులు తలంచిరి. వారు సవరించిన 'నోవా అనుచరుల విధానాలు' అనెడి పద్ధతిని అనుసరించి, ఎఫ్రాయిూమిూయులు సునగోగులకు వెళ్ళి, అక్కడ వినిపించబడు 'వైవాహిక నిబంధనను' ప్రతి విశ్రాంతి దినమందున వారు విని ఆత్మచేత దానిని గైకొనుటకు స్థిరనిశ్చయమును కలిగియుందురని వారు భావించెదరు.

# అన్యులు తిరిగివచ్చు పద్ధతి

## (The Gentile Return Procedure)

అన్యులు తిరిగి వచ్చుటను గూర్చి దేవుడు చెప్పిన రీతిగాకాక, భిన్న రీతులలో గోచరించుట వలన రబ్బానీయుల విధానాలను అపొస్తలులు మార్చివేశారు. ఆ పద్ధతిని మార్చుటచేత నూతన ప్రక్రియ నొకదానిని ఏర్పరచవలసియున్నారు. నిబద్ధతతోను, క్రమముగాను జరుగుటకు అది అవసరమైయున్నది.

అపొస్తలుల యిట్టి నిర్ణయము లేఖనములలో నిక్షిప్తపరచబడుటకు గల కారణమేమనగా, యీ రబ్బానీయుల నిబంధనలు ఆత్మావేశమైనవని చాలా మంది యూదులింకను (అనేకమంది సనాతన యూదులు మరియు మెస్సియాను విశ్వసించెడి యూదులు ఇంకను నమ్ముతున్నారు)నమ్ముటచేత, అట్టి పారంపర్యమును త్రోసిరాజనుటకుగల చట్టబద్ధమైన వివరణ వారు యివ్వవలసియున్నారు. యూదులు ఆ మాటలయందు పట్టుదల కలిగియుండుటయు, క్రైస్తవులు ఆరాధనలయందు మనస్సునిలుపక పోవుటచేత, అది చాలా కాలము అపార్థాలకు లోనైయుంది.

అబ్రహాం ఏరీతిగా సున్నతి పొందాడో అనుదానిని అపొస్తలులు పరిశీలించి యుండవచ్చును:

**1. అబ్రాము తొంబది తొమ్మిది ఏండ్ల వాడైనప్పుడు, యెహోవా అతనికి ప్రత్యక్షమై నేను సర్వశక్తిగల దేవుడను. నా సన్నిధిలో నడుచుచు నిందారహితుడవై యుండుము.**

2. నాకును, నీకును మధ్య నా నిబంధనను నియమించి నిన్ను అత్యధికముగా అభివృద్ధి పొందించెదనని అతనితో చెప్పెను. అబ్రాము సాగిలపడియుండగా
3. దేవుడతనితో మాట్లాడి 4. ఇదిగో నేను చేసిన నిబంధన నీతో చేసియున్నాను. నీవు అనేక జనములకు తండ్రి వగుదువు.
5. మరియు యికమీదట నీ పేరు అబ్రాము అనబడదు. నిన్ను అనేక జనములకు తండ్రినిగా నియమించితిని గనుక నీ పేరు అబ్రహాము అనబడును.
6. నీకు అత్యధికముగా సంతాన వృద్ధికలుగజేసి నీలోనుండి జనములు వచ్చునట్లు నియమించుదును. రాజులును నీలోనుండి వచ్చుదురు.
7. నేను నీకును, నీ సంతానమునకును దేవుడనైయుండునట్లు, నాకును నీకును నీతరువాతి వారి తరములలో నీ సంతతికిని మధ్య నా నిబంధనను నిత్య నిబంధనగా స్థిరపరచెదను.
8. నీకును, నీ తరువాత నీ సంతతికిని నీవు వరదేశివైయున్న దేశమును అనగా కనాను దేశమంతటిని నిత్య స్వాస్థ్యముగా యిచ్చి వారికి దేవుడనై యుందునని అతనితో చెప్పెను.
9. మరియు దేవుడు నీవు మాత్రమే గాక, నీతరువాత వారి తరములలో నీ సంతతియు నా నిబంధన గైకొనవలెను.
(ఆది 17:1–9).

అబ్రహాం మరియు అతని సంతానం సున్నతి పొందుటకు ముందే అతడు వాగ్దానములోనికి పిలువబడినాడు. అది రబ్బానీయుల పారం పర్యాచారములకు విరుద్ధమైనది.

**10. నాకును నీకును నీ తరువాత నా సంతతికిని మధ్య మీరు గైకొనవలసిన నా నిబంధన ఏదనగా, మీలో ప్రతి మగవాడును సున్నతి పొందవలెను. మీరు మీ గోప్యాంగ చర్మమున సున్నతి పొందవలెను. అది నాకు నీకు మధ్య నున్న నిబంధనకు సూచనగా వుండును. (ఆది. 17:10,11).**

అబ్రహాము వాగ్దానములోనికి ముందుగానే పిలువబడుటచేత భౌతిక సున్నతి అనునది అతనికి వాగ్దానపు గుర్తుగా యివ్వబడినది. అది తరతరములకు ఉండు నిత్య నిబంధన. ఇశ్రాయేలీయులలో ఎవనికి గోప్యాంగచర్మమున సున్నతి చేయబడదో అట్టివాడు కొట్టివేయబడును.

**12. ఎనిమిది దినముల వయస్సుగలవాడు, అనగా నీయింట పుట్టిన వాడైనను, నీ సంతానము కాని అన్యుని యొద్ద వెండితో కొనబడిన వాడైనను, మీ తరములలో ప్రతి మగవాడు మీలో సున్నతి పొందవలెను.**
**13. నీ యింట పుట్టిన వాడును నీ వెండితో కొనబడినవాడును తప్పక సున్నతి పొందవలెను. అప్పుడు నా నిబంధన మీ శరీరమందు నిత్య నిబంధనగా నుండును.**

**14. సున్నతి పొందని మగవాడు అనగా ఎవని గోప్యాంగచర్మమున సున్నతి చేయబడదో అట్టివాడు తన జనులలో నుండి కొట్టి వేయబడును. వాడు నా నిబంధనను మీరియున్నాడని అబ్రహాముతో చెప్పెను. (ఆదికాండము 17:10-14).**

అబ్రహాము సున్నతి పొందని స్థితిలోనే వాగ్దాన నిబంధనకు తేబడినాడు. నిబంధనలోనికి పిలువబడిన తరువాతనే అతడును, అతని యింటి వారును సున్నతి పొందవలెననెడి ఆజ్ఞయియ్యబడింది. దీనిని బట్టి, ఎవరైనను రక్షణ పొందక ముందు సున్నతి పొందవలెను అని భావిస్తున్న పారశీయుల నమ్మకమునకు అర్థములేన్నట్లుగా అగుపడుతున్నది, అనగా వారి నమ్మకము దేవుడు అనుమతించిన ఆ వాస్తవముతో సరితూగకపోవటమే కాకుండా, తోరాలో ఆ విధంగా ఎక్కడనూ చెప్పబడలేదు. మరోమాటలో చెప్పాలంటే, రబ్బానీయుల నియమావళి లేఖనాధారముగా లేకుండెను.

అపొస్తలులు లేఖనబద్ధముగాని రబ్బానీయుల నియమమును త్రోసివేసినను అది యింకా సరిపోదు. ధర్మశాస్త్రమును గైకొనుటలో యూదులు నిష్టాతులు. క్రమబద్ధమైన, నియమబద్ధమైనది ఏదో ఒకటి తప్పకుండా వుండాలని వారు తలంచారు.

## 40. సమస్తమును మర్యాదగాను, క్రమముగాను జరుగనియ్యుడి (1 కొరింథీ 14:40)

పాతపద్ధతి తీసివేయబడి, క్రొత్తది దానిస్థానే ప్రవేశపెట్టబడింది. అయితే

అది ఏమైవుంటుంది?

సున్నతి అనునది బాధ కలిగించుపద్ధతి. వారింకా చిన్నపిల్లలుగానున్నప్పుడే సున్నతి పొందారు గనుక యిప్పుడానందిస్తూ వుండవచ్చును. సున్నతి అనునది చాలా బాధతోకూడినది కావున తిరిగివచ్చిన వారెవరూ దానిని కోరుకోరు అన్నది వారు తెలుసుకోవాలి.

అన్యులు, హెల్లెనీయులైన యూదులలో ఆత్మ వరమును పొందిన వారిలో చాలామంది ఎంత శ్రమతోకూడినప్పటికి, ఇశ్రాయేలీయులుగా మార్చబడుటకు ఆశపడివుండవచ్చును. ఈ వరమును పొందని వారు సైతము, సునగోగుకు వెళ్ళుటకు సున్నతి పొందవలసిందే. ఆ సహవాసము ఎన్నో షరతులతోకూడిన ఒక గొప్ప అడ్డుగోడగా అగుపడవచ్చు, దానిని తాను అధిగమించగలనా లేదా అన్నది పరిశీలించుకోవాలి. ఇదంతా ప్రజలను ఎంతో భయపెట్టివుండవచ్చును.

అన్యులు, హెల్లెనీయులైన యూదులు సున్నతి పొందకముందే ఆత్మవరమును పొంది యున్నందున, క్రొత్తగా విశ్వసించినవారు సున్నతి నెందుకు పొందవలెనో అర్థం గాని ప్రశ్నగా మిగిలింది. తోరాలోని ఏ ఆజ్ఞనైనను తీసివేసే అధికారము వారికి లేకున్నను (మత్తయి 5:17-19), ప్రజలు తమ నిర్ణయం తీసుకొనుటకు కొంత వ్యవధి యిచ్చుటకు ఏదో ఒకటి చేయాలని తలంచారు.

నిబంధన యందు మూడు ముఖ్యమైన గుర్తులున్నాయి అని తోరా తెలుపుతోంది. అవి సబ్బాతు, సున్నతి, మరియు పస్కా పండుగ అనునవి. యింకను అనేకమైన గురుతులున్నప్పటికి, యీ మూడు మాత్రము అంతములేనివియు, వీటిని ఇశ్రాయేలీయుల సంతతి యావత్తూ తప్పక పాటించవలసినవైయున్నవి.

విశ్రాంతి దినమందు సునగోగులకు వెళ్ళి మోషే ధర్మశాస్త్రమును వినుటకు మరలివచ్చుచున్న యూదులు సున్నతి పొందనగత్యము లేదని తీర్మానించినప్పటికి, వారు పస్కాలో పాల్గొనాలంటే తప్పక సున్నతిని పొందాలి.

తోరా ఆవిధంగా బోధిస్తుంది:

**43. మరియు యెహోవా మోషే అహరోనులతో యిట్లనెను, ఇది పస్కాపండుగను గూర్చిన కట్టడ. అన్యుడెవడును దానిని తినగూడదుగాని,**
**44. వెండితో కొనబడిన దాసుడు సున్నతి పొందినవాడైతే దాని తినవచ్చును.**
**45. పరదేశియు, కూలికి వచ్చిన దాసుడును దాని తినకూడదు.**
**46. మీరు ఒక్క యింటిలోనే దాని తినవలెను దాని మాంసములో కొంచెమైనను యింటిలో నుండి బయటకు తీసికొని పోకూడదు. దానిలో ఒక్క ఎముకయైనను మీరు విరువకూడదు.**
**47. ఇశ్రాయేలీయుల సర్వసమాజము యీ పండుగను ఆచరింపవలెను.**
**48. నీ యొద్ద నివసించు పరదేశి యెహోవా పస్కాను ఆచరింపగోరిన ఎడల అతనికి గలిగిన ప్రతి మగవాడు సున్నతి పొందవలెను. తరువాత అతడు సమాజములో జేరి దానిని ఆచరింపవచ్చును. అట్టివాడు మీ దేశములో పుట్టిన వానితో సముడగును. సున్నతి పొందని వాడు దాని తినకూడదు.**
**49. దేశస్థునికిని, మీలో నివసించు పరదేశికిని దీనిగూర్చి ఒకటే విధియుండవలెననెను.**
**(నిర్గమ 12:43-49).**

మరలివచ్చు ఇశ్రాయేలీయులు ఎప్పుడైతే నాలుగు ముఖ్యమైన అపవిత్రతలకు (విగ్రహారాధన, వ్యభిచారము, అపవిత్రమైన మాంసాహారము మరియు రక్తమును భుజించుట) దూరముగా నుండటం ఆరంభిస్తారో, అప్పుడు వారు విశ్రాంతి దినమందు సునగోగుల కెళ్ళుటకు అనుమతిపొందెదరు, ఎందుకనగా వారు సబ్బాతు సహవాస బల్లను అపవిత్రము చేయరుగనుక. సునగోగులలో తోరా ధర్మశాస్త్రం గట్టిగా వల్లెవేయబడుచుండును. ప్రతి సునగోగులో కూడా ఏడాది పొడుగునా, క్రమపర్చబడిన పద్ధతిలో పఠించబడుతుంది. అనగా క్రొత్తగా చేరు అన్యులు నెమ్మదిగా తోరాకు విధేయులై రాబోవు ఏడాదికి సిద్ధపడుచుందురు.

పశ్చిమ దేశాలలో 'వినుట' అనుమాట విధేయత అను అర్థమివ్వదు. అందువలన వారు తోరా ధర్మశాస్త్రము చదువబడుచున్నప్పుడు వారు దానిని కేవలం వినవలెను అన్న తప్పుడు అర్థం తీసుకొందురు.

హెబ్రీ భాషలో 'వినుట' అనుమాటకు 'షెమ' అని హెబ్రీ అర్థము. అనగా విధేయత అనిభావము. రాజాజ్ఞను విని ఏవిధంగా విధేయులగుదురో అలాచే 'షెమ' అనగా విని, విధేయులగుట అని అర్థము.

హెబ్రీ భాషకు, యితర ప్రపంచ భాషలకు మధ్యగల భాషాపరమైన తారతమ్యాలను అపొస్తలెలా పరిశీలించారో లేఖనములు తెలుపుట లేదు. కాని లేఖనములను పరిశీలించినచో, అపొస్తలులు, అన్యులైన ఎఫ్రాయిామీయులు సున్నతిపొందుటకు ముందు కొంత వ్యవధి వారికివ్వవలెనని తలంచిననూ, వారి వ్రాతలు సున్నతిని కొట్టివేయుటకు ఒక సాకుగా వుండవలెనని వారు ఎన్నడునూ ఉద్దేశ్యించలేదు.

నిర్గమకాండం పండ్రెండవ అధ్యాయం ప్రకారం ఇశ్రాయేలు సంతతిలో ఒకనిగా నెంచబడవలెననిన అతడు పస్కాలో పాల్గొనాలి (47వ వచనం); పస్కాలో పాల్గొనవలెననిన అతడు తప్పక సున్నతిని పొందియుండాలి (48వ వచనం).

అందువలన తిరిగివచ్చు యూదులు నాలుగు ముఖ్యమైన విధులు (28వ వచనం) ఆచరించుచున్నట్లయితే అతడు తోరా ధర్మశాస్త్రము క్రిందికి తీసికొని రాబడతాడు.

ఆశక్తికరమైన విషయం ఏమిటంటే, తప్పిపోయి పది గొత్రముల వారు ఒక విధానము ద్వారా తిరిగి జనాంగముగా చేర్చబడతారు అని తోరా కొన్ని ఆధారాలు ఇస్తున్నట్లుగా అగుపడుతున్నది.

**48. నీ యొద్ద నివశించు వరదేశి (ఎఫ్రాయిమీయుడు)యెహోవా పస్కాను ఆచరింపగోరినెడల అతనికి గలిగిన ప్రతి మగవాడు సున్నతి పొందవలెను. తరువాత అతడు సమాజములో చేరి దానిని ఆచరింపవచ్చును. అట్టి వాడు మీ దేశములో పుట్టిన వానితో సముడగును. సున్నతి పొందని వాడు దాని తినకూడదు.**
**49. దేశస్థునికిని, మీలో నివసించు వరదేశికిని (ఎఫ్రాయిమీయుడు) దీని గూర్చి ఒక్కటే విధియుండవలె ననెను.**
**(నిర్గమ 12:47-49).**

లేఖనములందు పరజనులు, పరదేశి అనగా నిబంధన పరముగా విదేశీయుడు అనిగాని, నిబంధన క్రిందకు రానివాడు అని అర్థమిస్తుంది. ఇది పూర్తిగా ఎఫ్రాయిమీయులకు వర్తిస్తుంది.

కేఫా, చెదిరిపోయిన ఈ ఎఫ్రాయిమీయులైన 'పరదేశుల' గురించి తన పత్రికలో ప్రస్తావించాడు:

**1. యేసుక్రీస్తు అపొస్తలుడైన పేతురు తండ్రియైన దేవుని భవిష్యద్ జ్ఞానమును బట్టి, ఆత్మవలన పరిశుద్ధతబొందిన వారై విధేయులగుటకును, యేసుక్రీస్తు రక్తము వలన ప్రోక్షింపబడుటకును ఏర్పరచబడిన వారికి అనగా పొంతు, గలతీయ, కప్పదొకియ, ఆసియా, బెతూనియ అను దేశముల యందు చెదిరిన వారిలో చేరిన యాత్రికులకు శుభమని చెప్పి వ్రాయునది. మీకు కృపయు సమాధానమును విస్తరిల్లుగాక.**
**(1 పేతురు 1:1).**

ఎఫ్రాయీము నిబంధనపరంగా పరదేశులైననూ, ఎఫెసీ పత్రికలో వారిని గూర్చి వ్రాయుచూ పౌలు, వారొకప్పుడు పరదేశులు, పరజనులుగానున్నను, యిప్పుడు కారనియు తిరిగివచ్చు ఇశ్రాయేలీయులని చెప్పుచున్నాడు.

**కాబట్టి వారిక మీదట పరజనులును, పరదేశులునై యుండక పరిశుద్ధులతో ఏకపట్టణస్థులును దేవుని యింటి వారునైయున్నారు.**
**(ఎఫెసీ 2:19).**

ప్రారంభం నుండి ఎఫ్రాయీముకు తాను ఏమిచేయబోవుచున్నానో దేవునికి తెలుసు. ఆసమయంలో పస్కానేవిధంగా నెరవేర్చాలో, వారికి ముందుగానే తెలియజేశాడు. నిబంధనకు పరదేశులుగా నున్న ఎఫ్రాయీమీయులు తిరిగి రావలెననెడి దృక్పథంతో ముందుగానే మార్గాన్ని ఏర్పరిచాడు. వారు ఆ నిబంధనలోనికి తిరిగి వచ్చుటకు దాని నుండి వైదొలగారు.

అ.కార్యములు 15వ అధ్యాయములో యషువా యొక్క అపొస్తలులు ప్రతి విషయాన్ని పరిశీలించి, “రబ్బానీయుల అన్యులు తిరిగివచ్చు పద్ధతి”ని వారు తిరస్కరించారు. ఆ పద్ధతినుండి ప్రక్కకు వచ్చి, ‘నోవా కుమారులు’ కొరకు ఏర్పాటు చేయబడిన భూమిపై ఏది బంధింపబడునో అది పరలోకమందు అప్పటికే బంధింపబడి యున్నది (మత్తయి 16:19) అను సిద్ధాంతాన్ని ఏర్పరిచారు. మనం గమనించవలసిన ఏమిటంటే, అపొస్తలులు మనకొరకు భూమిపై దేనిని బంధించారో అది పరలోకమందు అప్పటికే బంధింపబడియున్నది కనుక, ఈ చట్టపరమైన అమలు యింకను సంఘమందు నిలిచియే యున్నది.

# సున్నతిపై సౌలు అభిప్రాయము

## (Shaul on Circumcision)

అ.కార్యములు 15వ అధ్యాయము మరియు 21వ అధ్యాయములలో సున్నతిని గూర్చి అపొస్తలుడైన పౌలు వ్రాయుటను మనము చదువుచున్నాము. పౌలు యొక్క వ్రాతలు సులభంగా అపార్థం చేసుకొనబడుట చేత (2 పేతురు 3:15-17), కొంతమంది చదువరులు పౌలు వ్రాసినకొన్ని అధ్యాయములు అసలేమిచెప్పుచున్నవని యిప్పటికి ఆశ్చర్యపోతున్నారు.

అపార్థము చేసుకొనబడిన ఆయన వ్రాతలు అన్నింటిని కూర్చుటకిచ్చుట స్థలాభావమున్నందున, సహజంగా అపార్థం చేయబడెడి ఒక వాక్యభాగాన్ని రోమా 4వ అధ్యాయంలో గమనించగలము.

**9. ఈ ధన్య వచనము సున్నతి గలవారిని గూర్చి చెప్పబడినదా, సున్నతి లేని వారిని గూర్చి కూడా చెప్పబడినదా? అబ్రహాము యొక్క విశ్వాసమతనికి నీతి అని ఎంచబడెననుచున్నాము గదా?**

**10. మంచిది. అది ఏ స్థితియందు ఎంచబడెను? సున్నతి కలిగియుండినప్పుడా సున్నతి లేనప్పుడా? సున్నతి కల్గియుండినప్పుడు కాదు. సున్నతి లేనప్పుడే.**

**11. మరియు సున్నతి లేని వారైనను, నమ్మిన వారికందరికి అతడు తండ్రి యగుట వలన వారికి నీతి ఆరోపించుటకై, అతడు సున్నతి పొందక మునుపు, తనకు కలిగిన విశ్వాసము వలననైన నీతికి ముద్రగా**

**సున్నతి అను గురుతుపొందెను.**

**12. మరియు సున్నతి గలవారికి తండ్రియగుటకు, అనగా సున్నతిమాత్రమ పొందినవారు గాక, మన తండ్రియైన అబ్రాహాము సున్నతి పొందకమునుపు అతనికి కలిగిన విశ్వాసముయొక్క అడుగుజాడలనుబట్టి నడుచుకొనిన వారికి తండ్రి అగుటకు, అతడు ఆ గురుతు పొందెను.**

**(రోమా 4:9–12).**

ఈ లేఖన భాగం, మనకు సున్నతి యిక అవసరము లేదని చెప్పుచున్నదా? లేదు ఆవిధంగా చెప్పుటలేదు. అబ్రాము సున్నతిపొందక మునుపే నిత్యనిబంధనలోనికి తీసికొని రాబడినాడు అని చెబుతున్నది. దేవుడు స్వయంగా వాగ్దానానికి గుర్తుగా అతనిని సున్నతి పొందమని కోరాడు.

**12. మరియు సున్నతి గలవారికిని తండ్రి యగుటకు, అనగా సున్నతి మాత్రము పొందినవారుగాక, మన తండ్రియైన అబ్రహాము సున్నతి పొందకమునుపు అతనికి కలిగిన విశ్వాసము యొక్క అడుగుజాడలను బట్టి నడుచుకొనిన వారికి తండ్రి అగుటకు అతడు అగురుతు పొందెను.**

**(రోమా 4:12).**

అబ్రాహాము సున్నతి పొందిన, అనగా పితరుల నాటినుండి సున్నతి పొందిన వారికి మాత్రమే తండ్రిగా గాక, (యూదులు) తమ పితరుల నాటినుండి

సున్నతి పొందని వారికి కూడా (అన్యులైన ఎఫ్రాయీమీయులు) ఆయన తండ్రియే. అనగా అబ్రహాము భౌతికమైన సున్నతి పొందిన యీ యిరువర్గాల వారికి కూడా తండ్రిగా పిలువబడుచున్నాడు.

ఇచ్చట పౌలు చెప్పినదేమనగా ఎవరైననుగాని పితరులు సున్నతి పొందినను, పొందకపోయినను అబ్రహామువలె ఆయన ననుసరించుచు (ఆయన నమ్మిన రీతిగా) అబ్రహాము వలె అతడు కూడా వాగ్దానము క్రిందికి తీసికొని రాబడును. అలాగే ఒకడు నిబంధన క్రిందికి తీసుకురాబడిన పిమ్మట అబ్రహాము వలె సున్నతిని పొంది నీతి అనుగుర్తును పొందవచ్చును.

భౌతికమైన సున్నతియే గుర్తు, ముద్ర లేక నీతికి గుర్తు. అటువంటి గుర్తు రక్షణకు నడిపించదు. అలాగైతే మహమ్మదీయులు కూడా వాగ్దానమునకు వారసులైయుందురు ( వారు మగపిల్లలకు 13వ ఏట సున్నతి కార్యము నిర్వహింతురు). అటువంటి గుర్తులు రక్షణకు తావివ్వనిచో, అవి ఎంతమాత్రము ముఖ్యమైనవి కావు అని భావించవచ్చును.

తరువాత గలతీయులకు వ్రాసిన పత్రికను పరిశీలింతుము. పౌలు వ్రాసిన పత్రికలలో యిది ఎక్కువగా అపార్థము చేసుకోబడినపత్రిక. ఈ పత్రికలో పౌలు సున్నతి అను మాటను యూదాజనులకు గేయరూపముగా చూపుచున్నాడు. సున్నతి పొందకపోవుట అనుమాటను ఎఫ్రాయీమీయులకు సూచనగా చూపుచున్నాడు.

**7. అయితే సున్నతి పొందిన వారికి బోధించుటకై సువార్త పేతురుకేలాగున అప్పగింపబడెనో అలాగే సున్నతి పొందని వారికి బోధించుటకై నాకప్పగింపబడెనని వారుచూచినప్పుడు,**

**8. అనగా సున్నతి పొందిన వారికి 9. అపొస్తలుడవుటకు**

**పేతురుకు సామర్థ్యము కలుగజేసిన వాడే అన్యజనులకు అపొస్తలుడనవుటకు నాకును సామర్థ్యము కలుగజేసెనని వారు గ్రహించినప్పుడు స్థంభములుగా ఎంచబడిన యాకోబు, కేఫా, యోహాను అనువారు నాకు అనుగ్రహింపబడిన కృపను కనుగొని, వేము అన్యజనులకును తాము సున్నతి పొందిన వారికిని అపొస్తలులుగా ఉండవలెనని చెప్పి తమతో పాలివారమనుటకు సూచనగా నాకును, బర్నబాకును కూడిచేతిని యిచ్చిరి.**

**10. వేము బీదలను జ్ఞాపకము చేసికొనవలెనని మాత్రమే వారు కోరిరి. ఆలాగు చేయుటకు నేనును ఆసక్తి గల్గియుంటిని.**

**(గలతీ 2:7-10)**

పౌలు విద్యార్థులు సున్నతి పొందకుండా వుండవలసినదిగా అపొస్తలులు కోరినట్లు యీ వాక్యభాగము బోధించుటలేదుకాని, పౌలు సున్నతి పొందని పితరులయొద్దకు పోయి (ఎఫ్రాయీము) వారిని వాగ్దానములోనికి తెచ్చుటకు వెళ్ళుచున్నాడు. (ఇది భౌతిక సున్నతిని కోరుతుంది).

గలతీ అయిదవ అధ్యాయము పౌలు వ్రాసిన వాటన్నిటికంటే మిక్కిలిగా అపార్థము చేయుకొనబడిన అంశము:

**1. ఈ స్వాతంత్ర్యము అనుగ్రహించి, క్రీస్తు మనలను స్వతంత్రులనుగా చేసి యున్నాడు. కాబట్టి మీరు స్థిరముగా నిలిచి మరల దాస్యమను కాడిక్రింద**

**చిక్కుకొనకుడి.**

**2. చూడుడి మీరు సున్నతి పొందిన ఎడల క్రీస్తు వలన మీకు ప్రయోజనమేమియు కలుగదని పౌలను నేను మీతో చెప్పుచున్నాను.**

**3. ధర్మశాస్త్రము యావత్తు ఆచరింపబద్ధుడై యున్నాడని సున్నతి పొందిన ప్రతి మనుష్యునికి నేను మరల దృఢముగా చెప్పుచున్నాను.**

**4. మీలో ధర్మశాస్త్రము వలన నీతిమంతులని తీర్చబడువారెవరో వారు క్రీస్తులోనుండి బొత్తిగా వేరుచేయబడి కృపలోనుండి తొలగిపోయి వున్నారు. (గలతీ 5:1–4).**

మనము భౌతికమైన సున్నతి పొందినచో మెస్సయ్యా యొక్క త్యాగము నిరర్థకమవుతుందని పౌలు చెప్పుచున్నాడా? లేదు అలా చెప్పుటలేదు. లేఖనములు మరియు సంఘకాపరి ఎఫిఫానియస్ వ్రాతలు తెలుపునదేమనగా నజరేనీయులు యింకను సున్నతిని పాటిస్తూనే యున్నారు. కనుక దీనికి వేరే భావముండి యుండవచ్చును.

గలతీ 5వ అధ్యాయం అర్థం చేసుకొనుటలోగల రహస్యం మేదనగా సున్నతీయుల మూల సిద్ధాంతము సున్నతి పొందుటయే. 'నమ్ముచున్న పరిశయ్యులు' అనబడు సమూహం (సనాతన యూదులు) చెప్పునదేమనగా తమ హస్తకృత్యములే తమను రక్షించునని వారు నమ్ముదురు.

సున్నతీయులు యషువాయే మెస్సయ్యాగా నమ్ముచున్నారు. అయినను క్రియలమూలముగా వారు తీర్పు తీర్చబడినామని యింకను నమ్ముచునేయున్నారు (4వ వచనం). అప్పుడు వారు యషువా యొక్క త్యాగమును నమ్ముటలేదు. కనుక దీని వలన వారినమ్మిక నిష్ఫలము.

సున్నతీయులు (అనగా సనాతన యూదులు/పరసయ్యులు) రబ్బానీయుల నియమనిబంధనలో తోరా ధర్మశాస్త్రములు నిబద్ధమైనవని నమ్ముదురు. గలతీ 5వ అధ్యాయము ఇలా విశదీకరింపబడింది:

> **1. ఈ స్వాతంత్ర్యము అనుగ్రహించి క్రీస్తు మనలను స్వతంత్రులనుగా చేసియున్నాడు. కాబట్టి మీరు స్థిరముగా నిలిచి మరల దాస్యమను కాడి క్రింద చిక్కుకొనకుడి.**
>
> **2. చూడుడి మీరు సున్నతి పొందిన ఎడల క్రీస్తు వలన మీకు ప్రయోజనమేమియు కలుగదని పౌలను నేను మీతో చెప్పుచున్నాను.**
>
> **3. ధర్మశాస్త్రము యావత్తు ఆచరింపబద్ధుడైయున్నాడని సున్నతి పొందిన ప్రతిమనుష్యునికి నేను మరల ధృఢముగా చెప్పుచున్నాను.**
>
> **4. మీలో ధర్మశాస్త్రము వలన నీతిమంతులని తీర్చబడువారెవరో వారు** క్రీస్తులో నుండి బొత్తిగా **వేరుచేయబడియున్నారు. కృపలోనుండి తొలగిపోయివున్నారు.**
>
> **5. ఏలయనగా మనము విశ్వాసము గలవారమై నీతికలుగునను నిరీక్షణ సఫలమగునని ఆత్మద్వారా ఎదురుచూచుచున్నాను.**
>
> **(గలతీ 5:1–5).**

ఈ వాక్యభాగము ఎన్నడును సున్నతి పొందవద్దని చెప్పుచున్నాదా?

లేదు, నీతిమంతులుగా తీర్చబడుటకు (రక్షణపొందుటకు), హస్తకృత్యములను నమ్ముకొనవలదని మనలను యీ వాక్యభాగము హెచ్చరించుచున్నది. రక్షణ అనునది కేవలం యషువా యొక్క త్యాగమును అంగీకరించుట ద్వారానే కలుగుచున్నది.

పౌలు ఈ విషయాన్ని రెండు అధ్యాయములకు ముందే (గలతీ 3వ అధ్యాయము)లో చెప్పియున్నప్పటికీ, అనేకమంది విద్వావంతులు పౌలుచే వాడబడిన "నీతిమంతులుగా తీర్చబడుట" అను మాటను అపార్థము చేసుకొనిరి.

**10. ధర్మశాస్త్రము విధించిన క్రియలకు సంబంధులందరు శాపమునకు లోనైయున్నారు. ఎందుకనగా, ధర్మశాస్త్ర గ్రంథమందు వ్రాయబడిన విధులన్నియు చేయుటయందు నిలకడగా వుండని ప్రతి వాడును శాపగ్రస్తుడు అని వ్రాయబడియున్నది.**

**11. ధర్మశాస్త్రము చేత ఎవడును దేవుని ఎదుట నీతిమంతుడని తీర్చబడడను సంగతి స్పష్టమే. ఏలయనగా నీతిమంతుడు విశ్వాసమూలముగా జీవించును.**

**12. ధర్మశాస్త్రము విశ్వాససంబంధమైనది కాదు గాని దాని విధులను ఆచరించువాడు వాటివలననే జీవించును.**

**13. ఆత్మను గూర్చిన వాగ్దానము విశ్వాసము వలన మనకు లభించునట్లు, అబ్రాహాము పొందిన ఆశీర్వచనము క్రీస్తుయేసను ద్వారా అన్యజనులకు కలుగుటకై, క్రీస్తు మన కోసము శాపమై మనలను**

**ధర్మశాస్త్రము యొక్క శాపమునుండి విమోచించెను. ఇందును గూర్చి మ్రాను మీద వ్రేలాడిన ప్రతివాడు శాపగ్రస్తుడు అని వ్రాయబడియున్నది. (తిమోతి 3:10–14).**

పౌలు ధర్మశాస్త్రము శాపమని చెప్పుటలేదు. ధర్మశాస్త్రమందలి గొప్ప కార్యములు నీవు చేయుట వలన నీవు రక్షింపబడగలనని నీవు తలంచితే (పరిశయ్యులవలె) అప్పుడు నీవు నిజముగా ఒక విధమైన శాపగ్రస్థుడవే. దేవుని ఎదుట నీతిమంతునిగా తమంతట తాము తీర్చబడుట మానవునికి అసాధ్యము.

**6. మేమందరము అపవిత్రులవంటి వారమైతిమి. మా నీతి క్రియలన్నియు మురికిగుడ్డ వలెనాయెను. (యెషయా 64:6).**

మెస్సయ్యా వచ్చి ప్రజల శాపమునుండి విడుదల దయచేయునని చెప్పినది తోరా నుండి కాదు. ఎందుకనగా తోరా మనుష్యునికి సంతోషమిచ్చును (కీర్తన 119). మెస్సయ్యా వచ్చి ప్రజలకు విడుదల నొసంగునది 'రబ్బానీయుల కుట్రలనబడు శాపమునుండి,' వారు తమ హస్తకృత్యముల ద్వారా రక్షింప బడుదుమని చెప్పుదురు. ఈ మాయనుండి తన ప్రజలను విడుదల దయచేయుటకు మెస్సయ్యా వచ్చిననూ, సున్నతీయులు మాత్రం దీనిని గ్రహించలేకపోతున్నారు:

**16. మనము జన్మము వలన యూదులమేగాని అన్యజనులలో జేరిన పాపులము కాము. మనుష్యుడు యేసు క్రీస్తునందలి విశ్వాసము వలననే గాని ధర్మశాస్త్ర**

సంబంధమైన క్రియల మూలమున నీతిమంతుడుగా తీర్చబడడని ఎరిగి మనమును ధర్మశాస్త్రసంబంధమైన క్రియల మూలమునగాక క్రీస్తునందలి విశ్వాసమువలననే నీతిమంతులమని తీర్చబడుటకై యేసుక్రీస్తునందు విశ్వాస ముంచి యున్నాము. ధర్మశాస్త్ర సంబంధ క్రియల మూలమున ఏశరీరియు నీతిమంతుడుని తీర్చబడడుగదా!

17. కాగా మనము క్రీస్తునందు నీతిమంతులమని తీర&్చబడుటకు వెదకుచుండగా మనము పాపులముగా కనలబడినయెడల, ఆ పక్షమందు క్రీస్తు పాపమునకు పరిచారకకుడాయెనా? అట్లనరాదు. స

18. నేను పడగొట్టినవాటిని మరల కట్టినయెడల నన్ను నేనే అపరాధినిగా కనుపరుకొందును గదా.

19. నేనైతే దేవుని విషయమై జీవించు నిమిత్తం ధర్మశాస్త్రము వలన ధర్మశాస్త్రము విషయమై చచ్చినవాడనైతిని.

20. నేను క్రీస్తుతో కూడా సిలువవేయబడియున్నాను. ఇకను జీవించు వాడను నేను కాను. క్రీస్తే నాయందు జీవించుచున్నాడు. నేనిప్పుడు శరీరమందు జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి నా కొరకు తన్ను తాను అప్పగించు కొనిన దేవుని కుమారుని యందలి విశ్వాసము వలన జీవించుచున్నాను.

21. నేను దేవుని కృపను నిరర్థకముచేయను. నీతి ధర్మశాస్త్రము వలననైతే ఆ పక్షమందు క్రీస్తు

**చనిపోయినది నిష్ ప్రయోజనమే.**
**(గలతీ 2:16-21).**

పౌలు ధర్మశాస్త్రమును అగౌరవపర్చుచున్నాడా? లేదు. మనుష్యులు తాము చేయు పనుల వలన నీతిమంతులుగా తీర్చబడినట్లయితే, మెస్సయ్యా మృతి వ్యర్థమే అని చెబుతున్నాడు. పౌలు హెచ్చరికలను కొట్టివేయుచు, 'సున్నతీయులు' భౌతికమైన సున్నతి గుర్తు ద్వారా నీతిమంతులుగా తీర్పుతీర్చబడుదుమని ఒత్తిడితెస్తున్నారు.

**2. కుక్కల విషయమై జాగ్రత్తగా యుండుడి. దుష్టులైన పనివారి విషయమై జాగ్రత్తగా యుండుడి. ఈ ఛేదన నాచరించువారి విషయమై జాగ్రత్తగా ఉండుడి.**
**3. ఎందుకనగా శరీరమును ఆస్పదము చేసికొనక, దేవునియొక్క ఆత్మవలన ఆరాధించుచు, క్రీస్తుయేసునందు అతిశయపడుచున్న మనమే సున్నతి ఆచరించువారము.**
**4. కావలయునంటే నేను శరీరమును ఆస్పదము చేసికొనవచ్చును, మరి ఎవడైనను శరీరమును ఆస్పదము చేసికొనదలచినయెడల నేను మరి యెక్కువగా చేసికొనవచ్చును.**
**5. ఎనిమిదవ దినమున సున్నతి పొందితిని. ఇశ్రాయేలు వంశపు వాడనై బెన్యామీను గోత్రములో పుట్టి హెబ్రీయుల సంతానమైన హెబ్రీయుడనై, ధర్మశాస్త్రవిషయము పరిశయ్యుడనై, ఆసక్తి విషయము**

**సంఘమును హింసించు వాడనై, ధర్మశాస్త్రము వలని నీతివిషయము అనింద్యుడనై యుంటిని.**
**(ఫిలిప్పీ 3:2–6).**

తమ హస్తకృత్యములే తమను కాపాడునను నమ్మిక ఎవరికైనా ఉన్నదనినచో, అట్టి వ్యక్తి సౌలు. రబ్బీల దృష్టిలో ఆయన ప్రవర్తన మచ్చలేనిది. ఆయన తన దమస్కు మార్గమందు జరిగిన అనుభవము తర్వాత, గోప్యాంగ చర్మమును తీసివేసుకొని దేవుని ఎదుట నీతిమంతునిగా తీర్పు తీర్చబడుటకు నిలువబడుట గొప్ప బుద్ధిహీనతగా అతడెంచినాడు. యేసు యొక్క త్యాగం లేనట్లయితే మానవుడు శూన్యుడు.

సాధారణంగా అపార్థము చేసికొనబడు మరియొక లేఖనభాగము రోమా 2వ అధ్యాయము. ఇదికూడా మునుపటి వంటిదే. పౌలు 'సున్నతి పొందుట' అను మాటను యూదులను సూచిస్తూ మరియు 'సున్నతి పొందకపోవుట' అను మాటను ఎఫ్రాయిూమీయులను మరియు హెల్లెనీయులైన యూదులను సూచిస్తూ నిందాస్తుతిగా వాడుతున్నాడు.

**17. నీవు యూదుడవని పేరుపెట్టుకొని ధర్మశాస్త్రమును ఆశ్రయించి దేవుని యందు అతిశయించుచున్నావు కావా!**
**18. ఆయన చిత్తమెరిగి ధర్మశాస్త్రమందు ఉపదేశము పొందిన వాడవై శ్రేష్ఠమైన వాటిని మెచ్చుకొనుచున్నావు కావా!**
**19. జ్ఞాన సత్య స్వరూపమైన ధర్మశాస్త్రము గలవాడవైయుండి – నేను గ్రుడ్డి వారికి**

**త్రోవచూపువాడను,**

**20. చీకటిలో నుండు వారికి వెలుగును, బుద్ధిహీనులకు శిక్షకుడను, బాలురకు ఉపాధ్యాయుడనై యున్నానని నీయంతట నీవే ధైర్యము వహించుకొనుచున్నావు కావా?**

**21. ఎదుటి వానికి బోధించు నీవు నీకు నీవే బోధించుకొనవా? దొంగిలవద్దని ప్రకటించు నీవు దొంగిలెదవా?**

**22. వ్యభిచరింపవద్దని చెప్పు నీవు వ్యభిచరించెదవా? విగ్రహములను అసహ్యించుకొను నీవు గుళ్ళను దోచెదవా?**

**23. ధర్మశాస్త్రమందు అతిశయించు నీవు ధర్మశాస్త్రము మీరుట వలన దేవుని అవమానపరచెదవా?**

**24. వ్రాయబడిన ప్రకారము మిమ్మును బట్టియే గదా దేవుని నామము అన్యజనులమధ్యను దూషింపబడుచున్నది.**

**(రోమా 2:17-24).**

సౌలు ప్రశ్నలు వాక్చాతుర్యముగా వున్నవని క్రైస్తవులు అనుకున్నను, నిజానికి అవి చాలా సూటిగానున్నవి. సనాతన యూదులు ధర్మశాస్త్రమంతయు పాటించవలెనని బోధించుచూ ఉంటారు, కాని ఆచరణ విషయములో వారి నమ్మకము ఏలాటిదంటే, అత్యంత ప్రాముఖ్యమైన ఆజ్ఞలను పాటిస్తున్నంత కాలము, అవసరమనుకుంటే అంతగా ప్రాముఖ్యతలేని మిగత ఆజ్ఞలను అతిక్రమించుటలో దేవుని దృష్టిలో వారికి స్వాతంత్ర్యం లభిస్తుందన్నది వారి నమ్మకం.

ఇట్టి స్థితి ప్రబలుటకుగల కారణము తమ హస్తకృత్యముల ద్వారా దేవుని ఎదుట నీతిమంతులుగా తీర్పుతీర్చబడవచ్చునని రబ్బీలు, యూదులకు బోధించుట వలన యిట్టిస్థితి ప్రబలింది. ఏవ్యక్తి కూడా ధర్మశాస్త్రమంతటిని గైకొనుట (ముఖ్యముగా ఆలయమ బయట) అసాధ్యమనియు, "అత్యంత ప్రాముఖ్యమైన ఆజ్ఞలను" చాలినంతగా ఆచరించి దేవుని ప్రీతిపర్చవచ్చునని యూదుల నమ్మకం.

సనాతన యూదుల నమ్మకమేదనగా, ఒకవ్యక్తి సున్నతి పొందియున్నంత కాలం, సబ్బాతు, మరియు పండుగ దినములనాచరించుచు, కొన్ని ముఖ్యమైన రబ్బానీయుల నియమములను పాటించుచు దేవుని ఎదుట మంచి వానిగా వున్నట్లయితే చాలునని నమ్మేవారు. దానిని ఆసరాగా చేసుకొని వారి కిష్టమైన కార్యమునే చేయవచ్చునని తలంచెడివారు. (ఎందుకనగా వారు దేవుని ఎదుట నీతిమంతులుగా తీర్చబడినవారు).

ఇరువది అయిదవ వచనములో పౌలు, భౌతికమైన సున్నతి వాస్తవంగా లాభంచేకూరుస్తుందని, అయితే యితర ఆజ్ఞలను ఉల్లంఘించుటకు దీనిని ఒక ఆసరాగా తీసుకొనకుండా వుంటే అది సాధ్యమని చెబుతున్నాడు (పైన వివరించినట్లుగా)

**25. నీవు ధర్మశాస్త్రమును అనుసరించి ప్రవర్తించు వాడవైతివా సున్నతి ప్రయోజనకరమగును. గాని ధర్మశాస్త్రమును అతిక్రమించువాడవైతివా నీ సున్నతి కాకపోవును.**
**(రోమా 2:25).**

మిగిలిన రెండు వాక్యములు (26, 27 వచనములు) భౌతికమైన సున్నతి

పొందని వానిని గూర్చి తీర్పు తీర్చుచున్నదని సంఘము చెప్పుచున్నది. అది అసాధ్యమని మనకు ముందే తెలుసు.

సనాతన యూదులు, పరిశయ్యుల సంతానము. అందువలన వీరు తమ అభిజాత్యమును గూర్చి గర్వపడుచుందురు. సున్నతి పొందని ఎఫ్రాయీము మెస్సయ్యాచేత తిరిగి రప్పింపబడునని పౌలు చెప్పుచున్నాడు. ఇక్కడ కుటుంబ చరిత్రతో నిమిత్తములేదు. ఆజ్ఞలు పాటించుటయా లేక మానుటయా అనునది ఇక్కడ సమస్య.

ఇరువది రెండవ వచనములో ధర్మశాస్త్రమును గూర్చి ధర్మశాస్త్రమును బట్టి నీతిమంతుని కోరేది బౌతికమైన సున్నతి.

**26. కాబట్టి సున్నతి లేనివాడు ధర్మశాస్త్రపు నీతివిధులను గైకొనిన ఎడల అతడు సున్నతి లేనివాడైయుండియు సున్నతిగలవాడుగా ఎంచబడును గదా?**
**27. మరియు స్వభావమును బట్టి సున్నతి లేనివాడు ధర్మశాస్త్రమును నెరవేర్చిన ఎడల అక్షరమును సున్నతియు గలవాడవై ధర్మశాస్త్రమును అతిక్రమించు నీకు తీర్పు తీర్చడా?**
**(రోమా 2:26, 27).**

ఈ రెండవ భాగము చాలా మందిని తికమక పరుస్తుంది కారణం పౌలు ఎంతో భావయుక్తంగా చెప్పాడుకనుక. హృదయస్థితి అనునది చాలా ముఖ్యమైనది అనెడిది ఆయన ఉద్దేశ్యమైయున్నది. అది చాలా వాస్తవం:

**28. బాహ్యమునకు యూదుడైనవాడు యూదుడు కాడు.**

శరీరమందు బాహ్యమైన సున్నతి సున్నతికాదు.
29. అయితే అంతరంగమందు యూదుడైన వాడే యూదుడు మరియు సున్నతి హృదయ సంబంధమైనదై ఆత్మయందు జరుగునదే గాని అక్షరము వలన కలుగునది కాదు. అట్టివానికి మెప్పు మనుష్యుల వలన కలుగదు. దేవుని వలననే కలుగును.
(రోమా 2:28, 29).

హృదయ స్థితియే ముఖ్యమైనదైనప్పటికి సున్నతియే ప్రాముఖ్యము:

1. అట్లయితే యూదునికి గలిగిన గొప్పతనమేమి? సున్నతి వలన ప్రయోజనమేమి?
2. ప్రతి విషయమందును అధికవే. మొదటిది, దేవోక్తులు యూదుల పరము చేయబడెను.
3. కొందరు అవిశ్వాసులైన నేమి? వారు అవిశ్వాసులైనందున దేవుడు నమ్మదగిన వాడు కాకపోవునా? అట్లనరాదు.
4. నీ మాటలలో నీవు నీతిమంతుడవుగా తీర్చబడునట్లును నీవు వ్యాజ్యెమాడునప్పుడు గెలుచునట్లును అని వ్రాయబడిన ప్రకారము ప్రతి మనుష్యుడును అబద్ధికుడగును గాని దేవుడు సత్యవంతుడు కాకతీరడు.
(రోమా 3:1-4).

అంతరంగ స్థితియే ముఖ్యమైనదైనప్పటికి భౌతిక సున్నతి వలన ప్రయోజనములున్నవి అన్న విషయం గమనించాలి.

**1. ప్రతినోరు మూయబడునట్లును సర్వలోకముదేవుని శిక్షకు పాత్రమగునట్లును, ధర్మశాస్త్రము చెప్పుచున్న వాటినన్నిటిని ధర్మశాస్త్రమునకు లోనైన వారితో చెప్పుచున్నదని యెరుగుదుము.**
**(రోమా 3:19).**

'ధర్మశాస్త్రము క్రింద' అను మాటకు అర్థం - ధర్మశాస్త్ర క్రియల మూలముగా నీతిమంతుడుగా తీర్చబడినవాడని అర్థం.

**20. ఏలయనగా ధర్మశాస్త్ర సంబంధ క్రియల మూలముగా ఏ మనుష్యుడు ఆయన దృష్టికి నీతిమంతుడని తీర్చబడడు. ధర్మశాస్త్రము వలన పాపమనగా ఎట్టిదో తెలియబడుచున్నది.**
(రోమా 3:20)

హస్తకృత్యముల ద్వారా ఏమనుష్యుడును నీతిమంతుడుగా తీర్పు తీర్చబడడు. నీతి మంతుడుగా తీర్చబడుట (రక్షణ) దేవుని కుమారుని నమ్ముట ద్వారానే వచ్చును. (ఆయనకు విధేయులగుట చేత వచ్చును). విశ్వాసము ద్వారా మాత్రమే నీతిమంతులుగా తీర్చబడతాము క్రియలద్వారా కాదు.

**21. ఇట్లుండగా ధర్మశాస్త్రమునకు వేరుగా దేవుని**

**నీతిబయలు పడుచున్నది. దానికి ధర్మశాస్త్రమును, ప్రవక్తలును సాక్ష్యమిచ్చుచున్నారు.**

**22. అది యేసుక్రీస్తు నందలి విశ్వాసమూలమైనదై నమ్మువారందరికి కలుగు దేవుని నీతియై యున్నది.**

**23. ఏ బేధము లేదు. అందరును పాపముచేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు.**

**24. కాబట్టి నమ్ము ఆయన కృపచేతనే, క్రీస్తు యేసునందలి విమోచనము ద్వారా ఉచితముగా నీతిమంతులని తీర్చబడుచున్నారు.**

**25. పూర్వముచేయబడిన పాపములను దేవుడు తన ఓరిమి వలన ఉపేక్షించినందున, ఆయన తన నీతిని కనపరచవలెనని**

**26. క్రీస్తు యేసురక్తమందలి విశ్వాసము ద్వారా ఆయనను కరుణాధారముగా బయలుపరచెను. దేవుడిప్పటి కాలమందు తన నీతిని కనబరచునిమిత్తం తాను నీతిమంతుడును, యేసునందు విశ్వాసముగలవానిని నీతిమంతునిగా తీర్చువాడునైయుండుటకు ఆయన ఆలాగుచేసెను. (రోమా 3:21-26).**

ధర్మశాస్త్రమును నెరవేర్చువారు అతిశయించుట తగదు. విశ్వాస నిబంధన అతిశయించుటను త్రోసివేస్తుంది.

రక్షణ క్రియల ద్వారా లభ్యమయినట్లయితే, అతిశయపడే అవసరముంది. రక్షణ అనునది తమగొప్పతనముద్వారా లభించునది కాదని

వారు గ్రహించాలి. నీ స్వంతంగా గాక, ఎన్నుకొనబడి బహుమతిగా లభించునదే రక్షణ. కనుక అతిశయించుటలో అర్థంలేదు.

**27. కాబట్టి అతిశయ కారణమెక్కడ? అది కొట్టివేయబడెను. ఎట్టి న్యాయమును బట్టి అది కొట్టివేయబడెను. క్రియాన్యాయమును బట్టియా? కాదు విశ్వాసన్యాయమునుబట్టియే.**
**28. కాగా ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలు లేకుండా విశ్వాసము వలననే మనుష్యలు నీతి మంతులుగా తీర్పు తీర్చబడుచున్నారని యెంచుచున్నాము.**
**(రోమా 3:27, 28).**

ఒకడు తన ధర్మశాస్త్ర క్రియలు మూలముగా కాక, తన విశ్వాసము ద్వారానే రక్షింపబడును. ఒకడు విశ్వాసమూలముగా నీతిమంతుడుగా తీర్పు తీర్చబడితే అతడు యూదుడైనా, లేదా అన్యుడైనా, ఎప్రాయిమీయుడైనా జాతి బేధములేక అతడు ధర్మశాస్త్రాన్ని ఆచరించాలి.

**29. దేవుడు యూదులకు మాత్రమే దేవుడా. అన్యజనులకు దేవుడు కాడా? అవును అన్యజనులకు దేవుడే.**
**30.దేవుడు ఒక్కడే గనుక ఆయన సున్నతి గలవారిని విశ్వాస మూలముగాను, సున్నతి లేని వారిని విశ్వాసము ద్వారాను నీతిమంతులుగా తీర్చును.**
**(రోమా 3:29, 30).**

మన విశ్వాసము ధర్మశాస్త్రమును కొట్టివేయుటకాదుగాని , అది ధర్మశాస్త్రమును స్థిరపరచాలని పౌలు తన అభిప్రాయము వెల్లడిచేస్తున్నాడు.

**31. విశ్వాసము ద్వారా ధర్మశాస్త్రమును నిరర్థకము చేయుచున్నామా. అట్లనరాదు. ధర్మశాస్త్రమును స్థిరపరచుచున్నాము.**
**(రోమా 3:31).**

క్రైస్తవము 31వ వాక్యాన్ని మార్చివేసింది. క్రైస్తవ సిద్ధాంతం మెస్సయ్యా యందు విశ్వాసమే దర్మశాస్త్రాన్ని స్థిరపరచుచున్నది. కాబట్టి వారి విశ్వాసం ధర్మశాస్త్రాన్ని వృధాగా పోనివ్వదు. అయితే యదార్థమేదనగా, మెస్సయ్యా ధర్మశాస్త్రమును కొట్టి వేయుటకు రాలేదని చెప్పినప్పటికి వారు, మెస్సయ్యా యందు విశ్వాసము ద్వారానే వారు ధర్మశాస్త్రమును మీరుచున్నారు.

**17. ధర్మశాస్త్రమునైనను ప్రవక్తల వచనములనైనను కొట్టి వేయవచ్చితినని తలంచవద్దు. నెరవేర్చుటకేగాని కొట్టివేయుటకు నేను రాలేదు.**
**18. ఆకాశమును, భూమియు గతించి పోయిననేగాని ధర్మశాస్త్రమంతయు నెరవేరు వరకు దానినుండి యొక పొల్లయినను ఒక సున్నయినను తప్పిపోదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను.**
**19. కాబట్టి యీ ఆజ్ఞలు మిగుల అల్పమైన యొక దానినైనను మీరి,మనుష్యులకు ఆలాగు చేయబోధించు వాడెవడో, వాడు పరలోకరాజ్యములో మిగుల**

**అల్పుడనబడును. అయితే వాటిని గైకొని బోధించు వాడెవడో వాడు పరలోక రాజ్యములో గొప్ప వాడన బడును.**
**(మత్తయి 5:17-19).**

యషువ తాను ధర్మశాస్త్రమునుగాని,ప్రవక్తల వచనములను గాని కొట్టివేయుటకు రాలేదని స్పష్టంగా చెప్పాడు. ఇంతకంటే సరళంగా చెప్పుమాటలు లేవు.

అపొస్తలుల కార్యములు పదిహేనవ అధ్యాయమందు, అపొస్తలులు భౌతికపరమైన సున్నతి యొక్క అవశ్యకతపట్ల వ్యతిరేకభావము కలిగియున్నట్లుగా తెలపబడి యున్నదని సంఘము చెప్పుచున్నది, సున్నతి పొందినయెడల యషువా వలన ప్రయోజనమేమియు కలుగదని పౌలు గలతీ 5వ అధ్యాయము నందు చెబుతున్నాడు.

అయినను, సున్నతి పొందినయెడల, యషువా వలన ప్రయోజనమేమియు ఉండదని పౌలు వాస్తవముగా చెప్పియుండినచో, మరియు అపొస్తలులు, సున్నతిపట్ల వ్యతిరేకతను ప్రదర్శించినట్లుగా అపొస్తలుల గ్రంథములో వ్రాయబడియుండినచో, మరి సౌలు తిమోతికి సున్నతి చేయించినట్లుగా అపొస్తలుల గ్రంథము పదహారవ అధ్యాయమందు ఎందుకని వ్రాయబడియున్నది?

**1. సౌలు దెర్బేకును లుస్త్రకును వచ్చెను. అక్కడ తిమోతి అను ఒక శిష్యుడుండెను. అతడు విశ్వసించిన యొక యూదురాలి కుమారుడు, అతని తండ్రి గ్రీసుదేశస్థుడు.**
**2. అతడు లుస్త్రలోను ఈకొనియలోను ఉన్న సహోదరులవలన మంచి పేరు పొందినవాడు.**

**3. అతడు  తనతోకూడ బయలుదేరి రావలెనని పౌలు కోరి, అతని తండ్రి గ్రీసుదేశస్థుడని ఆ ప్రదేశములోని యూదుల కందరికి తెలియును గనుక వారినిబట్టి అతని తీసికొని సున్నతి చేయించెను.**
**(అ.కార్యములు 16:1-3)**

యెరూషలేము మహాసభ జరిగిన తరువాత వెంటనే ఎందుకు యెషువా యొక్క త్యాగమును తిమోతి కొరకు నిర్వీర్యపరిచారు? సంఘము చెప్పునదేమనగా, షౌలు పరిశయ్యులకు భయపడినాడు. ఇది అసంబద్ధము. షౌలు ఒక పరిశయ్యుడుగా (సనాతన యూదుడుగా) పరిగణింపబడినాడు మరియు అనేకసార్లు యితర పరిశయ్యులకు కనుపర్చుకొన్నాడు. అతడు చావుకు భయపడలేదు గాని పరిశయ్యులకు  భయపడినాడు.

సౌలు ఒకవేళ పిరికివాడు కానట్లయితే, యెరూషలేము మహాసభ జరిగిన వెంటనే తిమోతికి సున్నతి చేయించుటలోగల ఉద్దేశ్యమేమి?

అప్పుడు ఏమి జరిగియుండవచ్చుననిన, అపొస్తలులు, పెద్దల నిర్ణయము చొప్పున నిబంధనకు సమీపముగా వచ్చువారు పస్కాపండుగవరకు వారు తప్పక సున్నతి పొందవలెను. సౌలు అప్పటి కప్పుడు తీసికొనిన నిర్ణయం ప్రకారం సున్నతి గావించారు. అంతేగాక, తిమోతిని సౌలు సువార్త సేవలో వాడవలయునని తలంచాడు. తిమోతి దేవుని యొక్క వాక్యపరిచర్య చేస్తుండగా ఆవాక్యమందు స్థిరుడైయుండాలని సౌలు తలపోశాడు.

సౌలు వెళ్లాలని తలంచిన యూదులు, ముందుగానే సున్నతి పొందిన గ్రీకుయూదుడు తోరాయందు నిష్టాగరిష్టుడయిన వానినిగా కాక సున్నతి పొందని వానినిగా వారెన్నటికిని అతని మాట నంగీకరించరని తలంచి, తిమోతిని సువార్త పరిచారకుడుగా తీర్చిదిద్దుటకై అప్పటికప్పుడు సున్నతి చేయించాడు.

తీతు విషయమేమిటి? తీతుకూడా సున్నతి పొందాలని సౌలు బలవంతపర్చాడు, కాని వాక్యము యిక్కడ మందకొడిగా వ్యాపించింది. అందువలన తీతుకూడా సున్నతి పొందుటకై బలవంతపర్చబడినాడు.

**1. అటుపిమ్మట పదునాలుగు సంవత్సరములైన తరువాత నేను తీతును వెంటబెట్టుకొని బర్నబాతోకూడ యెరూషలేమునకు తిరిగి వెళ్లితిని.**

**2. దేవదర్శన ప్రకారమే వెళ్లితిని. మరియు నా ప్రయాసము వ్యర్థమవునేమో, లేక వ్యర్థమైపోయినదేమో అని నేను అన్యజనులలో ప్రకటించుచున్న సువార్తను వారికిని ప్రత్యేకముగా ఎన్నికైనవారికిని విశదపరచితిని.**

**3. అయినను నాతోకూడనున్న తీతు గ్రీసుదేశస్థుడైనను అతడు సున్నతిపొందుటకు బలవంతపెట్టబడలేదు.**

**4. మనలను దాసులుగా చేసికొనవలెనని క్రీస్తు యేసువలన మనకు కలిగిన మన స్వాతంత్ర్యమును వేగుచూచుటకు, రహస్యముగా తేబడి దొంగతనముగా ప్రవేశించిన కపట సహోదరులవలన జరిగినది.**

**5. సువార్త సత్యము మీ మధ్యను నిలుచునట్లు మేము వారికి ఒక్క గడియయైనను లోబడుటకు ఒప్పుకొనలేదు.**

**(గలతీ 2:1-5)**

గలతీ పత్రిక అంతయు సున్నతిని గూర్చి మాత్రమే వ్రాయబడింది. పరిశయ్యులు, రబూనీయుల నియమ నిబంధనలు ఆత్మావేశమైనవని నమ్మెదురు. 'మరలివచ్చు గ్రీకులకు' (తీతువంటివారు), వారు రబ్బూనీయుల నిబంధనలు పాటించనిచో రక్షణ లేదని వారికి బోధించుచు, ఒప్పించుచు వచ్చుచుండిరి. తీతులో కూడా యూదుల రక్తమే యున్నను, రబ్బూనీయుల నిబంధనలు

పాటించనవసరము లేదనే నిర్ణయానికి వచ్చాడు.

కొలస్సీ పత్రిక రెండవ అధ్యాయమందలి సౌలు ఉద్దేశ్యమేమి? "చేతులతో చేయబడని సున్నతి"ని గూర్చి సౌలు భావమేమి? భౌతికమైన సున్నతి వలదనియేనా? 8వ వాక్యము చూడుడి.

**8. అయినను అనుసరించక మనుష్యుల పారంపర్యాచారమును, అనగా ఈ లోకసంబంధమైన మూలపాఠములను అనుసరించి మోసకరమైన నిరర్థక తత్వ జ్ఞానముచేత మిమ్మును చెరపట్టకొని పోవువాడెవడైన ఉండునేమో అని జాగ్రత్తగా ఉండుడి.**
**9. ఏలయనగా దేవత్వము యొక్క సర్వపరిపూర్ణత శరీరముగా క్రీస్తునందు నివసించుచున్నది.**
**10. మరియు ఆయనయందు మీరును సంపూర్ణులై యున్నారు, ఆయన సమస్త ప్రధానులకును అధికారులకును శిరస్సై యున్నాడు,**
**11. మీరును, క్రీస్తు సున్నతియందు, శరీరేచ్ఛలతో కూడిన స్వభావమును విసర్జించి ఆయనయందు చేతులతో చేయబడని సున్నతి పొందిరి.**
**12. మీరు బాప్తిస్మమందు ఆయనతో కూడ పాతిపెట్టబడినవారై ఆయనను మృతులలో నుండి లేపిన దేవుని ప్రభావమందు విశ్వసించుట ద్వారా ఆయనతో కూడ లేచితిరి.**
**(కొలస్సి 2:8-12)**

ఈ వాక్య భాగము సాధారణముగా తెలియజేయునది ఏమనగా, కట్టడ 'ముంచుట' (బాప్తీస్మము), భౌతికమైన సున్నతి యొక్క అవసరాన్ననుసరించి, ఈ నూతన కట్టడ, అనగా 'ముంచుట' (లేదా బాప్తీస్మము) సున్నతిని త్రోసివేసింది. ఈ సిద్ధాంతములో అనేక సమస్యలున్నవి.

మొట్టమొదటగా చెప్పాలంటే, ఈ 'ముంచుట' చాలాకాలం నుండి తోరా జీవనస్థితిలో చోటుచేసుకుంటూ వస్తున్నది. బాప్తీస్మమిచ్చు యోహాను, ప్రజలకు మారుమనస్సుకై ప్రేరేపించుచు తమ హృదయాలను దేవునికి సమర్పించుకోవాలని బోధించాడు. తోరా ధర్మశాస్త్రము కూడా, దేవుని సన్నిధికి వచ్చుటకు ముందు పవిత్రులై యుండాలని కోరుచున్నది. యోహాను దీనిని మారుమనస్సుకు చిహ్నంగా ఎంచుకున్నాడు. ముఖ్యమయినది మారుమనస్సే.

అదేరీతిగా, భౌతిక సున్నతి కూడా ఒక ముద్ర (గుర్తు), అనగా దేవునికి ఈ దేహమును సమర్పించుకొనుటని అర్థము. భౌతికమయిన సున్నతియందు ఏమియును లేదు, కాని అత్యంత ప్రాముఖ్యమైనది దేవుని ఆజ్ఞలుగైకొనుట.

## 19. దేవుని ఆజ్ఞలను అనుసరించుటయే ముఖ్యముగాని సున్నతి పొందుటయందు ఏమియు లేదు. సున్నతి పొందకపోవుటయందు ఏమియును లేదు." (1 కొరంథీ 7:19)

సంఘము ఈ వాక్యభాగమును ఉద్దేశిస్తూ, సున్నతియందేమియు లేదనియు, రెండు గొప్ప ఆజ్ఞలు మనకొరకు ఉన్నవనియు, మొదటిది, దేవుని ప్రేమించుట, రెండవది నీ పొరుగువారిని ప్రేమించుట మాత్రమేననియు బోధించుచున్నది. అయినను అపొస్తలులు పెండ్లికుమారుని ధర్మశాస్త్రమును అనుసరించిరని మనము ఇదివరకే తెలుసుకున్నాము.

ఈ వాక్యభాగాన్నంతటిని మనం ఒకసారి అవలోకించి, ఇందు "సున్నతి పొందుట" "సున్నతి పొందకపోవుట," అను మాటలను ప్రత్యేకంగా జ్ఞాపకం చేసుకొంటూ పరిశీలించుదము.

**18. సున్నతి పొందినవాడెవడైనను పిలువబడెనా? అతడు సున్నతి పోగొట్టుకొనవలదు, సున్నతి పొందనివాడెవడైనను పిలువబడెనా? సున్నతి పొందవలదు.**
**19. దేవుని ఆజ్ఞలను అనుసరించుటయే ముఖ్యముగాని సున్నతి పొందుటయందు ఏమియు లేదు, సున్నతి పొందకపోవుటయందు ఏమియులేదు.**
**(1 కొరింథీ 7:18,19)**

సౌలు యొక్క రచనలలో అపార్థము చేసుకొనబడిన మరియు తప్పుగా అన్వయించబడిన వాటన్నిటిని వ్రాయుటకు మనకిక్కడ స్థలం చాలదు. సౌలు, ధర్మశాస్త్రము యొక్క భావము ముఖ్యమైనదన్న విషయాన్ని బోధించినట్లుగా స్పష్టమైనది, అంతేకాని ధర్మశాస్త్ర మందలి అక్షరము ముఖ్యము కాదని అతను ఎన్నడును బోధించలేదు. మరియు హెబ్రీయుల మదిలో అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకున్న పితరుల ఆచారములు, పారంపర్యాలకు వ్యతిరేముగా ఆయనేనాడు బోధించలేదు.

# హెబ్రీయులాచారములు ఎందుకు?

## (Why the Hebrew Customs?)

సౌలు సున్నతిని గూర్చియు, హెబ్రీయుల పారంపర్యాచారములను గూర్చియు వ్యతరేకముగా బోధించుచున్నాడేమోనని యాకోబు తెలుసుకొన గోరుటను చూస్తే, అపొస్తలులు, హెబ్రీయుల పారంపర్యాచారములకు ఎంత ప్రాముఖ్యతను ఇస్తున్నారో అవగతమవుతున్నది.

**21. అన్యజనులలోనున్న యూదులు తమ పిల్లలకు సున్నతి చేయగూడదనియు మన ఆచారముల చొప్పున నడవకూడదనియు నీవు చెప్పుట వలన వారందరు మోషేను విడిచిపెట్టవలెనని నీవు బోధించుచున్నట్లు వారు నిన్ను గూర్చి వర్తమానము వినియున్నారు.**
**22. కావున మనమేమి చేయుదము? నీవు వచ్చిన సంగతి వారు తప్పక విందురు.**
**(అ.కార్యములు 21:21,22)**

అయితే సౌలు హెబ్రీ ఆచారములకు, కట్టడలకు వ్యతిరేకముగా బోధించుటలేదు సరికదా, కొరింథీయులు హెబ్రీ ఆచారములను, కట్టడలను అనుసరించుచున్నందుకు వారిని అభినందిస్తున్నాడు.

**2. మీరు అన్ని విషయములలో నన్ను జ్ఞాపకము చేసికొనుచు, నేను మీకు అప్పగించిన కట్టడలను**

**గైకొనుచున్నారని మిమ్మును మెచ్చుకొనుచున్నాను. (1కొరింథీ 11:2)**

అంతేకాదు, థెస్సలొనీకయులు తన ద్వారా కాని లేదా అపొస్తలుల పత్రికల ద్వారా కాని నేర్చుకొనిన కట్టడలను, ఆచారములను పాటించమని కూడా ప్రోత్సహించాడు.

**15. కాబట్టి సహోదరులారా నిలకడగా వుండి మా నోటి మాటల వలననైనను, మా పత్రిక వలననైనను మీకు బోధింపబడిన విధులను చేపట్టుడి (2థెస్స 2:15)**

హెబ్రీ కట్టడలలు సౌలు ఎంతో బలంగా నమ్మాడు గనుక, ఎవడైనను వాటిని సక్రమంగా పాటించనిచో అట్టి వానిని బయటకు నెట్టివేయమని థెస్సలోనీకయులకు ఆజ్ఞాపించాడు. ఎందుచేతననగా, ఎవరైతే గ్రీకుల వలె నడుచుకొందురో వారు అక్రమముగా నడుచుకొను వారు అని యూదుల ఉద్దేశ్యమైయున్నది కాబట్టి.

**సహోదరులారా, మా వలన పొందిన బోధన ప్రకారము కాక, అక్రమముగా నడుచుకొను ప్రతి సహోదరుని యొద్దనుండి తొలగిపోవలెనని మన ప్రభువైన యేసుక్రీస్తు పేరిట మీకు ఆజ్ఞాపించుచున్నాను. (2. థెస్స 3:6)**

యేసు రబ్బానీయుల ఆచారములలో కొన్నిటిని గూర్చి వ్యతిరేకముగా మాట్లాడియున్నాడు, అవి తన తండ్రి యొక్క తోరా ధర్మశాస్త్రమునకు వ్యతిరేకముగా ఉన్నవాటిని గూర్చియే, ఆయన మాట్లాడియున్నట్లు మనం జాగ్రత్తగా గమనించాలి.

**3. అందు కాయన మీరును మీ పారంపర్యాచారము నిరుత్తవ్మై దేవుని ఆజ్ఞను ఎందుకు అతిక్రమించుచున్నారు?**
**(మత్తయి 15:3)**

యషువా రబ్బానీయుల ఆచారాలలో కొన్నిటని పాటించినట్లుగా చూస్తున్నాం. ఉదాహరణకు యోహాను 10:22 లో చూస్తే, యెషువా ఆలయ ప్రతిష్ఠితపండుగ ఆచరించినట్లుగా తెలుస్తోంది. ఇది (తోరా ధర్మశాస్త్రమందు లేనప్పటికిని) కేవలం యూదుల పారంపర్యాచార పండుగ అయినప్పటికిని ఆయన దీనిని పాటించినట్లుగా చూస్తున్నాం.

**22. ఆలయ ప్రతిష్ఠిత పండుగ యెరూషలేములో జరుగుచుండెను**
**(యోహాను 10:22)**

ఇంకా చూచినట్లయితే నజరేయుల లేఖనముల వాఖ్యానము ప్రకారం, క్రీస్తు యొక్క ఆఖరు భోజన సంస్కారం (ప్రభురాత్రి భోజనం) కూడా యూదుల పస్కాపండుగ జరుగురీతిలోనే జరుగుట చూడగలం. ఇట్టి ఆరాధన సర్వసాధారణంగా పాట పాడుట ద్వారాగాని లేదా కీర్తనలు 118 అధ్యాయమును ఉచ్చరించుట ద్వారా గాని ముగుస్తాయి. ఈ వాస్తవం గ్రీకు నందు వ్రాయబడిన

మత్తయి గ్రంథమందు కనబడదు. ఉదాహరణకు (గ్రీకు నుండి అనువదింపబడిన) న్యూ కింగ్ జేమ్స్ తర్జుమాలో కూడా యేసు ఆయన శిష్యులు 118వ కీర్తనను చదివినట్లుగా చూపరు. అందులో ఈ విధంగా వ్రాయబడింది,

**30. అంతట వారు కీర్తనపాడి ఒలీవల కొండకు వెళ్ళిరి (మత్తయి 26:30)**

కావున సంఘనాయకులు చెప్పున దేమనగా మత్తయి సువార్త గ్రీకు భాషలోగాక, హెబ్రీ భాషలో ఆత్మావేశముతో వ్రాయబడెను. ఉదాహరణకు పాపియస్ ఇలా వ్రాస్తున్నాడు,

**"మత్తయి ప్రతి మాటను హెబ్రీభాషలో వ్రాశాడు. పిమ్మటతనకు చేతనైన రీతిలో వాటిని తర్జుమా చేశాడు." (పాపియస్ 150–170 CE, యూసిబియాస్ Eccl. Hist.3:39).**

హెబ్రీ భాషలో వ్రాయబడిన మత్తయి సువార్త రెండు తొలి వ్రాత ప్రతులు చెప్పుచున్నదేమనగా యేసు ఆయన శిష్యులు ఏదో ఒక పాతపాటపాడి వెళ్ళుట కాదుగాని, దావీదు కీర్తన నొక దానిని పాడారు.

**30. అంతట వారు కీర్తన ను పాడి ఓలీవల కొండకు వెళ్ళిరి**
**(మత్తయి 26:30)**

సంఘము ఎప్పుడూ ఈ విధంగా బోధిస్తూ వస్తున్నది, యషువా యూదుల కట్టడములను, సాంప్రదాయములను మరియు తోరా ధర్మశాస్త్రమును కొట్టివేయుటకు వచ్చెననియు, వాటి స్థానములో క్రొత్త కటడలను, ఆచారములను ఆయన మరియు ఆయన అపొస్తలులు చేర్చెరనియు చెబుతున్నది. అయితే మనము లేఖనములు బాగుగా పరిశీలించి చదివినచో ఇది వాస్తవము కాదని గ్రహించగలము. నూతన ఆచారములు, కట్టడలను చేర్చుటకు బదులుగా ఆనాదిగా వస్తున్న ఆ కట్టడలనే వారు పాటించినట్లుగా చూస్తున్నాం.

తోరా ధర్మశాస్త్రమును మరియు కట్టడలను పాటించుటలో యూదుల పితరులు నిష్టాతరులుగా, ప్రామాణింగా వుంటూవచ్చారు. సౌలు యూదుల కట్టడములను, ఆచారములను బోధించుచున్నాడో లేదో తెలుసుకొనుటలో యాకోబు ఆసక్తి చూపటానికి గల కారణం, అందులో చాలా వరకు (అన్నీ కాకపోయినను) యూదులు తోరా ధర్మశాస్త్రమును సక్రమముగా పాటించుటకు సహాయపడులాగున ప్రత్యేకముగా రూపొందించబడినవి కనుక.

యూదుల కట్టడలను పాటించుమని సౌలు అన్యులకు బోధించి వుండినచో, ఈ అన్యులు క్రమముగా ఇశ్రాయేలీయుల, సమూహములలో కల్సిపోయి తమ యూదా సహోదరులతో కల్సి సహజీవనం చేసివుండేవారు. అట్టి సంఘీభావమేర్పడినప్పుడు మరెన్నటికిని యూదులని, గ్రీకులని, అన్యులని బేధభావములు కలిగేవి కావు. వారు క్రీస్తు నందు ఒక క్రొత్త మనిషిగా రూపాంతరం చెంది, మెస్సయ్య వలె నడుచుకొని యుందురు.

# తోరా సంస్కృతిని పున:స్థాపించుట

## (Reclaiming Torah Culture)

ఇది చాలా సాధారణమైన అంశము. అయితే దీనిని ఒకసారి అర్థముచేసుకున్న పిదప, ఎన్నో భిన్నాభిప్రాయాలు వెలువడుతాయి. అపొస్తలులు క్రైస్తవులు కారు. వారు ఎంతో దైవభక్తిగల ఇశ్రాయేలీయులు మరియు యషువాను ప్రవచింపబడిన మెస్సయ్యగా నమ్మెడివారు.

అపొస్తలులు, యషువాను నమ్మిన పిదప, తోరా ధర్మశాస్త్రమునకు విరోధముగా ఉన్న రబ్బానీయుల కట్టడలను ఉల్లంఘిస్తూ, ధర్మశాస్త్రమును బలపరచు సాంప్రదాయములు, కట్టడలను పాటిస్తూ వచ్చారు. అందుచేతనే వారిని గురించి ఎఫిఫానియస్ ఈవిధంగా వ్రాస్తున్నాడు:

> **" నజరేనీయులు, క్రీస్తును విశ్వసించుట తప్పించి, మిగత అన్నిటియందు అనగా యూదుల ధర్మశాస్త్రము ప్రకారము నడుచుకొనుచు అందులోని కట్టడలను, సిద్ధాంతములను అనుసరిస్తున్నారు కనుక వారికిని మరియు పరిసయ్యులు/మతఛాందస్సులైన యూదుల కును పెద్దగా తేడా ఏమియు లేదు"**
>
> **(సంఘ పితరుడు అయిన ఎఫిఫానియస్ తాను వ్రాసిన "అగైనస్ట్ హెరిసీస్" 29,7, 41, 402 పుట)**

నజరేనీయులు యూదుల ధర్మశాస్త్రములోని కట్టడలను, ఆచారములను పాటించినట్లయితే, అవి ఏమైయుండినవి; మరియు నేటి తిరిగివచ్చు అన్యులు,

వీటిని పాటించమని చెబుతున్న సౌలు ఆజ్ఞలను ఏవిధంగా ఆచరించవలెను?

కథోలిక్ సంఘమును విడిచిన తరువాత, ప్రొటస్టాంట్లు మొదటి అపొస్తలుల విశ్వాసములోనికి తిరిగి రావడానికెంతో శ్రమించారు. కాని సఫలీకృతులు కాలేకపోయారు. అందుకు కారణం, వారు దానిని నుండి పూర్తిగా తప్పిపోవటం చేత.

అపొస్తలులు మతబద్ధమైన యూదులైయుండి, యషువాను తమ మెస్సయ్యగా అంగీకరిస్తూ, తోరా ధర్మశాస్త్రమునకు విరుద్ధముగా యున్న ఆచారములు ఏవియున్నను వాటిని వ్యతిరేకించెడివారు. ఎఫిఫానియస్ చెప్పిన రీతిగా మిగత అన్నివిషయములందు వారు యూదులవలెనే నడుచుకొనిరి.

అయినను యూదా సంస్కృతిని కలిగి (అపొస్తలులు నడుచుకొనినట్లుగా) యషువాను అంగీకరించెడి ఆది అపొస్తలుల విశ్వాసమును పున:ప్రారంభించుటకు బదులుగా ప్రొటెస్టంట్లు, అన్యుల ఆచారములు తమ సిద్ధాంతములో ఏమైతే ఉన్నాయో వాటిని తొలగించే ప్రయత్నంలోనే ఉన్నారు. అపొస్తలుల ఆది విశ్వాసమును పున:ప్రారంభించుటలో వీరు విఫలమగుటకుగల కారణం ఏమనగా, ప్రొటస్టాంటిజమ్ కాథొలిక్ సిద్ధాంతము నుండి వచ్చినది. కథొలిక్ సిద్ధాంతము సూర్యుని ఆరాధించెడి మిత్రేయిక్ అను మతము నుండి వచ్చినది. ప్రొటెస్టంటిజమ్‌లో బాహ్యపరమైన విగ్రహారాధన తొలగించ బడినప్పటికిని, ఇవన్నియుకూడా మిత్రేయిక్ మతమునుండి పుట్టుకొచ్చి, సవరింపులతో ఆవిర్భవించిన సిద్దాంతములు.

కెథోలిక్ ఎప్పుడు ఆవిర్భవించినదనగా, రోమా చక్రవర్తియైన కాన్‌స్టంటైన్ తన రాజ్యము మీద తనకు పట్ట సడలుతున్నదని తన అధికారము సన్నగిల్లుతున్నదని గ్రహించి, తన రాజ్యముపై ఉన్న అధికారమును నిలబెట్టుకొనుటకుగాను, తనకు తాను దేవుడిగా వ్యవహించాలని తలంచాడు. అందుకు అతను కనుగొన్న పరిస్కారము ఏమనగా, తనసొంత మతము అయిన

మిత్రేయిసమ్ నుండి మూలసారాంశము తీసుకొని దానికి క్రైస్తవ్యమను ముసుగును ధరింపజేసి, తనకు తాను దేవునిగా చెలామని అయ్యాడు. ఆ విధముగా అతను ఒక కల్పిత దేవునిగా రోమా సామ్రాజ్యము మీద తన స్థానమును అధికారమును నిలబెట్టుకోవటమే కాకుండా సూర్యుడు కేంద్రబిందువుగా నిర్మితమైన క్యాలెండరను, అనుసరించుచు, సూర్యాధిక్య ఆరాధన దినములను ఆచరిస్తూ, లూసిఫరు ఆరాధనను బోలిన ఆరాధనను కొనసాగించాడు. కొందరు ప్రొటస్టాంటు క్రైస్తవులు కేథలిక్కులోని రోతభ్రస్టాత్వాన్ని సహించలేక దానికి దూరముగా పొయినప్పటికి, వారి నిజమైన అపొస్తలుల విశ్వాసాన్ని పున:స్థాపించలేకపోయారు. ఎందుకనగా ఆరాధనా విధానమం కేవలం కాన్‌స్టాంటైన్ రూపొందిన ఆరాధనను పోలివుందికనుక.

ఈ ప్రొటెస్టంటు క్రైస్తవులు ఆది అపొస్తులుల విశ్వాసమును తిరిగి ప్రారంభించుటలో విఫలులు అయ్యారు కనుక, ఆ ఆది విశ్వాసాన్ని తిరిగి ఏ విధంగా స్థాపించగలము?

దానికి చాలా సాధారణమైన పరిస్కారము ఏమనగా, ఆది అపొస్తులులు ఏవిధముగా చేసారో, ఆ విధముగా అనుసరించుటయే; అనగా సనాతన యూదామతమును అవలంభిస్తూ, యషువాను ప్రవచింపబడిన మెస్సయ్యాగా అంగీకరించి, తోరాకు విరుద్ధమైన రబ్బానీయుల ఆచారములను, కట్టడములను పాటించక ఉండునటువంటి విశ్వాసము. ఆవిధముగా చేసినట్లయితే నీవు కూడా 'నజరేనీయుడవు' అనిబడతావు.

ఎఫ్రాయిము గోత్రము వారు అవలంభించిన మిత్రాయిక్ ఆరాధనకు మరియు ఇశ్రాయేలీయుల ఆరాధనకు ఎంతో వ్యత్యాసము ఉన్నది. వాస్తవంగా ఇది, ఇశ్రాయేలీయుల ఆరాధనకు ఎంతో భిన్నముగా ఉండినందున, మరలి వచ్చిన ప్రొటెస్టంట్లు తోరా ధర్మశాస్త్రమును అవలంభించాలన్న ఉద్దేశ్యముతో వచ్చినను, అందులోని కొన్ని నియమములు వారికి అందోళనను కలిగించాయి.

మిత్రాయిసమ్ (సూర్యదేవుని ఆరాధించు మతము) మతమును అవలంభించు వారికి, అది ఎంతో వ్యక్తిగత స్వేచ్ఛను ఇస్తుంది. కాగా, ఇశ్రాయేలీయుల ఆరాధనయందు వ్యక్తిగత క్రమశిక్షణ, త్యాగము తప్పనిసరిగా ఉండవలసిన అంశములు. తండ్రియైన యావె తన ప్రజలను వారికి ఎంతో ప్రియమైన కొన్ని శారీరక వాంఛలను వదులుకోవలసిందిగా కోరుతున్నాడు. కాగా క్రైస్తవ్యము తోరాను పాటించివలసిన అవసరము లేదన్న సిద్ధాంతము మీద నిర్మించబడినది కావున, మరలివచ్చు ఎఫ్రామీయులలో అనేకులకు, తండ్రియైన యావె యొక్క కట్టడలు, క్రమశిక్షణలు ఒక సవాలుగా, ఎంతో భారంగా అగుపించాయి.

స్వభావరీత్యా మానవులు తమ వ్యక్తిగత ఆనందానికి, బాహ్యారూపానికి ఎంతో ప్రాముఖ్యతను ఇస్తారు. తండ్రియైన యావె తన ప్రజలు వారి వ్యక్తిగత ఆనందానికి, బాహ్యారూపానికి ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వకూడదని ఆశిస్తున్నాడు, ఆ ప్రకారంగా ఆయన ఎవరు తమ్మును తాము తగ్గించుకొని ఆయన చిత్తానికి లోబడుతారు అన్నది ఆయనకు ఎరుకే.

**2. మనము దేవుని ప్రేమించుచు ఆయన ఆజ్ఞలను నెరవేర్చువారమైతిమా దేవుని పిల్లలను ప్రేమించు చున్నామని దానివలననే యెరుగుదుము.**
**3. మనము ఆయన ఆజ్ఞలను గైకొనుటయే దేవుని ప్రేమించుట, ఆయన ఆజ్ఞలు భారమైనవి కావు.**
**(1 యోహాను 5:2,3)**

హెబ్రీయునిగా ఉండుటకు నిర్ణయించుకున్నవారు, తమ ఆనందానికి తావివ్వక, పెండ్లికుమారుని సంతోషపెట్టుటకే ప్రాధాన్యత ఇస్తారు. మరి

పెండ్లికుమారునికి ఇష్టమైనది ఏదనగా, మనుష్యుల ఉద్దేశ్యాలను, అభిప్రాయములను లక్ష్యపెట్టుటకన్న, ఆయన సంతోషానికి ప్రాధాన్యతనివ్వటమే ఆయనకు మిక్కిలి ఆనందాన్నిచ్చే విషయం.

ఉదాహరణకు, తోరా ధర్మశాస్త్రము, స్త్రీ పురుషులిరువురు తమ దుస్తులకు వ్రేలాడు దారపు కుచ్చులను (tassels) ధరించాలని చెబుతున్నది. నీలిరంగు సూత్రము కలిగిన ఈ కుచ్చులను (ప్రతిదినము) వస్త్రముయొక్క నాలుగు అంచులకు కట్టుకొనవలయును.

**38. నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము. వారు తమ తరతరములకు తమ బట్టల అంచులకు కుచ్చులు చేసికొని అంచుల కుచ్చుల మీద నీలినూత్రము తగిలింపవలెను.**
**39. మీరు నా ఆజ్ఞలన్నిటిని జ్ఞాపకముచేసికొని మీ దేవునికి ప్రతిష్ఠితులై యుండునట్లు మునుపటివలె కోరినవాటిని బట్టియు చూచినవాటిని బట్టియు వ్యభిచరింపక, దాని చూచి యెహోవా ఆజ్ఞలన్నిటిని జ్ఞాపకముచేసికొని వాటిననుసరించుటకే అది మీకు కుచ్చుగానుండును. నేను మీకు దేవుడనై యుండునట్లుగా ఐగుప్తుదేశములోనుండి మిమ్మును రప్పించిన మీ దేవుడనైన యెహోవాను; మీ దేవుడునైన యెహోవాను నేనే.**
**(సంఖ్యా 15:40)**

39వ మరియు 40వ వచనాలు, ఆయన ఆజ్ఞలను గుర్తుచేసెడి

సాధనములుగా ఈ కుచ్చులు ఉపయోగపడును అని తెలియజేస్తున్నాయి. ఈ కుచ్చులు దేవుని ఆజ్ఞలను గుర్తుచేయుచున్నవి గనుక వాటిని కనబడులాగున ధరించుట సహేతుకముగా ఉన్నది.

అయితే, అనేకమంది ఎఫ్రాయీయులకు, ఈ ఆజ్ఞ మింగుడుపడకున్నది, కారణం, ఇది వారి నడవడికను, దృష్టిని మార్చుకొమ్మని గుర్తుచేస్తుంటుంది కనుక. ఈ విషయంలో వ్యక్తిగత క్రమశిక్షణ ఉందా లేదన్నది నిరూపించ బడుతుంది. మనకిష్టమున్న లేకున్న, ఈ వివాహసంబంధమైన ఒడంబడికను ఒప్పుకొనవలసిందే, దానిని మార్చుటకు మనకెట్టి అధికారము లేదు. దీనిని అంగీకరిస్తామో లేదా నిరాకరిస్తామో అన్నది మన మీద ఆధారపడియున్నది.

ఈ కుచ్చులు ధరించటమన్నది ఇశ్రాయేలీయులకు సర్వసాధారణము (ప్రపంచవ్యాప్తంగా యున్న యూదులు వీటిని ధరిస్తారు) కాగా ఇవి క్రైస్తవ సంఘములో కనిపించవు. క్రొత్తగా విశ్వాసంలోనికి అడుగిడిన వారికి ఈ అసాధారణమైనవి ధరించుట చాలా ఇబ్బందికరముగా వుంటుంది, కారణం తాము వీటిని ఎందుకు ధరిస్తున్నాము అన్నది వారిచేత బలవంతంగా చెప్పిస్తుంది కనుక.

తాము వీటిని ఎందుకు ధరిస్తున్నాము అని ఎవరైన అడిగినపుడు, ధర్మశాస్త్రము కొట్టివేయబడలేదు అన్న సత్యం గ్రహింపు కలిగినందున వీటిని ధరిస్తున్నాము అని చెప్పటానికి ఒక సదావకాశము కలుగును. అప్పుడు వారికి లేఖనములలోని ఈ ఆజ్ఞను చూపించి, తాము ఈ ఆజ్ఞను ఎందుకు సమ్మతిస్తున్నామో వివరిస్తూ, వారిని కూడా ఒప్పించటానికి ప్రయత్నించవచ్చు.

వ్యక్తిగత క్రమశిక్షణ కలిగి, ఈ కుచ్చులను (tassels) ధరించి అందరిలో ప్రత్యేకముగా కనబడుటద్వారా, తోరా ధర్మశాస్త్రము గురించి సాక్ష్యమిచ్చుటకు అనేక అవకాశములు అందిపుచ్చుకోగలము. వీటిని ధరించుటకు మనకు పౌలు వంటి క్రమశిక్షణ అవసరము; క్రొత్తగా విశ్వాసంలోకి అడుగిడుతున్న అన్యులు

ఈ లోక మర్యాదలననుసరించి అందముగా కనబడుటకంటే, యావే ధర్మశాస్త్రమును పాటిస్తూ ఆ ప్రకారము కనబడుటయే అది ముఖ్యము అని భావించాలి. ఒకడు మనుష్యుల అభిప్రాయాలకు ఎంతటివిలువనిస్తాడో అంతకంటే ఎక్కువగా  యావే తన తోరా ధర్మశాస్త్రమును గూర్చి సాక్ష్యమిచ్చుటకు ఎంతో విలువనిస్తాడు.

క్రొత్తగా వచ్చి చేరువారికి మరికొన్ని ఆజ్ఞలు కూడా పాటించుటకు కష్టతరంగా వుంటాయి. వాటిని 'కుటుంబ సచ్ఛీలత నియమము' అని అంటారు (Law of Niddah) ఈ నియమములో కొన్ని, వివాహితులైనదంపతులు పండుగ దినాలలో వారి సమాగమమును నిషేదిస్తున్నవి.

వివాహము కానివారు సమాగమములో పాలుపంచుకోకూడదని యావే ఎందుకు సెలవిస్తున్నాడో క్రైస్తవులందరికీ తెలిసిన విషయమే. అది సమంజస మైనదని వారికి తెలుసు. అయితే పెండ్లిఅయిన భార్యాభర్తలు కూడా కొన్ని సంధర్భాల్లో కలవకూడదన్న విషయమే వారికి అంతుబట్టకున్నది. ఆధునిక మనస్థత్వ శాస్త్రం కూడా, క్రమముగా నిత్యం కలుసుకొనుట ద్వారా ఆరోగ్య స్థితిగతులు సరళంగా ఉంటాయని బోధించుచు, తద్వారా వివాహబంధం స్థిరంగా ఉండుటుందని ప్రేమానురాగాలు పెనవేసుకొని జీవిస్తారని తెలుపుచున్నది.

ఈ అంశము గూర్చి మరింత వివరముగా 'నజరేనీయుల లేఖనములపై వ్యాఖ్యానము' మరియు 'ఒడంబడికా బాంధవ్యము' అను అధ్యాయములలో నేర్చుకొందుము. కాని దీని గురించి సంక్షిప్తముగా చెప్పాలంటే వివాహబంధము ఎంతో మనోహరమైనది, వారిరువురి మధ్యవున్న ఈ శారీరకబంధము, వారి ప్రేమను వృద్ధిచేసి, చిరకాలము నిలిచివుండే చెరగిపోని బంధాన్ని ఏర్పరుస్తుంది.

మానవుడు జీవించుచున్న అపవిత్రతతో కూడిన ఈ లోకమునికి భిన్నంగా దేవుడు సచ్ఛీలుడైన ఆత్మయైయున్నాడు. పవిత్రమైన ఆత్మ ఎప్పుడును లౌకికి సంబంధమైన వాటి మీద మనస్సు పెట్టదు. ఈ లోకంలోని అత్యంత

మనోహరమైనదైనను, అత్యంత సుందరమైనదైనను, అత్యంత పవిత్రమైనదైనను దేవునికి అంగీకారములు కావు.

కావున మనం ఆయన వధువుగా ఉండాలని ఆశిస్తున్నాం కనుక 'ప్రత్యేకించబడిన దినములలో' ఆయన మనలను ఈ వైవాహిక జీవితమునుండి ప్రత్యేకించబడి, పూర్తి మనస్సును, దృష్టిని ఆయన మీదే వుంచాలని ఆశిస్తున్నాడు.

ఇది ఆచరించుట మనకు కష్టతరమైనదని ఆయనకు తెలుసు. జీవితభాగస్వామితో శారీరక సంబంధానికి దూరంగా వుండుట త్యాగాన్ని సూచించుచున్నది. రోషముగల దేవునికి ఈ త్యాగమెంతో ఆనందాన్ని కలిగిస్తుంది.

**5. ఏలయనగా నీ దేవుడనైన యెహోవానగు నేను రోషముగల దేవుడను, నన్ను ద్వేషించువారి విషయములో మూడు నాలుగు తరముల వరకు, తండ్రుల దోషమును కుమారుల మీదికి రప్పించుచు, 6. నన్ను ప్రేమించి నా ఆజ్ఞలు గైకొనువారిని వెయ్యితరములవరకు కరుణించువాడనై యున్నాను. (నిర్గమ 20:5,6)**

ఇశ్రాయేలీయుల వైవాహిక జీవితాన్ని ఆరు దినములు కలిగి ఉండుటకు అనుమతిస్తున్నాడు, కాని ఆయన కొన్ని నియమిత దినాలను తనకొరకు ప్రత్యేకించుకొన్నాడు. అటువంటి దినములను ఆచరించక మన సుఖసంతోషాలలో వుండుటను బట్టి రోషముగల దేవుడు కలతచెందును. ఈ సమయములలో మనము ఈ ప్రాపంచిక విషయములలో నుండి పూర్తిగా వైదొలగి ఆయనవైపు దృష్టిసారించాలని కోరుతున్నాడు.

స్త్రీ పురుషులు కడగా వుండుటకు సంబంధించిన కొన్ని ముఖ్యమైన

ఆజ్ఞలను మనము లేవీఖాండము 15వ అధ్యాయమందు చూడగలము. వాటిలో కొన్నిటిని ఇక్కడ చూద్దాము.

**16. ఒకనికి వీర్యస్థలనమైనయెడల వాడు సర్వాంగ స్నానము చేసికొని సాయంకాలమువరకు అపవిత్రుడై యుండును.**
**17. ఏ బట్టమీదను ఏ తోలు మీదను వీర్య స్థలనమగునో ఆ బట్టయు ఆ తోలును నీళ్ళతో ఉదుకబడి సాయంకాలము వరకు అపవిత్రమై యుండును.**
**18. వీర్యస్థలనమగునట్లు స్త్రీ పురుషులు శయనించిన యెడల వారిద్దరు నీళ్లతో స్నానము చేసి సాయంకాలము వరకు అపవిత్రులై యుందురు.**
**(లేవీ 15: 16–18)**

శారీరక అపవిత్రత పాపం కాదు, కాని అది మానవున్ని దేవునికి కాస్త దూరం చేస్తుంది. ఇవి ఆయన ప్రత్యేకించిన దినములలో సంభవించుట సబబుకాదు. ఇంద్రియము చిందించుట వలన అట్టి కార్యము అతనిని అతని సష్టికర్తనుండి వేరుచేసినదౌతుంది. ఇంద్రియ స్థలనం స్పృహలోనో లేదా మరొక స్థితిలోనో సంభోగ సుఖమును పొందాలనెడి కాంక్షకు గుర్తుగానున్నది. శారీరక వాంఛ తాను ప్రేమించిన తన జీవిత భాగస్వామిపైనే యున్నను, అట్టి యింద్రియ స్థలనమను క్రియ శారీరక అపవిత్రమైన కాంక్షగా ప్రతిబింబించుచున్నది.

యూవే, తన ప్రజలైన ఇశ్రాయేలీయులు అనురాగపూరితమైన సాధారణమైన వైవాహిక జీవితం గడపాలని కోరుకుంటున్నాడు. అయినను, తాను ప్రత్యేకించిన దినములలో మాత్రం తన ప్రజలు వారి దృష్టి అంతయు

పూర్తిగా తనవైపే నిలపాలని ఆశిస్తున్నాడు. కాగా ఈ ప్రత్యేకమైన దినములలో మరిముఖ్యంగా యాజకులు పాటించితీరవలెను, అంతేకాకుండ, సాధారణ ప్రజలు సయితము ఈ నియమమును విశ్రాంతిదినములందును, అమావాస్య దినములయందును, కొన్ని అతిముఖ్యమైన పండుగ దినములయందును పాటించవలయును. శారీరక అపవిత్రత కలిగినపుడు సమాజములో కూడుకొనకూడదని లేఖనములు తెలుపుతున్నాయి.

**24. కాబట్టి దావీదు పొలములో దాగుకొనెను; అమావాస్య వచ్చినప్పుడు రాజు భోజనము చేయకూర్చుండగా,**
**25. మునుపటివలెనే రాజు గోడదగ్గర నున్న స్థలమందు తన ఆననము మీద కూర్చునియుండెను. యోనాతానులేవగా అబ్నేరు సౌలునొద్ద కూర్చుండెను.**
**26. అయితే దావీదు స్థలము ఖాళీగా నుండెను. అయినను అతనికి ఏదో ఒకటి సంభవించినందున అతడు అపవిత్రుడై యుండునేమో, అతడు అపవిత్రుడై యుండుట యవశ్యమని సౌలు అనుకొని ఆ దినమున ఏమియు అనలేదు.**
**(1 సమూయేలు 20:24-26)**

రాజు తన ప్రజలను అమావాస్య దినమునాడు సమావేశపరచటం బట్టి చూస్తే మనము కూడా ఆ దినములలో సమాజముగా కూడుకొనవలయును అని గ్రహించాలి. ఇంకా చెప్పుకుంటూపోతే, దావీదు అపవిత్రుడై యుండెనేమో అని తలంచి, అతను సభకు గైరుహాజరు అయినందుకు క్షమించాడు, ఈ

సంఘటననుబట్టి చూస్తే, మనము కూడా అపవిత్రమైనపుడు, ఈ ప్రత్యేకదినముల యందు ఆయన సన్నిధికి రాకూడదని అర్థమవుతుంది. ఈ అపవిత్రత ఉద్దేశ్యపూర్వకముగా జరిగివుండని పక్షంలో,యావే మనలను తప్పక క్షమించును.

సీనాయి పర్వతమునుండి మోషే తోరా ధర్మశాస్త్రముతో క్రిందకు దిగి వచ్చు సమయములో ఇశ్రాయేలు ప్రజలు పరిశుద్ధంగా వుండటమనేది ఎంతో ప్రాముఖ్యమైన విషయం. ఈ ధర్మశాస్త్రం పెంతికోస్తు పండుగనాడు వారికి అందివ్వబడినదన్న విషయం అందరికీ విధితమే.

**14. అప్పుడు మోషే పర్వతము మీదనుండి ప్రజల యొద్దకు దిగివచ్చి ప్రజలను పరిశుద్ధపరచగా వారు తమ బట్టలను ఉదుకుకొనిరి.**
**15. అప్పుడతడు-మూడవనాటికి సిద్ధముగా నుండుడి; ఏ పురుషుడు స్త్రీని చేరకూడదని చెప్పెను.**
**(నిర్గమ 19:14-15)**

పురుషులు తమ శారీరక వాంఛల కొరకు భార్యలను సమీపించక వారినుండి వేరుపడవలెను. ఇది ఒక గొప్ప సవాలును సూచిస్తుంది. కట్టడల పవిత్రతకు ఇది చాల ప్రాముఖ్యమైనది. పురుషులు ఏర్పాటు చేయబడిన దినములలో భార్యలను వారు పొందగూడదు, అలాగే స్త్రీల కివ్వబడిన సవాలేదనగా, వారు నెల నెలా కడగా నుండు సమయమందు వారి పురుషులకు దూరంగా ఉండాలి.

ఒక స్త్రీ యొక్క స్రావము ఏడు రోజులకు నిలిచిపోయిన ఎడల ఆమె పవిత్రత పాపము కాదు. ఆ సమయములో పురుషుడు ఆమెను కూడినను లేదా ఆమె కూర్చున్న చోట కూర్చుండినను అతడు కూడా అపవిత్రుడు అగును.

దీనికి భిన్నంగా స్త్రీల యొక్క నెలవారి అపవిత్రత అనునది కేవలం ఆరోగ్యపరమైన విషయమని దానిని నవీన కాలపు పద్ధతుల ద్వారా సరిచేసుకొనవచ్చునను ఊహ బయలుదేరినది. అది కేవలం ఆరోగ్యపరమైన ప్రక్రియ అయినట్లయితే, ఆమెను తాకిన వారుగాని, ఆమె కూర్చొన్నచోట కూర్చున్నట్లయితే, ఆమెను తాకినవారు గాని, ఆమెకూర్చున్నచోట కూర్చున్న వారుగాని వారి అపవిత్రతను తొలగించుకొనుటకు సాయంత్రం వరకు వేచియుండినవసరంలేదు. అందువలన వారు వేంటనే స్నానాలగదికి వెళ్ళి చక్కని స్నానమాచరించి వెంటనే శుద్ధులు కాగలరు. కాని ఈ లేఖనభాగం చూచినట్లయితే అది కాదేమోనని తోస్తుంది.

అయితే ఈ వీర్యస్ఖలనము ఆ వ్యక్తిని ఎందుకని అపవిత్రపరచును? ఎందుకనగా, శరీరమునుండి జీవముతో కూడినది బయటకి వెదజల్లబడినపుడు,ఆ జీవము “మృతమగును” ఆ జీవమునకు ఒక బలవంతమైన ‘మరణం’ సంభవించును. ఈ మృత కణములు శరీరమును అపరిశుభ్రము చేయును. అందువలననే మానవులు ఇది సంభవించిన పిమ్మట తమ శరీరములను శుభ్రపరచుకొనవలెను.

స్త్రీలకు ఈ నియమము పాటించుట మానసికమైన ఒత్తిడి కలిగించును. ఆమె తనను పరిశుద్ధపరచుకొను సమయంలో అసౌకర్యానికి గురి అగును, ఆ సమయంలో పురుషులకు (తనభర్తకు) శారీరకంగా దూరంగా ఉండుటమనేది ఆమెకు ఒక బాధాకరమైన, అసౌకర్యమైన అనుభవాలను ఎదుర్కొనవలసి వస్తుంది. ఆమె ఏమి తప్పుచేయకపోయిననూ, ఆమె అపవిత్రురాలుగా పరిగణించబడును. ఏది ఏమైనను ఇది తోరా ధర్మశాస్త్రం దీనికి శిరసావహించవలసినదే.

ఈ నియమాలు ఏండ్లతరబడి నిషేదాజ్ఞలుగా నున్నప్పటికీ, వీటిని ఎఫ్రాయిమీయులు ఏవిధముగా పాటించారు? అని ప్రశ్నించుకుంటే, వారు వీటిని లక్ష్యపెట్టలేదని, చట్టాన్ని సులభతరం చేసారని తెలుస్తోంది.

అయితే యూదా సమాజము దీనికి భిన్నంగా నడుచుకొంది. ఈ ఆజ్ఞను పాటించవలసినదే అని తమ సమాజపు ప్రజలకు బోధించక, స్త్రీ పురుషులిరువురు ఒకరిని ఒకరు తాకకూడదన్న నియమాన్ని విధించింది. పాశ్చాత్య సిద్ధాంతాలైన కరచాలనములు నిషేదిస్తూ, తమ సమాజమందిరములలో మరియు ఇతర ఆరాధనా స్థలములలో స్త్రీ పురుషులు విడివిడిగా వుండవలెనని ఆదేశించింది.

పిల్లలతో నడిచి వెళుతున్నప్పుడు, స్త్రీ పురుషులు ఒకరి చేతిని ఒకరు పట్టుకొనక, వారి పిల్లల చేతులను పట్టుకొని నడవలెనన్న ఆంక్షను విధించింది మరియు స్త్రీ తన నెలసరి సమయములో స్త్రీ పురుషులిరువురు తమ పడకలను ఎడమ చేసుకొని పరుండవలనని ఈ విధంగా వారు తోరా ధర్మశాస్త్రమును పాటించినవారవుతారు అని భావించింది.

సనాతన హెబ్రీయుల సంస్కృతిలో, పురుషులు ఒకరినొకరు కరచాలనము చేసుకొనెదరు (కొన్ని సందర్భములలో కౌగిలించుకొనెదరు కూడా) కాగా స్త్రీలు ఒకరినొకరు కౌగిలించుకొని ముద్దుపెట్టుకోవాటం జరిగేది. అయితే స్త్రీ పురుషులు కలుసుకొనినపుడు, వారు ఒకరిని చూసి ఒకరు కేవలం తల వూపటం గాని లేదా 'హలో' అని చెప్పటం గాని చేయవలెను దీనికి మించి చేయునది యుక్తమనిపించుకోదు, మరియు తోరా ధర్మశాస్త్రమును అవమాన పరచినవారవుతారు.

యూదుల సమాజములో, ధనమును సరాసరిగా చేతికివ్వరు. దానిని వారు చేతికిచ్చుటకు బదులుగా దానిని కౌంటరులో పెట్టుట లేదా చిన్న పళ్ళెంలో పెట్టి యిస్తారు. అప్పుడు ఆ ధనము రెండుసార్లు లెక్కించబడుతుంది. ఒకవేళ అవతలి వారు ఏదైన చిల్లర యివ్వవలసివుంటే వారు దానిని పళ్ళెంలో పెడతారు. పళ్ళెంలో పెట్టి యిచ్చే ఆచారం వలన అపవిత్రత స్థితిని పాటించుటలో ఏవిధమైన భయమునకు తావులేదు. శారీరకమైన 'తాకుట' అనెడి ఇబ్బంది లేదుగనుక, ఏ సమస్య వుండదు.

మరియు మనస్తత్వ శాస్త్రము, వివిధరకాలైన సైన్సు పరిజ్ఞానము ప్రబలినను, ఎవరైతే కుటుంబ పవిత్రతను పాటించుదురో అట్టివారి కుటుంబాలు వారి వైవాహిక సంబంధాలలో ఎంతో మెరుగుగానున్నాయి. యిది ఈనాటి ఆధునిక విజ్ఞాన శాస్త్రం బోధించక పోయినప్పటికి ఈ నియమాలు పాటిస్తున్న కొందరు స్త్రీలలో కూడా 'జననాంగా సంబంధిత క్యాన్సరు' ఇతరత్రా సెక్సుకు సంబంధించిన రోగాలు సోకటం అరుదుగా సంభవించినదని ఇశ్రాయేల్ మెడికల్ అసోషియేషను జర్నల్‌లో వాల్యూమ్ 5, పుటలు 120-123, 2/2003లో వ్రాయబడింది. ఆరోగ్య సమస్యలలో యితరులతో పోల్చిచూచినప్పుడు చాల తక్కువ స్థాయిలో కనుగొనినట్లు చూడగలం.

కుటుంబ పవిత్రతకు సంబంధించిన ఈ నియమాలు, పాటించుట వలన ప్రజలలో కలుగు అత్యుత్తమ మేలు లేవనగా, నెలలో కొద్ది కాలము వారు ఒకరికొకరు దూరమయిన్నప్పటికి, వేర్వేరు మంచములపై శయనించినప్పటికి, ఆ సమయం గతించి పిమ్మట వారెన్నో క్రొత్త తేనే రాత్రులు అనుభవించెదరు, క్రొత్త మధురానుభూతులలో తేలియాడెదరు.

మనకు ఏది మంచిదో ఎలోహీమునకు తెలుసు.

# పారంపర్యాచారములైన తలముసుగులెందుకు?

## (Why Traditional Head Coverings?)

ఇశ్రాయేలీయులు తమ తండ్రియైన యావే పట్ల ఎంతో వినయ విధేయతతో నడుచుకొనురీతిగా వారి జీవినశైలి రూపొందించబడినది. ఆయన ఆజ్ఞలు పాటించు నిమిత్తము, వారికిష్టమున్న లేకున్నను, ఆ ఆజ్ఞలపట్ల విధేయత చూపించి, ఆ ప్రకారం నడుచుకొనవలసినదే.

ఆచరించుటకు కష్టతరంగా భావించెడి ఆజ్ఞలలో ఒకటి తలమీద ముసుగు వేసుకోవటం. ఇది వాస్తవమే, ఎందుకనగా అది ఆ వ్యక్తిని సూర్యుని వేడిమినుండి గాని, లేదా చల్లదములో వెచ్చగా ఉంచుటకుగాని ధరించనవసరము లేనప్పుడు, అది దరించుటకు అయిష్టత చూపడం సహజం. ఏదిఏమైనప్పటికిని హెబ్రీ స్త్రీలు, పురుషుల తలలమీద ఈ పొడవాటి ముసుగు ధరించుకొందురు.

దీనికి భిన్నముగా, ఆరాధన సమయములో, పురుషులు తమ తలను కప్పియుంచరాదని క్రైస్తవ్యము బోధించుచున్నది. ఈ సిద్ధాంతము మొదటి కొరింథీయులకు వ్రాసిన పత్రికా పదకొండవ అధ్యాయము నాల్గవ వచనం తప్పుడుగా తర్జుమాచేయటం ద్వారా స్థిరపడింది.

**3. ప్రతి పురుషునికి శిరస్సు క్రీస్తనియు, స్త్రీకి శిరస్సు పురుషుడనియు, క్రీస్తునకు శిరస్సు దేవుడనియు మీరు తెలిసి కొనవలెనని కోరుచున్నాను.**

**4. ఏపురుషుడు తలమీద ముసుగు వేసుకొని ప్రార్థన**

**చేయునో లేక ప్రవచించునో, ఆ పురుషుడు తన తలను అవమానపరచును.**
**(1కొరింథీ 11:3,4)**

గ్రీకులో వ్రాయబడిన ఈ వాక్యభాగము నుండి అనువదించబడిన ఈ వచనములో పురుషులు ప్రార్థిస్తున్నప్పుడు గానిలేక ప్రవచిస్తున్నప్పుడుగాని వారి తలల మీద ముసుగును వేసుకొనరాదు, అలా చేయుట ద్వారా అతను తన తలను (యషువాను) అవమాన పరచిన వాడగును అని వ్రాసివుంది. హెబ్రీయుల ఆచార సాంప్రదాయములను తు.చ తప్పకుండాపాటించే అపొస్తలుడైన సౌలు ఈ విధముగా వ్రాసివుంటాడా? అసలు ఆవిధంగా చెప్పివుండినచో అతడు హెబ్రీయుల కట్టడములను, ఆచారములను అతిక్రమించిన వాడవుతాడు.

అయితే తాల్మడ్ (talmud.) ఏమి చెబుతున్నదంటే, ఆది హెబ్రీయుల ఆచారములో, ఇశ్రాయేలీయుల పురుషులు కొన్ని సార్లు తమ తలపై ముసుగును వేసుకునేవారు, కొన్ని సందర్భములలో వేసుకొనేవారు కాదు.

**“పురుషులు కొన్నిసార్లు తమతలలపై ముసుగును వేసుకునేవారు, మరియు కొన్నిసార్లు వేసుకొనేవారు కారు; అయితే స్త్రీల తలవెంట్రుకలు వారిని కప్పి వుంచును, మరియు పిల్లలు (ఇశ్రాయేలులో) ఎటువంటి ముసుగును వేసుకోరు.”**
**(బాబిలోనియన్ తాల్ముడ్, నెదారిమ్ 30బి)**

సౌలు హెబ్రీయుల కట్టడలను, ఆచారములను బోధిస్తున్నాడో లేదో యాకోబు తెలుసుకోవాలను కున్నాడు (అ.కార్యములు 21:22); అయితే సౌలు

కొరంథీలో మరియు థెస్సలోనీకయలో ఉన్న విశ్వాసులను హెబ్రీయుల ఆచారములు, కట్టడలను అవలంభించవలసినదిగ ప్రోత్సహించాడు (ఉదా: 1కొరంథీ11:2, 2 థెస్స 2:5, 3:6) దీనిని బట్టి చూస్తే సౌలు పురుషులు తలమీద ముసుగు వేసుకోనవసరము లేదని చెప్పివుంటాడనేది అసంభవ మనిపిస్తోంది. ఇంకా క్షుణ్ణంగా గ్రీకులో గనుక ఈ లేఖనభాగాన్ని పరిశీలించినట్లయితే, సౌలు ఆవిధంగా చెప్పివుండలేదని తెలుస్తోంది. ఇదంతా కేవలం తర్జుమా లోపం వలన జరిగినది.

4వ వచనములోని 'కప్పుకొనుట' అనుమాట కట అనిఉన్నది. పాశ్చాత్య సాంప్రదాయాలకు భిన్నంగా ఈ పదమునకు అర్థము "తలను కప్పుకోవటం కాదు" (తలమీద టోపీ ధరించినట్లు కాదు),అయితే తలపై ముసుగువలె "అంతయు కప్పుకొనుట" (స్త్రీలు తలపై ధరించు ఉత్తరీయమువలె). కట, కటకలుప్టో అను మాటలు ఏ ఒక్కటి కూడా తలను కొంతభాగము కప్పుకో అని చెప్పుట లేదు కాని అవి రెండు తలపై ముసుగువలె కప్పుకొనవలెను అను అర్థమునిస్తున్నాయి.

### NT 2619: కటకలుప్టో – పూర్తిగా కప్పు (స్త్రీలు ధరించు ముసుగు (veil) వంటిది అన్నమాట)

సౌలు ఇక్కడ వాస్తవంగా చెప్పునదేమిటంటే, పురుషులు తమ ముఖములను కప్పుకొనకూడదనియు, హెబ్రీ స్త్రీలు తమ తలవెంద్రుకలను పూర్తిగా కప్పివుంచురీతిలో పురుషులు తమ తలలను కప్పివుంచరాదని వారికి సెలవిచ్చుచున్నాడు.

### 4. ఏ పురుషుడు తల మీద ముసుగు వేసికొని ప్రార్థన చేయునో లేక ప్రవచించునో, ఆ పురుషుడు తన తలను

**అవమానపరచును (ఎందుచేతననగా అతడు తన తలను ఆవిధముగా కప్పుకొనుటచేత అతను స్త్రీ వలె అగుపడును)**
**(1 కొరింథీ 11:4)**

నేటి ఆధునిక దినాలలో, పురుషులు తమ తలలపై చాలా చిన్న టోపీ లాంటిది ధరిస్తున్నారు, దానిని కిప్ప (Kippa or yarmulke) లని అందురు, అటువంటిది వాడటం వారు అలవరచుకొన్నారు. పురుషులు తమ తలలను కప్పివుంచెడి ఈ హెబ్రీ సాంప్రదాయము మోషే దినముల నుండే వుండేదని గమనించాలి.

**5. అందుకాయన, దగ్గరకు రావద్దు, నీ పాదముల నుండి నీ చెప్పులు విడువుము, నీవు నిలిచియున్న స్థలము పరిశుద్ధ ప్రదేశము అనెను.**
**(నిర్గమ 3:5)**

పురాతన మధ్యప్రాచ్య దినములలో పురుషులు సూర్యుని వేడిమికి తాళలేక తమ తలలపై తలపాగలను ధరించెడివారు. ఇక్కడ ఒక విషయం మనం గమనించాలి, తండ్రియైన యావే, మోషేను అతని పాదరక్షలు విడిచిరమ్మని ఆదేశించేడే గాని, శిరస్సుపై వుండెడి తలపాగను తీసిరమ్మని చెప్పలేదు. కారణం, అతనిని తన సేవకుడిగా భావించివుండవచ్చు (మధ్య ప్రాచ్యపు సంస్కృతిలో సేవకులు ఎల్లప్పుడు తమ తలలపై తలపాగలను ధరించి, కాళ్ళకు చెప్పులు లేకుండా వుండెడివారు).

ఒక యాజకునిగా అహరోనుకు ఇవ్వబడిన పరిశుద్ధ వస్త్రములతోబాటు

అతని తలపై పాగాను కూడా ధరించవలసిందిగా అతనిని ఆదేశించటం జరిగింది.

**6. అతని తల మీద పాగాను పెట్టి ఆ పాగామీద పరిశుద్ధ కిరీటముంచి..**
**(నిర్గమ 29:6)**

అంతేకాకుండా అహరోను కుమారులు, యావే యొక్క సేవలో పాల్గొను సమయంలో, వారు తమ తలలపై ప్రశస్తమైన పాగాను ధరించవలసినదిగా వారిని కూడా ఆజ్ఞాపించటం జరిగిందన్న విషయం మనం గమనించాలి.

**27. మరియు యావే మోషేకు ఆజ్ఞాపించినట్లు వారు అహరోనుకును అతని కుమారులకును నేతపనియైన సన్ననార చొక్కాయిలను సన్ననార పాగాను అందమైన సన్ననార కుళ్లాయిలను పేనిన సన్ననార లాగులను నీలధూమ్ర రక్తవర్ణములుగల పేనిన సన్ననారతో బుటాపనియైన నడికట్టును చేసిరి.**
**(నిర్గమ 39:27-29)**

ఈ తలపాగాల గురించి ఆసక్తికరమైన విషయాలు తెలుసుకుంటాము, దీనిని “మిగ్‌బా” (migba'ah) అనిపిలుచుదురు, అనగా “అర్ధగోళాకరముతో ఉండెడి పాగా” అని అర్థము.

**OT:4021 లో మిగ్‌బా అని వ్రాసివుంది, అదేవిధముగా OT:1389లో ‘పాగా’ (a cap) (అర్ధగోళాకారపు పాగా)**

**అని ఉన్నది.**

1389లోని వచనమును గమనిస్తే, ఈ సన్ననార పాగా చూచుటకు ఒక గుట్ట లేదా ఒక చిన్న కొండలాగా కనబడుతుందన్నది గ్రహిస్తాం.

చిన్నకొండవలె కనిపించెడి ఈ సాంప్రదాయకమైన తలపాగాను నేడు సనాతన సాంప్రదాయాలను పాటించువారు ధరిస్తున్నారు.

తోరా ధర్మశాస్త్రము సామాన్య ప్రజానీకాన్ని, ఈ తలపాగా ధరించమని ఆదేశించనప్పటికిని, రాజైన దావీదు కాలములో ఇది ఆచరణలో వుండెడిది అన్న విషయం గ్రహించాలి. రాజైన దావీదు తన కొడుకు అబ్షాలోము నుండి పారిపోయిన సమయములో, అతను మోషేను అనుకరిస్తూ (యావే యెడల తనకున్న భక్తిభావము, సమర్పణ, సేవాతత్పరత తెలియజేయుటకు) తల కప్పుకొని చెప్పులు లేకుండా కాలినడకను వెళ్ళెను.

**30. అయితే దావీదు ఒలీవచెట్ల కొండ యెక్కుచు ఏడ్చుచు, తల కప్పుకొని పాదరక్షలు లేకుండ కాలినడకను వెళ్ళెను; అతనియొద్దనున్న జనులందరును తలలు కప్పుకొని యేడ్చుచు కొండయెక్కిరి.**
**(2 సమూయేలు 15:30)**

దావీదు తన తలను "కప్పుకొనెను" అనగా నిత్యమూ అతను తన శిరస్సును కప్పివుంచెను అని తలంచరాదు. తన శిరస్సును నిత్యమూ కప్పుకొనక యుండిన మరో ప్రముఖ వ్యక్తి ఎవరనగా ప్రవక్తయైన ఎలీషా.

**23. అక్కడనుండి అతడు బేతేలునకు ఎక్కి వెళ్ళెను,**

**అతడు త్రోవను పోవుచుండగా బాలురు పట్టణములోనుండి వచ్చి-బోడివాడా ఎక్కిపొమ్ము, బోడివాడా ఎక్కిపొమ్మని అతని అపహాస్యము చేయగా... (2వ రాజులు2:23)**

ఆ ప్రకారంగాచూస్తే తాల్మడ్ చెప్పునది వాస్తవమని అర్థమవుతున్నది

**"పురుషులు కొన్నిసార్లు తమతలలపై ముసుగును వేసుకునేవారు, మరియు కొన్నిసార్లు వేసుకొనేవారు కారు; అయితే స్త్రీల తలవెంట్రుకలు వారిని కప్పి వుంచును, మరియు పిల్లలు (ఇశ్రాయేలులో) ఎటువంటి ముసుగును వేసుకోరు."**
**(బాబిలోనియన్ తాల్ముడ్, నెదారిమ్ 30బి)**

సౌలు (పురుషులు ఎల్లప్పుడు తలకు ముసుగు లేకుండా ఆరాధించవలెను) అనెడి క్రొత్త సిద్ధాంతము బోధించ ఉద్యేశించకుండినట్లయితే, మరి అతను ఏమి చెప్పాలని ఉద్యేశించాడు? అతని ఉద్దేశ్యము ఏమైవుండెనో తెలుసుకొనుటకు ఏదైన మార్గమున్నదా? మొదటి కొరంథీ అధ్యాములన్నిటిని పరిశీలించుట ద్వారా అతని ఉద్దేశ్యం తెలుసుకొనదగును.

కొరింథియన్లు నైతికవిలువలు కోల్పోయి, పతనమవుతుండగా వారిని సరిదిద్దవలనన్న ఉద్ధేశ్యముతో సౌలు ఈ విధముగా వ్రాయుచున్నాడు. కొరింథీ సంఘము నైతికంగా జారిపోయి, ఒక క్రమమైన పద్ధతికి కొరవడింది. ఇది ఆలయ సంస్కృతిలో వ్యభిచారమునకు కేంద్రబింధువైయుండి, నైతికంగా దిగజారిపోయింది. పరిస్థితి ఎంతదిగజారిపోయినదంటే, ఒకడు తుదకు తన

తండ్రి భార్యతో వ్యభిచరించటం ఆరంభించాడు.

**1. మీలో జారత్వమున్నదని వదంతి కలదు. మీలో ఒకడు తన తండ్రి భార్యను ఉంచుకొన్నాడట. అట్టి జారత్వము అన్యజనులలోనైను జరుగదు. 2.ఇట్లుండియు, మీరు ఉప్పొంగుచున్నారే గాని మీరెంతమాత్రము దు:ఖపడి యీలాటి కార్యము చేసిన వానిని మీలోనుండి వెలివేసిన వారు కారు.**

సౌలు కొరంథీ సంఘానికి ఈ మాదిరి వ్రాయుటలో గల ఉద్దేశ్యం, వారు కలుషితమైన హెల్లనిక్ సంస్కతిని వారి జీవన శైలిని వీడి, హెబ్రీయుల సంస్కతివైపు మరలుకొనులాగున వారికి ఈ విధముగా వ్రాయుచున్నాడు. సౌలు వ్రాసిన కొరింథీ గ్రంథము స్థూలంగా చెప్పున దేమనగా, హెబ్రీయులైన పురుషులు, మరియు స్త్రీలు యీ రీతిగా ప్రవర్తించినట్లయితే ఈ ఆచారములనుబట్టి, ఇక్కడ హెబ్రీ పురుషులు మరియు స్త్రీలు ఎప్పటికిని చేయకూడని పనులు కొన్ని ఇక్కడున్నాయి.

హెబ్రీ పురుషులు చేయకూడని పనులలో ఒకటి ఏదనగా వారి ముఖములను ముసుగుతో కప్పుకొనుట (లేదా వారి తలవెండ్రుకలను స్త్రీలవలె కప్పివుంచుట). ఇది వారు చేయకూడని పనియైయున్నది. దీనికి భిన్నముగా హెబ్రీ స్త్రీలు తమ తలవెండ్రుకలను పూర్తిగా కప్పివుంచుట అతి ముఖ్యమైన విషయం.

**5. ఏ స్త్రీ తల మీద ముసుకు వేసికొనక ప్రార్థనచేయునో లేక ప్రవచించునో, ఆ స్త్రీ తన తలను**

**అవమానపరచును; ఏలయనగా అది ఆమెకు క్షౌరము చేయబడినట్టుగానే యుండునను.**

**6. స్త్రీ ముసుకు వేసికొననియెడల ఆమె తలవెండ్రుకలు కత్తిరించు కొనవలెను. కత్తిరించుకొనుటయైనను క్షౌరము చేయించుకొనుటయైనను స్త్రీ కవమానమైతే ఆమె ముసుకు వేసుకొనవలెను.**

**(1 కొరింథీ 11:5,6)**

అందువలన సౌలు, స్త్రీలు ఎందువలన తమ తలలను పూర్తిగా కప్పుకొనవలెనో తెలుపుతూ, అది వారి అధికారమునకు గుర్తు అని చెప్పుచున్నాడు.

**7. పురుషుడైతే దేవుని పోలికయు మహిమయునై యున్నాడు గనుక తలమీద ముసుకువేసికొనకూడదు గాని స్త్రీ పురుషుని మహిమయై యున్నది.**

**8. ఏలయనగా స్త్రీ పురుషునినుండి కలిగెనేగాని పురుషుడు స్త్రీనుండి కలుగలేదు.**

**9. మరియు స్త్రీ పురుషునికొరకే గాని పురుషుడు స్త్రీకొరకు సృష్టింపబడలేదు.**

**10. ఇందువలన దేవదూతలనుబట్టి అధికార సూచన స్త్రీకి తలమీద ఉండవలెను.**

**(1 కొరింథీ 11:7-10)**

13వ వచనంలో, స్త్రీలు తమ తలవెండ్రుకలను కప్పుకొనకుండా ఎలోహీమునకు ప్రార్థించుట తగునా అని సౌలు ప్రశ్నిస్తున్నాడు.

**13. మీలో మీరే యోచించుకొనుడి; స్త్రీ ముసుగులేనిదై దేవుని ప్రార్థించుట తగునా?**
**14. పురుషుడు తలవెంట్రుకలు పెంచుకొనుట అతనికి అవమానమని స్వభావసిద్ధముగా మీకు తోచును గదా?**
**15. స్త్రీకి తలవెంట్రుకలు పైటచెంగుగా ఇయ్యబడెను గనుక ఆమె తలవెంట్రుకలు పెంచుకొనుట ఆమెకు ఘనము.**
**16. ఎవడైనను కలహప్రియుడుగా కనబడినయెడల మాలోనైనను దేవుని సంఘములోనైనను ఇట్టి ఆచారములేదని వాడు తెలిసికొనవలెను.**
**(1కొరింథీ 11:13-16)**

స్త్రీ తన తలవెంట్రుకలు పెంచుకొన్నంత కాలం, ఆమె తలమీద ముసుగు వేసుకొననవసరం లేదని సాధారణంగా ఈ లేఖన భాగాన్ని ఉదహరణగా చెప్తుతారు. అయితే, సౌలు భావమది కాకపోవచ్చును. ఆయన (5,6 వచనములలో) విశదీకరిస్తూ, స్త్రీ తన తలపై ముసుగువేసుకొనని ఎడల తన జుట్టు కత్తిరించుకోవచ్చును లేదా క్షౌరము చేయించుకొనవలెనని చెప్పుచున్నాడు.

**5. ఏ స్త్రీ తల మీద ముసుకు వేసుకొనక ప్రార్థనచేయునో లేక ప్రవచించునో, ఆ స్త్రీ తన తలను అవమానపరచును; ఏలయనగా అది ఆమెకు క్షౌరము చేయబడినట్టుగానే యుండును.**
**6. స్త్రీ ముసుకు వేసికొననియెడల ఆమె తల వెంట్రుకలు కత్తిరించు కొనవలెను. కత్తిరించుకొనుటయైనను క్షౌరము**

**చేయించుకొనటయైనను స్త్రీ కవమానమైతే ఆమె ముసుకు వేసికొనవలెను.**
**(1 కొరింథీ 5,6)**

ఇక్కడ సౌలు వాస్తవంగా చెబుతున్నది ఏమిటంటే, స్త్రీ తన తలవెంట్రుకలను అలంకరించుకొనినచో లేదా అల్లుకొనినచో అది ఆమెకు ఘనమైనదిగా ఉండును. హెబ్రీ పురుషుల విషయములో మాత్రము తమ తలవెంట్రుకలు పెంచుకొనుట అవమానకరమైన విషయం.

**13. మీలో మీరే యోచించుకొనుడి; స్త్రీ ముసుగులేనిదై దేవుని ప్రార్థించుట తగునా?**
**14. పురుషుడు తలవెండ్రెకలు పెంచుకొనుట అతనికి అవమానమని స్వభావసిద్ధముగా మీకు తోచును గదా?**
**15. స్త్రీకి తలవెంట్రుకలు పైటచెంగుగా ఇయ్యబడెను గనుక ఆమె తలవెంట్రుకలు పెంచుకొనుట ఆమెకు ఘనము.**
**16. ఎవడైనను కలహప్రియుడుగా కనబడినయెడల మాలోనైనను దేవుని సంఘములోనైనను ఇట్టి ఆచారము లేదని వాడు తెలిసికొనవలెను.**
**(1కొరింథీ 11:13-16)**

16వ వచనమందు సౌలు మాట్లాడుచు, తమ జుట్టు బారుగా వున్నదను నెపమున, సహోదరీలు సునగోగులలో ముసుగులు ధరించకుండా ప్రార్థించుటగాని, ప్రవచనం చెప్పుటగాని చేయ నియమమేమియు లేదు. ఆయన

4వ వచనమును తిరిగి ప్రస్తావిస్తూ, గ్రీకులు తమ ఆలయములలో ఏమిచేసారన్నది, ఏ విధంగా వున్నారన్నది ముఖ్యము కాదుగాని, హెబ్రీ పురుషులు మాత్రం స్త్రీలవలె అలంకరించుకోకూడదని, ఆ విధముగా చేయుట హేయకరమైన విషయమని ప్రభోదిస్తున్నాడు.

ఈ విషయాలు నేటి క్రైస్తవులకు తెలియకపోవచ్చు, కాని వాస్తవంగా సౌలు వ్రాసినది ఇదియే.

# నీ శక్తి కొలది నీవు చేయుదువా?

## (Will You Do Your Utmost?)

ఇప్పుడు నీవు పొందినంత సమాచారధనమును మీ పితరులు పొందియుండలేదు, అయితే ఇప్పుడు నీవు పొందిన ఈ నూతన జ్ఞానముతో నీవేమి చేయదలంచుచున్నావు?

నీవు బెరయా సంఘస్థునివలె వాటిని విని, అవి ఎలాగున్నవో పరిశీలించెదవా?

**10. వెంటనే సహోదరులు రాత్రివేళ సౌలును సీలను బెరయకు పంపించిరి. వారు వచ్చి యూదుల సమాజమందిరములో ప్రవేశించిరి.**
**11. వీరు థెస్సలొనీకలో ఉన్న వారికంటె ఘనులైయుండిరి గనుక ఆసక్తితో వాక్యమును అంగీకరించి, సౌలును సీలయును చెప్పిన సంగతులు ఆలాగున్నవో లేవో అని ప్రతిదినమును లేఖనములు పరిశోధించుచు వచ్చిరి.**
**12. అందుచేత వారిలో అనేకులును, ఘనతగల గ్రీసు దేశస్థులైన స్త్రీలలోను పురుషులలోను చాలమందియు విశ్వసించిరి.**
**(అ.కార్యములు 17:10–12)**

యిప్పుడు నీవు కనుగొన్నది నిజమని నమ్మిన ఎడల, యీ సత్యాన్ని

యితరులతో పంచుకొనుటలో నీ శక్తి కొలది నీవు చేయుదువా? యషువా యొక్క ఉపమానములనుండి చూచినట్లయితే యిది ఆయన మనల నుండి కోరుకొంటున్నాడు.

**11. వారు ఈ మాటలు వినుచుండగా తాను యెరూషలేమునకు సమీపమున ఉండుటవలనను, దేవుని రాజ్యము వెంటనే అగుపడునని వారు తలంచుటవలనను, ఆయన మరియొక ఉపమానము చెప్పెను. ఏమనగా,**
**12. రాజకుమారుడొక రాజ్యము సంపాదించుకొని మరల రావలెనని దూరదేశమునకు ప్రయాణమై**
**13. తన దాసులను పదిమందిని పిలిచి వారికి పది మినాలనిచ్చి-నేను వచ్చు వరకు వ్యాపారము చేయుడని వారితో చెప్పెను.**
**14. అయితే అతని పట్టణస్థులతని ద్వేషించి-ఇతడు మమ్ము నేలుట మా కిష్టము లేదని అతని వెనుక రాయబారము పంపిరి.**
**(లూకా 19:11-14)**

రాజకుమారుడు యషువా. ఆయన తనరాజ్యమును పొందుటకై పరలోకమున కేగియున్నాడు. ఆయన ఒకరోజున తప్పకుండా వాస్తాడు. ఆయన వెళ్ళునపుడు ఆయన పదిమంది సేవకులకు పది మినాల నిచ్చాడు. అది యీ ఉపమానమందు ఒకరకమైన నాణెము.

'మినా' అనగా అది నిజమైన ధనము కాదు. అది మన రక్షణకు గుర్తు.

పదిమంది సేవకులు అనగా తప్పిపోయిన పది గోత్రముల యిశ్రాయేలీయులు లేదా (ఎఫ్రాయీమువారు)

అనేకమంది విశ్వాసులు, తమ రక్షణను వారు ఉచితముగా (ఒక బహుమతివలె) పొందాము గనుక, వారికిష్టమువచ్చినట్లు చేయవచ్చునని తలంచుదురు. ఈ ఉద్దేశ్యం ఏవిధంగా అమలవుతుందో మనం చూడగలం. కాని ఇది హవ్వను మోసగించుటకు సాతాను ప్రయోగించిన యుక్తివలె తోస్తున్నది.

క్రైస్తవ కథలకు వ్యతిరేకముగా, రాజకుమారుడు వారికి ఉచితముగా ధనమిచ్చియుండలేదు. అయితే, సేవకుల కిచ్చిన దానితో ఆయన తన రాజ్యమును స్థాపించుటకు వారు సహాయపడుదురు, అప్పుడు ఆయన వారిపై గుత్తదారు లేకుండానే వారిని వదిలివేస్తాడు. వారేమిచేయాలో వారికి చెప్పాడు. ఎవరు పనిచేస్తారో గమనించుతానని చెప్పాడు. ఆవిధంగా ఎవరు ఆయనను యధార్థంగా సేవించుదురో, ఎవరు సేవించరో చూస్తానని చెప్పాడు.

ఎవరైతే ఆయనను హృదయపూర్వకంగా సేవించి, ఆయన సేవలో ప్రాణాలర్పించుదురో, అట్టివారు ఆయన రాజ్యానికి కొనిపోబడతారు.

**15. అతడా రాజ్యము సంపాదించుకొని తిరిగి వచ్చినప్పుడు, ప్రతివాడును వ్యాపారమువలన ఏమేమి సంపాదించెనో తెలిసికొనుటకై తాను సొమ్మిచ్చిన దాసులను తనయొద్దకు పిలువుమని ఆజ్ఞాపించెను.**
**16. మొదటివాడాయన యెదుటికి వచ్చి–అయ్యా, నీ మినావలన పది మినాలు లభించెనని చెప్పగా,**
**17. అతడు– భళా, మంచి దాసుడా, నీవు ఈ కొంచెము లో నమ్మకముగా ఉంటివి గనుక పది పట్టణముల మీద అధికారివై యుండుమని వానితో చెప్పెను.**

**18. అంతట రెండవవాడు వచ్చి- అయ్యా, నీ మినావలన అయిదు మినాలు లభించెననగా**
**19. అతడు-నీవును అయిదు పట్టణముల మీద ఉండుమని అతనితో చెప్పెను.**
**(లూకా 19:14-19)**

ఎవరైతే ఆయనను సేవించుదురో వారు ఎక్కువగా బహుమతి పొందుదురు, అయితే ందరు ఆయనను సేవించుట కిష్టపడరు.

**20. అంతట మరియొకడు వచ్చి-అయ్యా, ఇదిగో నీ మినా;**
**21. నీవు పెట్టనిదానిని ఎత్తికొనువాడవును, విత్తనిదానిని కోయువావునైన కఠినుడవు గనుక, నీకు భయపడి దీనిని రుమాలున కట్టి ఉంచితినని చెప్పెను.**
**22. అందుకతడు-చెడ్డదాసుడా, నీ నోటి మాటలను బట్టియే నీకు తీర్పు తీర్చుదును; నేను పెట్టనిదానిని ఎత్తువాడను, విత్తనిదానిని కోయువాడునైన కఠినుడనని నీకు తెలిసియుండగా,**
**23. నీ వెందుకు నా సొమ్ము సాహుకారులయొద్ద నుంచలేదు? అట్లు చేసి యుండినయెడల నేను వచ్చి వడ్డితో దానిని తీసికొందునే అని వానితో చెప్పి...**
**(లూకా 19:20-23).**

ఆఖరు దాసుడు తన యజమానిని చాలినంతగా ప్రేమించుట లేదు.

అందుచేత ఆ మినాతో ఏమియు చేయలేదు. (రక్షణ) అతడు తన రక్షణ ద్వారా యితరులను రక్షించలేదు సరికదా అట్టి పనిచేస్తున్న యితరులతో తాను సహకరించలేదు. (ఇతరులను రక్షణమార్గములోనికి నడిపిస్తున్నవారితో సహకరించుటలేదన్న అర్థాన్ని ధ్వనింపజేయుటకు ఆయన ఈ ఉపమానమునందు, తన సొమ్మును సహుకారులయొద్ద పెట్టియుండినచో దానిని తాను వడ్డీతో సహా తీసుకొనిండవచ్చునని చెబుతున్నాడు).

దేవుని యొక్క వధువు ఆయన పేరు మీద పిలువబడబోవుచుండగా, ప్రతి వాడు తన కివ్వబడినపనిని నెరవేర్చబద్ధుడైయున్నాడు. కాని ప్రతివారును దాని అపార్థము చేసుకొని నిర్లక్ష్యము చేస్తున్నారు. అదే విచారకరమైన సంగతి. యిట్టిస్థితిలో, పెక్కుమంది విశ్వాసులు సమర్పణచేసుకొనక దేవుని రాజ్యస్థాపనలో విఫలులగుచున్నారు. అందును గూర్చియే యషువా ఈ రీతిగా చెప్పుచున్నాడు "మీ మినాను చేతిగుడ్డలో వేయుటవలన అదిమిమ్మును దేవుని వధువుగా ఎత్తబడుటకు నడిపించదు"

**24. వీనియొద్దనుండి ఆ మినా తీసివేసి పది మినాలు గలవాని కియ్యుడని దగ్గర నిలిచినవారితో చెప్పెను.**
**25. వారు-అయ్యా, వానికి పది మినాలు కలవే అనిరి.**
**26. అందుకతడు-కలిగిన ప్రతివానికిని ఇయ్యబడును, లేనివాని యొద్దనుండి వానికి కలిగినదియు తీసివేయబడునని మీతో చెప్పు చున్నాను.**
**(లూకా 19:24-26).**

ఈ ఉపమానము కేవలం ధనమును గూర్చి కాదుగాని, మన పాపముల నిమిత్తం చనిపోయిన వానిపట్ల మనకుండవలసిన ఆరాధనను గూర్చి

తెలుపుతుంది. మనం సమర్పించుకొని దేవుని సేవించాలని యిది చెప్పుచున్నది. పరిపూర్ణమైన ప్రేమతో, తీర్మానాయుతమైన ధ్యానముతో, మనమాయనను సేవించాలి.

**46. నేను చెప్పు మాటల ప్రకారము మీరు చేయక- ప్రభువా, ప్రభువా, అని నన్ను పిలుచుట ఎందుకు? (లూకా 6:46)**

మనందరకు ఒక మహోన్నతమైన బహుమతి నివ్వాలని, ఆయన మచ్చలేని జీవితాన్ని జీవించి, వేదనా భరితమైన మరణాన్ని పొందాడు. విచారమేమిటంటే వారి క్రియలను బట్టి తామే తీర్పు తీర్చుకొనుచూ, ఆయన నామమును ధరించిన అనేకులు ఆయన త్యాగమును కాంక్షించుదురు.

రోతపుట్టించు నగ్నసత్యమేదనగా దేవుని సేవించుచున్నామని నాటకమాడుదురు. వారి క్రియలనుబట్టి తీర్పునొందుచూ వారు సంపాదించిన దానిలో కొంచెము దేవుని కొరకిత్తురు. ఇది యావే పట్ల నిజమైన, స్వచ్ఛమైన ప్రేమకాదు. అంతేకాకుండా అది స్వచ్ఛమైన రక్షణ అనికూడా అనిపించుకోదు.

**24. గోదుమగింజ భూమిలో పడి చావకుండినయెడల అది ఒంటిగానే యుండును; అది చచ్చిన యెడల విస్తారముగా ఫలించును.**
**25. తన ప్రాణమును ప్రేమించువాడు దానిని పోగొట్టుకొనును; ఈ లోకములో తన ప్రాణమును ద్వేషించువాడు నిత్యజీవము కొరకు దానిని కాపాడుకొనునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.**

**(యోహాను 12:24,25)**

నిజమైన రక్షణ అనగా తన స్వంత ఆశల నిమిత్తం పూర్తిగా మరణించుటయైయున్నది. జీవించు జీవితం కేవలం దేవుని సేవించుటకే. ఒకని 'గింజ' (ఒకని అహం, స్వార్థం) అది భూమిలో పూడ్చిపెట్టబడవలెను.

అయితే, రక్షణ అనునది దేవుని సేవచేయుటకు కలిగెడు మహాగొప్ప అవకాశము (అపొస్తలులు ఆవిధంగా భావించారు) గా వారు భావించక, దానిని ఒక జీవితాభీమా అనగా తాము కట్టిన సొమ్ము వడ్డీతో సహా తిరిగి పొందెడు జీవితభీమా వలె పరిగణించినట్లు అగుపడుతోంది.

తన వధువులో యేసు ఈ విషయాలను నిజంగా వాంఛించుచున్నాడా? ఇహలోకమందలి ఒక పురుషుడు, తనను ప్రేమించి, ఆయనకు అన్ని విధములుగా సహకరించుచు, తానుచేయగల ప్రతికార్యమందును అతనికి సాయపడు స్త్రీకొరకు చూచునుగదా, మర్త్యుడైన ఒక మానవుడే ఈ రీతిగా యోచించుచున్నప్పుడు, రాజులకు రాజైన వ్యక్తి ఈ రీతిగా యోచించుట యుక్తము కాదా?

కొందరు విశ్వాసులు, యేసు తనకు నచ్చిన వధువును ఎంపిక చేసుకొను నాధికృత కల్గియున్నాడని (నజరేనీయులు) తలంచుచున్నారు. ఆయనకు నిజముగా అట్టి ఉద్దేశ్యము లేదు. ఆయనను తృప్తిపర్చువారెవరో అట్టి వధువునే ఆయన పరిణయమాడకోరుతున్నాడు.

అందువలన, ఆయన తన వధువును అపొస్తలుల వంటివారి నుండి ఎన్నుకొనువాడైతే మరి ఎందువలన వారు చేసినంత చేయని వారినుండి తన వధువును ఎన్నుకోవాలని తలంచుచున్నాడు?

నీవే యషువావయితే, ఎవరిని వధువుగా ఎన్నుకుంటావు?

## 44. పరలోకరాజ్యము, పొలములో దాచబడిన ధనమును

**పోలియున్నది. ఒక మనుష్యుడు దానిని కనుగొని దాచిపెట్టి, అది దొరికిన సంతోషముతో వెళ్ళి తనకు కలిగిన దంతయు అమ్మి ఆ పొలమును కొనును.**

**45. మరియు పరలోక రాజ్యము, మంచి ముత్యములను కొనవెదకు చున్న వర్తకుని పోలియున్నది.**

**46. అతడు అమూల్యమైన యొక ముత్యమును కనుగొని, పోయి తనకు కలిగిన దంతయు అమ్మి దాని కొనును.**

**(మత్తయి 13:44-46)**

పరలోకరాజ్యము కనుగొన్నతరువాత దానిని కాపాడుకొనుటకు ఈ ప్రజలు తమకున్నది యావత్తు అమ్ముకున్నారు. వధువుతనము దానంతట అది వచ్చేది కాదని దీని భావము. పరలోక రాజ్యములోనికి ప్రవేశము పొందాలంటే, ఆయన యిచ్చే ఉచిత బహుమతి లోకంలో అన్నిటికంటే ఎంతో ఉత్కృష్టమైనదని యషువాకు మనము చూపాలి.

ఇది జరుగవలనంటే ఆయనను సేవించుటయే మార్గము.

నీ దేవుని ఏవిధంగా సేవించాలో ఎవరు నీకు చెప్పనక్కరలేదు. నీవు ఏమి చేయవలెనో, ఏమి చేయకూడదో ఆత్మయే నీకు ప్రబోధిస్తుంది. దేవుని పట్ల నీ ప్రేమ యదార్థమైనది, నిష్కల్మషమైనది అయితే ఎవరు నిన్ను తప్పుత్రోవపట్టించి ఆయనకొరకు కఠినతరమైన పనిచేయించరు.

నీవు ఆయనను నిజంగా ప్రేమించినట్లయితే, ఆయన రాజ్యస్థాపనకు సహాయపడు అన్ని మార్గములను వెదకి సహాయబడుతావు.

ఆ రాజకుమారుని రాజ్యస్థాపనకు ఎన్నో వివిధరకముల మార్గాలున్నాయి. ఒకడు సేవచేయవచ్చు. మరింకొకడు పేదలకు ఆహారం యివ్వవచ్చు. మరొకడు

విధవాండ్రను, అనాథలను ఆదరించవచ్చును. అలాగు ప్రతి వారు సహాయం చేయవచ్చును. ఎవ్వరికైనా సహాయపడుటకు తన దగ్గర ఏమీ లేనట్లయితే అతడు ప్రార్థనచేయవచ్చును. యివన్నీకూడా చేయదగిన కార్యములే. నిర్మాణాత్మకమైన ఈ క్రియలద్వారా నీవు నీ యజమానికి నీ యంతరాత్మను బయలుపరచి అన్నిటికంటె ఎక్కువగా ఆయన కొరకే పనిచేస్తున్నానని చెప్పవచ్చును. నిజంగా ఆయన ఇవన్నీ తెలుసుకోవాలని ఆశిస్తున్నాడు.

ఈలోకంలో నీవు దేవుని రాజ్యం కంటే ఎక్కువగా మరేదీ కోరుకోవటం లేదని నీ కార్యముల ద్వారా నిరూపించుకోవాలి, అంటే అది నీ విశ్వాసానికి నిజమైన పరీక్షన్నమాట.

**24. గోదుమగింజ భూమిలో పడి చావకుండినయెడల అది ఒంటిగానే యుండును; అది చచ్చిన యెడల విస్తారముగా ఫలించును.**
**25. తన ప్రాణమును ప్రేమించువాడు దానిని పోగొట్టు కొనును; ఈ లోకములో తన ప్రాణమును ద్వేషించువాడు నిత్యజీవము కొరకు దానిని కాపాడు కొనునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.**
**(యోహాను 12:24,25)**

నీ గింజ కూడా చచ్చిపోవును గాక!
యషువా నామమందు ఆమెన్.

**చదువువాడు పరుగెత్తుచు చదువ వీలగునట్లు**
**నీవు ఆ దర్శన విషయమును పలక మీద**
**స్పష్టముగా వ్రాయుము**
**హబక్కూకు 2:2**

# విశేషమైన ఆక్షేపణ #1:
## (Specific Objection #1)

“ధర్మశాస్త్రము సిలువపై మేకులతో కొట్టబడిదని సౌలు చెప్పెను.”

సాధారణముగా అపార్థము చేసికొనబడు వాక్యము, “తోరా ధర్మశాస్త్రము సిలువపై మేకులతో కొట్టబడెను” అనునది కొలస్స 2:13, 14లో కనుగొనగలము.

**13. మరియు అపరాధముల వలనను, శరీరమందు సున్నతిపొందక యుండుటవలనను, మీరు మృతులై యుండగా,**
**14. దేవుడు వ్రాతరూపకమైన ఆజ్ఞల వలన మనమీద ఋణముగాను, మనకు విరోధముగాను నుండిన పత్రమును మేకులతో సిలువకు కొట్టి,**
**(కొలస్స 2:13-14).**

క్రైస్తవులు చెబుతుంటారు, మనకు విరోధముగా నుండిన వ్రాత రూపకమైన ఈ ఆజ్ఞలే ధర్మశాస్త్రమనునది, అందుచేత దానిని తన సిలువకు కొట్టివేయుటకు యషువా పంపబడెను.

అరామిక్‌లో వ్రాయబడిన ఈ వాక్యభాగము గనుక మనం పరిశీలిస్తే, మన ఋణముల యొక్క వ్రాతపత్రమును యషువా సిలువకు కొట్టివేసెనని చూస్తాం. ఈ లేఖన భాగము యొక్క అర్థం ఏమిటనగా, యషువా మన పాపములకు పరిహారముగా ఆయన సిలువలో మరణించు సమయంలో, ఆయన సిలువపై మేకులతో కొట్టినది మన పాపముల దస్తావేజు అన్నమాట. ఆ విధంగా

మన నేరచరిత్రగలిగిన ఈ దస్తావేజును ఆయన సిలువలో మేకులతో కొట్టివేసెను. తద్వారా పాపపు మరకలేని నూతనజీవితం ప్రారంభించు భాగ్యం మనకు అనుగ్రహించబడెను.

**14. దేవుడు వ్రాతరూపకమైన ఆజ్ఞల వలన మనమీద ఋణముగాను, మనకు విరోధముగాను నుండిన పత్రమును మేకులతో సిలువకు కొట్టి,**
**(కొలస్స 2:13-14).**

# విశేషమైన ఆక్షేపణ #2:
## (Specific Objection #2)

"నాకు అర్థము కావటంలేదు. లేఖనములు దానిని 'నూతన నిబంధన' అని పిలుస్తున్నాయి. అది నిజముగా నూతన నిబంధనయే యయినట్లయితే దానితో పాతనిబంధన తీసివేయబడినట్లేగదా?"

అపో. సౌలు రచనలు అర్థంచేసుకొనుట అంత సులభతరం కాదని మనకు తెలుసు. హెబ్రీ గ్రంథమందు అపో.పౌలు చెప్పుచున్న ఒక విషయమేదనగా, పాతనిబంధన యిప్పడు పాతదే, అది యిప్పుడు పూర్తిగా నశించి పోవుటకు సిద్ధముగానున్నది.

**13. ఆయన క్రొత్త నిబంధన అని చెప్పుటచేత మొదటిది పాతదిగా చేసియున్నాడు. ఏది పాతగిలి ఉడిగిపోవునో అది అదృశ్యమగుటకు సిద్ధముగా ఉన్నది. (హెబ్రీ 8:13)**

లేఖనమంతయు యదార్థమైనది. అయితే ఈ వాక్యభాగమందు, అంతర్గతమైన అర్థమిమిడియున్నది.

హెబ్రీ భాషలో 'క్రొత్త' నిబంధన అనగా అసలైన అర్థము, 'తిరిగి వ్రాయబడిన నిబంధన' అని అర్థము. హెబ్రీ భాషలో, 'క్రొత్త' అనునది, హదిష్ అని పిలువబడుతుంది. ఆ పదము యొక్క అర్థము, 'సరికొత్త' నిబంధన అనికాదుగాని, అది మరల క్రొత్తదిగా చేయబడింది అని అర్థము.

హదాష్ అనబడు మాట తిరిగి క్రొత్తదిగా చేయబడింది అనగా ఒకసారి

చేయబడి మరలా అదే తిరిగి క్రొత్తగా చేయబడింది అని అర్థము. అదే రీతిగా ఒడంబడిక కూడా మార్పులేనిదై ముందు ఏరీతిగా ఉన్నదో అదే ఒడంబడికై యున్నది, కేవలం నూతనపరచబడినది అంతే.

ఉదాహరణకు, ఇంగ్లీషులో న్యూ మూన్ (అమావాస్య దినము) అను మాట కలదు. అది ఎప్పటిలాగానే ఉన్నప్పటికి దానిని మనము న్యూ మూన్ అని అంటాము. అదే రీతిగా ఒడంబడిక కూడా ముందు ఎలాగున్నదో అదే రీతిగా ఉన్నది, కేవలం తిరిగి వ్రాయబడింది అంతే.

ఇది సులభంగా అర్థం కావాలంటే యిర్మీయా 31:31 చదువుదము. (దీనిని సౌలు కూడా ఉదహరించాడు).

**31. ఇదిగో నేను ఇశ్రాయేలీయులవారితోను యూదావారితోను క్రొత్త నిబంధన చేయు దినములు వచ్చుచున్నవి; ఇదే యెహోవా వాక్కు.**
**32. అది ఐగుప్తులోనుండి వారిని రప్పించుటకై నేను వారిని చెయ్యి పట్టుకొనిన దినమున, వారి పితరులతో నేను చేసిన నిబంధనవంటిది కాదు, నేను వారి పెనిమిటినైనను వారు ఆ నిబంధనను భంగము చేసికొనిరి; యిదే యెహోవా వాక్కు.**
**33. ఈ దినములైనతరువాత నేను ఇశ్రాయేలువారితోను యూదా వారితోను చేయబోవు నిబంధన యిదే, వారి మనస్సులలో నా ధర్మ విధి ఉంచెదను, వారి హృదయము మీద దాని వ్రాసెదను; యెహోవా వాక్కు ఇదే.**
**(యిర్మీయా 31:31-33)**

ఈ క్రొత్త నిబంధన ప్రత్యేకమయినది. అది ప్రజల హృదయాలలో వారి మనస్సులలో వ్రాయబడునట్టిది. యిందులో వేరే దినములలో జరుపబడు ఆరాధనలగూర్చి ఏమి చెప్పుట లేదు.

31వ వచనం ప్రకారం ఈ 'క్రొత్త' నిబంధన రెండు కుటుంబాల వారికి ఇయ్యబడినదని చెబుతున్నను, 33వ వచనం ప్రకారం ఇది మొదట యిశ్రాయేలీయులకు (ఎఫ్రాయిమీయులకు) మాత్రమేనని చెబుతున్నది. అదేవిధంగా, ఆది 49:10, మరియు ద్వితి 33:21ల మద్య ఉన్న ఆసక్తికరమైన సంఘటనలు (వాటిని గూర్చి నజరేనీయుల లేఖనములపై వ్యాఖ్యానములో చర్చిద్దాము) ఏమనిచూపుతున్నాయి అనగా, భూమి మీద దేనిని బంధించుదురో అది పరిలోకములో అదివరకే బంధించబడివుండును, (అపొస్తలలుల కార్యములు 15వ అధ్యాయములో జరిగినమాదిరి), అట్టి సామర్థ్యము దేవాలయం కూల్చబడిన తరువాత యూదా సంతతినుండి, ఎఫ్రాయీము సంతతికి అది మార్చబడింది. అది ప్రస్తుతం ఎఫ్రాయీము సంతతిలోనే యున్నది. దీనిని గూర్చి మరింత వివరంగా నజరేనీయుల లేఖనములపై వ్యాఖ్యానము నందు వివరింతుము.

# విశేషమైన ఆక్షేపణ #3:
## (Specific Objection #3)

"ఈనాటి యూదులు మోషే కాలమందలి యూదుల సంతతి వారు కారు. ఐరోపా వాసులైన యూదులలో అనేకులు రష్యాలోని ఖజార్ రిపబ్లిక్ వారి సంతతి. లేదా వారు జర్మనీ నివాసమేర్పర్చుకొన్నవారు"

ఈ వాదము బహుశా సరైనదే కావచ్చును. యదార్థమేదనగా దీనిలో ఏమాత్రము తేడా లేదు. వారి వారసత్వ బంధాలు ఏవిఏమైనప్పటికి వాటిని ప్రక్కనబెట్టితే, ఈనాటి యూదులు యేసు కాలం నాటి ప్రవచనాలకు ప్రతీకలుగా నున్నారు.

ఆదికాండము సాధారణంగా ప్రవచన గ్రంథమని చెబుతారు. ఆదికాండము ప్రకారం ఇశ్రాయేలుకు ఇద్దరు భార్యలు (లేయా, రాహేలు) మరియు ఇద్దరు ఉంపుడుగత్తెలు. ఇవి రెండు రెండు సంతతులు, యూదా, ఎఫ్రాయిాము. లేయ, రక్తసంబంధికులైన యూదా సంతతికి గుర్తు, ఆమె దాసియైన జిల్పా సంతానం యూదా సంతతిలో చేరినవారికి గుర్తు (అనగా ఖజారులు, జర్మనీలోని యూదులు). సత్యమేమంటే వీరంతా యూదులే (మరియు ఇశ్రాయేలీయులు) వీరందరి స్వాస్థ్యము మిల్లేనీయుల దేశము (యెహెజ్కేలు 47-48 చదువుము).

ఎఫ్రాయిమీయులు యూదా వారసత్వభాగములో నున్నను, వారిలో ఎఫ్రాయిమీయలు పూర్తిగా నశించిపోవుటయే గాక, వారసత్వభాగములో లేకుండాయున్నారు. అయితే, యూదా, ఎఫ్రాయిమీయుల రక్తబంధం వేర్వేరుగా నున్నది. ఏదిఏమైనను, ప్రతివాడు ఇశ్రాయేలు దేశానికి తిరిగి చేరుకొని తోరా ధర్మశాస్త్రాన్ని అనుసరించాలని కోరుకొంటున్నారు.

(మరొక ఉదాహరణ: పాలస్తీనా వారు అనగా 'జయించబడిన వారు' అని అర్థం. నేటి పాలస్తీనా దేశవాసులలో చాలామంది (లేఖనమందలి ఫిలిస్తీయులు) ఐగుప్తీయులు, లెబానానువారు, యోర్దానువారు, మరియు సిరియా వారు. అయినా వారంతా జయించబడిన వారే. వారంతా ఆత్మీయంగా స్వంతగుర్తులుగల ఫిలిస్తీయులు/పాలస్థీనవారు).

# విశేషమైన ఆక్షేపణ #4:
## (Specific Objection #4)

"క్రైస్తవులు తప్పిపోయిన పది గొత్రముల వారని చెప్పుచున్నారు. కాని యూదా గురువులు, తప్పిపోయిన పదిగోత్రముల వారు సంబాత్యిన్ (Sambatyon) నదిలో దాగుకొనినవారని చెప్పుచున్నారు."

తప్పిపోయిన పది గోత్రముల వారు సంబత్సం నదిలో దాగియున్నారని యూదా గురువులు చెప్పినది వ్రాతపూర్వకంగా లిఖించబడింది. వారంలో 6 రోజులపాటు ఆ నదిని దాటుటకు శక్యం కాకుండా వుంటుంది.(దానినిండా రాళ్ళతో నిండి దానినెవరైనా దాటడానికి ప్రయత్నించితే వారిని రాళ్ళతో కొట్టిచంపును). ఆ నదిని దాటుటకు అనువైన రోజు సబ్బాతుదినం. అయితే తోరా ధర్మశాస్త్రం సబ్బాతునాడు ప్రయణాన్ని నిషేధిస్తుంది గనుక యూదులు దానినెప్పుడు దాటివెళ్లలేదు. వారి సోదరులను కలువలేదు.

అయితే దీనిని జాగ్రత్తగా తరచి చూస్తే ప్రపంచమంతా గాలించినను సంబత్సం నది జాడలు కన్పించవు. దీనిని బట్టి చూచినట్లయితే, యూదా గురువులు ఆ గోత్రముల వారు సంబత్యం నదిలో ఉన్నారనుటకు ఆధారాలేమియు దొరకుటలేదు.

హెబ్రీ భాషలో మాటలు, వాటి శబ్దాలలలో అనేక విధాలయిన అర్థాలున్నాయి.తర్వాత యూదా గురువులు వివాదాస్పదమైన వాటిని, వాటి రహస్యాలను దాచివేస్తారనే వాదనవుంది. కాబట్టి యిది కూడా అటువంటిదే అయివుంటుంది.

హెబ్రీ భాషలో 'సామ్' (Sam) అను పదానిని సుగంధద్రవ్యము, లేదా 'మందు' అని అర్థాలున్నాయి. 'బేట్ (Bat) అనే మాటలకు 'కుమార్తెయొక్క' అనే

అర్థము, 'లోన్' (lon)అనే హెబ్రీ మాటకు అన్నివస్తువులకు గ్రీకులోని 'లోనిక్' అని అర్థం. దీనిని రహస్యంగా (సోడ్) పద్ధతిలో చూస్తే సామ్–బేట్–యాన్ (Sam-bat-yon River)నది అనగా గ్రీకు మందులనది యొక్క కుమార్తె (the Daughter of the Greek-Drug River)(అనగా హెల్లెనీయుల ఊహలనది కుమార్తె) అని అర్థము.

సోడ్ (రహస్యం) స్థాయిలో గమనించితే, తప్పిపోయిన పది గోత్రముల వారు హెల్లెనిక్ ఊహానది ద్వారా వలసవెళ్లారని అది అసాధ్యమయిన కార్యం గనుక వారు సబ్బాతున వెళ్లివుండవచ్చు. అయితే పదిగోత్రాల వారు విశ్రాంతి దినాన, విశ్రాంతి పొందనందున వారి హెబ్రీసోదరులు వారితో కలిసి జీవించుటకు ఏకీభవించరు.

యేసేపు తిరిగి వచ్చుట అను అంశంలో వివరించబోతున్నట్లుగా యూదా, ఎఫ్రాయిూమీయులు తిరిగి ఏకమగుటకు సంసిద్ధమవుచున్నారు.

# విశేషమైన ఆక్షేపణ #5:

## (Specific Objection #5)

"మీరు చెబుతున్నట్లుగా మీరు తప్పిపోయిన పది గోత్రముల వారు కారు. రబ్బీలు పదిగోత్రముల వారు ఆసియాలోనున్నట్లు కనుగొన్నారు. వారనేక వేలమంది కలరు."

ఆసియా నెరవేర్పును గూర్చిన సిద్ధాంతపరమైన సమస్యలు ఎన్నోవున్నాయి, వాటిని మనము 'వలసపోవుట' అను అంశములో మరి వివరముగా తెలుసుకొందుము. యాకోబు నిచ్చెనను గూర్చిన స్వప్నము తెలియజేస్తున్నది, తప్పిపోయిన గోత్రమువారు కేవలం తూర్పు దిక్కునకే కాక అన్ని వైపులకు వెళ్ళాలి అని చెబుతున్నది, ఇదియే సమస్యకు మూలకారణం.

ఇంకను, తప్పిపోయిన పది గోత్రములవారు ఆసియాలోవున్న కొద్దివేలమందిగా చెప్పబడుతున్నారు. కాగా ఇశ్రాయేలు సంతతివారు ఆకాశనక్షత్రములవలెను, సముద్రతీరమందలి యిసుకవలెను వుండెదరని ప్రవచింపబడగా, దానిని నెరవేర్చునంతటి సంఖ్యలో వీరు లేరు. కేవలం కొద్దివేలమందిగానే యున్నారు.

**15. యెహోవా దూత రెండవ మారు పరలోకమునుండి అబ్రాహామును పిలిచి యిట్లనెను.**
**16. నీవు నీకు ఒక్కడే అయియున్న నీ కుమారుని ఇయ్య వెనుకతీయక యీ కార్యము చేసినందున**
**17. నేను నిన్ను ఆశీర్వదించి ఆకాశనక్షత్రములవలెను సముద్రతీరమందలి యిసుకవలెను నీ సంతానమును**

**నిశ్చయముగా విస్తరింప చేసెదను, నీ సంతతి వారు తమ శత్రువుల గవిని స్వాధీనపరచుకొందురు.**
**18. మరియు నీవు నా మాట వినినందున భూలోకములోని జనములన్నియు నీ సంతానము వలన ఆశీర్వదించబడును. నాతోడని ప్రమాణము చేసియున్నానని యెహోవా సెలవిచ్చెననెను.**
**(ఆది 22:15-18)**

క్రైస్తవులు మాత్రమే నిబంధన ప్రజలైయున్నారు, కారణం వారు ఆకాశనక్షత్రములవలెను, సముద్రతీరమందలి యిసుకవలెను లెక్కింపసఖ్యము కానంతగా విస్తరించివున్నారు కనుక, వారు మాత్రమే ఈ ప్రవచనమును నెరవేర్చినవారవుతారు.

# విశేషమైన ఆక్షేపణ #6:

## (Specific Objection #6)

"తప్పిపోయిన ఈ పదిగోత్రము వారు మొదటి శతాబ్దములో తిరిగి ప్రోగుచేయబడ్డారు. అందుచేతనే లూకా 2వ అధ్యాయంలో అన్న అను ప్రవక్తిగురించి ఆమె ఆషేరు గోత్రికురాలని మనకు చెప్పబడింది."

మెస్సయాను విశ్వసించు యూదుల సిద్ధాంతము 'ఏక గృహము' చెబుతున్నది, యషువా జన్మించక ముందు తప్పిపోయిన పదిగోత్రముల వారు తిరిగి ప్రోగవుతారు అని. అలావుండగా, ఈ సిద్ధాంతములోని లోపములు ఇక్కడ వివరించుటకు వీలుపడనంత ఎక్కువగా నున్నవి. ఒకప్రక్క యూదా ఎఫ్రాయీమీయుల వారు తిరిగి కలుసుకోబోతున్నారు అని ప్రవచనములు ఇంకను చెబుతున్నాయి. మరి ఈవిధంగా వారు తిరిగి కలుసుకోవటం అనునది భవిష్యత్తులో జరిగే సంఘటన, అది ఇంకను జరుగలేదు.

(యషయా 66:8లోని ప్రవచనమును నెరవేరుస్తూ) యూదా సంతతి వారు ఇశ్రాయేలు భూభాగమునకు 1948వ సంవత్సరములో తిరిగివచ్చారు, ఆరోజున, ఇశ్రాయేలు దేశము 'ఒక్క రోజులో ఏర్పడినది.' ఈ పునరుద్ధరణ, యెహెజ్కేలు 37వ అధ్యాయంలో పేర్కొనబడిన ప్రవచనములలో మొదటి సగభాగమును నెరవేరుస్తున్నది. ఆ ప్రవచనము ఏదనగా, ఎఫ్రాయిము సంతతివారు ఒక కట్టుతునకగా ప్రోగుచేయకముందు, యూదా గోత్రమువారు ఒక కట్టుతునకగా ప్రోగుచేయబడుతారు అని వుంది. ఇది 1948కి ముందు జరుగుటకు అవకాశము లేని అంశము.

తర్వాత, మెస్సయ్యా యొక్క మరియొక కార్యము ఇశ్రాయేలు జనాంగమంతటిని దేశమందు ఒక్కటిగా చేయుట. యషువా రాకడకు ముందే

జనాంగములు తిరిగి కలుసుకొని ఏకమైనట్లయితే, యషువా ఏరీతిగా తాను చేయవలసిన కార్యమైన సమీకరించు పనిని పరిపూర్ణముచేయును? తాను మత్తయి 15:24లో సెలవిచ్చినట్లుగా, ఇశ్రాయేలు ఇంటిలోని ఆఖరు గొర్రెను (ఎఫ్రాయిము) గృహమునకు ఏరీతిగా చేర్చును? అట్లయినచో యషువా ప్రవచింపబడిన మెస్సయ్య కాదా?

మెస్సియానిక్ యూదా సిద్ధాంతము కూడా, 'అన్యులు' తమ కొరకు మెస్సయ్యాను రెండు వేల సంవత్సరాలకు పైగా జాగ్రత్తపరచుకొన్నారు అని చెబుతోంది. ఇప్పుడు ఈ బాధ్యత యూదులు చేపట్టారు. కాగా అన్యులు (మెస్సియానిక్) యూదుల అధికారమును ఒప్పుకొని, వారికి లోబడివుండవలెను.

మెస్సయానిక్ యూదా సిద్ధాంతములో అనేక తప్పుడు వాదనలు కలవు (సరియైనవికావు), వాటి గురించి 'నజరేనీయుల లేఖనములపై వ్యాఖ్యానము అను అంశములోను, మరియు 'యేసేపు తిరిగివచ్చుట' అను అంశములోను వివరింతుము.

# రాయితీ కొరకు ఆర్డరు పంపువారికి సమాచారము

## (Discount Ordering Information)

నజరేయులైన ఇశ్రాయేలీయులు వేర్‌హౌస్ నుండి నేరుగా సేవను పొందగోరువారికి ఇచ్చు ప్రత్యకమైన రాయితీ, తద్వారా మా ప్రచురణలన్నియు మీ కుటుంబము, స్నేహితులు మీ బంధు మిత్రులతో పంచుకొనుటకు టోకుధరలకే నేరుగా పొందవచ్చును.

రెండవ ముద్రణను యొక్క అమ్మికపు ధరలు మరియు రాయితీ వివరములు నూతన పర్చబడియున్నవి. ఇవి కేవలము అమెరికా సంయుక్త రాష్ట్రములలో నివసించు వారికి ఎగుమతి, దిగుమతి ఖర్చులేకుండా పంపబడును.

1 కాపి $12.95 (షిప్పింగ్ మరియు హాండ్‌లింగ్ ఉచితం)

3 కాపీలు $15.54 ($5.18 ఒకటి) (60% రిటేల్)

6 కాపీలు $27.20 ($4.53 ఒకటి) (65% రిటేల్)

12 కాపీలు $46.62 ($3.89 ఒకటి) (70% రిటేల్)

24 కాపీలు $77.70 ($3.23 ఒకటి) (75% రిటేల్)

అలస్కా, లేదా హవాయి వాసులు 12% రవాణా ఖర్చు కలుపవలెను మరియు అమెరికాకు వెలుపటి దేశముల వారందరు 40% రవాణా ఖర్చు కలుపవలెను.

ఆన్‌లైన్ ద్వారా అతి శీఘ్రముగా మీరు మా సేవను పొందవచ్చును. మా వెబ్‌సైట్ చిరునామా: www.nazareneisrael.org/books.asp. అమెరికాలో ఇంటర్‌నెట్ ద్వారా వచ్చు ఆర్డర్లకు 2–3 వారము కాలము పట్టును. అంతర్జాతీయముగా ఇంటర్‌నెట్ ద్వారా వచ్చు ఆర్డర్లునకు 6–8 వారములు

పట్టునని గమనించవలెయును. ఆర్డరు చేసిన మరుసటి రోజు నుండియే మేము మీ ఆర్డరు రవాణా చేయమొదలు పెట్టెదము. వెబ్సైట్ ద్వారా ఆర్డరు చేయుట వలన శీఘ్రముగా మీరు వాటిని పొందగలరు.

ఇంటర్నెట్కు ప్రత్యామ్నయముగా మరి 3-2 వారములలో సరకు పంపించుటకుగాను అమెరికా డబ్బులో చెక్కుగాని, మనియార్డరు గాని ప్రీపెయిడ్గా ఈ క్రింది చిరునామాకు పంపవలెను:

**Nazarene Israel Publishing**
**PO Box 787**
**Anderson, CA 96007**
**USA**

ఆయన ప్రజల సేవార్థమై: షాలోమ్

# నజరేయులైన ఇశ్రాయేలీయులు కొరకు విరాళములు

## (Donations to Nazarene Israel)

దేవుని ఎంపిక ప్రజలు పంపించు ఇష్టపూర్వకమైన అర్పణలకుగాను నజరేనియ ఇశ్రాయేలు వారిని బహుగా అభినందించును. ఈ విరాళములు ఎఫ్రాయిము సంతతివారిని ఇశ్రాయేలు భూభాగమునకు తీసుకొనివచ్చుటగాను మరియు అపొస్తలుల ఆది విశ్వాసమును పునరుద్ధరించుటకుగాను కడుజాగ్రత్తగా వినియోగించబడునని మీకు సవినయముగా తెలియజేసుకుంటున్నాము.

తన పనినిమిత్తమై సంతోషముగా కానుకనిచ్చు వారిని యావే దీవించును అను వాగ్ధానము కలదు (నిర్గమ 25:2, మలాకి 3:10). సృష్టికర్తయైన పరమతండ్రి నీకిచ్చిన దానిలో నుండి తిరిగి నీవు ఆయన పనికి ఇచ్చుట వలన ఆయన నిన్ను బహుగా దీవించును. మేము మిమ్ము కోరునది మా కొరకు ప్రార్థించి ఆ పిమ్మట ఆయన మిమ్ములను నడిపించునట్లు చేయుము.

ఆయన పనినిమిత్తమై స్వేచ్ఛాపూర్వకమైన కానుకను పంపుటకు నిన్ను ప్రేరేపించనియెడల మా వెబ్‌సైట్ ద్వారా మీరు పంపవచ్చును. మా వెబ్‌సైట్: www.nazareneisrael.org, లేదా ఈ క్రింది చిరునామా ద్వారా కాని పంపవచ్చును.

**Nazarene Israel Publishing**
**PO Box 787**
**Anderson, CA 96007**
**USA**

కేవలము మీ విరాళమును మాత్రమే మేము కోరుట లేదుగాని ఈ మంచి పనికొరకు సద్వినియోగపర్చబడుటకు వాటిని కడు జాగ్రత్తతోను భయభక్తులతోను వినియోగింపబడును అని తెలియజేసుకుంటున్నాము.

విరాళములు పంపువారు అమెరికా దేశస్థులైతే వారికి పన్ను మినహాయింపు కలదు. ఇతర దేశములలో నివసించువారు విరాళములు పంపగోరితే వారికి పన్ను మినహాయింపు విషయములో సహాయ పడగలము.

ఆయన ప్రజల సేవార్థమై: షాలోమ్

# ముగింపు ప్రార్థన:
## (Closing Prayer)

తండ్రియైన యావే, ఆకాశమునకును, భూమికిని రాజా!

నీయొక్క గొప్ప కృపనిమిత్తం నీకు వందనములు. మీ పితరుల యొక్కయు, మా యొక్కయు దోషములున్నను, తిరిగి మమ్ములను మీ సేవకై ఎన్నుకొన్నందుకు వందనములు.

తండ్రీ, ఈవర్తమానమును అందుకొన్న ప్రతివారికి తగిన శక్తినిమ్ము. మీకు దగ్గరగా జీవించుటకు నిర్ణయించుకొన్న వారికి ఓర్పును, వచ్చు శ్రమలను సహించు శక్తిని దయచేయుము. వారికి తగిన కాపరులను దయచేసి, మీ చిత్తానికనుకూలముగా వారిని కాయునట్లు, నీ ప్రవక్తయగు యిర్మీయాకిచ్చిన వాగ్దానము ప్రకారం వారికిమ్ము. నీ బిడ్డలను తిరిగి వాగ్దాన భూమికి నడిపించుము. వారిని అక్కడ వారి సహోదరులగు యూదా సంతతితో తిరిగి కలుపుము.

తండ్రి, నీ కొరకు మేమేమి చేయగలమో అది చేయుటకు మా మనస్సులలో దాని నుంచుము. మా జీవితాలలో నిజమైన మొదటి పనిగా నీ సేవను గుర్తించి దానిని మీ కొరకు చేయునట్లు మమ్ములను నడిపించుము. ఈ భూమిమీద మాకున్న కొద్దిరోజులలో మీకేమి చేయగలమో దానిని చేయుటకు మమ్ము ఉత్సాహపర్చుము. ఆవిధముగా తీర్పు ఘడియలో మేము నిజముగా ఆశీర్వదించబడునట్లు చేయుము.

అన్నింటికంటే ముఖ్యముగా మానవజాతి యతంటికి మీ రక్షణను అనుగ్రహించుము. ఎందరైతే మీ కుమారుని అంగీకరింతురో అట్టి వారందరికి ఆయన మాకు బోధించిన రీతిగా నడుచుకొనునట్లు సహాయము చేయుము.

తండ్రీ, దానిని మా ప్రయోజనముకొరకు కాక, మీ మహిమగల నామము కొరకు చేయుము.

దయచేసి మీ కుమారుడైన యషువా మా కొరకేమితెచ్చెనో దానిని మాకు పున:స్థాపించుము. మా దినములను పాతవాటివలెనే వాటిని నూతన పరచుము.

యషువా నామమున మేము ప్రార్థించుచున్నాము.

ఆమెన్.

ఇదిగో త్వరగా వచ్చుచున్నాను. వాని వాని
క్రియలచొప్పున ప్రతివానికిచ్చుటకు నేను
సిద్ధపరచిన జీతము నాయొద్ద ఉన్నది
ప్రకటన 22:12

# నజరేయులైన ఇశ్రాయేలీయులు:

లేఖనముల నుండియు మరియు సంఘ పితరుల చర్యలు వ్రాతలనుండియు అపొస్తలుల మౌళిక విశ్వాసము నేటి క్రైవమునకు సరితూగునదిగా ఉన్నదా? దీని అర్థమేమి?

ఈ మౌళికమైన అపొస్తలుల యొక్క విశ్వాసము వాస్తవమునకు యూదుల యొక్కయు ఇశ్రాయేలీయుల యొక్కయు తప్పిపోయిన పది గోత్రముల వారిని తిరిగి వెనుకకు తీసుకొనవచ్చు ఉద్యమములోని భాగము; ఒకవేళ నీవును వారిలో ఒకనివై యున్నప్పుడు పరిస్థితి ఏమి?

ఈ సిద్ధాంతమును రుజువు వరచుచు గ్రంథకర్త వాక్య సత్యములన్నిటిని మీకు చూపించి ఈ రుజువులను నిరాధారము చేయుమని నిన్ను సవాలు చేసిన యెడల నీ వేమి చేయుదువు?

నీవు అపహసించుదువా? లేక ఎగతాళి చేయుదువా? లేక విజ్ఞత కలిగిన బెరయ పట్టణస్థునివలె లేఖనములు అలాగున్నవో లేవో యని నీ మట్టుకు నీవు పరిశోధన చేయుదువా?

తప్పిపోయిన పది గోత్రములలోని ఒకని వలె నీవున్నావని ఎరుగగోరుచున్నావా లేక యూదులు మరియు క్రైస్తవులు వాస్తవమునకు సహోదరులని అర్థము చేసుకొన గోరుచున్నావా, ఇట్లైతే ఈ విశిష్టమైన పఠనము కేవలము నీ కొరకే వ్రాయబడియున్నదని గమనించుము.